ఆదివారం
నవ తరంగాలకు వేదిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

కపిల్ చిట్స్ మీ వెంట ఆనందం మీ ఇంట
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
45 Years
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-12-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 327 పేజీలు: 16 వెల: 8.00


శనివారం హిందూపురంలో వందేభారత్‌కు పచ్చ జెండా ఊపిన రైల్వేమంత్రి సోమన్న, తదితరులు

# వేల కోట్లతో రాష్ట్రంలో రైల్వే అభివృద్ధి పనులు

**'అమృత్' కింద 73 స్టేషన్ల ఆధునీకరణ**

**రైల్వే సహాయ మంత్రి సోమన్న వెల్లడి**

**హిందూపురం , డిసెంబరు 27 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ లో వేలాది కోట్ల రూపాయల వ్యయంతో రైల్వేఅభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి సోమన్న వెల్లడించారు. కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను హిందూపూర్‌లో నిలుపుదల చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హిందూపురం ఎంపీ పార్థసారథి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇక్కడ వందే భారత్ రైలు ఆపాలని తనను కోరారని చెప్పారు. వారిద్దరి కృషితోనే ఈ సౌకర్యం ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రైల్వే స్టేషన్‌లో ఆధునికరణ కొత్త లైన్ల ఏర్పాటు మొదలైన చేస్తున్నామని చెప్పారు. గతంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు ఇంతకుముందు రూ. 886 కోట్లు మంజూరు చేయగా, 2024-25లోనే రూ. 9,470 కోట్ల విలువైన రైల్వేప్రాజెక్టులకు ఆమోదం లభించిందని మంత్రి తెలియజేశారు.1,560 కి.మీ కొత్త రైల్వే లైన్లు అభివృద్ధిలో ఉన్నాయని, 717 రోడ్ ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబి), రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్‌యుబి) నిర్మించామని ఆయన తెలిపారు. ప్రస్తుతంరాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తిరుపతి, నెల్లూరు, విశాఖపట్నం మరియు రాజమండ్రి వంటి ప్రధాన స్టేషన్‌లతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని 73 రైల్వే స్టేషన్‌లను అమృత్ భారత్ స్టేషన్ డెవలప్‌మెంట్ స్కీమ్ కింద తిరిగి అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు.

ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే

# జిల్లాల పునర్విభజన

**31న తుది నోటిఫికేషన్ జారీ**

**పునర్విభజనలో కొద్ది మార్పు,చేర్పులు**

**927 అభ్యంతరాలు, సూచనలపై సుదీర్ఘ చర్చ**

**నెల్లూరు జిల్లాకే గూడూరు, నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్**

**మార్కాపురం జిల్లాకు దొనకొండ, కురిచేడు మండలాలు**

**సమీక్షలో సీఎం చంద్రబాబు**


శనివారం జిల్లాల పునర్విభజపై అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభిప్రాయానికే అనుగుణంగానే జిల్లాల పునర్విభజన జరుగుతుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఈ విషయంలో ప్రజల సౌలభ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చినట్లు వివరించారు.జిల్లాల పునర్విభజనపై స్వల్ప మార్పుచేర్పులతో ముందుకువెళ్లాలని ముఖ్య మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌పై వ్యక్తమైన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని తుది నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. గత నెల 27న జిల్లాల పునర్విభజనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్తగా 3 జిల్లాలు, 5 రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుతో సహా వివిధ మార్పులపై నోటిఫికేషన్ విడుదల అయింది.. దీనిపై నెల రోజుల పాటు ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 927 అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. వాటిపై క్యాంపు కార్యాలయంలో శనివారం మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కొన్ని మండలాలు గతంలోనే ఉన్న జిల్లాల్లోకి మార్చాలన్న ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్య మంత్రి తెలిపారు.కొన్ని మండలాలపై ఇంకా నిర్ణయం తీసుకునే దిశలోను ఆలోచన జరుగుతుందన్నారు.జిల్లాల పునర్వి భజనపై ఈ నెల 31న తుది నోటిఫికేషన్ జారీ చేసే దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **నెల్లూరు జిల్లాలోకే తిరిగి 5 మండలాలు:** గూడూరు ప్రజల అభిప్రాయం మేరకు గూడూరు నియోజక వర్గంలోని 5మండలాలను తిరిగి నెల్లూరు జిల్లాలోనే కలపాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. అలాగే రైల్వే కోడూ రును తిరుపతి జిల్లాలో, రాయచోటిని మదనపల్లి జిల్లాలో, రాజంపేట, సిద్ధవటం, ఒంటిమిట్టను కడప జిల్లాలో విలీనం చేయాలన్న అంశంపైనా చర్చ జరిగింది. అయితే దీనిపై తుది నిర్ణయం తీసు కోవాల్సి ఉంది. విస్తీర్ణపరంగా పెద్దదైన ఆదోనిని రెండు >>2


శనివారం శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై సమీక్షలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## కేంద్ర నిధులతో శ్రీకాకుళం
# సత్వర అభివృద్ధి చర్యలు

**వ్యవసాయ పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**ఆరోగ్యం, విద్య, తాగునీరుపై సమీక్ష జరిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, డిసెంబరు 27 ప్రభాతవార్త:** కేంద్ర నిధులను వినియోగించుకుంటూ శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా వ్యవసాయం, పారిశ్రామిక వృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం శ్రీకాకుళం జెడ్పీ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ సమావేశం రామ్మోహన్‌నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ, వ్యవసాయం, పౌర సరఫరాలు, నాబార్డ్, డ్వామా, రూరల్, వాటర్ స్కీం, ఆరోగ్య, మైనింగ్, విద్య, సమగ్ర శిక్ష, మున్సిపాలిటీ శాఖల అధికారులతో జిల్లాలో అభివృద్ధి నివేదికలపై సమగ్రంగా చర్చించారు. ఇంత వరకు చేసిన పనుల ప్రస్తుత స్థితిని భవిష్యత్తు పురోగతని సమీక్షించారు. ఈ సందర్భంగా పలు సూచనలు కేంద్ర మంత్రి చేశారు. తొలుత రవాణాశాఖకు సంబంధించి జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అందరిలో కూడా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని కోరారు. నవభారత్ కూడలి వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి ఆవశ్యకతను గుర్తు చేశారు. జాతీయ రహదారులను ఆనుకుని బ్లాక్ స్పాట్స్‌ను నిర్ధారణ చేయడం, భవిష్యత్తులో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. వ్యవసాయశాఖపై సమీక్షిస్తూ పంటమార్పిడి విధానంపై రైతులు అవగాహన తెచ్చుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. >>2

# ఇక కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు

**రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**


**జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా అందజేత**

**తప్పులు తొలగించిన పాస్‌పుస్తకాలే పంపిణి**



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన సంవత్సరంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు ఏపీ ప్రభుత్వం ఇవ్వనున్నంది. ఇందుకోసం రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో 2026 జనవరి 2 నుంచి 9 వరకు ప్రతి గ్రామంలో సభలు నిర్వహించనున్నారు. పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ఇప్పటికే రెవెన్యూ శాఖ చర్యలు ప్రారంభించింది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం జగన్ బొమ్మలతో పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇచ్చింది. దీనిపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది.ఇది ఒక రకంగా గత ప్రభుత్వం పరాజయం పాలు కావడానికి కారణమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూహక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు రూ.22.50 కోట్లు నిధులను కూడా విడుదల చేసింది.కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల ముద్రణ పూర్తయినా పంపిణీ కార్యక్రమం 8 నెలలుగా వాయిదా పడుతూ వస్తోంది. దీంతో రైతులు అనేక భూసంబంధిత లావాదేవీల విషయంలో ఇబ్బందులు పడ్డారు.జాప్యాన్ని నియంత్రించాలని ప్రభుత్వానికి విజప్తి చేసారు.ఈ క్రమంలో ముద్రణ పూర్తైన పట్టాదారు పాస్‌పుస్తకాల్ని సత్వరమే రైతులకు అందించాలని ఇటీవల కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఆ మేరకు రెవెన్యూ శాఖ గ్రామ సభల ద్వారా పంపిణీకి కార్యా చరణ రూపొందించింది. పట్టాదారు పాసుపుస్తకాలను జనవరి 2 నుంచి 9 వరకు పంపిణీ చేయనున్నారు. ఇందుకుగానూ రెవెన్యూ శాఖ గ్రామ సభలు నిర్వహించాలి. పట్టాదారుల వివరాల్ని వెబ్‌ల్యాండ్‌లోని వివరాల ప్రకారం సరిపోల్చి చూసి ఎలాంటి తప్పులు లేని పాస్‌పుస్తకాలు అందజేయాలి. వేలిముద్ర ద్వారా సంబంధిత పట్టాదారుకు కొత్త పుస్తకాలు అందించేలా చూడాలి. ఇందుకోసం అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలి. పంపిణీ ప్రక్రియ వీఆర్వో ఆన్‌లైన్ ఈకేవైసీ ద్వారా నిర్వహిం చాలి. పుస్తకాలు అందాయంటూ లబ్ధిదారులతో సంతకాలు తీసుకోవాలి. ఇది ఒక రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. పాత భూహక్కు పత్రాలు వెనక్కి తీసుకోవాలి. రీసర్వే చేసిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి. పారదర్శక పంపిణీలో భాగంగా నిర్ణయించిన తేదీ వివరాలు, సమయాలపై సంబంధిత ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, ఇతర భాగస్వాములకు ముందే తెలియజేయాలి. జిల్లాల వారీ షెడ్యూల్ కార్యక్రమాల వివరాల్ని డిసెంబరు 30లోగా సీసీఎల్‌ఏ కార్యాలయానికి పంపాలి. ముద్రణ పూర్తైన పట్టా దారు పాస్‌పుస్తకాల్లో చాలా తప్పులు దొర్లాయనే అంశాలు ఇటీవల వెలుగులోకి >>2

**నేడు అయోధ్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు** 2లో




**గమనిక**

**ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 2026 కొత్త కేలండర్ అందుకోండి..**

- సర్క్యులేషన్ మేనేజర్

## స్త్రీశక్తి బస్సుల్లో కండక్టర్లకు
# పవర్ బ్యాంకులు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** స్త్రీ శక్తి బస్సుల్లో విధులకు వెళ్ళే కండక్టర్ల ఈపోస్ యంత్రాలతో పాటు,అదనంగా పవర్ బ్యాంకులు ఇవ్వనునానరు. ఈ మేరకు యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న ఈపోస్ యంత్రాల బ్యాటరీ సామర్థ్యం 3,300 ఎంఏహెచ్‌గా ఉంది. స్త్రీ శక్తి పథకం అమలు చేస్తున్న ఐదు రకాల బస్సుల్లో ప్రయాణీకుల రద్దీ అధికంగా ఉంటోంది. దీనివల్ల టికెట్ల జారీకే బ్యాటరీ సామర్థ్యం సరిపోతోంది. రియల్‌టైమ్ జీపీఎస్ ట్రాకింగ్ చేయలేకపోతున్నారు. ఈ >>2

## లింకు డాక్యుమెంట్లు లేకుండానే
# అమరావతి రైతులకు రుణాలు

**కేంద్రమంత్రి పెమ్మసాని**



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు 30 ఏళ్ళ పాటు లింక్ డాక్యుమెంట్‌లు అడగకుండా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి సీఆర్‌డీఏ ఇచ్చే డాక్యుమెంట్ ఆధారంగానే రుణాలు ఇచ్చేందుకు సమ్మతించారని పేర్కొన్నారు. రాజధాని రైతుల సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసి త్రిసభ్య కమిటీ సభ్యులైన పెమ్మసాని చంద్రశేఖర్,ఎంఎల్‌ఏ తాడికొండ శ్రవణ్‌కుమార్,సీఆర్‌డీఏ కార్యాలయంలో సమావేశమై దాదాపు 3 గంటల పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మీడియాలో మాట్లాడిన పెమ్మసాని భేటీలో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. భూవి వాదాలకు సంబంధించిన అంశాలను త్వరలోనే ఒక కొలిక్కి తీసుకొస్తామన్నారు. రాజధాని నిర్మాణ పనుల్లో అమరావతి ప్రాంతానికి చెందిన దాదాపు 10 వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జరీలు భూముల సమస్యపై సర్వే పూర్తి చేశామని,కమిటీ నివేదిక ఆధారంగా జరీబు రైతులకు న్యాయం చేస్తామన్నారు.లంకభూములు రిజిస్ట్రేషన్‌కు 277 మంది నమోదు చేసుకోవాల్సి ఉందని, వారంతా త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అసైన్డ్ భూముల నా య్యయ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

## ఐదుగురు ఐఎఎస్‌లకు
# ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 2010 బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించింది.సూపర్ టైమ్ స్కేల్ (పే మ్యాట్రిక్స్ లెవల్-14)కు, క్యాడర్‌కు సమానంగా, 2026 జనవరి 1నుండి అమలులోకి వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ప్రభుత్వ కార్యదర్శులు గా పదోన్నతి పొందిన అధికారులలో చదలవాడ నాగరాణి, డా. నారాయణ భరత్ గుప్తా, అమ్రపాలి కటా, జె.నివాస్, గంధం చంద్రుడు ఉన్నారు. పదోన్నతుల అనంతరం డా.నారాయణ భరత్ గుప్తాను అదే పదవిలో కొనసాగిస్తూ కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, ఆర్‌యూఎస్‌ఏ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా కొనసాగిస్తున్నారు. అమ్రపాలి కటా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా >>2




28-12pg2exHMNWJQE.qxd:28-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:24 AM Page 1






శనివారం హైదరాబాద్‌లో సిఎం చంద్రబాబుకు జ్ఞాపిక అందజేస్తున్న నారా భువనేశ్వరి తదితరులు

# నా చొరవ వల్లే ఉన్నత విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్

## ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్స్ చిన్న మొక్క నుంచి పెద్ద వృక్షంగా మారింది

## సంస్థ వార్షికోత్సవంలో సిఎం చంద్రబాబునాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్27:** పేద పిల్లలకు అండగా ఉండాలనే ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గండిపేటలో నిర్వహించిన ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ వార్షికోత్సవంలో సీఎం మాట్లాడారు. "గండిపేటకు వస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. ఒకప్పుడు పార్టీ ప్రధాన కార్యాలయం ఇక్కడ ఉండేది. ఒకప్పుడు రాజకీయ నేతలకు శిక్షణ ఇచ్చే కేంద్రం ఇది. ఇప్పుడు అదే స్థలంలో పిల్లలకు చదువు నేర్పుతున్నారు. రకరకాల కారణాల వల్ల చాలామంది పిల్లలు అనాథలుగా మారేవారు. ఆ పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండాలనే ఈ విద్యాసంస్థలకు శ్రీకారం చుట్టాం. ఆ నాడు నాటిన చిన్న మొక్క.. ఇవాళ పెద్ద వృక్షంగా తయారైంది. ఈ విద్యాసంస్థను సమర్థంగా నిర్వహిస్తున్న ఘనత భువనేశ్వరిదేనని అభినందించారు.గ్రూప్1 పోస్టులకు ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఐఐటీలు, ఎన్ఐటీల్లో 29 మంది సీట్లు సంపాదించారు అని చెప్పారు. ఇప్పుడు పలు చోట్ల 1,641 మంది పిల్లలు చదువుతున్నారు. చిన్న పాఠశాల నుంచి ఇంటర్, డిగ్రీ కాలేజీ వరకుఈ సంస్థ ఎదిగిందని పేర్కొన్నారు. నా చొరవ వల్లే ఉన్నతవిద్యకు కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్ మారిందన్నారు. 'రాజకీయాల ద్వారా కాకుండా వ్యవ సాయం, వ్యాపారం ద్వారా సంపాదించాలనే హెరిటేజ్ పెట్టాం. మొదట్లో హెరిటేజ్ బాధ్యతలు తీసు కునేందుకు భువనేశ్వరి ఒప్పుకోలేదు. తర్వాత హెరిటేజ్‌ను సమర్థంగా నిర్వహించే స్థాయికి ఆమె చేరారు' అని చెప్పారు. 'ఆరోజు హైటెక్ సిటీ కట్టి ఐటీని ప్రోత్సహించాను. ఈరోజు మళ్లీ డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ వ్యాలీ,క్వాంటమ్ కంప్యూటర్స్, గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్, డ్రోన్ టెక్నాలజీ. స్పేస్ టెక్నాలజీకి చిరునామాగా ఏపీని తయారు చేయాలని నెక్స్ట్ జెనరేషన్‌కు వెళ్లాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నాం' చంద్రబాబు అన్నారు. 'మన సంస్కృతి సంప్రదాయాలను ఎప్పుడూ మరిచి పోవద్దు.ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి, టెక్నలాజీని అందిపుచ్చుకోవాలి.ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి.అడిషనల్ కోర్సులు చేపట్టండి...నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి.విద్యార్థులు కెరీర్ మీద దృష్టి పెట్టండి.విద్యతో పేదరికాన్ని జయించవచ్చు, అప్పుడు సంపద ఆటోమేటిగ్గా వస్తుంది ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి, ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అని ఏపీ సిఎం పేర్కొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిప్రారంభించారు. తర్వాత యాన్యువల్ రిపోర్టులను ఎన్టీఆర్ విద్యా సంస్థలకు చెందిన స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామారావు సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం.మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోందని చెప్పారు.ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌లు పని చేస్తున్నాయన్నారు.పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం.సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు,ప్రకృతి వైపరీత్యాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు.స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షి త తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోం దన్నారు. ఇదే ఎన్టీఆర్‌కు మేం ఇచ్చే నివాళి.ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి సూచించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం. విద్యార్థులే ఎన్టీఆర్ విద్యా సంస్థలకు అంబా సిడర్లు అని నారా భువనేశ్వరి తెలిపారు.

# గాంధీజీ పేరు తొలగింపు సహించం

## ఎంజిఎన్‌రేగా చట్టాన్ని రక్షించుకొంటా: ఖర్గే, రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమూలంగా మార్చివేసి పేదల కడుపు కొడుతున్న ఎన్డీయే సర్కారుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన నిర్వహించనున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే వెల్లడించారు. ఎంజిఎన్‌రేగా స్థానంలో ప్రభుత్వం విబిజి రామ్‌జి చట్టాన్ని తీసుకురావడం నిరుపేదలకు భృతిని కరువుచేయడమేనని దుయ్యబట్టారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పథకంలో గాంధీపేరును చెరిపివేయడం చూస్తుంటే బాపూజీని జాతిపిత గాంధీని అవమానించడమేనని అన్నారు. వర్కింగ్‌కమిటీ సమావేశంలోనే తాము దేశవ్యాప్తంగా విస్తృత అందోళన నిర్వహించాలని ప్రతిజ్ఞచేసినట్లు



చెప్పారు. ఎంఎన్‌రేగా స్కీంనే కేంద్ర బిందువుగాచేసుకుని ఈ ఆందోలన కొనసాగుతుందన్నారు. వచ్చేనెల ఐదవ తేదీనుంచి ఎంఎన్‌రేగా పై ప్రచారం జరుగుతుందని ఖర్గే వెల్లడించారు. ఎంఎన్‌రేగా చట్టాన్ని ఎలాంటిపరిస్థితులు ఎదురైనా పరిరక్షించుకుంటామని, ఇది ఒక పథకం మాత్రమే కాదని, రాజ్యాంగం పనిహక్కులను ప్రసాదించిందని అన్నారు. అలాగే ఎంఎన్‌రేగాలో గాంధీజీ పేరును తొలగించడంపై ప్రజాస్వామ్య బద్ధంగానే తాము ఆందోళన చేస్తామన్నారు. ఎంఎన్‌రేగా రద్దుపై ప్రజలు ఆగ్రహంతో ఉనానన్నరని, ఎన్డీయే సర్కారు అందుకు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. లోక్‌సభలో విపక్షనేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ కేంద్ర కేబినెట్‌లోనిసంబంధిత మంత్రులను కూడా సంప్రదించకుండా ప్రధానిమోడీ ఎంఎన్‌రేగా చట్టాన్ని రద్దుచేసారని ఆరోపించారు. పనిహక్కు వ్యవస్థలకు ఇపుడువిఘాతం కలిగిస్తున్నారని ఈనిర్ణయాన్ని నేరుగా ప్రధానమంత్రి కార్యాల యమే తీసుకున్నదని తనకు చెప్పారని, కేబినెట్‌లో సంబంధిత మంత్రులను కూడా సంప్రదించలేదని తెలియవచ్చిందనానరు. సుపరిపాలన అనేది వన్‌మాన్‌షోగా మారిపోయిందని, నరేంద్రమోడీ ఇష్టానికి అనుగుణంగా అన్నీ ఏకపక్షంగానే అమలవుతున్నాయని విమర్శించారు. ఖర్గేజీ చెప్పినట్లుగా దేశవ్యాప్తంగా ఈచట్టం రద్దును ఉద్యమరూపంలో వ్యతిరేకిస్తామన్నారు. మొత్తం ప్రతిపక్షం ఇందుకు కలిసివస్తుందన్న ధీమా ప్రకటించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఎలాంటిపరిస్థితులు ఎదురయినా మేం ఎంజిఎన్‌రేగా పథకాన్ని పరిరక్షించుకుంటామని ఆ పథకం యధావిధిగా కొనసాగాల్సిందేనని పేర్కొన్నారు. గ్రామీణులకు పనిహక్కును రాజ్యాం గపరంగా కల్పించిన చట్టం రద్దుచేయడం ఎంతమాత్రం అంగీకరించేదిలేదన్నారు. జనవరి ఐదునుంచి సేవ్ ఎంఎన్‌రేగా ప్రచారాన్ని ప్రారంభించేందుకు పార్టీశ్రేణులు సిద్ధం కావాలని కోరారు.

# జిల్లాల పునర్విభజన

>> మండలాలుగా విభజించాలనే అభిప్రాయానికి వచ్చారు. మరోవైపు, అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి డివిజన్ బదులుగా అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సమీపంగా అనకాపల్లి డివిజన్‌లోనూ, అచ్యుతాపురంను అడ్డరోడ్డు జంక్షన్ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటుకానున్న పోలవరం జిల్లాలో ఎటువంటి మార్పు చేయలేదు...ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లుగా యథావిధిగా కొనసాగించాలని సీఎం సూచించారు.ప్రాథమిక నోటిఫికేషన్ మేరకు ఈ ప్రాంతాలు యథావిధిగానే.శ్రీకాకుళం జిల్లాలోని నందిగాం మం డలాన్ని పలాస డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చడం,అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలాన్ని నర్సీపట్నం డివిజన్ నుంచి అనకాపల్లి డివిజన్‌కు మార్చడం.కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దాపురం డివిజన్‌కు మార్చడం,అల్లూరి రెవెన్యూ డివిజన్‌లోని అద్దంకి, బల్లి కురవ, సంతమాగులూరు, జె. పంగులూరు, కొరిసపాడును ప్రకా శం జిల్లాలోకి మార్పు చేయడంకనిగిరి రెవెన్యూ డివిజన్‌లోని మర్రి పూడి, పొన్నలూరు మండలాల్ని కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోకి మార్పు. **ప్రకాశం జిల్లాలో విలీనం** కందుకూరు డివిజన్‌లోని 5 మండలాలను ప్రకాశం జిల్లాకు మార్పుచేయడంతో పాటు,కందుకూరు డివిజన్‌లో మిగిలిన రెండు మండలాలను అయిన వరికుంటపాడు, కొండాపురం మండలాలను కావలి డివిజన్‌లోకి మార్పు. పల మనేరు డివిజన్‌లోని బంగారుపాళెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌కు మార్పు చిత్తూరు జిల్లా పల మనేరు రెవెన్యూ డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరును మదనపల్లి రెవెన్యూ డివిజన్‌కు మార్పుదంచిత్తూరు జిల్లా పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని సదుం, సోమలను మదనపల్లి జిల్లాలోని పీలేరు రెవెన్యూ డివిజన్‌కు మార్పుశ్రీ సత్య సాయి జిల్లాలో కొత్తగా మడకశిర రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకుని రెవెన్యూ డివిజన్‌లోని అమడగూరు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం.పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లోని గోరంట్ల మండలాన్ని పెనుకొండ రెవెన్యూ డివిజన్‌లో చేర్చాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మార్పుచేర్పుల తర్వాత ఈ డిసెంబర్ 31న తుది నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేయనుంది. సమీక్షా సమావేశంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**రాజధాని రైతు దొండపాటి రామారావు కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు..**
ఎన్8 రహదారి విషయమై నిన్న తుళ్లూరు మండలం, మందడంలో రైతులతో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న సమయంలోనే దొండపాటి రామారావు అనే రైతు ఛాతీలో నొప్పి రావడంతో కుప్పకూలిపోయారు.ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందారు.ఈ క్రమంలో శనివారం దొండపాటి రామారావు కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించిన సీఎం చంద్రబాబు పరామర్శించారు.వారికి ధైర్యం చెప్పారు.వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటామని వాగ్దానం చేసారు.రామారావు కుటుంబానికి అండగా ఉండా లని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు సీఎం చంద్రబాబు సూచించారు.

# దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేత

## రూ.3.08 కోట్ల విద్యుత్తు బకాయిలు

## మంత్రి గొట్టిపాటి జోక్యంతో సమస్య పరిష్కారం



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ దుర్గగుడికి విద్యుత్ బిల్లుల బకాయిలు రూ.3.08 కోట్లుగా ఉన్నాయంటూ ఏపీసీపీడీసీఎల్ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. 2023 ఫిబ్రవరి నుంచి బిల్లులు చెల్లించలేదని విద్యుత్ శాఖ చెబుతుండగా, బకాయిలపై ప్రభుత్వాన్ని నోటీసులు ఇచ్చినా స్పందన లేకపోవడంతో హెచ్‌టీ లైన్ నుంచి విద్యుత్తును నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యపై దేవస్థానం భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని కోరింది. అయితే భక్తులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సేవలకు అంతరాయం లేకుండా జనరేటర్ సాయంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపింది. అలాగే తమ సోలార్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్తును వినియోగిస్తున్నామని పేర్కొంటూ, నెట్ మీటరింగ్ కోసం విద్యుత్ శాఖను పలుమార్లు కోరినప్పటికీ సాంకేతిక కారణాలంటూ ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ఏపీసీపీడీసీఎల్ నమోదు చేయలేదని దేవస్థానం ఆరోపించింది. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని నిన్న సాయంత్రమే దుర్గగుడి ఈవోకు సమాచారం ఇచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఎట్టకేలకు సోలార్‌ప్లాంట్ నుంచి ఉత్పత్తి అవుతోన్న విద్యుత్తును సమీపంలోని గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. దేవస్థానానికి సర్వీస్ 01 పరిధిలో ఒక హెచ్‌టీ , 10 ఎల్‌టీ సర్వీసులున్నాయి. ఈ సర్వీసుల ద్వారా విద్యుత్తు వినియోగం చేసుకుం టున్నారు. ఈ సమస్యపై అధికారులు చర్యలు చేపడుతున్నారని, సాయంత్రంలోగా ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉందని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం నుంచి తాజాగా ప్రకటన జారీ చేశారు. విజయవాడ దుర్గగుడికి విద్యుత్ సరఫరా నిలిపివేతపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. ఏపీసీపీడీసీఎల్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని అధికారులను ఆదేశించారు. భక్తుల మనోభావాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. విద్యుత్ బిల్లు బకాయిల సమస్యపై మాట్లాడి పరిష్కరించుకోవాలన్న మంత్రి సూచించారు. దాంతో సమస్య పరిష్కారమైంది,

# సత్వర అభివృద్ధి చర్యలు

>> యంత్రాల వినియోగాన్ని విస్తృతం చేయాలని, వ్యవసాయం శ్రీకాకుళం జిల్లాలో వృద్ధి చెందడం ద్వారా జిల్లా జీడీపీ పెరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు. పొలంబడి కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో ఓ మండలం మోడల్ మండలంగా ఎంచుకుని రెండు వందల మంది రైతులతో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా పొలంబడి కార్యక్రమాన్ని విస్తరించాలని అధికారులను ఆదేశించారు. వరి కోతల సమయంలో ఉపయుక్తంగా ఉండే డ్రైన్ల నిర్వహణపై కూడా ప్రత్యేకంగా సమీక్షించారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు వ్యవసాయ సంబంధ సమస్యలను ప్రస్తావించారు.ఉపాధిహామీ పథకంపై సమీక్షిస్తూ గ్రామాల వారీగా నివేదిక కావాలని రామ్మోహన్‌నాయుడు కోరారు. చెల్లింపు జరగాల్సిన బిల్లులపై కూడా అధికారుల వివరణ అడిగి తెలుసుకున్నారు. జలజీవన్ మిషన్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని, ప్రతి ఇంటికి కుళాయిని అందించే వరకూ అధికారులు అందరూ నిమగ్నమై ఉండాలని అన్నారు. ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ అనస్తీషియా వైద్యులు తక్కువగా అందుబాటులో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎనీమియా రహిత జిల్లాగా శ్రీకాకుళంను తీర్చిదిద్దాలని కోరారు. విద్యాశాఖపై సమీక్షిస్తూ పీఎంశ్రీ పథకం జిల్లాలో అమలవుతున్న తీరును తెలుసుకున్నారు. పాఠశాలల వారీగా పీఎం శ్రీ పథకం అమలవుతున్న తీరును నివేదికల రూపంలో కావాలని కోరారు. అనంతరం మీడియాతో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. కేంద్ర నిధుల వినియోగంతో జిల్లాను అభివృద్ధి పథకంలో పయనింపజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల నుంచి బయటకు తీసుకు రావడానికి ముఖ్యంత్రి చంద్రబాబునాయుడు విశేష పోరాటం చేసి ఇప్పుడు మళ్లీ పాలనను గాడిలో పెట్టారని కితాబు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి తూర్పుగోదావరి వరకూ తొమ్మిది జిల్లాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష ద్వారా జిల్లాలో వ్యవసాయ వృద్ధి, ఉపాధిఅవకాశాల సృష్టిపై ప్రత్యేకంగా సమీక్షించినట్లు తెలిపారు. రవాణా అవకాశాలు వృద్ధి చేయడం ద్వారా జిల్లా అన్నిరంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకుంటుందని స్పష్టం చేశారు. భోగా పురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్టుల ద్వారా ఉపాధి విప్లవం సృష్టిస్తున్నామని, దానికి తోడు నూతన జాతీయ రహదారి,కార్గో ఎయిర్‌పోర్ట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా కొత్త సిక్కోలును చూస్తామని స్పష్టం చేశారు.ఈసమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేలు గొండుశంకర్, బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వ ప్నిల్‌దినకర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి,జిల్లాస్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆస్తుల వివరాలు ఇవ్వకుంటే కఠిన చర్యలు

## ఆన్‌లైన్‌లో నమోదుకు జనవరి 31 డెడ్ లైన్

## ఐఎఎస్‌లకు కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తాము విధించిన గడువు లోపల ఆస్తుల వివరాలు సమర్పించాల్సిందేనని కేంద్రం స్పష్టం చేసింది. లేకపోయినట్లయితే కఠిన చర్యలు తప్పవని ఐఎస్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. నిర్దేశిత గడువు లోపల తమ ఆస్తుల వివరాలు సమర్పించాల్సిన బాధ్యత నిర్వర్తించాలని, తమ ఆదేశాలను సకాలంలో అమలు చేయకుంటే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తేల్చిచెప్పింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఐఏఎస్ అధికారులకు కేంద్రం నోటీసులు జారీ చేసింది. ప్రస్తుత 2025 క్యాలెండర్ సంవత్సరానికి సంబంధించి తప్పనిసరిగా వచ్చే జనవరి నెలాఖరు లోపు ఐఏఎస్ అధికారులు స్పారో సాఫ్ట్‌వేర్ ద్వారా తమ ఆస్తి వివరాలను ఆన్‌లైన్ మాడ్యూల్లో అందించాలని పేర్కొంది. ఇందుకు గాను ఈ నెల 23 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డిఒపిటి) విడుదల చేసిన సర్క్యులర్ పేర్కొన్న మార్గదర్శకాల ప్రకారం సమర్పించాలని సూచించింది. గడువు తర్వాత ఆన్లైన్ మాడ్యూల్ ఆటోమేటిక్‌గా మూసివేయ బడుతుందని తేల్చిచెప్పింది. కాగా ఐఏఎస్ అధికారులకు వారి స్థిర మరియు చరాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అందించడానికి స్పారో అప్ పోర్టల్‌ను కేంద్రం రూపొందించింది. దీనికి సంబంధించి అన్ని రాష్ట్రాల ఐఏఎస్ అధికారులకు లాగిన్ మరియు పాస్‌వర్డ్ కూడా ఇవ్వబడింది. డిఒపిటి మార్గర్శకాల ప్రకారం రాష్ట్రాలోని అందరు ఐఏఎస్ అధికారులు ప్రతి సంవత్సరం జనవరి 1 మరియు 21 మధ్య వారి ఆస్తులకు సంబంధించిన లెక్కలు విధిగా ఇవ్వాల్సి ఉంటుంది. అలా చేయకపోతే, శాఖాపరమైన చర్యలు తీసుకోబడతాయి. అలాగే ప్రతి ఐఏఎస్ అధికారి ప్రతి సంవత్సరం ఏప్రిల్‌లో గత ఆర్థిక సంవత్సరానికి ఆన్‌లైన్‌లో స్వీయ అంచనాను ఇవ్వాలి. ఆ విధంగా వివరాలు ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకునే హక్కు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగానికి ఉంటుంది. అటు వంటి ఐఏఎస్ అధికారుల వార్షిక ఎంట్రీని నిలిపివేసే అవకాశాలు ఉన్నాయి. ఇది జరిగితే వారి ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లను కూడా ప్రభావితం అవుతాయి.

# ఘోర ప్రమాదం.. ముగ్గురు యువకులు మృతి

**ఏలూరు జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27:** ఏలూరు జిల్లా భీమడోలు మండలం సూరప్పగూడెం ఫ్లైఓవర్ వద్ద శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, అతివేగంతో ప్రయాణిస్తున్న బైక్ నియంత్రణ కోల్పోయి ఫ్లైఓవర్‌పై ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో మృతి చెందిన యువకులు ద్వారకా తిరుమల మరియు తిమ్మాపురం గ్రామాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.

# కల్తీనెయ్యికేసులో సిట్ విచారణకు భూమన



**తిరుపతి,డిసెంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కల్తీనెయ్యిసరఫరా చేసిన కేసులో శనివారం కీలక పరిణామం చోటుచేసుకుంది. గత రెండువారాలుగా స్తబ్ధుగా ఉంటున్న సిబిఐ సిట్ అధికారులు శనివారం టిటిడి మాజీఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిని సిట్‌కార్యాలయంకు పిలిపించుకుని సుమారు రెండు న్నరగంటలపైగా పలు అంశాలపై విచారణ చేశారని తెలిసింది. 2023లో భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్‌గా రెండవసారి బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా కొనసాగిన బోర్డులో సభ్యుడుగా కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో 2020-23మధ్యకాలం లో కల్తీనెయ్యి సరఫరా జరగడం, ఆ వివరాలు ఏమైనా తెలుసా?కల్తీనెయ్యి సరఫరా అయ్యిందని తెలిసినా ఎందుకు అడ్డుకోలేకపోయారు?దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది,అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారనే ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారనేది తెలుస్తోంది. నెయ్యికొనుగోలు టెండర్లు, నాణ్యత పరిశీలన తదితర అంశాలపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు అప్పటి అధికారులే అంతా చూసుకోవడం జరిగిందనేది సమాధానంగా తెలిసింది. అంతేగాక తన హయాంలో కల్తీనెయ్యి అనేది రాలేదని,ఆపై నెయ్యిసరఫరాలో టెండర్లు అప్పటికే ఉన్నవాటినే కొనసాగించామనేది సమాచారం ఇచ్చారని తెలిసింది. సుదీర్ఘవిచారణఅనంతరంభూమన బయటకు వచ్చారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మాజీఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఢిల్లీహైకోర్టు కల్తీనెయ్యి బాగోతం కేసులో కోర్టును ఆశ్రయించడం, ఆధారా లులేని వార్తలు రాస్తే విచారణ ఎదుర్కోవాల్సి వస్తుందని న్యాయవాది చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం కీలకమైన మరో నేత భూమనను విచారణ చేయడం మాత్రం ప్రత్యేకత.

# ఇక కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు

>> వచ్చాయి. వెబ్‌ల్యాండ్‌లో ఉన్న వాటినే ముద్రించారు. చనిపోయిన రైతుల పేర్లతోనూ పుస్తకాలు వచ్చాయి. ఫోన్, ఆధార్ నంబర్లతో పాటు రైతుల పేర్లు, తల్లిదండ్రులు, భర్త పేర్లలోనూ అక్షర దోషాలు ఉన్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో అయితే పంపిణీ చేయాల్సిన మొత్తం పుస్తకాల్లో సగానికి పైగా తప్పులే ఉన్నట్లు ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆయన వెంటనే స్పందించి తప్పులు గుర్తించి సరిదిద్దాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం వీటిపైనా అధికారులకు దిశానిర్దేశం చేసింది.లబ్దిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చారు.. ఎల్పీ (ల్యాండ్ పార్సెల్), విస్తీర్ణం, చనిపోయిన పట్టాదారుల స్థానంలో వారసులకు పంపిణీకి సంబంధించిన ప్రక్రియ నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చూడాలనని స్పష్టం చేసింది. గతంలో రెవెన్యూ రికార్డులను వెబ్‌ల్యాం డ్‌లోకి నమోదు చేసే సమయంలో రైతులకు ఒక పత్రం ఇచ్చారు. అందులో భూ యజమానుల పేర్లు, సర్వే నంబరు, సబ్ డివిజన్, విస్తీర్ణం, ఎలా సంక్రమించింది? భూ స్వభావం తదితర వివరాలు అన్నింటిని ముద్రించారు. తప్పులు ఉంటే సరిచేసి ఇవ్వాలని కోరారు. పత్రాలపై రైతుల సంతకాలు తీసుకున్నాకే వెబ్‌ల్యాండ్‌లో రిజిస్ట్రేషన్ చేశారు. అయితే అధికారుల వద్ద ఉన్న రీసర్వే రికార్డులు, సమాచారం ప్రకారమే పట్టాదారు పాస్‌పుస్తకాలు ముద్రించారు. అందుకే పెద్ద ఎత్తున తప్పులు దొర్లాయని అధికారులు అంటున్నారు.గ్రామసభల్లో ఎటువంటి తప్పులున్నా అక్కడిక్కడ సరిచేసి ఇస్తామని.ఇప్పటికే అనేక పాస్‌పుస్తకాలల్లో తప్పులను దిద్దామని వివరించారు.

## ఐదుగురు ఐఎఎస్‌లకు ప్రభుత్వ కార్యదర్శులుగా పదోన్నతి

>> కొనసాగనున్నారు. గంధం చంద్రుడిని కార్మిక శాఖ కమిషనర్‌గా నియమిస్తూ, పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎం.వి. శేషగిరి బాబును రిలీవ్ చేశారు. చదలవాడ నాగరాణి పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌గా అదే పదవిలో కొనసాగనున్నారు. అవసరమైన చోట్ల పోస్టుల సృష్టి, అప్‌గ్రేడేషన్, క్యాడర్ సమానత్వానికి సంబంధించిన ఉత్తర్వులు వేరుగా జారీ చేస్తా మని ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పేర్కొన్నారు.

## స్త్రీశక్తి బస్సుల్లో కండక్టర్లకు పవర్ బ్యాంకులు

>> రెండింటికీ కలిపి వినియోగిస్తూ బ్యాటరీ ఛార్జింట్ త్వరగా అయిపోతోంది. దీంతో జీపీఎస్ ట్రాకింగ్ కూడా ఉండేలా చూసేందుకు 20 వేల ఎంఏహెచ్ సామర్థ్యంతో ఉన్న 17,880 పవర్ బ్యాంక్స్‌కొని, కండక్టర్లకు అందచేయాలని నిర్ణ యించారు. గుంటూరు-1డిపోలో వీటిని ప్రయో గాత్మకంగా అమలు చేయగా,ఆ బ్యాటరీ బ్యాకప్ బాగున్నట్లు గుర్తించారు. దీంతో అన్ని డిపోల్లోని స్త్రీశక్తి పథకం అమలవుతున్న బస్సుల్లో కం డక్టర్లకు ఈ పవర్ బ్యాంకులు ఇవ్వనున్నారు.

## ప్రపంచ తెలుగు మహా సభలకు సిఎం చంద్రబాబు: గజల్ శ్రీనివాస్



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 3 వ ప్రపంచ తెలుగు మహా సభలకు సీఎం చంద్ర బాబు హాజరవు తున్నారు. గుంటూరులో జనవరి నెల 3,4,5 తేదిల్లో శ్రీసత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణంలో జరుగను న్నాయి.ఈ సభలో భాగంగా మూడవరోజు జనవరి 5వ తేదీ సా యంత్రం5 గంటలకు జరిగే సమాపనోత్సవానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నట్లు పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు తెలుగు మహా సభల ప్రత్యేక సంచిక ఆంధ్ర మేవ జయతే, అలాగే 3 వ ప్రపంచ తెలుగు మహా సభల పోస్టల్ కవర్‌ను నారా చంద్ర బాబు నాయుడు విడుదల చేస్తారని సమన్వయ కర్తలు పి. రామచంద్ర రాజు, వాసిరెడ్డి విద్యా సాగర్ లు తెలిపారు.

## అయోధ్యకు సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్27:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదివారం అయోధ్యలో పర్యటించ నున్నారు. శ్రీరామ జన్మభూమిలో కొలువుదీరిన బాలరాముడిని ఆయన దర్శించుకోనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ముఖ్యమంత్రి కార్యాలయం అధికారిక షెడ్యూల్‌ను విడుదల చేసింది.షెడ్యూల్ ప్రకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బయ లుదేరి ఉదయం 11 గంటలకు అయోధ్య చేరు కుంటారు.అనంతరం నేరుగా శ్రీరామ జన్మ భూమి కాంప్లెక్స్‌కు వెళతారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 2:30గంటల వరకు, ఆయన ఆలయ ప్రాంగణంలోనే గడపనున్నారు.

## వారం - వర్జ్యం

28-12-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి ఉ.11.56, మూల కార్తె
ఉత్తరభాద్ర ఉ.8.41, రేవతి ఉ.7.41
వర్జ్యం : రా.8.11-9.42
దు.సా.4.11-4.56
రాహుకాలం - సా.4.30-6.00

## వారాఫలం

**మేషం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వస్తులాభం.సోదరుల కలయిక.

**వృషభం:** ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి. శత్రువులు సైతం మిత్రులుగా మారతారు.సభలలో పాల్గుంటారు.

**మిథునం:** మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొనే పనులు పూర్తిచేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**కర్కాటకం:** సంతాన విషయమై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. క్రమశిక్షణను పాటించడం వలన లాభపడతారు.

**సింహం:** మీలోని ప్రతిభా పాటవాలు వెలుగుచూసే దిశగా ప్రయాణం సాగిస్తారు. సంఘసేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య:** ఒకానొక రహస్య సమాచారం తెలుసుకుంటారు. జీవిత భగస్వామితో చర్చలు జరిపి కొన్ని ముఖ్య నిర్ణయాలు చేస్తారు.

**తుల :** విధుల నిర్వహణలో, వ్యాపార రంగాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరాధనలు, యాత్రలు సంభవము.

**వృశ్చికం:** దూరప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**ధనుస్సు:** మాటపట్టింపులతో ఎంతో కాలంగా దూరమైన సన్నిహితులను కలుసు కుంటారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**మకరం:** ముఖ్యకార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. వస్త్రాలాభం.

**కుంభం:** సంఘంలోని పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. స్వల్పధన లాభం. వాహన సౌలభ్యం.

**మీనం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమా చారం తెలుసుకుంటారు. రాజకీయ పరపతి పెరుగుతుంది. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ముగ్గురు పట్టణ ప్రణాళికాధికారుల సస్పెన్షన్ కొనసాగింపు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావుకు చెందిన వాణిజ్య సముదాయ భవనాన్ని అక్రమంగా కూల్చివేసిన ఘటనలో ముగ్గురు పట్టణ ప్రణాళిక అధికారులు సస్పెన్షన్‌ను కొనసాగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. టౌన్ సర్వే నెంబరు 5/1,5/3లో నిర్మాణంలో భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా,సంబంధిత పోర్టల్‌లో నోటీసు కూడా పెట్టకుండా 2021 ఏప్రిల్ 25న మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) అధ్వర్యంలో కూల్చివేశారు. ఎంఎల్ఏ ఫిర్యాదుపై విచారణ చేయించిన ప్రభుత్వం జీవీఎంసీ జోన్-6, డిప్యూటీ సిటీ ప్లానర్ (డీసీపీ),టి.నరేంద్రరెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) ఎస్.వరప్రసాద్,టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఒ) ఎస్.వినయ్‌ప్రసాద్‌ని ఇప్పటికే సస్పెండ్ చేసింది. దీనిపై తాజాగా సమీక్షించిన ప్రభుత్వం ముగ్గురు అధికారుల సస్పెన్షన్‌ను కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రాజకీయాలు అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు

## - హోం మంత్రి అనిత



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధికి ఆటంకం కల్గించేందుకు వైకాపా నేతలు ఎంతకైనా దిగజారుతున్నారని మంత్రి అనిత విమర్శించారు. జంతు బలులు చేసి...ఉన్మాదుల్లా తయారవుతున్నారని మండిపడ్డారు. బహిరంగ ప్రదేశాల్లో జంతుబలి చేయడం నేరమని, వచ్చే ఎన్నికల్లో మేం గెలిస్తే మీ పరిస్థితి ఇదేంటూ నినాదాలు ఇవ్వడం దారుణమని అన్నారు. వైకాపా శ్రేణులు ఏం చేసినా ఆ పార్టీ నాయకుడు నోరు తెరచి తప్పని చెప్పడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'రాజకీయాలను అడ్డం పెట్టుకుని రౌడీయిజం చేస్తున్నారు. జగన్ ఫ్లెక్సీలకు రక్తాభిషేకం చేయడం ఉన్మాదం కాదా? రాష్ట్రాభివృద్ధికి ఆటంకాలు కల్గించేందుకు కుట్రలు చేస్తున్నారు. చిన్న పిల్లల్ని కూడా సైకోలు,ఉన్మాదుల్లా తయారుచేస్తున్నారు. టీనేజ్ పిల్లల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారు. రాజకీయ నేతల ఉద్దేశాలు కూడా పిల్లల తల్లిద ండ్రులు ఆలోచించాలి.ఆస్తి గురించి సొంత తల్లి,చెల్లిలిపై కేసులు పెట్టిన వారు మీ పిల్లల్ని రక్షిస్తారా? పిల్లలు రోడ్డుపైకి వచ్చి... నరుకుతాం.... చంపుతాం అంటు న్నారు. తమ పార్టీ నేతలు చేసింది తప్పని జగన్ చెప్పలేదా? వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అనేక దారుణాలు జరిగాయి. అధికారం కోల్పోయినా మరో రకం దారుణాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వాటిని ఖండించలేదంటే జగన్ అసలు మనిషేనా' అని అనిత మండిపడ్డారు.

## విజయవాడలో విషాదం.. వృద్ధుడి ప్రాణాలు తీసిన చపాతీ ముక్క

**విజయవాడ, డిసెంబర్ 27:** చపాతీ ముక్క వృద్ధుడి ప్రాణాలు తీసింది...ఈ ఘటన విజయవాడ చిట్టినగర్‌లో జరిగింది. కెఎల్‌రావు నగర్‌కు చెందిన తోట ప్రసాద్ రోజు మాదిరిగా శుక్రవారం సాయంత్రం చపాతీ తినేందుకు రెడీ అయ్యారు. అయితే తినడం ప్రారంభించిన కొద్దిసేపటికే చిన్న చపాతీ ముక్క గొంతులో ఇరుక్కుంది. బయటకు తీసేందుకు ప్రసాద్ చాలా ప్రయత్నం చేశారు. ఇంతలో ఊపిరి తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కిందపడిపోయి గిలగిలా కొట్టుకుంటున్నారు. కుటుంబ సభ్యులు గమనించి నీళ్ళు తాగించారు. అయితే ఫలితం లేకపోవడంతో వెంటనే 108ని పిలిపించి ఆస్పత్రికి తరలించారు. ఈలోపే వృద్ధుడు తోట ప్రసాద్ మృతి చెందారు.వైద్యులు పరీక్షించి ప్రసాద్ చనిపోయారని తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

## గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి నిర్ణయం వాయిదా : మంత్రి నారాయణ

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:**గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనను ప్రస్తుతానికి రాష్ట్ర ప్రభుత్వం పక్కన పెట్టింది. విజయవాడ,తిరుపతికి గ్రేటర్ హోదాకు సంబంధించి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని పురపాలక శాఖ మంత్రి నారాయణ చెప్పారు. జనగణన పూర్తయ్యే వరకు డీ లిమిటేషన్ చేయకూడదని కేంద్రం ఆదేశాలున్నాయని, అందుకే ఈ ప్రక్రియను వాయిదా వేయాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. 'జనగణనకు ముందు విలీనానికి ఇబ్బందులు ఉన్నాయని సిఎం చంద్రబాబు చెప్పారు. జన గణన పూర్తయిన తర్వాతే గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనపై నిర్ణయం ఉంటుంది' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారని మంత్రి నారాయణ తెలిపారు. రెండు నగరాలకు మహర్దశ ఉందన్నారు.విజయవాడ నగరాన్ని అద్భుతనగరంగా తీర్చిదిద్దేదిశలో ఇప్పటికే ఎన్నో నిధులు కేటాయింపుతో పాటు. పర్యాటక హంగులు కల్పించామన్నారు.



మీడియా సమావేశంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ

# మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరం

## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ

**విజయవాడ డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ, భద్రత అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. రాజకీయ పార్టీలు, వృత్తి పరమైన సంస్థలలో "పోష్ చట్టం" అమలు అవసరం అనే అంశంపై మహిళా కమిషన్ కార్యాలయంలో న్యాయవాదుల సౌజన్యంతో అభిప్రాయ వ్యక్తీకరణ జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు పని ప్రదేశాల్లో మహిళల రక్షణ, భద్రతపై అనేక తీర్పులు వెలువరించిందన్నారు. చట్టం అమలులో ఇంకా పూర్తి స్థాయి శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని అన్నారు. పని ప్రదేశంలో రక్షణ లేదనే భావన ఇప్పటికీ ఉందని, ఇది రాజకీయ పార్టీలలోనూ, బార్ అసోసియేషన్ లలోను, విద్యా సంస్థలు తదితర అన్ని ప్రదేశాల్లో అమలు జరగాలని చర్చించడం జరిగిందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని చెప్పారు. అసంఘటిత రంగంలో పరిస్థితులు కూడా అంచనా వేయవచ్చన్నారు. చట్టాలను ఒక్కొక్కరు ఒక్కో విధంగా విశ్లేషణ చేయడం జరుగుతుందన్నారు. లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, అయినా కేసులు తక్కువ నమోదు అవుతున్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు కూడా వర్క్ ప్లేస్ గా వస్తుందని చెప్పారు. లైంగిక వేధింపులు పెరగటం, మహిళల రక్షణ, భద్రత అంశాలపై ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలలో పోష్ చట్టం అమలుపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. విద్యా సంస్థలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్, విద్యార్థుల ఆత్మహత్యలు వంటి వాటి పట్ల ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళమని, విద్యా సంస్కరణలను ప్రభుత్వం చేపట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో బాగా జరుగుతుందని అన్నారు. చిన్నతనం నుండే సరైన ఆలోచన కల్పించడం వలన లైంగిక వేధింపులు వంటి సమస్యలు ఉత్పన్నం కావని అభిప్రాయపడ్డారు. సామాజిక కళంకం కలుగుతుందనే ఆలోచనతో బయటకు చెప్పకుండా ఉండటం కూడా జరుగుతుందని చెప్పారు. కుటుంబాల్లో ఆలోచన విధానం మరాలన్నారు. సీనియర్ న్యాయవాది రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నివారణకు సుప్రీం కోర్టు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. మహిళా చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయనే నెపంతో ఆ చట్టాలను నిర్వీర్యం చేయకూడదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా చట్టాలను మార్పు చేసి అమలు చేయాలని అన్నారు. పని ప్రదేశం నిర్వచనం విస్తృతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, క్యాంటీన్, బార్ అసోసియేషన్ లు, డిజిటల్ ప్లాట్ ఫామ్ లు తదితర అన్ని ప్రదేశాలు పని ప్రదేశంగా ఉంటుందని చెప్పారు. రాజకీయ పార్టీలు, బార్ అసోసియేషన్ లు ప్రజల కంటే దూర దృష్టి కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఇప్పటికే పాటిస్తున్నాయని పేర్కొన్నారు. 20 శాతం మహిళలు న్యాయ వ్యవస్థ లో ఉన్నారని, క్రింద స్థాయి కోర్టులలో 50 శాతం వరకు ఉన్నారని తెలిపారు. పని ప్రదేశంలో మహిళలకు రక్షణపై విశ్వాసం కలిగించాలన్నారు. "చదువుకున్న వారమే, విజ్ఞాన వంతులమే" అయినా ఎందుకు వేధింపులు జరుగుతున్నాయి.

# మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసిన అయేషా మీరా తల్లిదండ్రులు

## - తమ కుమార్తె పేరుతో విద్యాసంస్థ, ట్రస్టు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిది** అయేషా మీరా హత్య కేసులో ఇప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ అయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, బాషా మహిళా కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2007 డిసెంబర్ 27న 19 సంవత్సరాల బీ.ఫార్మసీ విద్యార్థిని అయేషా మీరా అత్యంత దారుణంగా హత్యకు గురైంది. ఈ ఘటన జరిగి నేటికి 18 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటివరకు అసలు నేరస్తులకు శిక్ష పడకపోవడం బాధాకరమని వారు తెలిపారు. సీబీఐ నివేదిక ప్రకారం కీలక సాక్షాలను ధ్వంసం చేసి, తప్పుడు దర్యాప్తు ద్వారా అమాయకుడైన పిడతల సత్యం బాబును కేసులో ఇరికించారని పేర్కొన్నారు. తొమ్మిది సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన అనంతరం సత్యం బాబు నిర్దోషిగా విడుదలై, సత్యమేవ జయతే అని లోకానికి చాటిచెప్పారని గుర్తు చేశారు. అయితే అమాయకుడు విడుదల కావడం సరిపోదని, అసలు నేరస్తులకు కఠిన శిక్ష పడాలని మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, అయేషా మీరా తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. ఈ న్యాయపోరాటం ఫలితంగా 2018లో ఉమ్మడి హైకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు ప్రారంభమైందన్నారు. సీబీఐ దర్యాప్తులో రాజకీయ నాయకుల కుటుంబాలకు సంబంధించిన కీలక సాక్షాలు మాయం చేసినట్టు వెలుగులోకి వచ్చిందని, నేరస్తులను కాపాడేందుకు కొందరు అధికారులు ప్రయత్నించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే 2025 జూన్ 25న హైకోర్టులో సీబీఐ సమర్పించిన సీల్డ్ కవర్ నివేదిక తీవ్రంగా నిరాశపరిచిందని తెలిపారు. అప్పటి నుంచి న్యాయం కోసం ఎదురుచూస్తున్న తమకు ఇది తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. అయేషా మీరా హత్య జరిగిన సమయంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా ఉన్నారని, ఆ సమయంలో తెలుగుదేశం పార్టీ అయేషా మీరా తల్లిదండ్రులకు అండగా నిలిచి రాష్ట్రవ్యాప్తంగా సభలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించిందని గుర్తు చేశారు. అయేషా మీరా చనిపోయిన రోజును స్మరణ దినంగా ప్రకటించాలని, ఆమె పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, హక్కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు పాల్గొని అయేషా మీరా కుటుంబానికి మద్దతు ప్రకటించాయి.

# భారీగా ప్రచార ఆర్భాటం!

## - తొలి మూడురోజులు తిరుమలలో భక్తుల్ని కట్టడి చేస్తాయా?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** యేడాదికి ఆఖరు రోజులు...కొత్తసంవత్సరంలో కలియుగ వైకుంఠ వాసుడి దివ్యమంగళస్వరూపాన్ని దర్శనం చేసుకుంటే అంతా శుభాలు కలుగుతాయనే ప్రగాఢ విశ్వాసం,దానికంటే ముందే డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, 31 వైకుంఠద్వాదశి ఘడియల్లో వైకుంఠవాకిలి ప్రవేశంతో మోక్షం కలుగుతుందనే భక్తకోటి ఆశలు. వైకుంఠద్వార దర్శనాలకు ముందుగానే మూడురోజులకు ఆన్‌లైన్‌లో జారీచేసిన 1.76లక్షలు టోకెన్లు అందుకున్న భక్తులకు మాత్రమే ఆలయం లోపలకు అనుమతినిస్తామని, లేకుంటే కొండపై ఉండవచ్చనేది టిటిడి వర్గాలు హోరెత్తిస్తున్న ప్రచారం. ఈ ప్రచారానికే లక్షలాదిరూపాయలు మంచినీళ్ళలా వ్యయం చేసేశారు. భారీ ఎత్తున ప్రచార ఆర్భాటాలు జోరుగా చేపట్టిన టిటిడి పాలకమండలి, అధికారులు ఎంతవరకు భక్తుల్ని చైతన్యంచేసి తిరుమలపైకి చేరుకుంటే కట్టడిచేయగలరనేది వీడని అంతర్మథనం భయం. పైగా తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠవాకిలి దర్శనాలకు గోవిందమాలలు ధరించిన భక్తులతోబాటు తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రతి ఏడాది రావడం పరిపాటి. 2021 సంవత్సరం వరకు కేవలం రెండురోజులు వైకుంఠవాకిలి తెరచి ఉంచి దర్శనాలు చేయించే సందర్భంలోనే లక్షలసంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకుంటే ఔటర్‌రింగురోడ్డునుండి నారాయణగిరి ఉద్యావనాల షెడ్లల మీదుగా వైకుంఠమ్ 2 క్యాకాంప్లెక్స్ ద్వారా 1.70లక్షల మంది వరకు భక్తులకు ప్రశాంతంగా, ప్రణాళికా బద్ధంగా మోక్షమార్గం దర్శనం చేయించేవారు. అదీ పూర్తిగా ఆ 48గంటలు టిటిడి అధికార గణం, జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తే సకల సదుపాయాలతో చిన్నపాటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసేవారు. గత నాలుగేళ్ళు తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేసిన అప్పటి టిటిడి పాలకమండలి, అధికారులు ఏరోజుకారోజు దర్శన టోకెన్లు ఉన్న భక్తులనే తిరుమలకు అనుమతించారు. పైగా టోకెన్‌లేని భక్తులను తిరుపతి అలిపిరి వద్ద కట్టడిచేయగలిగారు. అయితే ఈ ఏడాది జనవరిలో వైకుంఠవాకిలి దర్శనాలు చేయించేందుకు అదే విధానం అమలుచేసి చివరకు అటు టిటిడి వర్గాలు, ఇటు పోలీసువర్గాల క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొరవడటంతో పెద్ద తప్పిదాలతో ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలిసిందే. ప్రస్తుతం పదిరోజుల వైకుంఠద్వార దర్శనం




ఇ డిప్ టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం అని జోరుగా ఫ్లెక్సీలు, ఆటోలకు పోస్టర్లు అంటించిన టిటిడి

విధానం అమలుచేస్తుండటంతో భక్తులను కొండకు రమ్మని పిలుస్తున్నా ,అత్యంతపవిత్రమైన తొలిమూడురోజులు 30,31,జనవరి 1 మాత్రం ఆన్‌లైన్‌లో టోకెన్లు ఉన్న వారికి మాత్రమే ఆలయంలోనికి ప్రవేశం కల్పిస్తామని టిటిడి ప్రకటనలు సామాన్యభక్తుల్లో, మరీ ముఖ్యంగా స్థానిక భక్తుల్లో ఒకింత ఆశ్చర్యపరుస్తోంది. పైగా చేసిన అభిప్రాయ బేధాల పొరబాట్లకు వెరసి ఒకింత పెద్ద ఎత్తున లక్షలాదిరూపాయలు ఖర్చుచేసి అవగాహన లేని ప్రచార ఆర్భాటంతో టిటిడి వర్గాలుచేతులుదులుపుకునే ప్రయత్నం చేస్తోందనడంలో ఎలాంటి సందేహం లేదనే విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికే తిరుమలలో భక్తజనసంద్రం కొనసాగుతోంది. పైగా ఈ రద్దీ నెలాఖరు వరకు ఇలానే ఉంటుందనేది టిటిడి ఉద్యోగుల వాదన.



విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడిన జగ్గారెడ్డి

## రాష్ట్ర విభజన వద్దని చెప్పాను : జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన దురదృష్టకరమని కాంగ్రెస్ సీనియర్ నేత,పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.రాష్ట్ర విభజనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన జగ్గారెడ్డి...తాను రాష్ట్ర విభజనను వ్యతిరేకించినట్లు పేర్కొన్నారు. అప్పుడు రాష్ట్ర విభజనకు చంద్రబాబు, జగన్ కూడ అనుకూల లేఖలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇక విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై మాట్లాడుతూ...సిఎం చంద్రబాబునాయుడు, మాజీ సిఎం జగన్,పవన్ కళ్యాణ్ ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీ ఆడమన్నట్లు ఆడుతున్నారని మండిపడ్డారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని మరోసారి గుర్తు చేశారు జగ్గారెడ్డి, పార్లమెంటులో మాకు 20 మంది ఎంపీలను ఇస్తే..స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపుతామని ధీమా వ్యక్తం చేశారు. ఏపీ ,టీజీ రాష్ట్రాలు కీలకంశాల్లో ఏకీభవంతో వ్యవహరించాలని,ఉభయ రాష్ట్రాలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టుకోవాలన్నారు.

## గిరిజనుల కోసం అన్ని ఐటిడిఎలకు ట్రైకార్ ద్వారా రూ.13.70 కోట్లు విడుదల: మంత్రి సంధ్యారాణి



**విజయవాడ,డిసెంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:**..గిరిజన రైతుల కోసం అన్ని ఐటిడీఏలకు ట్రైకార్ ద్వారా రూ.13.70 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు.ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు.గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.తాజాగా మరల ఐటిడీఏ ద్వారా 90 సబ్సిడీ తో పరికరాలు మంజూరుచేసారన్నారు. గత జగన్ ప్రభుత్వం ట్రైకార్ రుణాలు ఆపి గిరిజనులకు అన్యాయం చేసిందన్నారు. గిరిజన కుటుంబాల జీవనోపాధి బలోపేతం కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాల అమలు చేస్తున్నామన్నారు.,.లబ్ధిదారులకు వ్యవసాయ జీవనోపాధి పరికరాల పంపిణీ ద్వారా రైతులకు మేల జరుగుతున్నారు. గిరిజన రైతులకు అందజేత రైతుల శ్రమ తగ్గించి ఉత్పాదకత పెంచేందుకు .ట్రాక్టర్లు మినీ ట్రాక్టర్ల.. మంజూరు చేస్తున్నామన్నారు. గిరిజనుల ఉత్పత్తులు మార్కెట్‌కి సులభంగా చేరేందుకు రవాణా కోసం ట్రక్కులు.అందజేస్తున్నామన్నారు. పంటలు మరియు నిల్వ సామగ్రి రక్షణ కోసం టారపాలిన్‌లు పంపిణీ జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులు వేగంగా సాగేందుకు .ఆయిల్ ఇంజిన్లు మంజూరు చేసామన్నారు. గిరిజన కుటుంబాల అదనపు ఆదాయం కోసం పెద్ద ఎత్తున ..గోకులాలు.. మంజూరు చేసినట్లు తెలిపారు.

## కైలాసగిరి రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఇఒ

### శివరాత్రి లోపు పూర్తి చేయాలంటూ ఆదేశాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలంటే అభివృద్ధి పనులు పరుగులు తీస్తాయి. యుద్ధ ప్రాతిపదికపై పనులు సాగుతాయి. గత ఏడాది శివరాత్రి సందర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి అమలు చేసారు.

కాగా కొన్ని పెద్ద పనులు వివిధ కారణాలతో జాప్యం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఈ పనులకు సంబంధించి ఆలయ ఇఒ బాపిరెడ్డితో సమీక్షించారు. శివరాత్రి వస్తుంది కాబట్టి పనులు సత్వరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దాంతో ఇఒ ఇంజనీరింగ్ అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన పలుప నులను పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## 'వైకుంఠ' వాకిలి దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు

### - నేటి నుండి ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు
### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,డిసెంబర్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** మరో 48 గంటల్లో తిరుమల ఆలయంలో ప్రారంభం కానున్న పదిరోజుల వైకుంఠ వాకిలి దర్శనాలకు విచ్చేసే భక్తులకు విస్తృత ఏర్పాట్లుచేపట్టినట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్లలో తాగునీటికొళాయిలు, నీళ్ళడ్రమ్ములు, అన్నప్రసాదం పంపిణీకి మొబైల్‌వ్యాన్లు సౌకర్యాలు కల్పించామన్నారు. భక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని క్యూలైన్లలో పలు మార్పులు చేపట్టామని తెలిపారు. క్యూలైన్లలో భక్తులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. వైకుంఠద్వార దర్శనాలకు తరలివచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం అన్ని విభాగాల అధికారులు ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆరోగ్యవిభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, ఇఇ శ్రీనివాసులు, డిఇ చంద్రశేఖర్, ఐటి డిప్యూటీ జీఎం వెంకటేశ్వర్లునాయుడు,సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి శిలాతోరణం వద్దనుండి వైకుంఠమ్ 2 వరకు క్యూలైన్లను తనిఖీ చేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టామన్నారు. క్యూలైన్లకు అనుసంధానంగా అదనపుమరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. భక్తుల కోసం టిటిడి అందుబాటులో ఉంచిన సదుపాయాలను వినియోగించుకునేందుకు వీలుగా వివిధ భాషల్లో సూచికబోర్డులను కూడా క్యూలైన్లలో,ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని ఆయన కోరారు. కాగా నేటి నుండి జనవరి 7వతేదీ వరకు ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దు చేశామన్నారు. భక్తులు టిటిడికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇ డిప్ టోకెన్ పొందిన భక్తులు నిర్దేశిత సమయం ప్రకారం,ఆరోజుల్లోనే ,ఆయా ప్రాంతాల్లో క్యూలైన్ వద్దకు రావాలని ,క్యూలైన్‌ద్వారా వైకుంఠద్వార దర్శనం పొందడానికి ప్రణాళికను రూపొందించుకోవాలని కోరారు.

## అంతా మంచి జరగాలని వేడుకున్నా

### శ్రీవారి దర్శనంలో మాజీ గవర్నర్ నరసింహన్



**తిరుమల,డిసెంబర్ 27పభాత వార్తప్రతినిధి:** అదే భక్తిభావం...భగవంతునిపై తదేక ధ్యాస వెరసి సాంప్రదాయ దుస్తుల్లో కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని మాజీ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ దంపతులు దర్శించుకున్నారు. ధనుర్మాసంలో ,నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభానికి ముందు తిరుమలకు రావడం, స్వామివారిని దర్శించుకోవడం శుభకరమని, అంతా మంచిజరగాలని ఆకాంక్షించినట్లు నరసింహన్ తెలిపారు. శనివారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం స్వామివారి నైవేద్యవిరామసమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు.తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు ు తీర్చుకున్నారు. ఆలయంలోపల వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అది కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో ఏర్పాట్లు, దర్శన సౌకర్యం బావుందన్నారు.

## భగవంతుని ఆశీస్సులందుకున్నాం: ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 27పభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో శనివారం కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం కేంద్ర మంత్రి కృష్ణపాల్‌గురుజార్, డిఆర్‌డిఎ మాజీ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి, క్రికెటర్ కిరణ్‌శర్మ, సినీనటుడు ఆకాశ్‌దాస్‌నాయక్‌లు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## స్వచ్ఛంద పరిశుభ్రతకు కోల్‌కతా ఐటిసి సిబ్బంది



**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండను మరింత స్వచ్ఛతగా పరిశుభ్రంగా ఉంచడంలో తమవంతుగా స్వచ్ఛందంగా సేవచేసేందుకు కోల్‌కత్తా ఐటిసి కార్పొరేషన్ సిబ్బంది తిరుమలకు వచ్చారు. వందమంది కార్మికులు తిరుమలలో ఆలయం ముందు, మాఢ వీధులు, వైకుంఠం క్యూలైన్లలో స్వచ్ఛందంగా శుభ్రత చేస్తున్నారు.తిరుమల పరిశుభ్రతకు మారుపేరు. మరీ ఈ వందమంది సిబ్బందితో టిటిడికి సేవలందించి మరింత శుభ్రతను పాటించేలా, వైకుంఠ ద్వారదర్శనాల సమయంలో ఈ అదనపు సిబ్బంది సేవలు మరింతగా ఉపయోగకరంగా మారాయి.

## ఎర్రచందనం స్మగ్లర్ల మూలాలు కదిలించాం

### - 52మంది పరారీ స్మగ్లర్లనుపట్టుకున్నాం -1,872 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - టాస్క్‌ఫోర్స్ చీఫ్ సుబ్బరాయుడు



**తిరుపతి,డిసెంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** శేషాచలం అడవుల నుండి జాతీయ సంపద ఎర్రచందనం అక్రమరవాణా జరగకుండా పటిష్టవ్యూహంతో...పోలీసు,టాస్క్‌ఫోర్స్, అటవీశాఖ సిబ్బంది సమిష్టి కృషి అద్భుత ఫలితాలనిచ్చిందని తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌కు పాల్పడే స్మగ్లర్ల మూలాలను కదిలించామని, పరారీలో ఉన్న 52మంది స్మగ్లర్లను పట్టుకోగలిగామని వెల్లడించారు. పటిష్టమైన నిఘాతో పలురకాలుగా కేసుల్లో, అక్రమంగా రవాణా చేస్తూ 1,872 ఎర్రచందనం దుంగలు, 35,476 కిలోల బరువున్నవి సీజ్‌చేయడం జరిగిందన్నారు. శనివారం తిరుపతి కపిలతీర్థంలోని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో ఆ విభాగం ఎస్పీ శ్రీనివాసులు,అదనపు ఎస్పీ కులశేఖర్, సిసిఎఫ్ ఎస్.శెల్వం, డిఎఫ్ఒ వి.సాయిబాబా, ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్ఒ రామకొండారెడ్డి, ఆర్ఎస్ఎఎస్‌టిఎఫ్ జె.కులశేఖర్, డిఎస్పీ వి.శ్రీనివాసరెడ్డి, షరీఫ్, ఎసిఎఫ్ శ్రీనివాస్‌తో కలసి ఎర్రచందనం అక్రమరవాణాకు తీసుకున్న చర్యలు గురించి వివరించారు. ఏడాది వార్షిక ప్రణాళికను వివరించారు. 2025లో ఎర్రచందనం పరిరక్షణ, సమర్ధవంతమైన అమలు చర్యలు,అన్ని శాఖల మధ్య అంతర్‌రాష్ట్ర సమన్వయం,బలమైన గూడాచారి వ్యవస్థ కఠిన న్యాయ అనుసరణ ద్వారా ఎర్రచందనం స్మగ్లర్లను పట్టుకోగలిగామన్నారు. రికార్డుస్థాయిలో సీజ్‌లు,అరెస్ట్‌లు,వారెంట్ల అమలు,అత్యధిక శిక్షలు, పిడి యాక్టు నమోదు చేయడం జరిగిందన్నారు. 2025లో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు. కర్నాటకప్రాంతాల్లో భారీగా పట్టుబడిన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంలో టాస్క్‌ఫోర్స్ అద్భుతమైన ప్రతిభ చూపిందని జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు, ఆశయాల మేరకు శేషాచలంలో పూర్తిస్థాయిలో ఎర్రచందనం పరిరక్షణకు మరింతగా అంకితభావంతో పనితీరుసాగిస్తామని చెప్పారు.

28-12pg4.qxd:28-12pg4.qxd 1/1/02 5:49 AM Page 1



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశ వ్యాప్తంగా రబీ సీజను ముమ్మరంగా సాగుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో తెలంగాణ వ్యాప్తంగా 68.67 లక్షలఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయనున్నారు. ఈ సీజనులో వరి 51.48 లక్షల ఎకరాల్లో వేస్తా రని అంచనా. ఇందుకుగాను కేంద్రం 20.10 లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయిం చింది. ఇందులో 10.25లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఎపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్‌ఓపి,60వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయి. ఇక సకాలంలో పంట లకు సరిపడ ఎరువులను సరఫరా చేయడం కేంద్రానికి భారంగా మారింది.పంటఅధికంగా దిగుబడి రావాలని ఎకరానికి రెండు బస్తాలు వినియోగించాల్సి ఉంటే నాలుగు బస్తాలు చల్లుతున్నారు. దీంతో వ్యవసాయ శాఖ భా వించి నేరుగా బస్తాలు పంపిణీ చేయకుండా యాప్ ద్వారా బస్తాలు బుకింగ్ చేసుకుంటే ఇస్తామనే విధానం తీసుకొచ్చింది. అదే విధం గా ఇటీవల కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ఒప్పందాల్లో భాగంగా దేశవ్యాప్తంగా రానున్న నాలుగైదు ఏళ్లలో యూరియా వాడకం తగ్గి స్తామని ఒప్పందం చేసుకుంది. దీంతో ఆయా రాష్ట్రాలు దశలవారీగా యూరియా వినియో గం తగ్గేలా ప్రయత్నాలు మొదలు పెట్టాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ లోని ఆదిలాబాద్,జనగామ,మహబూబ్‌నగర్, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో ప్రయోగాత్మ కంగా వ్యవసాయ శాఖ యాప్ విధానాన్ని అమలు చేస్తోంది. అయితే నిరక్షరాస్యులు, స్మార్ట్ ఫోన్ లేనివారు,అవగాహన లేని పలు వురు రైతులు యూరియా యాప్ తెలియక తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. యూరి యా కోసం కొందరు స్మార్ట్ ఫోన్ కొంటున్నా, దాన్ని వినియోగించే సాంకేతిక పరిజ్ఞానం రెతులకు ఉండటం లేదు. ఓటిపి విధానంతో ఎక్కడ అక్రమాలు జరుగుతాయనేది సంది గ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు.

# రబీలోనూ యూరియా కష్టాలు!

**సిహెచ్ వి వి రఘుబాబు**

ప్రస్తుత రబీ (యాసంగి) పంటలు సాగు చేస్తున్న రైతులకు మళ్లీ యూరియా కష్టాలు మొదలయ్యాయి. కేంద్రం సకాలంలో, సరిపడా సరఫరా చేయకపోవడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా లోపం, డిమాండ్ ఉన్న జిల్లాలకు కాకుం డా, అవసరం లేని జిల్లాలకు సరఫరా చేయడం, అవసరం లేని రాష్ట్రాలకు కేటాయించిన యూరియా తదితర ఎరువుల విషయంలో కేంద్రంపై వత్తిడి తెచ్చి తెలంగాణకు తెప్పించు కోవడంలో కార్యాచరణ లేకపోవడం వంటి కారణాలతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. దీనికి తోడు రాష్ట్రానికి వచ్చిన తర్వాత జిల్లాల అవసరాలను బట్టి పంపించే బాధ్యత వ్యవసాయ శాఖపైఉంది. అలా కాకుండా మంత్రులు, ఎమ్మె ల్యేలు బలాన్ని బట్టి తరలిస్తున్నారు. ఖరీఫ్ (వానాకాలం) పంటలు సాగు చేసిన రైతులకు యూరియా దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు యాసంగిలోనూ అవే పరిస్థితులు పునరావృతం అవుతున్నాయి. ఈ రబీ సీజన్‌లో 10.25 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని ఇండెంట్ ఇచ్చింది. ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నులు కూడా సరఫరా కాలేదు. రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల టన్నుల యూరియాలో 6 లక్షల టన్నులను అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని రాష్ట్ర సర్కార్ కోరింది. కాని కేంద్రం మాత్రం కేటాయింపులకు అనుగుణంగా సరఫరా చేయడం లేదు. ఇటీవల వరకూ1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయింది. అయితే యూరియా విషయంలో కేంద్రంపై వత్తిడి తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపడం లేదనే అభిప్రాయం రైతుల్లో ఉంది. ఇదే సమయంలో యూరియా వినియోగం రాష్ట్రంలో వ్యవసాయేతర వాటికి కూడా మళ్లిస్తున్నారు. ప్రధా నంగా పారిశ్రామిక అవసరాలు డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డిఇఎఫ్)ప్లాయ్వుడ్, పార్టికల్ బోర్డ్ వంటి వాటి తయారీలో యూరియా ముడి పదార్థంగా వాడడంతో దీనికి డిమాండ్ పెరుగుతోంది. అలాగే నల్లబజారు,అధిక ధరలు కూడా ఒక కారణం. సబ్సిడీ ధరల కంటే ఎక్కువకు అమ్మడానికి కొందరు డీలర్లు, సిండికేట్లు యూరియాను అక్రమంగా నిల్వ చేసి, పక్క రాష్ట్రాలకు లేదా పరిశ్రమలకు మళ్లిస్తున్నారు. దీనివల్ల రాష్ట్రంలో పంటలు పండిస్తున్న రైతులకు కొరత ఏర్పడుతుం ది. దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో యూరియా వినియోగం అంతంత మాత్రంగానే ఉంటుంది. దక్షిణాది రాష్ట్రాలను పరి గణనలోకి తీసుకుంటే యూరియా వినియోగంలో తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఖరీఫ్‌లో యూరియా, డిఎపి,



ఎంఒపి, కాంప్లెక్స్,ఎస్ఎస్‌పిని అత్యధికంగా కర్ణాటక 26.75 లక్షల టన్నులు వినియోగిస్తుండగా, అందులో ఒక్కయూరియా 11.17 లక్షల టన్నులు ఉంది. కర్ణాటక తర్వాత రెండో స్థానం లో ఉన్న తెలంగాణలో ఒక సీజన్‌లో మొత్తం 23.75 లక్షల టన్నుల ఎరువులు వినియోగిస్తుండగా, అందులో 9.80లక్షల టన్నులు యూరియా ఉంది. అదే కేరళలో వినియోగించే యూరియా కేవలం 52 వేల టన్నులు మాత్రమే. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో 6.22 లక్షల టన్నులు, తమిళనాడులో 4.37లక్షల టన్నులు, పాండిచ్చేరిలో 6 వేల టన్నుల యూరియా విని యోగిస్తున్నారు. ఇలా దేశంలో సౌత్ జోన్‌లో 32.15 లక్షల టన్నులు, వెస్ట్‌లో 61.71 లక్షల టన్నులు, నార్త్‌లో 67.13 లక్షల టన్నులు, ఈస్ట్‌లో 22.42 లక్షల టన్నులు, నార్త్‌ఈస్ట్ జోన్‌లో 1.98 లక్షల టన్నుల యూరియా వినియోగం జరుగుతోంది. ఎరువుల వరకూ ఎంత కావాలనే దానిపై రాష్ట్రాల నుంచి ఇండెంట్ కేంద్రానికి వెళ్తుంది. దాని ప్రకారం కేంద్రం ప్రణాళిక రూపొందించి రాష్ట్రాలకు ఎరువుల సరఫరా చేస్తుం ది. కొన్నిరాష్ట్రాల్లో యూరియా వినియోగం అంతంత మాత్రం గా ఉన్నా, వాటికి కేటాయింపులు జరపడం సర్వసాధారణం. కేంద్రం యూరియా కేటాయించిన సమయంలో తెలంగాణలో కొరత ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రాల నుండి మళ్లించేలా రాష్ట్ర సర్కార్ ప్రయత్నించాల్సి ఉంది. ఇందుకు వ్యవసాయ మంత్రితో సహా, ఆశాఖ అధికారులు కేంద్రంపై వత్తిడితేవాల్సి ఉండగా, ఆ దిశగా ప్రయత్నాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. కేంద్రానికి యూరియా కోసం లేఖలు రాయడం తప్ప వత్తిడి తేవడంలో తగినంత శ్రద్ధ చూపడం లేదు. గత రాష్ట్రప్రభుత్వ హయాంలో మిగులు రాష్ట్రాల్లోని యూరియా తెలంగాణకు సరఫరా అయ్యేలా కేంద్రంపై పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చిన సంఘటనలు ఉన్నాయి. అప్పటి వ్యవసాయ మంత్రి స్వయంగా ఢిల్లీ మకాం వేసి యూరియా రాష్ట్రానికి సరఫరా చేసేలా ప్రయత్నాలు చేసి సఫలీకృతులయ్యారు. కాని ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. కాగా యాసంగి రైతులకు యూరియా ఇబ్బందులు ఉండవని రాష్ట్ర వ్యవసాయ శాఖ చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం ప్రచారం చేసినా అది అంతగా రైతులకు అందుబాటులోకి రాకపోవడంతో చాలా చోట్ల మళ్లీ పాత పద్ధతి ద్వారానే సొసైటీల ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నారు. దీంతో యాసంగి సాగు చేసిన రైతులు సొసైటీల వద్దకు వెళ్లినా నిల్వలు లేకపో వడంతో పొరుగునే ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి బ్లాక్ మార్కెట్ లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అయితే ఇక్కడి రైతుల అవసరాన్ని గమనించిన అక్కడి వ్యాపారులు ధర పెంచి మరీ విక్రయిస్తున్నారు. అదనంగా రూ.500 వెచ్చించి కొనుగోలు చేస్తుండడంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. మరోపక్క రాష్ట్రంలో యూరియా కోసం రైతులు ఆందోళన బాట పడుతున్నారు. రైతు దినోత్సవం రోజున కూడా రైతులు యూరియా కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొన్నది. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలోని రైతు వేదిక వద్ద రైతులు యూరియా కోసం అధికారులతో గొడవకు దిగారు. వరంగల్ జిల్లా నెక్కొండలోని సొసైటీ వద్ద రైతులు ఆందోళనకు దిగారు. క్యూలో తోపులాట జరిగింది. హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో సొసైటీ వద్ద యాప్ నమోదు ఇబ్బందిగా మారడంతోఆధార్‌పై పంపిణీ చేశారు. మహ బూబాబాద్ జిల్లా చిన్నగూడూరులోని నగర మంచినే పంపిణీ చేశారు. వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి రైతువేదిక వద్ద రైతులు యూరియా కోసంఎదురుచూశారు. నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని గ్రోమోర్ కేంద్రం ఎదుట ప్రధాన రహదా రిపై రైతులు ధర్నా చేపట్టారు. సిరిసిల్ల జిల్లా వీర్నపల్లిలోని పీఏసీఎస్ వద్ద రైతులు బారులు తీరారు. యూరియా లోడ్ వచ్చిం దన్న విషయం తెలియడంతో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన రైతులు వందలాదిగా ఉదయమే తరలివచ్చారు. 900బస్తాలు రాగా 350మందికి రెండు నుంచి ఐదు బస్తాల వరకు అందజేశారు. చాలామందికి అందకపోవడంతో అసహనం వ్యక్తంచేశారు. ఈ నెల 25న యూరియా పంపిణీలో జాప్యంపై రైతులు మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టడంతో ఉద్రిక్త నెలకొంది. మహబూబాబాద్-తొర్రూర్ ప్రధాన రహదారిని దిగ్బంధించి ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. రాత్రి నుండి సహ కార సంఘం వద్ద గుమిగూడి, యూరియా కోసం ఎదురు చూస్తున్నారు. పంపిణీకి స్పష్టత లేకపోవడంతో,వారు కార్యా లయం వెలుపల చలిలో గడిపారు. తమవంతు గుర్తుగా తమ పాదరక్షలను క్యూలో ఉంచి, రాత్రంతా మంటలు వేసుకుని చలి తీవ్రతనుండి కాపాడుకునే ప్రయత్నం చేశారు. కామారెడ్డి జిల్లా కాచాపూర్‌లో యూరియా కొరత ఏర్పడింది. సొసైటీ గోదాంకు 444బస్తాల యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతులు వేకువజామున నుంచే చెప్పులను క్యూలో పెట్టి నిల్చు న్నారు. ఇప్పటికైనా రాష్ట్ర వ్యవసాయ శాఖ యూరియా తదితర ఎరువులను కేటాయింపులను మించి సాధించడంలో కేంద్రంపై పెద్ద ఎత్తున వత్తిడి తేవాల్సి ఉంది.

రాష్ట్రం

మహారాష్ట్ర

# ‘బాహుబలి’ ఎవరో!

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికలు వచ్చినపుడే పార్టీల అసలు స్వరూపాలు బయట పడతాయి. పార్టీల అసలు రంగు లేమిటో కూడా అప్పుడే తెలు స్తాయి. మహారాష్ట్రలో ఇప్పుడు కనిపిస్తున్న దృశ్యం అటువంటిదే. తాజాగా జరిగిన మునిసిపల్ కౌన్సిల్, నగర పంచాయతీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి విజయ కేతనం ఎగుర వేసింది. అదే సమయంలో విపక్ష మహావికాస్ అఘాడి ( ఎమ్వీఎ)కి చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లయింది. మహాయుతి కూటమిలో బిజెపి ఎక్కువ ఆనందోత్సాహాల్లో తేలియాడు తోంది.ఇక తమను ఎదిరించే వారే లేరనీ, మిత్ర పక్షాలను ఓ పట్టు పట్టాలనీ భావించింది. మహా యుతిలో మరో రెండు ప్రధాన పక్షాలున్నాయి. మాజీ ముఖ్యమంత్రి షిండే నాయకత్వం లోని శివసేన, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ నాయ కత్వం లోని ఎన్సీపి. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి ఘన విజయం సాధించడంతో ఆ కూటమికి పట్ట పగ్గాలు లేకపోయాయి. అంతకు ముందు సిఎం గా ఉన్న షిండే డి.సిఎంగా ఉన్న ఫడ్నవిస్ స్థానాలు తారుమారై ఎన్నికల అనంతరం ఫడ్నవీస్ సిఎం అయ్యారు. వ్యూహచతురుడైన ఫడ్నవీస్ సారథ్యంలో ఇప్పుడు స్థానిక ఎన్నికలు కూడా విజయ ఢంకా మోగించాయి. అయితే సమస్యలు అక్కడి నుంచే మొదలయ్యాయి. అంతకు ముందు సిఎంగా అధికారం చెలాయిం చిన షిండే అసెంబ్లీ ఎన్నికల తర్వాత కలుగులో ఎలుకలా ఉండిపోవలసి వచ్చింది. తనకు మళ్లీ సిఎం సీటే కావాలని పట్టుపట్టినా నెరవేరకపోవ డంతో మళ్లీ అవకాశం కోసం ఆయన ఎదురు చూస్తున్నారు. కూటమిలోని మరో మిత్రపక్షమైన అజిత్ ఎన్సీపి కూడా పెద్ద డిమాండ్లే చేసినా వాటికి భారీగానే కోతలు పడ్డాయి. తన కుమా రునిపై గల అవినీతి ఆరోపణల కారణంగా అజిత్ బిజెపి చెప్పినట్లు వినవలసి వచ్చింది. కానీ షిండేతో పాటు అజిత్ లో కూడా ఇటీవల అసంతృప్తి సెగలు రగులుతున్నాయి. తాజాగా జరిగిన ఎన్నికల్లో మొత్తం 288 సీట్లలో బిజెపి కి అత్యధికంగా 132, షిండే శివసేనకు 57, అజిత్ ఎన్సీపీకి 41 లభించాయి. అంటే మహా యుతికి మొత్తం అత్యధికంగా 235 సీట్లు దక్కాయి. అదే ఎన్నికల్లో ఎమ్వీఎలోని ఉద్ధవ్ శివసేనకు 20 సీట్లు మాత్రమే రాగా, కాంగ్రెస్ కు 16, పవార్ ఎన్సీపీకి 10 సీట్లు మాత్రం లభించాయి. అంటే మహారాష్ట్రలో కూడా ప్రతి పక్షమన్నది సోదిలోకి లేకుండా పోయింది. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మహాయుతి కూటమి మూడింట రెండు వంతుల మెజారిటీని కైవసం చేసుకుంది. బిజెపి సొంతం గా 207 సీట్లలో నెగ్గిం దని సిఎం ఫడ్నవీస్ ప్రకటించారు. అధికార కూటమిలోషిండే శివసేన 53, అజిత్ ఎన్సీపి 37 చోట్ల గెలిచా యి. విపక్ష ఎమ్వీఎ 44 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. అటు అసెంబ్లీ, ఇటు స్థానిక ఎన్నికల్లో అడ కత్తెరలో పోక చెక్కలా నలిగింది కాంగ్రెస్



ఫడ్నవీస్

ఒక్కటే. ఒకప్పుడు రాష్ట్రంలో చక్రం తిప్పిన కాంగ్రెస్ కు ఇప్పుడు వేళ్లమీద లెక్కించే స్థానాలు మాత్రమే రావడం ‘ఇండియా’ కూటమి లో ఆ పార్టీ స్థానమేమిటో తెలియజేస్తోంది. 2017లో జరిగిన స్థానిక ఎన్నికల కంటే బిజెపి పరిస్థితి రాష్ట్రంలో అనేక రెట్లు మెరుగుపడినట్లు అర్థమ వుతుంది. అయితే జనవరి 15న జరగనున్న మునిసిపల్ కార్పొరేషన్ల ఎన్నికలే ఇప్పుడు మహాయుతికి కూడా సవాల్‌గా మారాయి.స్థానిక ఎన్నికల్లో తమ పరిస్థితి మెరుగుపడడంతో బృహన్ముంబయి కార్పొరేషన్ లోని 227 సీట్లలో బిజెపి స్వయంగా పోటీ చేయాలని నిర్ణయించ డం కూటమిలోని మిత్ర పక్షాలలో కుంపట్లు రగిల్చింది. ముంబయి కార్పొరేషన్‌లో 50 సీట్లు మాత్రమే షిండే శివసేనకు ఇవ్వాలని బిజెపి నిర్ణయించడంతో షిండే సీట్ల పోరుబాటపట్టారు. ఒకదశలో తాము విడిగా అన్ని సీట్లకు పోటీ చేస్తామనే దశకు వచ్చారు. వివాదం ఊసర వెల్లి కాకముందే బిజెపి అధిష్ఠానం కలుగజేసు కొని షిండేకు ఇవ్వదలచిన సీట్లను 50 నుంచి 78కి పెంచింది. మరో శివసేన పక్షానికి నాయ కత్వం వహిస్తున్న ఉద్ధవ్ థాకరే సోదరుడైన రాజ్ థాకరేతో చేతులు కలపడంతో మహాయుతిలో కూడా అది ‘కదలిక’ తెచ్చింది. షిండే వెళ్లి ఉద్ధవ్‌తో చేతులు కలిపితే పరిస్థితి మళ్లీ తారు మారవుతుంది. రాష్ట్రప్రభుత్వంలో మార్పు లేకపోయి నా ముంబయి, పుణే వంటి పెద్ద కార్పొరేషన్‌లలో మహాయుతి జాతకం మారి పోతుంది. అలా జరగకూడదని భావించారేమో! చివరికి 78 సీట్లు షిండే శివసేనకు ఇవ్వడానికి బిజెపి అంగీకరించింది. ఒప్పందంలో భాగంగా మైనారిటీలు ఎక్కువగా ఉన్న సీట్లలో పోటీ చేయడానికి అజిత్ ఎన్సీపి అంగీకరించడంతో ఫడ్నవీస్ ప్రస్తుతానికి గట్టెక్కనట్లే కనిపిసు న్నారు. అయితే షిండే, అజిత్ నుంచి మహా యుతికి ముందు ముందు ముప్పు తప్పకపో వచ్చు. ముంబయి సహా రాష్ట్రంలోని 29 కార్పొరేషన్లకు జనవరి 15న జరిగే ఎన్నికలు అన్ని పార్టీలకు కూడా చాలా కీలకం. తన నాయకత్వంలోని శివసేన కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్యంతో ఉద్ధవ్ థాకరే కూడా ముందుకు కదులుతున్నారు. గతవారం రాజ్ థాకరేతో చేతులు కలపడం దానిలో భాగమే. దాదాపు 20 సంవత్సరాల తరువాత ఈ ‘అపూర్వ సహోదరులు’ ఇద్దరూ చేతులు కలపడంతో మహాయుతిలో కూడా వ్యూహాలు పదునెక్కాయి. స్థానిక ఎన్నికలను కూడా అసెంబ్లీ స్థాయిలో పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావించడంతో ఊహించలేనంత ప్రాధాన్యం ఏర్పడుతోంది. ప్రచారం కూడా అసెంబ్లీ ఎన్నికలను మించి జరుగుతోంది. కొన్ని పార్టీలు ఓటర్లకు విదేశీయానం హామీని కూడా ఇస్తు న్నాయి. అయితే చివరికి ఏం జరుగుతుందన్నది చూడాలి. తీవ్రమైన పోటీ ఉన్న ముంబయిలో అసలు ‘బాహుబలి’ ఎవరో సంక్రాంతి తర్వాత తెలుతుంది.

దేశం

బంగ్లాదేశ్

# బంగ్లాదేశ్ భవిష్యత్తు ‘ఆశాకిరణం’

**గన్ని మోహన్**


హింసతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్‌లో కేర్‌టేకర్ ప్రభుత్వం ఎట్టకేలకు ఎన్నికలను ప్రకటించడంతో ఇప్పుడు ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయా అన్న ప్రశ్న పక్కనపెడితే బంగ్లాదేశ్ ప్రజలకు ఆశాకిరణంగా ఒకే ఒక్క నాయకుడు కనిపిస్తున్నా డు. అదే మాజీ ప్రధాని బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధినేత్రి మాజీ ప్రధాని ఖలీదా జియా కుమారుడు తారిఖ్ రహమాన్. 17 ఏళ్లపాటు లండన్‌లోనే ఆశ్రయం పొందిన రెహమాన్ ఎట్ట కేలకు స్వదేశానికి తిరిగి వచ్చాడు. అందరూ ఊహించినట్లుగానే అపూర్వస్వాగతం లభించింది. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు తన వద్దప్రణాళికలున్నాయని, బంగ్లాదేశ్ ఎవరికీ మోకరిల్లదని, బంగ్లా బంగ్లాదేశ్‌గానే వర్థిల్లుతుం దని చెపుతున్నారు. బంగ్లాదేశ్ ప్రజలకు క్రౌన్ ప్రిన్స్‌గా పిలువబడే తారిక్ రహమాన్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్ పెద్దకుమారు డు. బిఎన్పీలో సీనియర్ వైస్‌ఛైర్మన్ సీనియర్ జాయింట్ సెక్రటరీ వంటి పదవులు నిర్వహిం చిన తారిఖ్ ఇప్పుడు తల్లి ఖలీదా తీవ్ర అనా రోగ్యంతో సతమతం అవుతుండటంతో పార్టీ బాధ్యతలు అన్నీ ఆయనే చూసుకుంటున్నారు. బంగ్లా విముక్తి యుద్ధంలో తారిక్‌ను ఆయన తల్లి ఖలీదా, ఇతర మొత్తం కుటుంబ సభ్యు లందరితోను అరెస్టుచేసారు. యుద్ధఖైదీల్లో అతిపిన్న వయస్కుడిగా ఆనాడు తారిక్ పేరు పొందారు. బిఎన్‌పి జనరల్ సభ్యుడుగా కింది స్థాయిక కార్మి కులు, మద్దతుదారులను సమీ కరించి హెచ్ఎం ఎర్షాద్ ప్రభుత్వాన్ని కూల్చ డంలో కీలకంగా కొన సాగారు. 1991లో ఖలీదా బంగ్లాదేశ్‌కు మొదటి మహిళా ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తారిక్ దేశవ్యాప్త ప్రచారం నిర్వహించి పార్టీని మరింత చైతన్యపరిచాడు. అవామీలీగ్ ర్యాలీలో గ్రనేడ్ దాడి జరిగిన సంఘటనలో తారిఖ్ పేరు తెరపైకి వచ్చింది. తదనంతర పరిణామాల్లో సైనిక మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వంలో అవినీతి వ్యతిరేక చర్యల్లో భాగంగా తారిఖ్ రెహమాన్ అరెస్టు అయి హింసకు కూడా గురయ్యారు. గ్రేనేడ్ దాడి సంఘటనలో తారిక్‌తోపాటు 18 మందికి జీవిత ఖైదు పడింది. రెహమాన్ భారీ అవినీతిలో వందల మిలియన్ల డాలర్లు సంపాదించడాన్ని అమెరికా రాయబార కార్యాలయ కేబుల్స్ ప్రస్తావిస్తూ ఆరోపించింది. అక్రమ సంపద కూడబెట్టాడని 2023లో రెహమాన్‌కు తొమ్మిదేళ్ల జైలుశిక్ష పడింది. ఇక గత ఏడాది విద్యార్థి ఉద్య మంతో హసీనా ప్రభుత్వం పదవీచ్యుతి పొంద డం తారిక్ రహమాన్ అదృష్టం మారిపోయింది. మొత్తం 84 కేసుల నుంచి ఆయన నిర్దోషిగా విడుదలయ్యారు. వీటిలో రాజద్రోహానికి సంబం ధించిన కేసులు కూడా ఉన్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న జాతీయ ఎన్నికలు జరగనున్నాయి. దేశంలో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సాధిం చేందుకు ఆయన అహ రహం శ్రమిస్తున్నారు. బిఎన్‌పి వద్ద స్పష్టమైన ప్రణాళికలున్నాయని, దేశం మళ్లీ అభివృద్ధి



తారిక్‌రహమాన్

పథంలో ముందుకు సాగడమే తన లక్ష్యమని తారిక్ తన తొలిప్రసంగంలో చెప్పుకొచ్చారు. అయితే పొరుగుననే ఉన్న భారత్‌తో ఉన్న సం బంధాలపై ఆయన ఎలాంటి విధాన ప్రకటన చేయలేదు. అయితే ప్రస్తుతం ఉన్న సమస్యలను చక్కదిద్దడం అంత సులువేమీ కాదు. రెండుదశా బ్దాలు పార్టీకి, దేశానికి దూరంగా ఉన్నా బిఎన్పీ మద్దతుదారులు ఆయనకు రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. హసీనా హయాంలో బిఎన్పీ కేడర్ మొత్తం అణిచివేతకు గురవడంతో కేడర్‌లో నిరాశానిస్పృహలు ఎక్కువ అలుముకున్నాయి. బిఎన్‌పి మిత్రపక్షంగా కొనసాగిన ఇస్లామిస్ట్ పార్టీ జమాత్ ఎ ఇస్లామి ప్రభావం కూడా పెరిగింది. ఢాకా వర్సిటీ ఎన్నికల్లో ఆపార్టీ విజయం సాధిం చడంతో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయి హసీనా ప్రభుత్వానికి గడ్డుసమస్యలు ఎదుర య్యాయి. అవామీలీగ్‌పై ప్రస్తుత యూనస్ ప్రభుత్వం నిషేధం ప్రకటించడం, ఇస్లామిస్టు పార్టీ ఒకటి రావడం వల్ల ముస్లిమేతరులు ఇప్పు డు బిఎన్‌పి వైపు మొగ్గు చూపుతారన్నవిశ్వాసం పెరుగుతోంది. అందువల్లనే పార్టీ ఓటు బ్యాంకు తోపాటు మైనార్టీ ఓటుబ్యాంకుతో బీఎన్పీ ఖచ్చి తంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగలుగుతుందన్న ధీమాతో ఉన్నారు. గడచిన రెండు దశాబ్దాలుగా లండన్ నుంచే ప్రకటనలు ఇవ్వడం, ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు చేయడం వంటివి చేస్తూ వ చ్చిన తారిక్ ఇప్పుడు ప్రజల మధ్యకు వచ్చారు. వీధుల్లో సాధారణ ప్రజలతో మాట్లాడటం, మసీదుల్లో ప్రార్థనలు చేయడం, హిందూ దేవా లయాలను సందర్శించడం బహిరంగసభల్లో ప్రసంగించడం ఇవన్నీ ఒకఎత్తు. అయితే ఇవన్నీ ప్రజల్లో ఆశలను మాత్రం రేకెత్తిస్తున్నాయి. భవి ష్యత్తు ఎన్నికల్లో బిఎన్పీనే గెలిపించాలన్న దృఢ సంకల్పం మెజార్టీ ప్రజల్లో వ్యక్తం అవుతోంది. ఎందుకంటే ప్రస్తుత యూనస్ కేర్‌టేకర్ ప్రభు త్వంపై సర్వత్రా అసంతృప్తి పేరుకునిపోయింది. ప్రజల్లో విశ్వాసం పొందలేకపోయిందనే చెప్పాలి. యూనస్ ప్రభుత్వంపై అలుముకుంటున్న నిరస నను ఇప్పుడు తారిక్ తనకు సానుకూలంగా మలుచుకోవడంతోనే అసలు విజయం ఉంది. పైగా ఇప్పుడున్న ప్రభుత్వానికి చైనా, పాకిస్థాన్ లతోపాటు అమెరికా మద్దతు కూడా ఉన్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. దీనికితోడు తరచూ పాకిస్థాన్‌తోనే సంప్రదింపులు జరుపు తున్నారని, ఒకరకంగా యూనస్ ప్రభుత్వాన్ని పాకిస్థాన్ తెరవెనుక నడుపుతోందన్న ప్రచారం కూడా ఉంది. వీటన్నింటికంటే భయాందోళనల్లో మగ్గుతున్న అవామీలీగ్ కేడర్ బిఎన్పీకి మద్దతి స్తుందా లేక స్వంతంత్ర అభ్యర్థులుగా వస్తారా అన్నది తెలియాల్సి ఉంది. హింసతో ముస్లింమే తరులపై దాడులు పెచ్చుమీరిన బంగ్లాదేశ్‌లో ఇప్పుడు సజీవదహనాలే అస్త్రంగా మలుచుకుని ఆందోళనకారులు పేట్రేగిపోతున్నారు. ఈక్రమం లో ఇప్పుడు బంగ్లా ప్రజలకు ఏకైక ఆశాకిరణం తారిక్ రహమాన్ ఒక్కరే కనిస్తున్నారు. బంగ్లా భవిష్యత్తు కిరణం తారిక్ రహమానే అవుతారేమో చూడాలి.

# ధ్వన్యనుకరణ సమ్రాట్ పద్మశ్రీ డా.నేరెళ్ళ



డా.ఎ.రాజు

శ్రీ వివేకానందుడు చికాగోలో ఇచ్చిన ఉపన్యాసంతో ప్రపంచం ఆశ్చర్య పోయి భారతదేశపు సంస్కృతిని మెచ్చుకుంది. శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రతిభను మెచ్చుకుని ప్రపంచంలోని గొప్ప బహుమతి నోబుల్ ప్రైజ్‌ని ఆ మహానుభావుడికిచ్చింది ప్రపంచం. అదే కోవలో ఐక్యరాజ్య సమితిలో భారత దేశం తరపున మిమిక్రీ ప్రోగ్రామ్ ఇచ్చిన ఏకైక ప్రతిభామూర్తి ధ్వన్యనుకరణ సామ్రాట్ కీ॥శే పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్‌గారు. పురాణకాలం నుంచి భారతదేశంలో మిమిక్రీ ‘ధ్వన్యనుకరణ కళ ఉంది. సాక్ష్యం కావాలా? రామాయణం చదవండి. సీతమ్మ కోరిక తీర్చడం కోసం మాయలేడి వెంటబడి శ్రీరామచంద్రుడు తరుముతున్నప్పుడు మాయలేడి రూపం లో ఉన్న మారీచుడు బాణంతగిలి హా లక్ష్మణా! హా సీతా! అంటూ శ్రీరామచంద్రుడు ఆర్తనాదం చేసినట్లుగా రామా యణంలో వాల్మీకి మహర్షి వ్రాసారు. అంటే ఆ (త్రేతా యుగం) కాలంలో కూడా మిమిక్రీ ధ్వన్యనుకరణ కళ ఉంది. అంతటి ప్రాచీనమైన కళకు సొగసులందించి భారతీయ కళకు విశ్వవ్యాప్తమైన కీర్తిని కల్పించింది పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్. పాతాళభైరవి సినిమాలో మాంత్రి కుడు ఎస్.వి.రంగా రావు చేతితో ఇలా అనగానే అలా అనేక వస్తువులు పుడతాయి మనం అందరం చూసాం. అది అబద్ధం, నిజంగా జరగదు. కానీ మనిషి గొంతులోంచి వచ్చే శబ్దంతో రకరకాల ధ్వనులు పలికించవచ్చు. కనిపిం చని శబ్దం నుంచి వినిపించే అద్భుత నాదాలు కోకిల రాగం, సింహగర్జన, కారు హారన్, రైలు కూత, గాలివాన, పిడుగు పడుట, గుఱ్ఱపు డెక్కల శబ్దాలు ఇంకా ఎన్నో ఎన్నెనో పుట్టించొచ్చు. పుట్టుకతోనే ప్రతి శిశువుకు మిమిక్రీ కళవచ్చు. ఆశ్చర్యపోకండి! తెలుగు రాష్ట్రాల్లో పుట్టిన పిల్లలు తెలుగు భాషని, తమిళనాడు పిల్లలు తమిళం, కర్ణాటక పిల్లలు కన్నడ, ఉత్తర భారతం పిల్లలు హిందీ ఎలా నేర్చు కుంటున్నారు? ఎందుకు నేర్చుకుంటున్నారు? తల్లిదండ్రుల ను అనుకరించడం వల్లనే. మళ్ళీ తెలుగు రాష్ట్రాల్లో తెలం గాణ, రాయల సీమ, కోస్తాంధ్ర ప్రాంతాల యాసలు వేరు. అసలు భాష నేర్వక ముందు ఆదిమానవులు వేటకు వెళ్ళి నప్పుడు జంతు వులను పట్టుకోవడం కోసం వాటి కూత లను, అరుపులను అనుకరించేవారని చరిత్ర పరిశోధకులు సిద్ధాంతీకరించారు. ఈ అనుకరణ మిమిక్రీ కళకు మూల సూత్రం. ఇతిహాసాలు అనుకరణ రామాయణ మహాభార తాల్లో అనుకరణకు సంబంధించిన ఘట్టలు ఉన్నాయి. ధ్వన్యనుకరణ కళను మిమిక్రీ అనే పక్రియతో బహుళ ప్రాచుర్యం పొందింది. మిమిక్రీ అనే పదానికి ఆయా నిఘంటువుల ప్రకారం అనుకరించు, వెక్కిరించు, హాస్యము అని అర్థం. ఎగతాళి, పరి హాసము, గేలి, అపహాస్యము, ఒకటి చూచి ఆ ప్రకారం చేయు, పోలినట్లు చేయు, అను కరించి నవ్వించు అనేవి పర్యాయ పదాలు. కాలానుగుణం గా ప్రజల అభిరుచులు మారుతుంటాయి. ఆ అభిరుచులకు అనుగుణంగా కళలో కొత్తకొత్త మార్పులు చోటుచేసుకుంటా యి. మిమిక్రీ కళ కూడా ఇందుకు భిన్నమయింది కాదు. ప్రతి కళ ముఖ్యోద్దేశం ఆనందం కలిగించడం. ధ్వన్యను కరణ (మిమిక్రీ) కళలో అది మరింత అధికంగా కన్పిస్తుంది. ఈ కళను గ్రామస్థాయి వేదికల నుంచి అంతర్జాతీయ వేదికల స్థాయికి చేర్చింది మాత్రం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మిమిక్రీ సామ్రాట్, ఆధునిక మిమిక్రీ కళ పితామహుడు పద్మశ్రీ డా.నేరెళ్ళ వేణుమాధవ్. ఈ కళను రంగస్థల కళగా తీర్చిదిద్ది గ్రామాల్లో పట్టణాల్లో విరివిగా ప్రదర్శన ఇవ్వడమేగాక ఈ కళకు గ్లామర్ కల్పించినది కూడా ఆయనే. డా॥ నేరెళ్ల వేణుమాధవ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వరంగల్ జిల్లా, మట్టేవాడలో 28 డిసెంబరు 1932లో శ్రీ నేరెళ్ళ శ్రీహరి, శ్రీమతి నేరెళ్ళ శ్రీలక్ష్మీ దంపతులకు జన్మించారు. తండ్రి ప్రముఖ వ్యాపారవేత్త. వారి ఇంటికి ఈ రోజుల్లో ఎందరో ప్రముఖులు, సాహితీ వేత్తలు వచ్చేవారు. వారి ప్రభావంనేరెళ్ళ వేణుమాధవ్‌పై పడింది.వేణుమాధవ్ ఎనిమిదవ యేట లక్ష్మయ్య పంతులు వద్ద అక్షరాభ్యాసం చేశారు. నాన్నగారి వద్ద ఇంగ్లీషు,ఉర్దూ నేర్చు కున్నారు. కొంతకాలం ప్రైవేటు



నేడు డా॥ నేరెళ్ల వేణుమాధవ్ జయంతి

గా చదివి గవర్న మెంటు స్కూల్లో చేరారు. ఆ కాలంలో వచ్చిన చిత్తూరు నాగయ్యగారి గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గ సీమ, పోతన, వేమన సినిమాలు చూసి నాగయ్యగారి మీద అభిమానం పెంచుకున్నారు. ఇవేకాకుండా వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంక ట్రామయ్యగార్లు నటించిన సినిమాలు చూసి, ఇంటికిరాగానే ఆ సినిమాల్లోని పాటల ను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవారు. ఏవీవీ (ఆంధ్ర విద్యాభివర్ధిని) హై స్కూల్లో చదువుతున్న ప్పుడు హరి రాధాకృష్ణ మూర్తిగారి శిష్యరికంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం ప్రహసనాల్లో నటించడం ద్వారా రంగస్థల జీవితానికి శ్రీకారం చుట్టారు. 1951లో మెట్రిక్యులేషన్ పూర్తిచేసి వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సుగారు వేణు మాధవ్‌కి ఆ రోజుల్లో అరవై రూపాయలు స్కాలర్‌షిప్ (బర్సరీ) మంజూరు చేశారు. దానితో వీరు ముప్పయి ఇంగ్లీషు సినిమాల్ని తనవితీరా చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్ని వేశాలు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్‌తో సహావినిపిస్తే, రామనర్సు పరమానందభరితులై యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్ అని మన సారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్‌గా ఎదిగేలా చేసాయి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేస్తునే ప్రైవేట్‌గా బి.ఏ., బీ.కాం., బి.హెడ్. పాసయ్యారు. తర్వాత ప్రధానోపాధ్యా యుడిగా ఉద్యోగరీత్యా ఎదిగినప్పటికినీ మిమిక్రీ కళ పట్ల ఉన్న మక్కువతో ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తిగా కళాజీవితానికే అంకితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో డా॥ నేరెళ్ళ వేణు మాధవ్ ఎం.ఎల్.సీ. గా 1972 నుంచి 1978 వరకు పదవీబాధ్యతులు నిర్వ హించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో అనేక పదవు లను నిర్వహించారు. వీరికి ఆంధ్ర విశ్వవిద్యాలయం 1977 లో కళాప్రపూర్ణ, జె.ఎన్.టి.విశ్వవిద్యాలయం 1987లో, కాకతీయ విశ్వవిద్యాలయం 1992లో గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసాయి. దేశవ్యాప్తంగా అనేక సంస్థలలో ఉన్నత పదవుల్లో ఉన్నారు. అలాగే లెక్కలేనన్ని బిరుదులు, సన్మా నాలతో డా॥నేరెళ్ళ వేణుమాధవ్ జాతీయ, అంతర్జాతీయం గా ప్రేక్షకులు నీరాజనాలు పట్టారు.మిమిక్రీ కళకు డా. వేణు మాధవ్ ఎనలేని సేవచేశారు. 1971వ సంవత్సరంలో ఐక్య రాజ్యసమితిలో ప్రప్రథమంగా మిమిక్రీ ప్రదర్శన ఇచ్చినఏకైక భారతీయ కళాకారులు డా॥ నేరెళ్ళ వేణు మాదవ్. ఆయన విశిష్టతను గుర్తించిన భారత ప్రభుత్వం 2001 సంవత్స రంలో పద్మశ్రీ పురస్కారంతో సన్మానించింది. మిమిక్రీ కళకు పితామహులు, ఆద్యుడు కళాప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్. ఎందుకంటే ఆనాడు అంటే 20వ శతాబ్దం తొలిదశకం నుంచి ఆరు ఏడు దశాబ్దాల వరకూ ప్రచార సాధనాల ఉధృతి అంతగాలేదు.టివి ఛానళ్లు, అంత ర్జాలం (ఇంటర్నెట్) ప్రభావం ఇంకా విస్తరించలేదు. అందు వల్ల ఆ కాలం ప్రజలకు సినిమాలు, నాటికలు, నాటకాలు, జాన పదకళలు, ఇతర రంగస్థల కళలే ముఖ్య వినోద సాధనాలుగా ఉండేవి. దాంతోబాటు కొత్తగా విక సించిన మిమిక్రీ కళ పట్ల వారికి విపరీతమైన మక్కువ ఏర్పడింది. దానికితోడు మిమిక్రీ కళాకారుల సంఖ్య పరిమితంగా ఉండ డం, ఉన్న కళాకారుల అంశాల్లో ఒకరితో ఒకరికి సంబంధం లేకుండా వైవిధ్య భరితంగా ఉండడంకూడా మిమిక్రీ కళ బహుళ ప్రజాదరణ పొందడానికి కారణమైంది. తాను రాణించిన మిమిక్రీ రంగంలో ఇతర ఔత్సాహిక మిమిక్రీ కళాకారులకు ఉపయోగపడే విధంగా అలాగే ఈ కళలో రాణించాలంటే ఇది పుట్టుకతోనే మిమిక్రీ కళ అబ్బుతుం దనే అపోహ పోగొట్టడానికి డా.నేరెళ్ళ వేణుమాధవ్ కృషితో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యంలో(ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యా లయం) డా.కె.వి.రమణాచారి (ప్రస్తుతం రిటైర్డ్ ఐఏఎస్) ప్రోత్సాహంతో మిమిక్రీలో డిప్లొమా ఇన్ మిమిక్రీ కోర్సుకు సిలబస్‌ను రూపొందించి 1999వ (25సంవత్సరాల క్రితం) సంవత్సరంలో ప్రవేశపెట్టారు.నేడు పద్మశ్రీ డా. కీ॥శే నేరెళ్ళ వేణుమాధవ్ గారి జయంతి సందర్భంగా వారు కలలుగన్న మిమిక్రీ కోర్సు మరో 25సంవత్సరాలు వారి ఆశీస్సులతో నిరాటంగా సాగుతుందని తెలియజేస్తూవారిచే ప్రారంభించిన

28-12Pg5F.qxd:28-12Pg5F.qxd 1/1/02 5:53 AM Page 1



# పాక్‌లో భారీగా మేధో వలసలు

## ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ముప్పు తప్పదంటున్న నిపుణులు



**ఇస్లామాబాద్, డిసెంబరు 27:** దాయాది దేశం పాకిస్తాన్ అతిపెద్ద మేధో వలసను ఎదుర్కొంటోంది. దేశంలో కుదేలవుతున్న ఆర్థిక పరిస్థితులు,రాజకీయ అస్థిరత, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోవడం వల్ల చదువుకున్న యువత భారీ సంఖ్యలో దేశాన్ని విడిచిపెడుతోంది. రెండేళ్లలోనే వేల సంఖ్యలో డాక్టర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్లు పాకిస్తాన్‌ను వదిలి విదేశాలకు వెళ్లిపోయారు. గత 24 నెలల్లో పాకిస్తాన్ నుంచి సుమారు 5వేల మంది డాక్టర్లు, 11 వేల మంది ఇంజినీర్లు, 13 వేల మంది అకౌంటెంట్లు ఇతర దేశాలకు వలస వెళ్లారు. ఇది కేవలం గణాంకాల పరమైన నష్టం మాత్రమే కాదు దేశ భవిష్యత్తును నడిపించాల్సిన మేధస్సు బయటకు వెళ్లిపోతున్న దారుణ స్థితికి ప్రతీక. ఈ వలసతో ముఖ్యంగా ఆరోగ్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిపై పాకిస్తాన్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. ఇటీవల ఆయన ఈ భారీ వలసలను బ్రెయిన్ డ్రెయిన్ కాదు, బ్రెయిన్ గెయిన్ అంటూ సమర్థించేందుకు ప్రయత్నించారు. చదువుకున్న యువత దేశంలో అవకాశాలు లేక బయటకు వెళ్లిపోతుంటే, దాన్ని లాభంగా చెప్పడం ప్రజలను మరింత ఆగ్రహానికి గురి చేసింది. మాజీ సెనెటర్ ముస్తఫా నవాజ్ ఖోఖర్ మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థను సరిచేయకపోతే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్తాన్ తరచూ జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల వల్ల ఏకంగా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. దీనివల్ల దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్ బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అండ్ ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ విడుదల చేసిన తాజా డేటా ఈ పరిస్థితిని మరింత ఆందోళనకరంగా చూపిస్తోంది. 2024లో 7,27,381 మంది విదేశీ ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా ఈ ఏడాది నవంబర్ నాటికే 6,87,246 మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒకప్పుడు గల్ఫ్ దేశాలకు కూలీ పనుల కోసం వెళ్లే వారు ఎక్కువగా ఉండేవారు. డిగ్రీలు, వృత్తి నైపుణ్యాలు ఉన్న వైట్ కాలర్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో దేశాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డాక్టర్లతో పాటు నర్సుల వలస కూడా ప్రమాదకర స్థాయికి చేరింది. 2011 నుంచి 2024 మధ్య కాలంలో నర్సుల వలస ఏకంగా 2,144 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే ధోరణి కొనసాగుతోంది. చదువుకున్న వర్గం దేశం విడిచిపెడుతుండటంతో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ ఏడాది ఇప్పటివరకు 66,154 మంది ప్రయాణికులను వివిధ కారణాలతో విమానాశ్రయాల్లోనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఈ వలసలు దేశ ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యసేవలు, సాంకేతిక పురోగతిపై దీర్ఘ కాల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. పరిస్థితిని సరిచేయాలంటే రాజకీయ స్థిరత్వం, ఆర్థిక సంస్కరణలు, యువతకు అవకాశాలు కల్పించడం అత్యవసరం. లేదంటే దేశం తన అత్యంత విలువైన సంపద అయిన మానవ వనరులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



## ఉపాధి హామీ రద్దుచేసి పేదల కడుపుకొట్టిన మోడీ

### మల్లిఖార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ,డిసెంబరు 27:** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆరోపించారు. దీనిపై దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో శనివారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశానికి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నేత శశిథరూర్ సహా పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం సంక్షోభంలో ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను రద్దు చేసి పేదల కడుపు కొట్టారని ఆరోపించారు. ఈ ప్రభుత్వానికి పేదల కంటే కార్పొరేట్ సంస్థలకే ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను ఆయన వ్యవసాయ చట్టాలతో పోల్చారు. నాడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకున్నట్లుగా, ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా కూడా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పించడానికి నాటి యూపీఏ ప్రభుత్వం ముందుచూపుతో గ్రామీణ ఉపాధి పథకాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు.

## మ్యాచ్ ప్రారంభంలోనే అసిస్టెంట్ కోచ్ ఆకస్మిక మృతి



**ఢాకా, డిసెంబరు 27:** బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఢాకా క్యాపిటల్స్ జట్టు అసిస్టెంట్ కోచ్ మహబూబ్ అలీ జకీ (59) హఠాన్మరణం చెందారు. శనివారం సిల్హెట్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజ్‌షాహీ వారియర్స్‌తో మ్యాచ్ ప్రారంభానికి కొద్ది నిమిషాల ముందు ఈ దురదృష్టకర ఘటన జరిగింది. మ్యాచ్‌కు ముందు జట్టు ప్రాక్టీస్ చేస్తుండగా, జకీ మైదానంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. అప్రమత్తమైన జట్టు సిబ్బంది, వైద్యులు అతడికి సీపీఆర్ చేసి, అంబులెన్స్‌లో సమీపంలోని అల్ హరమైన్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే మహబూబ్ అలీ జకీ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనతో మైదానంలో ఉన్నవారంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. జకీకి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని, అతడి ఆకస్మిక మరణం తమను తీవ్రంగా కలచివేసిందని జట్టు అధికారులు తెలిపారు. జకీ మృతికి సంతాపంగా మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు, అధికారులు ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం మ్యాచ్ యథావిధిగా కొనసాగింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ ఘటనపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. దేశ క్రికెట్‌కు, ముఖ్యంగా ఫాస్ట్ బౌలర్ల అభివృద్ధికి జకీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడింది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన జకీ, కొమిల్లా జిల్లాకు, దేశంలో ప్రముఖ క్లబ్ అయిన అబాహనీ లిమిటెడ్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## థాయిలాండ్ కాంబోడియాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం

**చాంతబురి(థాయ్‌లాండ్), డిసెంబరు 27:** థాయిలాండ్, కంబోడియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. రెండు దేశాలకు చెందిన రక్షణ మంత్రులు శనివారం ఈ ఒప్పందంపై సంయుక్త ప్రకటన చేశారు. కంబోడియా రక్షణ మంత్రి టీ సేహ, థాయిలాండ్ మంత్రి నట్టఫోన్ నర్కఫనిట్ కాల్పుల విమరణ ఒప్పందంపై సంతకాలు చేశారు. థాయ్‌లోని చాంతబురి ప్రావిన్స్‌లో ఇద్దరు మంత్రుల మీటింగ్ జరిగింది. సైనిక బలగాల కదలికలపై రెండుదేశాలు తక్షణ ఆంక్షలు విధించాయి. బోర్డర్ వద్ద ఉన్న సాధారణ పౌరులు స్వంత ఇండ్లకు చేరుకునే అవకాశం కల్పించారు. గత కొన్నాళ్ల నుంచి థాయ్, కంబోడియా బోర్డర్ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. బోర్డర్ కాల్పుల్లో సుమారు 41 మంది మరణించారు.

## 20 సూత్రాల శాంతిప్రణాళికపై రిఫరెండమ్‌కు జెలెన్‌స్కీ పిలుపు



**క్యీవ్, డిసెంబరు 27:** ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఒక సాహసోపేతమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. తన 20సూత్రాల శాంతి ప్రణాళిక పై దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) నిర్వహించడానికి తాను సిద్ధమని, అయితే దీనికి రష్యా కనీసం 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాలని షరతు విధించారు. అమెరికా మీడియా సంస్థ యాక్సియోస్‌కి ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఈ విషయాలను వెల్లడించారు. శాంతి ఒప్పందంలో భాగంగా ప్రాంతీయ సరిహద్దులు లేదా భూభాగాలకు సంబంధించిన నిర్ణయాలు సంక్లిష్టంగా మారితే, దానిపై తుది నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రజలకే వదిలేస్తానని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఇది చాలా కష్టమైన నిర్ణయం. అందుకే మొత్తం 20 పాయింట్ల ప్రణాళికను ప్రజల ముందు ఉంచడం సరైన మార్గమని నేను భావిస్తున్నాను. కానీ, బాంబు దాడులు జరుగుతున్నప్పుడు ప్రజలు ఓటు వేయలేరు. అందుకే ఎన్నికల నిర్వహణ, భద్రత, ఇతర సాంకేతిక కారణాల దృష్ట్యా 60 రోజుల విరామం అత్యవసరమని ఆయన వివరించారు. ఆదివారం ఫ్లోరిడాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరగనున్న భేటీపై జెలెన్‌స్కీ భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ భేటీలో యుద్ధం ముగింపునకు ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ వస్తుందని ఆయన భావిస్తున్నారు. ప్రస్తుతం అమెరికా ఉక్రెయిన్ మధ్య ఐదు కీలక పత్రాలపై ఒప్పందం కుదిరిందని, భద్రతా హామీల కాల పరిమితిని 15 ఏళ్ల నుంచి మరింత పెంచాలని తాను కోరుతున్నట్లు జెలెన్‌స్కీ తెలిపారు. మరోవైపు రష్యా కూడా ప్రజాభిప్రాయ సేకరణ కోసంకాల్పులవిరమణ అవసరమని గుర్తిస్తున్నప్పటికీ, 60రోజుల గడువు చాలాఎక్కువని భావిస్తున్నట్లు సమాచారం. గడువును తగ్గించాలని రష్యా కోరుతుండగా, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లకు రెండు నెలలు చాలా తక్కువ సమయమని ఉక్రెయిన్ వాదిస్తోంది. ఈ ప్రతిపా దనలపై నేడు ట్రంప్, జెలెన్‌స్కీ, యూరోపియన్ నేతల మధ్య కాన్ఫరెన్స్ కాల్ జరిగే అవకాశం ఉంది.

## బంగ్లా పేసర్‌ను ఐపిఎల్‌లో ఆడిస్తే పిచ్‌లు తవ్వేస్తాం..

### ఉజ్జయినిలో హిందూ మతపెద్దల హెచ్చరికలు

**ఉజ్జయిని, డిసెంబరు 27:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల ప్రభావం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)పై పడింది. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను ఐపీఎల్‌లో ఆడనిస్తే, మ్యాచ్‌లు జరిగే స్టేడియంలోకి దూసుకెళ్లి పిచ్‌లను ధ్వంసం చేస్తామని ఉజ్జయినికి చెందిన పలువురు మత పెద్దలు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. బంగ్లాదేశ్‌లో ఇద్దరు హిందువులను దైవదూషణ ఆరోపణలతో దారుణంగా హత్య చేసిన ఘటనలపై భారత్‌లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈక్రమంలోనే ఉజ్జయినిలోని రిన్‌ముక్తేశ్వర్ మహాదేవ్ ఆలయ ప్రధాన పూజారి మహావీర్ నాథ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులను వేధిస్తున్నా, అక్కడి ఆటగాళ్లను భారత్‌లో ఆడనివ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అవసరమైతే తమ నాగ సాధువులు స్టేడియంలపై దాడి చేసి మ్యాచ్‌లను అడ్డుకుంటారని స్పష్టం చేశారు. ఇతర పీఠాధిపతులు కూడా ఇదే విధమైన హెచ్చరికలు చేశారు. ఇటీవల జరిగిన ఐపీఎల్ వేలంలో ముస్తాఫిజుర్ రెహమాన్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసింది. బంగ్లాదేశ్ నుంచి వేలంలో అమ్ముడైన ఏకైక ఆటగాడు అతడే కావడం గమనార్హం. ఈ పరిణామంపై సోషల్ మీడియాలో కేకేఆర్‌ను బాయ్‌కాట్ చేయాలంటూ ప్రచారం ఊపందుకుంది.



ఈ నెల18న బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ జిల్లాలో దీపు చంద్రదాస్ అనే హిందూ యువకుడిని, 24న రాజ్‌బరీ జిల్లాలో అమృత్ మోండల్ అనే మరో హిందూ వ్యక్తిని మూకదాడుల్లో హత్య చేశారు. ఈ దాడులను ఖండించిన బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శా తదితరులు ఉన్నారు.



## ఉపాధి హామీ పథకం పేదల పని హక్కు

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడంపై రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. దీనిని పేద ప్రజలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఎంజి నరేగా కేవలం ఒక పథకం మాత్రమే కాదు పేద ప్రజల పని హక్కు అని పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండా, ప్రధాని నరేంద్రమోడీ సొంతంగా ఈ నిర్ణయం తీసుకున్నారని దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందనడానికి ఇదే ఉదాహరణ అని ఆరోపించారు. మోడీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడడానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నేతలకు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన ఈ పథకాన్ని ఎలా మారుస్తారని ప్రశ్నించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్‌ను నాశనంచేసిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామీణప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలకు ఆర్థిక భరోసాని ఇస్తూ అన్నం పెట్టిన పథకాన్ని ఆపితే వారు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. దేశంలోని వ్యవస్థలపై కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై ప్రజల తరఫున కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందన్నారు. ఈ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజినరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని రాహుల్ ప్రకటించారు.

## బంగ్లాలో ఉద్రికత్తలు..రాక్‌స్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి



**ఢాకా, డిసెంబరు 26:** బంగ్లాదేశ్‌లో ప్రముఖ రాకస్టార్ కాన్సర్ట్‌పై మూక దాడి జరిగింది. షో ప్రారంభానికి ముందే కొంతమది ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకువచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో నిర్వాహకులు షోను రద్దు చేశారు. ఈ దాడిలో 20 మంది గాయపడినట్లు తెలుస్తోంది. ఫరీదాపూర్‌లో ఓ పాఠశాల 185వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ గాయకుడు జేమ్స్ కాన్సర్ట్‌ను ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థులతో సహా వేలాది మంది ఇందులో పాల్గొనేందుకు వచ్చారు. అయితే ఈ కాన్సర్ట్ ప్రారంభానికి ముందు ఉన్నట్టుండి ఆందోళనకారులు వేదిక వద్దకు దూసుకొచ్చారు. భద్రతా సిబ్బంది వారిని ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదు. కాన్సర్ట్‌కు వచ్చిన వారిపై ఆందోళనకారులు రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. దీంతో పలువురు పాఠశాల విద్యార్థులు గాయపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అక్కడికి చేరుకొని నిరసనకారులను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. భద్రతా కారణాల రీత్యా కాన్సర్ట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఆందోళనకారుల దాడి నుంచి గాయకుడు జేమ్స్ త్రుటిలో తప్పించుకున్నారు. ఉద్రిక్తతలు మొదలవగానే భద్రతా సిబ్బంది ఆయనను అక్కడి నంచి తరలించారు. జేమ్స్, ఆయన సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

## అత్యధికంగా భారతీయులను బహిష్కరించిన సౌదీ అరేబియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఇటీవల అమెరికా నుంచి పెద్దఎత్తున భారతీయుల బహిష్కరణలు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. అయితే ఈ యేడాది అత్యధికంగా భారతీయులను స్వదేశానికి డిపోర్ట్ చేసింది సౌదీ అరేబియా! ఈ మేంకు కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ రాజ్యసభకు సమర్పించిన నివేదికతో ఈ విషయం వెల్లడైంది. ఈ డేటాను ఇటీవల అందించగా ఈ సమాచారం తాజాగా బయటకొచ్చింది. 2025లో దాదాపు 24,600 మంది భారతీయులను 81 దేశాలు స్వదేశానికి పంపించాయి. **నివేదికలో కీలక వివరాలు ఇవే:** ఈ యేడాది సౌదీఅరేబియాన 11వేల మందికిపైగా భారతీ యులను వెనక్కి పంపించింది. అమెరికా 3, 800 మందిని భారత్‌కు డిపోర్టుచేసింది. వీరిలో ప్రైవేటు ఉద్యోగులు,విద్యార్థులు కూడా ఉన్నారు. మయన్మార్ 1,591, మలేసియా 1,483, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 1,469 మంది భారతీయులను స్వదేశానికి పంపించాయి. సైబర్ ముఠాల్లో చిక్కుకున్న కేసులకు సంబంధించి మయన్మార్ అనేక మందిని భారత్‌కు పంపించింది. వీరిలో ఎక్కువమంది తెలుగువారు ఉన్నట్లు సమాచారం. వీసా కాలపరిమితి తీరడం లేదా అనుమతుల్లేకుండా ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో గల్ఫ్ దేశాలు ఎక్కువమంది భారతీయులను డిపోర్టు చేశాయి. ఈ బహిష్క రణల్లో విద్యార్థులే ఎక్కువ మంది ఉన్నారు. ఈ యేడాది యుకె 170మంది, ఆస్ట్రేలియా 114 మంది, రష్యా 82 మంది, అమెరికా 45మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి పంపించాయి. అమెరికా గత ఐదేళ్లలో ఈసారే అత్యధిక బహిష్కరణలు చోటుచేసుకున్నాయి. ఎక్కువగా వాషింగ్టన్ డిసి నుంచి 3,414 మంది భారతీ యులను డిపోర్టు చేసింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసలపై కఠిన చర్యల నేపథ్యంలో భారతీయులను అగ్రరాజ్యం స్వదేశానికి వంపించిన సంగతి తెలిసిందే. ప్రత్యేక సైనిక విమానాల్లో డిపోర్ట్ చేసింది. ఆ సమయంలో వలసదారుల చేతులు, కాళ్లను బం ధించి తరలించడంపై తీవ్ర వివాదం రాజుకుంది.





కొత్తసంవత్సర వేడుకలవేళ ఢిల్లీలో ఆపరేషన్ అఘాత్..

## 285 మంది అరెస్టు, మరో 500 మంది అదుపులోకి

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** కొత్త సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు, నేరాలను అరికట్టేందుకు సౌత్‌ఈస్ట్ జిల్లా పోలీసులు 'ఆపరేషన్ ఆఘాత్ 3.0' పేరుతో శుక్రవారం రాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందల మందిని అరెస్ట్ చేయడంతో పాటు, పలువురిని ముందుజాగ్రత్త చర్యగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ వివరాలను సౌత్‌ఈస్ట్ డీసీపీ హేమంత్ తివారీ శనివారం మీడియాకు వెల్లడించారు. ఏఎన్ఐ కథనం ప్రకారం, డీసీపీ మాట్లాడుతూ ఎక్సైజ్ చట్టం, ఎన్‌డీపీఎస్ చట్టం, గ్యాంబ్లింగ్ చట్టం కింద 285 మంది నిందితులను అరెస్ట్ చేశాం. ముందు జాగ్రత్త చర్యగా 504 మందిని అదుపులోకి తీసుకున్నాం. వీరితో పాటు, నేర చరిత్ర ఉన్న 116 మందిని కూడా పట్టుకున్నామని తెలిపారు. ఆపరేషన్‌లో స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలను కూడా డీసీపీ తివారీ వివరించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా 10 మంది ప్రాపర్టీ అఫెండర్లను, ఐదుగురు ఆటోలిఫ్టర్లను అరెస్ట్ చేశాం. వారి నుంచి 21 నాటు తుపాకులు, 20 బుల్లెట్లు, 27 కత్తులను స్వాధీనం చేసుకున్నాం. మొత్తం 12,258 క్వార్టర్ల అక్రమ మద్యం, 6.01 కిలోల గంజాయిని సీజ్ చేశాం. జూదగాళ్ల నుంచి రూ.2,30,990 నగదు, 310 మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నాం. 231 ద్విచక్ర వాహనాలు, ఒక ఫోర్‌వీలర్‌ను స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు. న్యూ ఇయర్ వేడుకల సమయంలో ప్రజలకు భద్రత కల్పించేందుకు, నేర కార్యకలాపాలను ముందుగానే నిరోధించేందుకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసు అధికారులు స్పష్టం చేశారు. జిల్లాలోని నేర ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక నిఘా వర్గాల సమాచారంతో రాత్రంతా ఏకకాలంలో దాడులు, వాహన తనిఖీలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని సీనియర్‌పోలీస్ అధికారులు తెలిపారు.

## పహల్గావ్‌కు పోటెత్తిన సందర్శకులు



**పహల్గాంవ్(జమ్ముకశ్మీర్), డిసెంబరు27:** జమ్మూ కశ్మీర్‌లోని సుందరమైన పహల్గామ్‌కు పర్యాటకులు లెక్కకుమించి తరలివస్తున్నారు. కొత్త సంవత్సర వేడుకలను జరుపుకోవడానికి శనివారం నుంచే నుంచి పెద్ద సంఖ్యలో సందర్శకులు ఇక్కడికి చేరుకుంటున్నారు. ఉగ్రదాడి జరిగిన తర్వాత పర్యాటకులు పూర్తిగా నిలిచిపోయిన పనహల్గాంవ్ మళ్లీ కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా కళకళలాడుతోంది.గత ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించడంతో కశ్మీర్‌లో పర్యాటక రంగం తీవ్రంగా దెబ్బతింది. వేలాది మంది పర్యాటకులు తమ పర్యటనలను రద్దు చేసుకున్నారు. అయితే, ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో నగర జీవితానికి దూరంగా ప్రశాంతంగా గడపాలనుకునే వారు పహల్గామ్‌ను ఎంచుకుంటున్నారు. భద్రతా ఏర్పాట్లపై పర్యాటకులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హర్యానాకు చెందిన ఓ పర్యాటకురాలు మాట్లాడుతూ, నేను నా భర్తతో కలిసి మొదటిసారి కశ్మీర్‌కు వచ్చాను. ఇది నిజంగా చాలా అందంగా ఉంది. ఇక్కడి భద్రతా ఏర్పాట్లు చాలా బాగున్నాయి. మరో పర్యాటకుడు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కొత్తసంవత్సర వేడుకల కోసం కళాశాల విద్యార్థులబృందం కూడా పహల్గామ్‌కు చేరుకుంది. ఇప్పుడు పరిస్థితులు చాలా మెరుగుపడ్డాయి.ఇంతకుముందు శ్రీనగర్ వెళ్లాను, ఇప్పుడు పహల్గామ్‌లో ఉన్నాను. ఇంకా మంచు కురవనప్పటికీ రాబోయే రెండు మూడు రోజుల్లో కురుస్తుందని ఆశిస్తున్నాం. స్థానిక ప్రజలు చాలా సహాయంచేస్తున్నారు" అని ఓ విద్యార్థి చెప్పాడు.

## సంక్షిప్తంగా..

### పన్వేల్ ఫామ్‌హౌస్‌లో సల్మాన్ జన్మదిన వేడుకలు



**ముంబయి, డిసెంబరు 27:** బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ 60వ జన్మదినం ఈ సందర్భంగా తన పన్వేల్ ఫామ్‌హౌస్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్ని హితుల మధ్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకకు సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. సల్మాన్ తల్లిదండ్రులు సలీం ఖాన్, సల్మాఖాన్ వేడుక ప్రాంగణం వద్ద కనిపించారు. సోదరులు అర్బాజ్ ఖాన్ తన భార్య షురాఖాన్,వారి నవజాత శిశువుతో కలిసి హాజరుకాగా, సోహైల్‌ఖాన్ కూడా పాల్గొన్నారు. సోదరీమణు లు అర్పితా ఖాన్‌శర్మ, అల్విరాఖాన్ అగ్నిహోత్రి తమ కుటుంబాలతో కలిసి ఈ వేడుకలో పాలుపం చుకున్నారు. ఈ పార్టీకి నటులు సంజయ్ దత్, ఆదిత్య రాయ్ కపూర్, క్రికెటర్ ఎంఎస్ ధోనీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

### వెచ్చదనానికి మంటరాజేసి నిద్రించిన కుటుంబం..నలుగురు మృతి



**పాట్నా, డిసెంబరు 27:** చలికాలం నేపథ్యంలో గదిలో వెచ్చదనం కోసం మంట రాజేసి ఒక కుటుంబం నిద్రించింది. విషవాయులు వెలువడడంతో ఒక వృద్ధురాలు,ముగ్గురు పిల్లలు మరణించారు.మరో నలుగురిపరిస్థితి విషమంగా ఉన్నది. బీహార్‌లోని చాప్రాజిల్లాలో ఈ సంఘటన జరిగింది.చాప్రాకు చెందిన ఒక కుటుంబం గురువారంరాత్రి వేళ గదిలో వెచ్చదనంకోసం బొగ్గుల కుంపటి వెలిగించారు. తలు పులు, కిటికీలు మూసేశారు. ఎనిమిది మంది కుటుంబ సభ్యులు ఆ గదిలో నిద్రించారు. కాగా, బొగ్గుల కుంపటి మండటంతో ఆగదిలో ఆక్సిజన్ స్థాయిలు పడిపోయాయి. విషపూరిత కార్బన్ మోనాక్సైడ్ పేరుకుపోయింది. దీంతో ఆ గదిలో ఎనిమిదిమంది స్పృహకోల్పోయారు. శుక్రవారం తెల్లవారు జామున కింది అంతస్తులో నివసించే బంధువులు పైకివెళ్లి చూశారు.ఆగదిలో ఉన్న వారిపరిస్థితి చూసి ఆందోళన చెందారు.

### ట్రయల్ రన్‌లోనే కుప్పకూలిన రోప్‌వే..



**పాట్నా, డిసెంబరు 27:** బీహార్‌లో కొత్తగా నిర్మించిన రోప్‌ఎ ట్రయల్ రన్‌లోనే కుప్పకూలిపోయింది. అక్కడున్న కార్మికులు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఈప్రమాదంతో రోప్‌వే నిర్మాణం నాణ్యతపై ఆరోపణలు వెల్లువెత్తాయి. బీహార్‌లోని రోహ్తాస్ జిల్లాలో కొత్తగా రోప్‌వే నిర్మించారు. రోహ్తాస్ బ్లాక్ నుంచి రోహ్తాస్ గఢ్‌కోట, రోహితేశ్వర్ ధామ్ వరకు రోప్‌వే ఏర్పాటు చేశారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. దీంతో రోప్‌వే ప్రారంభించే ముందు ట్రయల్ రన్ నిర్వహించారు. అయితే ఒక కేబుల్ చిక్కుకుపోవడంతో ఆరోప్‌వే కూలిపోయింది. ట్రయల్ రన్‌కోసం వినియోగించిన నాలుగు ట్రాలీలు చాలాఎత్తునుంచి కిందపడి ధ్వంసమయ్యాయి.అయితే అందులో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు అక్కడ పని చేస్తున్న కార్మికులు కూడా ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకున్నారు.

### సొంతకుటుంబాన్నే బెదరించిన భారత్ యువకుడి అరెస్టు



**టెక్సాస్, డిసెంబరు 27:** అమెరికాలో భారతసంతతికి చెందిన 22ఏళ్ల విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. సొంత కుటుంబ సభ్యులనే బెదిరించడంతో పాటు ఇంటికి నిప్పు పెట్టడానికి ప్రయత్నించాడన్న తీవ్ర ఆరోపణలపై అతడిని అదుపులోకి తీసుకున్నారు. టెక్సాస్ రాష్ట్రంలోని ఫ్రిస్కో నగరంలో ఈఘటన చోటుచేసుకుంది. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో చదువుతున్న మనోజ్ సాయిలెల్ల సోమవారం అరెస్ట్ అయ్యాడు. కొన్ని రోజులుగా మనోజ్ మానసిక ఆందోళనతో ఉన్నాడని,తమను బెదిరిస్తున్నాడని అతని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతకుముందు అతను తాము నివసిస్తున్న ఇంటికి నిప్పు పెట్టేందుకు కూడా ప్రయత్నించాడని వారు ఆరోపించారు.

### కర్ణాటకలో 400కిపైగా ముస్లిం ఇళ్లు కూల్చివేత



**బెంగళూరు, డిసెంబరు 27:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేయడంతో సుమారు 400 ముస్లిం కుటుంబాల ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈనెల 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హాజరుపై దృష్టి కేంద్రీకరించిన ప్రభుత్వం

### ఉద్యోగుల హాజరు, పని తీరుపై పర్యవేక్షణకు జిల్లాకో అధికారి నియామకం

**విజయవాడ.డిసెంబరు 27.ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హాజరుపై దృష్టి కేంద్రీకరించింది. అందుకుగాను క్షేత్రస్థాయి నుంచి సిబ్బంది సమాచారాన్ని సేకరించింది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ఇక తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది.అధికారులు చెప్పారని అనధికార డిప్యుటేషన్లపై ఇతర కార్యాలయాల్లో పని చేయడం క్షేత్రస్థాయి పరిశీలన, పనుల పర్యవేక్షణ పేరుతో బయటకు వెళ్లడం ఇకపై కుదరదు. నిర్దేశించిన సమయంలోగా యాప్‌లో రోజూ హాజరు వేయాల్సిందే. రీ సర్వేలో పాల్గొంటున్న కొందరు సర్వేయర్లకు తప్ప మిగిలిన వారెవరికీ మినహాయింపు లేదు. క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం తప్పనిసరి అనుకుంటే అధికారుల అనుమతి తప్పనిసరి చేస్తూ రాష్ట్ర సచివాలయాల శాఖ ఈ మేరకు చర్యలను చేపట్టింది. సచివాలయాలపై 3 దశల పర్యవేక్షణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. త్వరలో పూర్తిస్థాయి అధికారులు రానున్నారు. జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు జిల్లాకో అధికారిని నియమిస్తున్నారు. ఉమ్మడి 13 జిల్లాల్లో ప్రస్తుతం అధికారులు ఉన్నారు. మరో 13 మంది త్వరలో రానున్నారు. పుర, నగరపాలక, నగర పంచాయతీలకు ఒక్కో అధికారి చొప్పున 123 మందిని కేటాయిస్తారు. మండలానికో అధికారి చొప్పున 660 మంది రానున్నారు. ప్రస్తుతం 600 మంది ఎంపిక పూర్తయింది. మిగిలిన మండలాలకు వచ్చే నెల మొదటి వారంలో అధికారులు రానున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల పేరును స్వర్ణ గ్రామం, వార్డుగా మార్చనున్నారు. ఇందుకు సంబంధించి త్వరలో ఉత్తర్వులు రానున్నాయి. పేరు మార్చాలని కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్ర బాబు అధికారులను ఆదేశించారు . ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. ప్రభుత్వం ఆదేశాలతో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజర య్యేలా సచివాలయాల శాఖ చర్యలు ప్రారంభించింది. ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో గ్రామ, వార్డు సచివాలయాల పని తీరుపై జరిగిన చర్చలో సిబ్బంది తీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న సమాచారంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలన్న సీఎం ఆదేశాలతో అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉద్యో గులు పెద్ద సంఖ్యలో అనధికార డిప్యుటేషన్లపై ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్నారు. వీటిని గుర్తించిన సచివాలయాల శాఖ రద్దు చేసింది.



## ఎన్టీఆర్‌రాజు కుటుంబానికి నందమూరి కుటుంబం ఓదార్పు

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, తిరుమల ఎన్టీఆర్‌రాజు దూరం కావడం బాధాకరమని పలువురుటిడిపి నేతలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ అభిమాని ఎన్టీఆర్‌రాజు దివంగతులు కావడంతో శనివారం తిరుమల లోని ఆయన నివాసగృహంలో ఎన్టీఆర్‌రాజు చిత్రపటానికి నందమూరి రామకృష్ణ, పలువురు నేతలు నివాళులర్పించారు. రాష్ట్రపార్టీ మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మను ఆయన సోదరులను నేతలు ఓదార్చారు.

## రాయచోటిని మదనపల్లిలో విలీనం చేస్తారని ఇద్దరు యువకుల ఆత్మహత్యాయత్నం

**రాయచోటి డిసెంబర్ 27( ప్రభాతవార్త)** రాయచోటిని కొత్తగా ఏర్పాటు అయిన మదన పల్లి జిల్లాలో విలీనం చేస్తారని సమాచారం అందుకున్న ఇద్దరు యువకులు ఆత్మహత్యా యత్నం చేశారు. వివరాలలోకి వెళితే: అన్నమయ్య జిల్లా ప్రధాన కేంద్రమైన రాయచోటిని కొత్తగా ఏర్పడిన మదనపల్లి జిల్లాలో విలీనం చేస్తారని సమాచారం కొన్ని మాధ్యమాలలో వార్తలు రావడంతో రాయచోటికి చెందిన చిన్న ముక్క సురేష్ బాబు, బొట్టు మీదికి చెందిన హసన్ భాష ఆత్మహత్యాయత్నం ఈరోజు చేశారు. పరిస్థితిని గమనించిన వారి కుటుంబ సభ్యులు వెంటనే వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాయచోటి పట్టణ ప్రజలు వెంటనే ఆసుపత్రికి చేరుకుని ఇంత దారుణమైన నిర్ణయాన్ని ఎందుకు తీసుకున్నారని స్థానికులు వారిని ప్రశ్నించగా! మేము అన్నమయ్య జిల్లా ఏర్పడినప్పటి నుంచి చిన్న చిన్న పనులు చేసుకుంటూ, ఆటో తోలుకొని జీవనం సాగిస్తున్నామని మాకు జీవనోపాధి లేకుండా చేసి మా పొట్ట కొట్టద్దని ఎంతోమంది ప్రజలు జీవనోపాధికి నిలయమైన రాయచోటిని విలీనం చేస్తారేమోనని మేము అందుకే ఆత్మ హత్య ప్రయత్నం చేశామని వారు తెలిపారు. ఈ పరిస్థితి తెలుసుకున్న ప్రజలంతా రాయచోటి ముద్దు మదనపల్లి వద్దు అనే నినాదాలతో హాస్పిటల్ ప్రాంగణమంతా మారు మ్రోగి పోయింది. ఈ విషయమై స్పందించిన రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ ప్రజలు ఎలాంటి దుర్ఘటనలకు పాల్పడొద్దని కొంతమంది తెలిపారు.

## దుర్గమ్మ ఆలయం కరెంట్ బిల్లుపై ఇఒ చర్చలు

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 27, ప్రభాతవార్త :** శ్రీ దుర్గమ్మవారి ఆలయానికి విద్యుత్‌శాఖ కరెంట్ కట్ చేసిన సంఘటనపై ఇఒ వికె శీనా నాయక్ శనివారం విద్యుత్ శాఖాధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ దేవస్థానం నుండి విద్యుత్‌శాఖకు సోలార్ విద్యుత్‌ను అందిస్తున్నామని, ఆ బిల్లులు విద్యుత్ శాఖ దేవస్థానానికి చెల్లించాల్సి వుందని, ఆ మేరకు తాము అధికారులతో చర్చించామన్నారు. - దుర్గమ్మవారి సేవలో హోంమంత్రి: దుర్గమ్మ వారిని శనివారం రాష్ట్ర హోంమంత్రి వంగల పూడి అనిత శనివారం దర్శించుకున్నారు. మంత్రికి కలెక్టర్, ఇఒ, ఛైర్మన్, పాలకమండలి, దుర్గమ్మవారి చిత్రపటం,ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదా శీర్వచనం పలికారు. - నిత్యాన్న దాన పథకానికి విరాళం: దుర్గమ్మ వారి ఆలయంలో జరిగే ఉచిత ప్రసాదపంపిణీ పథకానికి హైదరా బాద్‌కు చెందిన పి కళ్యాణి రు.1లక్ష విరాళాన్ని శనివారం అందించారు. అలాగే గన్నవరంకు చెందిన చిట్టి ఉమామహేశ్వరి రు.1,23,456ల విరాళం నిత్యాన్న దాన పథకానికి విరాళంగ అందిం చారు. దాత లకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి చిత్రపటం,ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదా శీర్వచనం పలికారు. - ఇఒను కలిసిన నూతన సిఐ : దుర్గమ్మ వారి ఆలయ ఇఒ వికె శీనా నాయక్‌ను విజయవాడ వన్‌టౌన్ సిఐగా పదవి బాధ్యతలు స్వీకరించిన గుణరాము.



హోం మంత్రి అనితకు దుర్గమ్మ చిత్రపటం అందిస్తున్న దృశ్యం

## ఆత్మ నిర్భర్ భారత్‌గా దేశం అభివృద్ధి పథంలో సాగుతోంది

### ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి సభ్యురాలు డా. శామిక రవి

**తిరుపతి విద్య, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** సమగ్రవికాసానికి భారతీయ చింతన" అనే భావనతో డిసెంబర్ 26 నుండి 29 వరకు నాలుగు రోజుల పాటు దేశంలోని 32 రాష్ట్రాలనుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి వచ్చిన 1250 మంది ప్రతినిధులతో జరుగుతున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం రెండవరోజు కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. వికసిత భారత్ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అప్లికేషన్స్ అనే ప్రత్యేక చర్చా సదస్సుకు ఐఐటి తిరుపతి ఆచార్యులు ప్రొఫెసర్ ఏటూరు కాళిదాసు సమన్వయకర్తగా వ్యవహరించగా ఆచార్య విద్యాసాగర్ ఐఐటి తిరుపతి, ఆచార్య అర్ణబ్ భట్టాచార్య ఐఐటి కాన్పూర్, డాక్టర్ మోహన్ రాఘవన్ ఐఐటి హైదరాబాద్, ఆచార్య అలోక్ ఆర్. చతుర్వేది పర్డ్యూ యూనివర్సిటీ పానలిస్టులుగా పాల్గొన్నారు.డా. జయంత్ వసంత్ జోషీ నిర్వహించిన సైన్స్ మ్యాజిక్ షో విద్యార్థులలో కొత్త ఆలోచనల్ని రేకెత్తించింది. విజ్ఞానశాస్త్రంలోని విశేషాలను ప్రాయోగికంగా వివరిస్తూ జరిగిన ఈ మ్యాజిక్ షోలో పలు ప్రాంతాలలోని విద్యాసంస్థల నుండి విచ్చేసిన విద్యార్థులు ఆసక్తితో పాల్గొన్నారు.ఈ సమ్మేళనంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి సభ్యురాలు డా. శామిక రవి విశిష్ట ప్రసంగంలో భారతదేశం యొక్క ఆర్థిక ప్రగతిని ప్రామాణికమైన గణాంకాలతో వివరించారు.30 కోట్ల మంది ప్రజలు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకొని పేదరికం నుండి బయటపడ్డారని, ప్రసవ మరణాలు, శిశుమరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. అలాగే స్వయం సమృద్ధి కలిగిన ఆత్మ నిర్భర్ భారత్ గా భారతదేశం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. దిగుమతులు, ఎగుమతులు, నిరుద్యోగం, సంపద పంచడం వంటి పలు ఆర్థిక, సామాజిక అంశాలపై డా. శామిక రవి సాధికారికంగా వివరించారు.ఓపెన్ సైన్స్ పబ్లిషింగ్: ఓపెన్ సైన్స్ ఎకో సిస్టమ్ ఫర్ భారతీయ జర్నల్ పబ్లిషింగ్ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో భారతీయ పరిశోధన పత్రాల ప్రచురణ, ప్రామాణికత గురించి ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు మాట్లాడారు.సంప్రదాయ వైద్యపద్ధతుల పరిశోధన అనే ప్రత్యేక సదస్సుకి, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, వైద్య విద్య కుటుంబ సంక్షేమ మంత్రి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయ వైద్య వారసత్వానికి ప్రామాణికత చేకూర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సుశ్రుతుడు, చరకుడు వంటి మహర్షు అందించిన వైద్యవిధానం చాలా గొప్పదని అన్నారు. మహర్షులు రంగరించి మేళవించి అందించిన వైద్య విధానంలో ఉన్న విశేషాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంప్రదాయ వైద్యవిధానంలో ప్రజలకు చికిత్స చేస్తున్న సంప్రదాయవైద్యులను అభినంగించారు. ఆంధ్రప్రదేశ్ ఆయుష్ కోసం 200 కోట్లు కేంద్రప్రభుత్వం కేటాయించిందన్నారు. ఆయుష్ కు సంబంధించిన వైద్యుల నియామకాలను కూడా త్వరలో పూర్తి చేయనున్నామన్నారు. కూడా ఔషధమొక్కల పెంపకం , సంరక్షణ విషయంలో దృష్టి సారించనున్నాము అన్నారు. అలాగే సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగ అండ్ నాచురోపతి ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మంత్రి సంప్రదాయవైద్యులు తెచ్చిన ఔషధ మొక్కల్ని , మూలికల్ని చాలా ఆసక్తితో వీక్షి ంచి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞానభారతి అఖిల భారత సంఘటన మంత్రి డా. శివకుమార్ శర్మ మాట్లాడుతూ ప్రాచీన ఆధునిక విజ్ఞానాలు పరస్పర పరిపోషకాలు, పూరకాలు కావాలని ఆకాక్షి ంచారు. సంప్రదాయ వైద్యపద్ధతుల్ని గ్రంథస్థం చేసి వాటికి ప్రామాణ ికత చేకూరేలా చెయ్యాల్సిన అవసరం ఉంది.



## వాహనంతో సహా 6 గురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

**యర్రావారిపాలెం ( తిరుపతి జిల్లా), డిసెంబర్ 27, ప్రభాతవార్త:** వాహనంతో సహా 6 మంది ఎర్రచందన స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్. వెంకటరమణ తెలిపారు. తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి. సాయిబాబా ఆదేశాల మేరకు శనివారం రాత్రి దీన్నెల అటవీ పరిసర ప్రాంతాల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని వచ్చిన సమాచారం మేరకు రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, తలకోన నార్త్ బీట్ పరిధిలో వి.ఆర్.కాలనీ దగ్గర కాపు కాశారు. అయితే శనివారం తెల్లవారు జామున అనుమానిత కారు రావడం గమనించి కారును ఆపడానికి ప్రయత్నించగా, కోటకాడపల్లి దీన్నెల రోడ్డు మధ్యలో వి.ఆర్.కాలనీ దగ్గర కారును వదిలి కొందరు వ్యక్తులు పారిపోవడానికి గుర్తించడం జరిగిందన్నారు. కారు నుండి స్మగ్లర్లు పారిపోవడానికి ప్రయ్నతించగా, తమిళనాడు రాష్టానికి చెందిన రాధాకుమార్, శక్తీవేల్ ముత్తు, బాబు దొరైరాజ్, కె.శక్తీ, శివకుమార్ సెంజి, అనుమన్ లను సిబ్బంది చుట్టుముట్టి పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారితో పాటు కారును, 6 ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. జరిగిందన్నారు. వీటి విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందన్నారు. వారిలో ఒకరు పారిపోయారని, గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఎఫ్‌ఎస్‌ఓ బి.మునిస్వామి నాయక్, ఎఫ్ బి ఓలు వై.రాజేష్ కుమార్, జి.ప్రదీప్, జే.బి. నిఖిల్, ఎం. సదా శివయ్య, సి.రవి, డ్రైవర్ హెచ్.శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరిలో టిటిడి భూములపై కార్పొరేట్ దాడి

### - ఢిల్లీలో రిమోట్.. అలిపిరిలో లూటీ - ఒబెరాయ్ హోటల్ కేటాయింపును రద్దు చేయాలి - సిపిఐ జాతీయ నేత నారాయణ



**తిరుపతి,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతి అలిపిరి సమీపంలో టీటీడీ భూములను కార్పొరేట్ హోటల్‌కు కేటాయించడం ఘోర అపచారమని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కె. నారాయణ తీవ్రంగా విమర్శించారు. ఒకప్పుడు దేవస్థానం భూములను కాపాడిన ఫలితంగానే ఇప్పుడు అవి విద్యాలయాలకు, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అలాంటి భూమిని ఇప్పుడు సాంకేతిక ముసుగులో కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం తాము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమన్నారు. శనివారం ఉదయం తిరుపతి అలిపిరి సమీపంలోని దేవలోక్ వద్ద ఒబెరాయ్ హోటల్‌కు కేటాయించిన భూమిని నారాయణ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి, తమ అభ్యంతరాలను స్పష్టంగా వెల్లడించారు. ఈ స్థలం పూర్తిగా టీటీడీ పరిధిలోదేనని, నేరుగా ఇవ్వలేక టూరిజం లేదా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చినట్లు చూపించి, అక్కడి నుంచి ఒబెరాయ్ హోటల్ గ్రూప్‌కు సుమారు 25 ఎకరాలు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దేవస్థానానికి చెందిన భూమిలో స్టార్ హోటల్ ఎలా కడతారని ప్రశ్నించారు. స్టార్ హోటల్ అంటే పబ్‌లు, బార్లు, మాంసాహారం ఉంటాయని, ఇలాంటి వాటిని దేవుడు ఒప్పుకుంటాడా అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం తీసుకునే హక్కు టీటీడీ బోర్డుకు ఉందా లేక రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఉందా? అని నారాయణ ప్రశ్నించారు. దీనికి అసలు రిమోట్ కంట్రోల్ ఢిల్లీలో ఉందని తమకు స్పష్టమవుతోందని, ఢిల్లీ కార్పొరేట్ కంపెనీల అధిపతులు, వారికి మద్దతుగా ఉన్న ప్రధాని, హోం మంత్రి సంబంధం లేకుండా ఇలాంటి నిర్ణయాలు జరగవని విమర్శించారు. చంద్రబాబు నాయుడు తిరుపతిలోనే చదువుకుని, ఈ ప్రాంతాన్ని బాగా తెలిసిన వ్యక్తి అని గుర్తు చేసిన నారాయణ, దేవుడిపై నిజమైన భక్తి ఉంటే ఇలాంటి పవిత్ర భూమిని కార్పొరేట్ హోటల్‌కు ఇచ్చే ఆలోచన రాదని అన్నారు. ఇంత విలువైన భూమి ఇక్కడే ఉండగా, పేదలకు మాత్రం 40-50 కిలోమీటర్ల దూరంలో సౌకర్యాలు లేని స్థలాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ హోటల్‌కు కేటాయించిన భూమిలో పేదలకు ఇళ్లు కట్టించి ఉంటే నిజంగా మానవ సేవే మాధవ సేవగా నిలిచేదని వ్యాఖ్యానించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగితే, టీడీపీ, భక్తులు, ప్రజలు వ్యతిరేకించారని నారాయణ గుర్తు చేశారు. అప్పుడు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆ నిర్ణయాన్ని రద్దు చేయడంతో తాము స్వాగతించామని తెలిపారు. ఇప్పుడు పేరు మార్చి మళ్లీ అదే నిర్ణయం తీసుకోవడం విడ్డూరమన్నారు.

# సామాన్యుడికి 'వైకుంఠం' నిరాశే!

### - నేరుగా కొండకు వస్తే ఆలయంలోనికి నో 'వే'!

**తిరుమల,డిసెంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయంలోపల పవిత్రమైన వైకుంఠవాకిలి ప్రవేశ దర్శనం సామాన్యభక్తులకు నిరాశే కలిగించనుంది. రోజువారీగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు పవిత్రమైన తొలిమూడురోజులు 30,31,జనవరి 1న సర్వదర్శనాలను పూర్తిగా రద్దుచేయడంతో టోకెన్ లేని భక్తులకు మోక్షమార్గం దర్శనం లేనట్లే. ఇప్పటికేతెలుగురాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్ర, కేరళరాష్ట్రాల నుండి భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఈ భక్తులకు నేటి నుండి ఎటువంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు గానీ అందుబాటులో ఉండవు. వీరంతా ఆలయంలోపలకు వెళ్ళే అవకాశం లేకపోతుంది. మరీ 29,30,31రోజుల్లో తిరుమలకు తరలివచ్చే భక్తులు ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుని వెళతారా లేక ,రకరకాల ఏర్పాట్లు, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చిదిద్దిన వైకుంఠ అలంకరణలు తిలకించి తిరుగుప్రయాణమవుతారా అనేది చూడాల్సి ఉంది. గత రెండు రోజులుగా వారాంతం వరుససెలవులతో తిరుమలకు భారీగా భక్తులు చేరుకున్నారు. టోకెన్లు లేని భక్తులు సర్వదర్శనంలో వస్తున్నారు. మరీ ఇదీ నిలుపుదలచేస్తే పరిస్థితి ఊహించలేనిదే. మరీ ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో జారీచేసిన టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులే 30,31,జనవరి 1న ఆలయంలోపలకు చేరుకుని మోక్షమార్గం వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకోగలరనేది ఇప్పటికే ప్రచారం. టోకెన్లులేని భక్తులు పరిస్థితి అర్థం చేసుకోవాలనేది టిటిడి వర్గాల విజ్ఞప్తి. వైకుంఠవాకిలి దర్శనాలకు తమిళనాడు నుండి పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఆన్‌లైన్‌లో ఇ డిప్‌లో ఈ టోకెన్లు అందుకోలేని భక్తులు సాధారణరోజుల్లాగే తిరుమలకు చేరుకుంటే మాత్రం పరిస్థితి అర్థం చేసుకోలేనిది. వైకుంఠం-2క్యూకాంప్లెక్స్‌లో అనుమతించకపోతే పరిస్థితి తెలుస్తుంది.

## నూతన సంవత్సరాదిన భక్తులందరికి సంతృప్తికర దర్శనం

### - అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్ సుమిత్‌కుమార్

**కాణిపాకం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో 2026 నూతన సంవత్సరాదికి సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా స్వామివారి సంతృప్తికర దర్శనం కల్పించే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. కాణిపాకం దేవస్థానంలో నూతన సంవత్సరాది ఏర్పాట్లపై స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో శనివారం జిల్లా కలెక్టర్ ఎస్పీ తుషార్ దూడి, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ పెంచల కిషోర్‌లతో కలసి వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సమన్వయ కమిటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాకం ఆలయంలో నూతన సంవత్సరాది సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశమున్నట్లు తెలిపారు. ఆలయ దర్శనార్థం తరలివచ్చే భక్తులు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వామివారి సంతృప్తికర దర్శనం కల్పించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమ్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈమేరకు క్యూలైన్లు నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటు, పారిశుద్ధ్యం, మెడికల్ క్యాంప, విద్యుత్ సరఫరా, వంటి వాటి గురించి ఆయా శాఖలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అలాగే అత్యవసర పరిస్థితులను దృష్టిలో వుంచుకుని అంబులెన్స్‌లను, అగ్నిమాపక శకటాలను సిద్ధంగా వుంచుకోవాలని ఆదేశించారు. అలాగే కాణిపాకం పరిసరాల్లోని రోడ్లుకు మరమ్మత్తులు చేయించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ నూతన సంవత్సరాది రోజున ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఆలాగే చిత్తూరు డీఎస్పీ ఆధ్వర్యంలో సుమారు 200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ నూతన సంవత్సరాది సందర్భంగా సుమారు 60 నుండి 70 వేల మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నట్లు తెలిపారు.



బ్రహ్మోత్సవాలపై జరిగిన అధికారుల సమన్వయ కమిటి సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

## తిరుమల వెంకన్నకు వైసిపి ముఠా ద్రోహం

### - ఎపి బ్రామ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్




**గుంటూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పకడ్బందీగా జరుగుతున్నాయని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా.. పది రోజులు ఏకాదశి దర్శనాలు సవ్యంగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముగ్గురు వ్యక్తులతో కమిటీ వేసిందని పేర్కొన్నారు. ఇప్పటికే మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత ఏర్పాట్లు పరిశీలించారని తెలిపారు. భక్తుల చాటున వైసీపీ ముఠా తిరుమలకు వచ్చి తప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తిరుమలలో ప్రశాంత వాతావరణం ఉందని.. అలాంటిది ఏం జరగలేదని వివరించారు. ఫేక్ ప్రచారాలకు వైసీపీ కేరాఫ్ అడ్రాస్ గా మారిందని విమర్శించారు. తాడేపల్లి పెద్ద జగన్మోహన్ రెడ్డి ఇలాంటి ఫేక్ ఆర్టిస్టులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. గతంలో కాకినాడ వైసీపీ కార్యకర్త ఇలానే తప్పుడు వదంతులు సృష్టించారని పేర్కొన్నారు. టీటీడీ గురించి వైసీపీ చేస్తోన్న తప్పుడు ప్రచారాలను భక్తులు ఖండించాలని సూచించారు.

# ఆ మాటలు విత్‌డ్రా చేసుకొంటున్నా..

నేనిచ్చిన సలహాలో తప్పేమీ లేదు..

మహిళా కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పా

నాకు బాగా కావాల్సిన వారే ఇంత కుట్ర చేస్తారనుకోలేదు

మహిళల పట్ల చులకనగా ఏమీ మాట్లాడబోను: నటుడు శివాజీ

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 27, ప్రభాతవార్త:** తనకు కావల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అను కోలేదని నటుడు శివాజీ అన్నారు. దండోరా సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మహిళల వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో ఆయన ఒక వీడియో లో క్షమాపణ కూడా చెప్పారు. ఈ క్రమంలో నటుడు శివాజీ కి మహిళలపై అవమానకర వ్యాఖ్యలు చేసారంటూ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద ఎదుట వ్యక్తిగతంగా హాజరయ్యారు.శివాజీ మహిళల వ్యాఖ్యల అంశంలో వివరణ ఇచ్చారు. మహిళల పట్ల జాగ్రతతగా మాట్లాడా లని కమీషన్ సూచించింది.దాదాపు 3గంటల పాటు విచారించిన మహిళా కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద విచారణ అనంతరం ఆయన నుంచి వివరణ పత్రం తీసుకుని పంపిం చారు.కమీషన్ ఛైర్ పర్సన్ నేరెళ్ల శారద అడిగిన వాటికి సమాధానం చెప్పానని వెల్లడించారు.ఇకపై మహిళల పట్ల చులకనగా మాట్లాడబోనని శివాజీ తెలిపారు. విచారణ అనంతరం శివాజీ మాట్లాడుతూ నేను ఏం తప్పు చేసానని నా మీద ఇంత కోపం.మీ అమ్మా,నాన్న మీ ఇంట్లో మీకు జాగ్రత్తలు చెప్పారా. ఎవరు ఎలాంటి దుస్తులు వేసుకుంటే నాకేంటి.ఎవరి దుస్తు లు వారి ఇష్టం.ఇంతకు ముందు ఇలాంటి వ్యాఖ్యలు ఎవరూ చేయలేదా.వారి మీద కూడా ఇలాగే మాట్లాడారా. సినిమా ప్రమోషన్ కోసం అని కూడా కొందరు ప్రచారం చేస్తున్నారు.దండోరా ఈవెంట్‌లో నేను చేసిన కామెంట్స్‌కు కమిషన్ నాకు నోటీసులు ఇచ్చింది.నా వ్యాఖ్యల వల్ల బాధపడ్డ వారి తరుపున కమీషన్ ప్రశ్నలు అడిగింది.వాటికి నేను సమాధానం చెప్పా. నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు. ఇట ీవల చోటు చేసుకున్న సంఘటనల నేపథ్యంలో మాట్లాడ ేటప్పు డు తప్పులు దొర్లాయి. నాపైన కుట్ర జరుగుతుందని, ఆరోపిం చారు. తనతో పాటు సినిమా కెరియర్ ప్రారం భిం చిన వారే ఇదంతా చేస్తున్నారని తెలి పారు. వ్యాఖ్యలు చేసిన తర్వాత ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకున్నా రని చెప్పారు.తనకు బాగా కావాల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు.శివాజీ తప్పు చేసాడు అనుకుంటే రండి మాట్లాడుకుందాం. నేను అనవసరంగా సలహాలు ఇచ్చాను.భారతదేశంలో కుటుంబ వ్యవస్థ అత్యంత గోప్యంగా ముందుకు వెళ్తుంది.ఎవరి హక్కులకు భంగం కలిగినా రక్షించే వ్యవస్థలు ఉన్నాయి.సలహాలు ఇవ్వడం మాను కోవా లని నాకు అర్థమైంది. కమిషన్ అడిగిన వాటికి సమాధానం చెప్పాను.ఇంకా వివరణ ఇవ్వాల్సి వస్తే మళ్లీ కమిషన్ ముందుకు వస్తా. వాళ్లకు నచ్చని ఆ మాటలను వెనక్కి తీసుకుంటున్నా.ఈ విషయాన్ని ఇక్కడితో వదిలేద్దాం. సినిమాలు రాకపోతే నేను రైతు బిడ్డను వ్యవసాయం చేసుకుని బతుకుతా. నాది రైతు కుటుంబం.నేను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదు.ఎవరి బెదిరింపులకు నేను భయపడను. ఆత్మాభిమానం చంపుకొని అస్సలు బతుకను.అదే సమయంలో వ్యవస్థలను నేనుండే చిత్ర పరిశ్రమను గౌరవించకుండా విలువల్లేని బతుకు కూడా బతకడం లేదు.ప్రతి ఒక్క దానికి కాలమే సమాధానం చెబుతుంది. నాగబాబు గారు ఏమన్నారో చూడలేదు. అందరికీ నచ్చే విధంగా ఎవరూ మాట్లాడలేరు.ఈ భూమ్మీద ఎవరినీ ఎవరూ సంతృప్తి పరచలేరు. యథార్ధ వాది లోక విరోధి అని శివాజీ అన్నారు.



మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదకు క్షమాపణ పత్రాన్ని అందజేస్తున్న నటుడు శివాజీ

## డ్రగ్స్ కేసులో రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్‌సింగ్ పరార్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** టాలీవుడ్‌లో మరోసారి డ్రగ్స్ కేసు కలకలం రేపింది. ఇప్పటికే పలువురు సినీతారలు మాదకద్రవ్యాల కే సులో నిందితులుగా వుండి కోర్టుల చుట్టూ తిరుగుతుండగా మరికొందరు పరారీలో వుండడం లేదా ఆత్మహత్యలకు పాల్పడడం తెలిసిందే. తాజాగా హీరోయిన్ రకుల్‌ప్రీత్ సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ సింగ్ డ్రగ్స్ కేసులో నిందితుడు.

28-12P□g7exHMNWJQE.qxd:28-12P□g7exHMNWJQE.qxd 1/1/02 5:57 AM Page 1



# దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరూ నమ్మరు

## బిజెపి ఎంపి రఘునందన్‌రావు


శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి రఘునందన్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 27:** దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు. మహాత్మాగాంధీపై సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. 'తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు అని రఘునందన్‌రావు పేర్కొన్నారు.. ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది' అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే చూస్తోందన్నారు. 'గ్రామాల్లో పారి శుధ్య కార్మికులు, కంప్యూటర్ ఆపరే టర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి పంచా యతీలకు రూపా యి అందడం లేదు. లోకల్ ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు.

బావ, బామ్మర్దులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. కేసీఆర్ బయటకు వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదు. డబ్బులు ఉన్నాయి కాబట్టి సభలు పెడుతున్నారు. డబ్బులు పెట్టిన జూబ్లీహిల్స్, కంటోన్మెంట్‌లో ఏమి జరిగిందో అదే అవుతాది తప్ప ఒరిగేదేమీ లేదు. ఇంట్లో పంచాయితీతో బీఆర్ఎస్ ప్రమాదంలో పడింది. అందుకే కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాతో చెప్పిన మాటలు నిజం. మా నాయకుడు మాతో మాట్లాడితే దానికి బ్రేకింగ్‌లు, ట్రోలింగ్‌లు ఎందుకు..?. మోదీ తమను ఒక్కసారి మజ్లిస్‌తో కంపేర్ చేయడం అనేది వాస్తవం. మా లీడర్ల ఇంట్లో మేము భోజనానికి వెళ్తే తప్పు ?. ఎంపీ అరవింద్ కొత్త ఇల్లు కట్టారని.. భోజనానికి పిలిచారు. అలా ఏదైనా వేడుక ఉంటే అందరం కలుస్తాం' అని రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# సుదూరంగా టెట్ పరీక్షా కేంద్రాల కేటాయింపు

## ఇబ్బంది పడుతున్న అభ్యర్థులు: టిఎస్‌యుటిఎఫ్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే జనవరి 3 నుండి 20 వరకు జరగనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష( టెట్) కేంద్రాలను సుదూరంగా కేటాయించారని టిఎస్ యుటిఎఫ్ మండిపడింది. టెట్ పరీక్షలు రాయాల నుకునే వారు సుమారు 2 నుండి 3 వందల కిలోమీటర్ల దూరంలో పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సి వస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. అభ్యర్థులకు నిర్మల్ నుండి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం నుండి హైదరాబాద్, హైదరాబాద్ నుండి ఖమ్మం కేటాయించారని అన్నారు. టెట్ అధికారులు ఏ ప్రాతిపదికన పరీక్షా కేంద్రాలు కెటాయించారో తెలియటం లేదని, కానీ అభ్యర్థులు మాత్రం ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్వీసులో ఉన్న సీనియర్ టీచర్లు రెండేళ్ళలో టెట్ పాస్ కావలసి ఉన్నందున ఈ సారి పెద్ద సంఖ్యలో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు పరీక్ష రాయడానికి దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మౌలిక నిబంధనలు 9(6) సబ్ క్లాజ్ బి(3) ప్రకారం శాఖాపరమైన పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగులకు పరీక్షతోపాటు ప్రయాణ కాలాన్ని ఆన్ డ్యూటీగా పరిగణిస్తారని.. కనుక టెట్ రాసే ఉపాధ్యాయులకు కూడా పరీక్ష, ప్రయాణ సమయాన్ని ఆన్ డ్యూటీగా మంజూరు చేయాలని, ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ తెలిపారు.

# జిఓ 252ను సవరించాలి

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 252ను సవరించాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 252 జీవో ద్వారా జర్నలిస్టులను వర్గీకరించాలని భావించిందని, రిపోర్టర్లకు అక్రెడిటేషన్, డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డులు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. దీంతో సాధారణ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులతోపాటు చిన్న, మధ్యతరహా పత్రికలు అక్రెడిటేషన్లను కోల్పోతుండటంతో వందలాది మంది వర్కింగ్ జర్నలిస్టులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే జీవోను సవరించి, అర్హులైన వారం దరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, చిన్న మధ్యతరహా పత్రికలను అదుకోవాలని జాన్‌వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు కనీస భద్రత, సంక్షేమం లేదని, ఆరోగ్య బీమా అమలు కావడంలేదన్నారు. హెల్త్ కార్డులపై కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందడంలేదన్నారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు పరిహారం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో, విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరి కట్టడంలో తీవ్ర జాప్యం చేస్తుందని.. ఈ నేపథ్యంలో వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టుల సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని, తక్షణమే జర్నలిస్ట్ సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని జాన్ వెస్లీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైద్య, ఆరోగ్య శాఖలోని సుదీర్ఘ సమస్యలను పరిష్కరించాలి

## టివివిపిలో పనిచేస్తున్న వైద్యులకు రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలి

## ప్రభుత్వ వైద్యుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం(టిజిజిడిఎ) డిమాండ్ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో పనిచేస్తున్న వైద్యులకు రెగ్యులర్‌గా వేతనాలు అందేలా చూడాలని, శాఖలో కెరీర్ అడ్వాన్స్ స్కీమ్(సీఏఎస్) అమలు చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టరన నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలూ ప్రసాద్ రాథోడ్, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ ఎంకె రౌఫ్ డిమాండ్ చేశారు. టిజిజిడిఏ ప్రతినిధులు శనివారం కోఠిలోని డిహెచ్ కార్యాలయం దగ్గర మీడియాతో మాట్లాడారు. వైద్య ఆరోగ్య శాఖలోని ప్రధాన డిమాండ్ల గురించి మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్(టివివిపి)లో పనిచేస్తున్న వారిలో ఈ రోజు(శనివారం) వరకు కూడా కొంతమంది ఉద్యోగులకు జీతాలు అందలేదన్నారు. ఇందుకు టివివిపి కమిషనర్, ఫైనాన్స్ విభాగం వ్యవహరిస్తున్న తీరే కారణమన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం టివివిపిని డిఎస్‌హెచ్‌గా మార్చు చేయడమేనన్నారు. అందుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఎస్‌సిఐ కమిటీ ఇప్పటికే ఆర్థిక, న్యాయపరమైన అడ్డంకులు ఏవీ లేవని స్పష్టంగా పేర్కొంటూ సానుకూల నివేదికను సమర్పించిందని...అయినప్పటికి ఇప్పటి వరకు ఎటువంటి పురోగతి లేదన్నారు. సోమవారం నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో టివివిపి-డిఎస్‌హెచ్ బిల్లును తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని టిజిజిడిఏ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిఎస్‌హెచ్ సంబంధిత రీడిప్లాయ్‌మెంట్, టివివిపి ప్రమోషన్లు పూర్తిగా నిలిచిపోయాయని.. వాటన్నింటినీ తక్షణమే పరిష్కరించాలన్నారు. టివివిపి కమిషనర్ చురుకుగా స్పందించి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేయాలన్నారు. పెరిఫెరల్ మెడికల్ కాలేజ్ అలవెన్స్ కొత్తగా ఏర్పాటు చేసిన అన్ని మెడికల్ కాలేజీల్లో పెరిఫెరల్ మెడికల్ కాలేజ్ అలవెన్స్‌ను వెంటనే మంజూరు చేయాలన్నారు. తద్వారా అధ్యాపకులు చేరేందుకు ప్రోత్సాహం లభిస్తుంది. వైద్య, ఆరోగ్య శాఖలో కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (సిఏఎస్)ను కఠినంగా అమలు చేయాలని, .ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ సీఏఎస్ ప్రమోషన్ ఆర్డర్లు వెంటనే జారీ చేయాలన్నారు. నిమ్స్ పే స్కేల్స్‌ను అమలు చేయాలన్నారు. జీవో 142ను సవరించాలన్నారు.

డిపిహెచ్ఎఫ్‌డబ్ల్యూ విభాగంలో జీవో 142 సవరణను వెంటనే అమలు చేయాలని ఇది చాలా కాలం క్రితమే వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి అంగీకరించారని గుర్తు చేశారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు (ఏవో)లకు అత్యధిక అధికారాలు అప్పగించడం నిలిపివేయాలని, ఇది వైద్య వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని టిజిజిడిఏ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వం దృష్టికి తీసు కొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించకపోతే.. భవిష్యత్ కార్యాచరణను ప్రకటించక తప్పదని టిజిజిడిఏ అధ్యక్షులు డాక్టర్ నరహరి, సెక్రటరీ జనరల్ డాక్టర్ లాలు ప్రసాద్ రాథోడ్ హెచ్చరించారు.

# నిమ్స్‌లో యూరాలజీ విభాగంలో సబ్‌స్పెషాలిటీ క్లినిక్‌లు


నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), డిసెంబరు 27, ప్రభాతవార్త:** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడి కల్ సైన్సెస్(నిమ్స్)లో మూడు సబ్ స్పెషా లిటీ క్లినిక్‌లను ప్రారంభించనున్నట్లు నిమ్స్ డైరెక్టర్ ప్రొ.నగరి బీరప్ప తెలిపారు. యూరాలజీ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభా గంలో యూరోఆంకాలజీ, రీనల్ ట్రాన్స్ ప్లాం టేషన్, పీడియాట్రిక్ యూరాలజీ అందు బాటులోకి తీసుకొస్తున్నట్లు ఆయన వివ రించారు. ఈ క్లినిక్‌లు యూరాలజీ విభా గాధిపతి డా. రాహుల్ దేవర్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీ నుండి ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్పెషాలిటీ బ్లాక్ 6వ అంతస్తులోని యూరాలజీ విభాగంలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవల ద్వారా మూత్ర సంబంధిత క్యాన్సర్ వ్యాధులు, కిడ్నీమార్పిడి చికిత్సలు, పిల్లల యూరాలజీ సమస్యలకు అధునాతన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయని, ప్రజలకు నాణ్యమైన, వైద్యసేవలు మరింత సులభంగా అందుతాయని డాక్టర్ బీరప్ప తెలిపారు.

# రైతులకు రూ.100 కోట్ల మైక్రో సబ్సిడీ పెండింగ్

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ పథకానికి సంబంధించి రైతులకు సబ్సిడీ పెండింగ్‌లో పడింది. దాదాపు 100 కోట్ల రూపాయల మేర బకాయిలు ఉన్నట్లు సమాచారం. మైక్రో ఇరిగేషన్ పథకం కింద ఎకరం డ్రిప్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, స్ప్రింక్లర్‌లకు రూ. 50 వేల రూపాయల చొప్పున సబ్సిడీ కింద రైతులకు అందాల్సి ఉంటుంది. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగేళ్లుగా 20వేల ఎకరాలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్టు తెలియవచ్చింది. కాగా 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో ప్రతి జిల్లా నుంచి వేలాది మంది రైతులు డ్రిప్, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకున్నారు. వీటి సబ్సిడీ కోసం ఉద్యాన శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఇక 2025-26 సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 45వేల వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. పాత బిల్లులు రాకపోవడంతో కొత్త యూనిట్ల మంజూరు ఇవ్వడానికి ఉద్యాన శాఖ అధికారులు వెనుకాడుతున్నారు.

# ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి యువకుడు ఆత్మహత్య


రవీందర్ (ఫైల్)

**హైదరాబాద్ (జీడిమెట్ల), డిసెంబరు 27, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రవీందర్ (24) తాను ఆన్‌లైన్ గేమ్స్‌లో పెట్టుబడి పెట్టి మోస పోయానని వీడియో రికార్డ్ ద్వారా తెలియజేశారు. తన చావుకు ఎవరు బాధ్యులు కాదని, సూరా రం లోని తన గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అసెంబ్లీలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త :** స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడంలో పూర్తి నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అసెంబ్లీలో ఆవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఆఖిల పక్షపార్టీలు, బీసీ కుల సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పా ర్టీల బిసి నాయకులు బిసి రిజర్వేషన్ల కోసం పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చింది. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన శనివారం నగ రంలో అఖిల పక్ష బీసీ సంఘాలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, శాసన మండలి ప్రతిపక్ష ఎస్.మధుసూదనాచారి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రిటైర్డు ఐఎఎస్ అధికారి, బీసీ నేతలు చిరంజీవులు, గుజ్జ కృష్ణ, అనంతుల రామూర్తిగౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకై అసెంబ్లీ సమావేశాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశా రు. పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నేతలు బీసీ రిజ ర్వేషన్ల సాధనకై ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ రిజ ర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చి సర్పంచ్ ఎన్నికల్లో పూర్తిగా తగ్గించి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణం పాఠం చెప్పాలని అన్నారు.

బీసీ రిజర్వేషన్ల సాధనకై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణన లెక్కలు బయటపెట్టాలని అన్నారు. జడ్పిటీసీ, ఎంపిటీసీ ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేన్లతోనే జరపాలని అన్నారు. బీసీ రిజ ర్వేషన్లు లేకుండా ఎన్నికలు నిర్వహిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని, బిసి విద్యార్థి విభాగం అధ్యక్షుడు అనంతుల రామూర్తిగౌడ్, విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ, అయిలి వెంకన్న, కోలా జనార్ధన్, నాగుల శ్రీనివాస్, దప్పు స్వామి, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, మహిళా, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో గుజ్జ కృష్ణ, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపి ఆర్.కృష్ణయ్య, మండలి ప్రతిపక్ష నాయకుడు ఎస్.మధుసూదనాచారి, చిరంజీవులు తదితరులు

# టెట్ హాల్‌టికెట్లు విడుదల

## 2,37,754 దరఖాస్తులు

## జనవరి 3 నుంచి 20 వరకు పరీక్షలు

## ఫిబ్రవరి రెండో వారంలో ఫలితాలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరగనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్షల హాల్ టికెట్లను విడుదల చేశారు. అభ్యర్థులు శనివారం నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మొదటి రోజు 15 శాతానికిపైగా అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నట్టు తెలుస్తోంది. టెట్-2026 కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,37,754 దరఖాస్తులు వచ్చాయి. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు కూడా టెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. టెట్ పరీక్షలను జనవరి 3 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. అందులో భాగంగా జనవరి 3, 4, 5, 6, 8, 9, 11 తేదిల్లో మేజర్ పరీక్షలు జరగనుండగా జనవరి 19, 20 తేదిల్లో మైనర్ పరీక్షలు జరగనున్నాయి.

పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ పరీక్షలను 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఉదయం పరీక్షలకి 8.45 గంటలకు గేట్లను మూసేయనుండగా.. మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు క్లోజ్ చేయనున్నారు. పరీక్షల ఫలితాలను ఫిబ్రవరి రెండో వారంలో విడుదల చేయనున్నారు. టెట్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,37,754 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల నుంచి 71,670 దరఖాస్తులు వచ్చాయి. టెట్ దరఖాస్తుల్లో ఇప్పటికే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారి నుంచి 71,670 దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వ స్కూల్స్‌లో పనిచేస్తున్న వారు 49,236 మంది టెట్-2026 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 85,538 దరఖాస్తులు రాగా, పేపర్-2కి 1,52,216 దరఖాస్తులు వచ్చాయి.

# గ్రామాలు, పట్టణాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారు

## రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** గ్రామాలు, పట్టణాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, ఎంపి పోరిక బలరాంనాయక్, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ లతో కలిసి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన నూకల రాంచంద్రారెడ్డి స్మారక కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు. నూకల రామచంద్రారెడ్డి విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు చేసి అంచెలంచెలుగా ఎదిగి ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు. వారి రాజకీయ ప్రస్తానంలో రాజకీయాలంటే ఇలా కూడా చేయెచ్చనేది ఈ రోజు వేదిక మీద ఉన్న ప్రముఖులందరూ గుర్తుచేసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. చట్టం భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని రెవెన్యూ చట్టంలో అనేక సంస్కరణలు తీసుకరావడమే కాకుండా గిరిజన ప్రాంతమైన ఈప్రాంతంలో లంబాడి సోదరులకు ఉపయోగపడే చట్టాలతో పాటు లంబాడిలను ఎస్టీజాబితాలో కావాలని ఆనాటి కెబినెట్‌లో కొట్లాడి ఒప్పించాడని కొనియాడారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, సహచర మంత్రులతో సంప్రదించి నూకల రాంచంద్రారెడ్డి పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేస్తానని అన్నారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,

ఎమ్మెల్యే మురళినాయక్, దివంగత నూకల రాంచంద్రారెడ్డి మనువరాలు రాధికరెడ్డి, మాజీ ఎంపి వినోద్‌కుమార్, మాజీ ఎంపి సీతారాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఖమ్మం ఎంపి రఘురాంరెడ్డి, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్, భరత్ చందర్‌రెడ్డి,

మాజీ ఎంపి సురేందర్‌రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్యలు రాంచంద్రారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్, మున్సిపల్ కమిషనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్థ అభివృద్ధికి రూ.100 కోట్లు

## గిరిజన సహకార సంస్థ చైర్మన్ తిరుపతి

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** గిరిజన సహకార సంస్థ (జీసీసీ) అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (జీసీఎఫ్‌డీసీ) చైర్మన్ కోట్నాక్ తిరుపతి తెలిపారు. ఇందుకు గాను రూ.100 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో శనివారం మీడియాతో మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థకు చెందిన కొందరు అధికారులు, ఉద్యోగుల అవినీతి ఆరోపణలపై విచారణ జరుగుతోందని, అవి రుజువైతే వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

గిరిజనుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అటవీ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పడం, గిరి బ్రాండ్ ఉత్పత్తుల మార్కెటింగ్‌తో పాటు, శిథిలావస్థలో ఉన్న డీఆర్ డిపోలకు కొత్త భవనాలు నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఉన్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అప్‌గ్రేడ్ చేసి వ్యాపారాన్ని మరింత విస్తరించనున్నట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన గిరిజన సహకార సంస్థ ప్రస్తుత ప్రభుత్వ హాయంలో ఆర్థికావృద్ధిలో పురోగతి సాధించినట్లు వివరించారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రూప్ 4 నియామకాల ద్వారా 65 మందిని సంస్థకు కేటాయించి సిబ్బంది కొరతను తీర్చినట్లు పేర్కొన్నారు.

ఉద్యోగులకు రావాల్సిన డీఏలు, ఐఆర్‌లను మంజూరు చేయడమే కాకుండా, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు కల్పించి, సిబ్బందికి నూరు శాతం వేతనాలు అందించినట్లు తెలిపారు.

# ఖనిజేతరాల ద్వారా ఎనర్జీ 500 గిగావాట్ల లక్ష్యం

## కొత్త విద్యుత్ ప్రాజెక్టులకు అందలం

## 18 యేళ్లపాటు ట్రాన్స్‌మిషన్ చార్జీల మాఫీ

## రుణాల మాఫీ, రాయితీలపై మార్గదర్శకాలు

**హైదరాబాద్, డిసెంబరు 27, ప్రభాతవార్త:** దేశంలో ఖనిజేతర ఎనర్జీ ఆధారిత వనరుల ద్వారా 500 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేసేందుకు కేంద్రం ప్రణాళికను రూపొందించింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 18 ఏళ్ల పాటు వీలింగ్ విద్యుత్‌పై అంతరాష్ట్ర ట్రాన్స్‌మిషన్ చార్జీలను మాఫీ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు రుణాల మాఫీ అందుబాటులో ఉంది. ఈ ప్రణాళికలో భాగంగా వచ్చే 2030 సంవత్సరం నాటికి ఖనిజేతర ఎనర్జీ ఆధారిత వనరుల నుండి 500 గిగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉండాలని అందులో స్పష్టం చేసింది. పునరుత్పాదక ఇంధన వనరుల నుండి విద్యుత్ అవసరాన్ని సాధించేందుకు కొత్త జల విద్యుత్ ప్రాజెక్టుల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రసారంపై ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం (ఐఎస్‌టిఎస్) చార్జీలను రద్దు చేస్తూ ఇటీవల ఉత్తర్వులు సైతం జారీ చేసింది. అంతంత మాత్రంగా ఉండే సౌర, పవన విద్యుత్‌ను ఏకీకృతం చేయడానికి జల విద్యుత్‌ప్రాజెక్టులు అవసరమని తెలిపింది. అయిత సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అందించిన అంతరాష్ట్ర ప్రసార చార్జీల మిన హాయింపును జల విద్యుత్ ప్రాజక్టులకు విస్తరించ లేదు. ఈ వ్యత్యాసాన్ని తొలగించడానికి, హైడ్రో ప్రాజెక్టులకు లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ను అందించడానికి ఇక నుండి కొత్త జల విద్యుత్ ప్రాజెక్టులకు ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం (ఐఎస్‌టిఎస్) చార్జీల మినహాయింపును సైతం పొడిగించాలని విద్యుత్ మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ నేపధ్యంలో చేపట్టే విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణం పనులు మంజూరు చేయడంతోపాటు, వాటికి సంబంధించి 2025 జూన్ 30వ తేదీ నాటికి లేదా అంతకు ముందు వరకూ విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పిపిఎ) కుదుర్చుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. అయితే 2025 జూన్ 30వ తేదీ తర్వాత నిర్మాణ పనులు మంజూరు చేయబడిన విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు పిపిఎ విషయంలో సంబంధిత ప్లాంట్ల నుండి విద్యుత్ ప్రసారం కోసం ఐఎస్‌టిఎస్ చార్జీలు వివిధ దశలలో ఉన్న వాటికి నిర్ణీత విధంగా వసూలు చేయబడతాయని స్పష్టంగా పేర్కొంది. కాగా పనులు మంజూరు చేయబడిన, పిపిఎలు 2025 జూన్ 30కు జూలై 1వ తేదీకి మధ్య సంతకం చేయబడిన జల విద్యుత్ ప్రాజెక్టుల కోసం 25 శాతం వరకూ ఐఎస్ టిఎస్ చార్జీలు వసూ లు చేయబడ తాయి. అదే విధంగా 2026 జూలై 1 నుండి 2027 జూలై 1వ తేదీ మధ్య కాలంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నిర్మాణ పనులు మంజూరు చేయబడి, విద్యుత్ సరఫరాకై పిపిఎ సంతకాలు చేయబడిన ప్రాజెక్టులకు 50 శాతం, 2028 జూన్ 30వ తేదీ వరకూ అయితే 75 శాతం చొప్పున ఐఎస్‌టిఎస్ చార్జీలు అమ లు చేయనున్నట్లు వెల్ల డించింది. ఇక 2028 జూలై 1వ తేదీ నుండి హైడ్రో విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు 100 శాతం ఐఎస్‌టిఎస్ చార్జీలు వర్తిస్తాయని ప్రణాళికలో పేర్కొన్నట్లు విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు తెలియచేశారు.

28-12pg10exL.qxd:28-12pg10exL.qxd 1/1/02 6:07 AM Page 1



### షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

## సూరజ్‌కు డబుల్ స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో సూరజ్ శర్మ సీనియర్, జూనియర్ పురుషుల జాతీయ టైటిళ్లను కైవసం చేసుకుని డబుల్ స్వర్ణాలను సాధించాడు. జూనియర్ ఫైనల్‌లో సూరజ్ మొదట తన ఆధిక్యాన్ని చాటుకుని 30 హిట్‌లతో బంగారు పతకాన్ని సాధించాడు. తర్వాత సీనియర్ ఫైనల్స్‌లో 31 హిట్‌లతో రెండవ టైటిల్‌ను సాధించాడు. సీనియర్ ఫైనల్‌ను సూరజ్ ఆధిపత్య రీతిలో ప్రారంభించి తన మొదటి 20 లక్ష్యాలలో 19 లక్ష్యాలను ఛేధించి 31 హిట్‌లతో పోటీని ముగించాడు. డిఫెండింగ్ ఛాంపియన్ పంజాబ్‌కు చెందిన విజయ్‌వీర్ సిద్ధూ కంటే మూడు స్థానాల్లో నిలిచాడు. అతను 28 హిట్‌లతో రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. రాజస్థాన్‌కు చెందిన భవేష్ షెఖావత్ మొత్తం 24 హిట్‌లతో కాంస్య పతకాన్ని సాధించాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నెలవల్లి ముఖేష్‌పై వరుసగా మూడు షూట్‌ఆఫ్‌లలో పాల్గొన్న తర్వాత అంకుర్ గోయెల్ 14 హిట్‌లతో నాల్గవ స్థానంలో నిలిచాడు. చివరికి ముఖేష్ 12 హిట్‌లతో ఐదవ స్థానంలో నిలిచాడు. హర్యానాకు చెందిన ఆదర్శ్ సింగ్ ఐదు హిట్‌లతో ఆరో స్థానంలో నిలిచాడు.

### వరల్డ్ రాపిడ్ ఛాంపియన్‌షిప్:

## గౌతమ్ చేతిలో ముగ్గురు గ్రాండ్ మాస్టర్ల ఓటమి




**న్యూఢిల్లీ:** పపంచ రాపిడ్ ఛాంపియన్‌షిప్-2025ను భారత్ అద్భుతంగా ప్రారంభించింది. ఇందులో గౌతమ్ కృష్ణ ముగ్గురు గ్రాండ్‌మాస్టర్‌లపై ఆధిక్యం సంపాదించాడు. ఖతార్‌లో మొదటి రోజు తర్వాత దొమ్మరాజు గుకేష్, ఎరిగియసి అర్జున్ ఉమ్మడి ఆధిక్యాన్ని పంచుకున్నారు. అర్జున్ వరుసగా నాలుగు విజయాలతో ప్రారంభించగా, ఐదవ మ్యాచ్‌లో నార్వేకు చెందిన అనుభవజ్ఞుడు మాగ్నస్ కార్ల్‌సెన్‌తో డ్రాగా ఆడి 4.5 పాయింట్లతో ఈ రోజును ముగించాడు. అలాగే గుకేష్ తన మొదటి గేమ్‌ను డ్రాగా ఆడాడు. కానీ తర్వాత వరుసగా నాలుగు విజయాల తదుపరి అర్జున్‌తో కలిసి మాగ్నస్, మాక్సిమ్ వాచియర్-లాగ్రేవ్, వ్లాడిస్లావ్-ఆర్టెమివ్ లతో కలిసి ఉమ్మడి ఆధిక్యంలో నిలిచాడు. ఇక తొలి రోజు స్టార్‌గా నిలిచిన భారత ఐఎం గౌతమ్ కృష్ణ, తన మొదటి మూడు గేమ్‌లలో ముగ్గురు గ్రాండ్‌మాస్టర్లు అలెగ్జాండర్ ఇండ్జిక్, అరవింద్ చిదంబరం, టెయిమోర్ రాడ్జాబోవ్‌ను ఓడించాడు. ఆ తర్వాత అతను చివరి రెండు ఆటలలో రెండు డ్రాలు ఆడాడు. వాటిలో ఒకటి నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరితో జరిగిన మ్యాచ్‌తో సహా అజేయంగా నిలిచాడు. దీంతో కృష్ణ ఒక రోజులోనే 60 రేటింగ్ పాయింట్లు పొందాడు. కాగా మహిళల విభాగంలో ద్రోణవల్లి హారిక మొదటి రోజు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన భారతీయురాలిగా నిలిచింది. 4 ఆటలలో 3.5 పాయింట్లు సాధించింది. మరో ఆరుగురు భారత్ క్రీడాకారిణులు ఆర్ వైశాలి, కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్, రక్షిత, సవిత శ్రీ, పద్మిని రౌత్ ప్రస్తుతం నాటికి 3/4 పాయింట్లతో టాప్ 30లో ఉన్నారు.

### టాటా ఓపెన్ టూర్..

## అగ్రస్థానానికి సంధు

**న్యూఢిల్లీ:** టాటా ఓపెన్ 2025లో భారత్‌కు చెందిన యువరాజ్ సంధు టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. గోల్కురిలో జరిగిన ఈవెంట్ పిజిటిఐ సీజన్ ఫైనల్ యొక్క రౌండ్ టూలో ఎనిమిది అండర్ 64లో అద్భుతమైన ప్రదర్శనతో సంధు లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. బెల్డిహాల్‌లో ఆడిన యువరాజ్ (67-64), హాఫ్‌వే దశలో మొత్తం 11అండర్ 131తో మూడు షాట్‌లతో ఆధిక్యంలో ఉండటంతో ఓవర్‌నైట్ టై ఎనిమిదో స్థానం నుండి ఏడు స్థానాలు పైకి ఎగబాకాడు. రౌండ్ వన్ తర్వాత 4 ఆధిక్యంలో ఉన్న సంధు, ముందు 9 స్థానాల్లో వరుసగా మూడు బర్డీలను సేకరించాడు. తదుపరి వరుసగా చిన్న బ్లిప్, తర్వాత వరుసగా ఆరు బర్డీలతో బర్డీ స్ప్రీ చేశాడు. సంధు చేసిన తొమ్మిది బర్డీలలో రెండు టాప్‌క్లాస్ అప్ అండ్ డౌన్స్, 12 నుండి 15 అడుగుల పరిధి నుండి రెండు లాంగ్ మార్పిడులు, రెండు నాలుగు అడుగుల మార్పిడులు ఉన్నాయి. ఈ ఏడాదిలో 6 సార్లు విజేతగా నిలిచిన యువరాజ్, ఇప్పటికే 2025 ఆర్డర్ ఆఫ్ మెరిట్ కిరీటాన్ని గెలుచుకున్నాడు. సంధు ఇప్పుడు రికార్డు స్థాయిలో ఏడవ టైటిల్ కోసం చూస్తున్నాడు. అలాగే మూడవ ఈవెంట్ ఆడుతున్న 21 ఏళ్ల శుభమ్ జగ్లాన్ (68-66), గోల్కురిలో రౌండ్ టూలో ఫోర్ అండర్ 66 సాధించి నాలుగు స్థానాలు ఎగబాకి మొత్తం ఎనిమిది అండర్ 134తో రెండవ స్థానానికి చేరుకున్నాడు.



## ఆటకు దిగ్గజాల వీడ్కోలు

### 2025 క్రీడల్లో ముగిసిన ఒక శకం

### క్రికెట్ నుంచి మల్లయోధులు వరకు షాక్





**న్యూఢిల్లీ:** ఈ ఏడాది 2025 ప్రపంచ క్రీడల్లో ఒక శకం ముగిసింది. క్రికెట్ పిచ్ నుండి కుస్తీ పోటీల వరకూ విభిన్న క్రీడల్లో మైదానంలో తమ అసాధారణ ప్రతిభతో అభిమానులను మంత్రముగ్దులను చేసిన ఎందరో సూపర్ స్టార్‌లు ఈ ఏడాది తమ కెరీర్‌కు వీడ్కోలు పలికారు. టీమిండియా స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ దగ్గర నుండి వివిధ క్రీడలకు సంబంధించి సెరిజయో బుస్కెట్స్, జోర్డీ అల్బా, మార్సెలో, హెమల్స్ లాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్ల వరకూ పలువురు తమ సుదీర్ఘ కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చారు. భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే రోహిత్ శర్మ సుదీర్ఘ టెస్టు క్రికెట్ కెరీర్‌కు మే 07న గుడ్ బై చెప్పేశాడు. 2013లో టెస్టు అరంగేట్రం చేసిన రోహిత్ 67 మ్యాచ్‌లలో 4,301 పరుగులు సాధించాడు. టెస్టు కెరీర్‌లో 12 శతకాలు, 18 అర్ధశతకాలు ఉన్నాయి. 2019లో దక్షిణాఫ్రికాపై చేసిన 212 పరుగులు అతని టెస్టు కెరీర్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌గా నిలిచింది. కెప్టెన్‌గా 24 టెస్టుల్లో భారత్‌ను నడిపిన రోహిత్, 12 విజయాలు అందించి తనదైన ముద్ర వేశాడు. అలాగే, 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత రోహిత్ సైతం ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. ఇక భారత క్రికెట్ చరిత్రలో లెజెండ్ అయిన విరాట్ కోహ్లీ మే 12న టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 14 ఏళ్ల టెస్టు కెరీర్‌లో 123 మ్యాచ్‌లు ఆడి, 9,230 పరుగులు (సగటు 46.85) సాధించాడు. అతడి నాయకత్వంలో భారత్ జట్టు అద్భుతమైన విజయాలను అందుకుంది. విదేశీ గడ్డపై చిరస్మరణీయ టెస్టు విజయాలు కోహ్లీ సేన సాధించింది. 2024లో టీ20 వరల్డ్ కప్ విజయం అనంతరమే టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అమెరికాకు చెందిన ప్రొఫెషనల్ రెజ్లింగ్ దిగ్గజం గ్రేట్ జాన్ సీనా ఈ ఏడాది డిసెంబర్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఈవెంట్స్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. 2001లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూలో చేరిన సీనా రికార్డు స్థాయిలో 16 సార్లు వరల్డ్ ఛాంపియన్‌గా నిలిచాడు. రెండుసార్లు గ్రాండ్ స్లామ్ విజేత అయిన రొమేనియాకు చెందిన సిమోనా హాలెప్ 33 ఏళ్ల వయసులో టెన్నిస్ నుంచి రిటైర్ ప్రకటించింది. 2017లో వరల్డ్ నంబర్ 1 ర్యాంక్‌ను చేరుకున్న హాలెప్ 2018 ఫ్రెంచ్ ఓపెన్, 2019 వింబుల్డన్ టైటిళ్లు గెలిచింది. మొత్తంగా 24 సింగిల్స్ టైటిళ్లు, 40 మిలియన్ డాలర్లకు పైగా ప్రైజ్ మనీతో ఆమె కెరీర్ ముగిసింది. బార్సిలోనా, స్పెయిన్ జట్లకు వెన్నెముకగా దిగ్గజ మిడ్‌ఫీల్డర్ బుస్కెట్స్ (37) ఫుట్‌బాల్‌కు ఈ ఏడాదే వీడ్కోలు పలికాడు. 2010 ప్రపంచకప్ విజేత అయిన ఆయన, తన కెరీర్ ముగింపులో మెస్సీతో కలిసి మయామీ తరపున ఆడాడు. స్పెయిన్ తరఫున 143 మ్యాచ్‌లు ఆడిన అతడు 2010 వరల్డ్ కప్, 2012 యూరో కప్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అలాగే, తన కెరీర్‌లో మొత్తం 700కుపైగా మ్యాచ్‌లు అడి 9 లా లిగా టైటిళ్లు, 3 ఛాంపియన్స్ లీగ్‌లు గెలిచాడు.








## 14 యేళ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై ఇంగ్లండ్ గెలుపు

### నాలుగో టెస్టులో 4 వికెట్ల తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశాన్నే ఓడించింది. ఇంగ్లండ్. సుమారు 14 ఏళ్ల విరామం తర్వాత ఆసీస్ పిచ్‌పై టెస్టుల్లో ఇంగ్లండ్ జట్టు విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో శనివారం జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో అసాధారణ విక్టరీ నమోదు చేసింది. ఆసీస్, ఇంగ్లండ్ మధ్య జరిగిన పెర్త్ టెస్టులో ఆస్ట్రేలియా విక్టరీ కొట్టగా, ఇవాళ మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ స్వీట్ విక్టరీ నమోదు చేసింది.



హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో 175 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకున్నది. ఆస్ట్రేలియా బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. టార్గెట్ చిన్నదే అయినా ఇంగ్లండ్ క్రికెటర్లు ఇబ్బందిపడాల్సి వచ్చింది. పేస్ అటాక్‌తో ఆస్ట్రేలియా బౌలర్లు చమటలు పట్టించింది. ఇవాళ రెండో రోజు ఆస్ట్రేలియా తన రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 132 రన్స్ కే ఆలౌటైంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రౌడన్ కార్సే 4, స్టోక్స్ 3, టాంగే రెండు వికెట్లు తీసుకున్నారు. వాస్తవానికి యాషెస్ సిరీస్‌ను ఇప్పటికే ఆస్ట్రేలియా సొంతం చేసుకున్నది. కానీ ప్రస్తుతం ఆధిపత్యాన్ని 3-1కి తగ్గించింది ఇంగ్లండ్. ఆస్ట్రేలియా తన స్వంత గడ్డపై ఓడించేందుకు ఇంగ్లండ్‌కు 15 ఏళ్లు పట్టింది. ఇన్నేళ్లలో ఇంగ్లండ్ 16 టెస్టుల్లో ఓడగా, రెండు మ్యాచ్‌లను డ్రా చేసుకున్నది. రెండు రోజుల్లోనే ముగిసిన పెర్త్ టెస్టులో మొత్తం 847 బంతులు వేయగా, ఇక మెల్‌బోర్న్ టెస్టులో 852 బాల్స్ పడ్డాయి. 2011లో సిడ్నీలో జరిగిన టెస్టులో చివరిసారి ఇంగ్లండ్ విజయం సాధించింది.



### తులం బంగారం

## రూ.1.43 లక్షలు

### కిలో వెండి రూ.2.50 లక్షలు




వాణిజ్యం

**ముంబయి, డిసెంబరు 27:** బంగారం, వెండి ధరలు గణనీయంగా పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43 లక్షలు పలికి గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,31లక్షలుగా ఉంది. వెండి కిలో ధర రూ.2.50 లక్షలకు చేరుకుంది. నెల రోజుల్లోనే వెండి ధర రూ.80వేలకు పైగా పెరగడం గమనార్హం. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరం2025లో పసిడి ధర 70 శాతం పెరిగింది. ఒక క్యాలెండర్ ఏడాదిలో బంగారం ఇంత భారీగా పెరగడం సుమారు 45 ఏళ్ల తర్వాత ఇదే మొదటిసారి అని బులియన్ రంగ నిపుణులుచెపుతున్నారు. భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో 2026 ప్రారంభంలోనూ పసిడి ధరలు మరింత పెరిగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తక్కువగా ఉండటంతో, ఫెడరల్ రిజర్వ్ తదుపరి సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఆర్థిక అనిశ్చితులు కొనసాగుతుండటంతో, సురక్షిత పెట్టుబడిగా భావించే బంగారం, వెండి వైపు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు.

### టెక్ సిఇఒల్లో టాప్ బిలియనీర్

## జయశ్రీ ఉల్లాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ప్రపంచ టెక్ రంగంలో భారత సంతతికి చెందిన అత్యంత సంపన్న ఎగ్జిక్యూటివ్‌లుగా ఉన్న సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్‌లను వెనక్కి నెట్టి అరిస్టా నెట్‌వర్క్స్ ప్రెసిడెంట్, సీఈఓ జయశ్రీ ఉల్లాల్ నిలిచారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 ప్రకారం జయశ్రీ ఉల్లాల్ నికర సంపద రూ. 50,170 కోట్లుగా ఉంది. భారత సంతతికి చెందిన అత్యంత సంపన్న ప్రొఫెషనల్ మేనేజర్‌గా ఆమె నిలిచారు. ఇదే జాబితాలో మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల రూ. 9,770 కోట్ల సంపదతో రెండో స్థానంలో ఉండగా, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ రూ. 5,810 కోట్లతో ఏడో స్థానంతో సరిపెట్టుకున్నారు. జయశ్రీ ఉల్లాల్ 2008 నుంచి కంప్యూటర్ నెట్‌వర్కింగ్ సంస్థ అయిన అరిస్టా నెట్‌వర్క్స్‌కు నాయకత్వం వహిస్తున్నారు. ఆమె నేతృత్వంలో ఈ కంపెనీ అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఫోర్బ్స్ కథనం ప్రకారం 2024లో కంపెనీ ఆదాయం 7 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం అధికం. కంపెనీ స్టాక్‌లో జయశ్రీకి దాదాపు 3 శాతం వాటా ఉంది. 1961లో లండన్‌లో జన్మించిన జయశ్రీ, తన ఐదో ఏట కుటుంబంతో కలిసి భారత్‌కు వచ్చారు. ఆమె తండ్రి ఒక భౌతిక శాస్త్రవేత్త. ఆయన ఐఐటీల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. జయశ్రీ న్యూఢిల్లీలోని కాన్వెంట్ ఆఫ్ జీసెస్ అండ్ మేరీలో పాఠశాల విద్యను అభ్యసించారు. అనంతరం తండ్రి ఉద్యోగరీత్యా శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లారు. అక్కడ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ, ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కెరీర్ తొలినాళ్లలో ఏఎండీ, ఫెయిర్‌చైల్డ్ సెమీకండక్టర్ వంటి సంస్థల్లో పనిచేసిన జయశ్రీ, సిస్కోలో చేరాక ఉన్నత స్థాయికి ఎదిగారు. 2008లో కేవలం 30 మంది ఉద్యోగులతో ఉన్న అరిస్టా నెట్‌వర్క్స్‌లో చేరి, దానిని క్లౌడ్ నెట్‌వర్కింగ్ రంగంలో అగ్రగామి సంస్థగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం ఆమె శాన్‌ఫ్రాన్సిస్కోలో నివసిస్తున్నారు.

### ఈ యేడాది రూ.1.58 లక్షలకోట్ల

## పెట్టుబడులు విత్‌డ్రా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు ఊపందుకోవడం కార్పొరేట్ సుపరిపాలనతోపాటు కార్పొరేట్ ఫలితాలతో వచ్చే ఏడాది మరింతగా విదేశీ పెట్టుబడులు పెరుగుతాయని మార్కెట్ నిపుణులు అంచనావేస్తున్నారు. డిసెంబరులో ఇప్పటివరకూ 22,100 కోట్లు విక్రయించినప్పటికీ వచ్చే ఏడాది ఎఫ్ఐఐలు మరింతగా రావచ్చని అంచనా. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఈ కేలండర్ సంవత్సరంలో రూ.1,58,407 కోట్ల రూపాయలు విలువైన షేర్లు విక్రయించారు. స్థూల ఆర్థికవృద్ధి పటిష్టత వల్ల వచ్చేఏడాది ఈ ఎఫ్ఐఐలు మళ్లీ రివర్స్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని అందువల్ల మరింతగా పెరుగు తాయని జియోజిత్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ వ్యూహకర్త డా.వికెవిజయ్‌కుమార్ అన్నారు. ఎఫ్ఐఎల విత్‌డ్రాలో భారత్‌లో ఎఫ్ఐఐలు కొత్తరికార్డు నమోదు చేసాయన్నారు. 2024లో ఎఫ్ఐఐలు ఎక్స్ఛేంజిలద్వారా రూ.1,21,210 కోట్ల షేర్లను ఈక్విటీల్లో విక్రయించారు. నికరంగా పెట్టుబడులు మాత్రం సానుకూలంగా ఉన్నాయి. రూ.1,21,637 కోట్లు పెట్టుబడులుపెట్టారు. అయితే 2025 గణాంకాలు అందుకు విరుద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. 2026 ప్రారంభంనుంచే కూడా ఎఫ్ఐఐలు మళ్లీ పెటుబడులకు ఉపక్రమించే అవకాశం ఉందన్నారు. డాలరుతో రూపాయి మారకం విలువలు వార్షికద్దతిలోచూస్తే ఐదుశాతం క్షీణించింది. వారాంతంలో ముడిచమురుదరలు రికవరీ అవుతున్నాయి. నిరక ఎఫ్‌డిఐలు సుమారు 6.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏడాదిక్రితం 3.3 బిలియన్ డాలర్లుమాత్రమే ఉన్న ఈ పెట్టుబడులు ఏప్రిల్ అక్టోబరుమధ్యకాలంలో 6.2బిలియన్ డాలర్లకు చేరాయి.






### మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో

## భారత్ నం-2

**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో భారత్ సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా భారత్ అవతరించిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం ప్రకటించారు. గత 11 ఏళ్లలో దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి ఆరు రెట్లు పెరిగిందని, ఎగుమతులు ఏకంగా ఎనిమిది రెట్లు వృద్ధి చెందాయని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ముఖ్యంగా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం ఈ అద్భుత ప్రగతికి చోదకశక్తిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. భారీస్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ప్రవేశపెట్టిన పీఎల్ఐ పథకం ద్వారా ఇప్పటివరకు రూ. 13,475 కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా దేశంలో సుమారు రూ. 9.8 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి సాధ్యమైందని, ఇది తయారీ, ఉద్యోగ కల్పన, ఎగుమతులను గణనీయంగా పెంచిందని వివరించారు. కేవలం గత ఐదేళ్లలోనే ఈ రంగంలో 1.3 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన జరిగిందని ఆయన అన్నారు. ఒకప్పుడు ఏడో స్థానంలో ఉన్న ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు, ఇప్పుడు దేశంలో మూడో అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఎదగడం'మేక్ ఇన్ ఇండియా విజయానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం తొలుత పూర్తయిన ఉత్పత్తులపై దృష్టి సారించినప్పటికీ, క్రమంగా విడిభాగాలు, ముడి పదార్థాలు, వాటిని తయారుచేసే యంత్రాల తయారీ సామర్థ్యాన్ని పెంచడంపై కూడా దృష్టి పెట్టిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇందుకోసం ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్స్ విడిభాగాల మ్యానుఫ్యాక్చరింగ్ స్కీమ్‌కు అద్భుత స్పందన లభించిందని చెప్పారు. ఈ పథకం కింద 249 దరఖాస్తులు రాగా, వాటి ద్వారా రూ. 1.15 లక్షల కోట్ల పెట్టుబడులు, రూ. 10.34 లక్షల కోట్ల ఉత్పత్తి, 1.42 లక్షల ఉద్యోగాలు రానున్నాయని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. భారత ఎలక్ట్రానిక్స్ రంగంలో ఇదే అత్యధిక పెట్టుబడి నిబద్ధత అని, ఇది పరిశ్రమకు ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోందని ఆయన అన్నారు. సెమీకండక్టర్ రంగంలోనూ భారత్ వేగంగా పురోగమిస్తోందని మంత్రి తెలిపారు. ఇప్పటికే పది యూనిట్లకు ఆమోదం లభించగా, వాటిలో మూడు పైలట్ లేదా ప్రాథమిక ఉత్పత్తి దశలో ఉన్నాయని చెప్పారు. త్వరలోనే భారత్‌లో తయారైన ఫ్యాబ్‌లు, ఏటీఎంపీలు ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్స్ తయారీదారులకు చిప్స్‌ను సరఫరా చేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత దశాబ్ద కాలంలో ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం దేశవ్యాప్తంగా 25 లక్షల ఉద్యోగాలను సృష్టించిందని, ఇదే క్షేత్రస్థాయిలో నిజమైన ఆర్థిక వృద్ధి అని మంత్రి అభివర్ణించారు. పూర్తయిన ఉత్పత్తుల నుంచి విడిభాగాల వరకు ఉత్పత్తి పెరుగుతోంది. ఎగుమతులు దూసుకుపోతున్నాయి. ప్రపంచ కంపెనీలు నమ్మకంతో ఉన్నాయి. భారత కంపెనీలు పోటీ పడుతున్నాయి. ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. ఇదే మేక్ ఇన్ ఇండియా విజయగాథ అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

## వచ్చే యేడాది ఆర్థికవృద్ధి 7.4% అంచనా!




**న్యూఢిల్లీ,డిసెంబరు 27:** భారత జిడిపి వృద్ధిరేటు 2026 సంవత్సరంలో 7.4శాతం నమోదవుతుందని ఆర్థికనిపుణుల అంచనాలు వెలువడ్డాయి. జిఎస్టీ రేట్‌కట్‌లు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగ సామర్థ్యం పెరుగుతుండటంతో ఆర్బీఐ వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగించే అవకాశం ఉందని, ఫిబ్రవరిలో జరిపే ఎంపిసి సమావేశంలోకూడా ఇదే నమోదవుతుందని చెపుతున్నారు. అలాగే రిటైల్‌ద్రవ్యోల్బణం అదుపులోనే ఉంటుందని, ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకుంటాయని, విదేశీ రిస్కులు అంటే వాణిజ్య డీల్స్ జాప్యం జరిగినా ఆర్థికవృద్ధి పెరుగుతుందని చెపుతున్నారు. 2026 రెండో అర్థభాగంలోనే ఈ వృద్ధి మరింత ఉంటుందని చెపుతున్నారు. అయితే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం, ప్రపంచదేశాల పాలసీ నిర్ణయాలు, కేంద్ర బ్యాంకుల వడ్డీరేట్ల నిర్ణయాలు, కమోడిటీ ధరవరలు, ద్రవ్యోల్బణం వంటివే కీలకం అవుతాయని చెపుతున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం నవంబరులో 0.7శాతానికి పెరిగింది. అక్టోబరులో 0.3శాతం మాత్రమే ఉంటే ఈసారి ఆహార, శీతలపానీయాల ధరలు పెరగడంతోస్వల్పంగా పెరిగినట్లు అంచనా. ఇక నిర్మాణరంగ కార్యకలాపాలు, మైనింగ్, విద్యుత్ రంగాలు ఊపందుకున్నాయి. సిమెంట్ ఉతనపత్తి 7.5శాతంగా ఉంటుందని అంచనా. ఉక్కు ఉత్పత్తి డిమాండ్ 7-8శాతాంగా ఉంటుంది. విద్యుత్ డిమాండ్‌కూడా 2026 ఆర్థిక సంవత్సరంలో 1.5-2శాతంమధ్యలో ఉంటుందని వెల్లడి అయింది. ఇక్రా, ఫిట్జ్‌రేటింగ్ వంటిసంస్థలు 2026లో భారత్‌కు ఆర్థిక వృద్ధి అవకాశాలు మరింత ఎక్కువ ఉండవచ్చని అంచనావేసాయి. 2026లో రెండోత్రైమాసికఫలితాలు కూడా ఇందుకు దోహదంచేస్తాయని అంచనా. ఆర్థిక సేవలు, బ్యాంకులు, ఉత్పత్తి, సేవలరంగాల్లో వృద్ధి జిడిపిని మరింత వృద్ధి బాటలోకి తీసుకువెళుతుందని ఈ సంస్థలు అంచనావేసాయి.

## ఫండ్స్ మార్కెట్లలో 'సిప్'లే ఎక్కువ!

### ఇప్పటివరకూ రూ.3.04 లక్షలకోట్లు ఫండ్స్ పెట్టుబడులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 27:** భారత్‌లో ఫండ్స్ మార్కెట్‌లలో సిప్ పెట్టుబడులు ఊపందుకున్నాయి. సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్‌ప్లాన్ కింద నవంబరు నాటికి మొత్తం రూ.3 లక్షలకోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలుస్తోంది. ఆంఫీ డేటా ప్రకారంచూస్తే ఈక్విటీల్లో సిప్‌లు గత ఏడాది 27శాతంనుంచి 37శాతానికి పెరిగాయి. 2025లో ఇప్పటివరకూ రూ.3.04 లక్షలకోట్లు పెట్టుబడులు కుమ్మరించారు. అదే 2024 నవంబరునాటికి 2.69 లక్షలకోట్లుమాత్రమే పెట్టుబడులు వచ్చాయని ఆంఫీ డేటా చెపుతోంది. ఇన్వెస్టర్లు గణనీయంగా సిప్‌లనే ఎంచుకుంటున్నారని, భారీ పెట్టుబడులకు సుస్థిర వ్యవస్థగా సిప్‌లు పేర్కొంటున్నారు. ఎక్కువగా రిటైల్ ఇన్వెస్టర్లు భాగస్వామ్యం ఉందని, మూచువల్‌ఫండ్ పరిశ్రమలో మొత్తం నిర్వహణ ఆస్తులు ప్రస్తుతం 80.80 లక్షలకోట్లకు చేరడం రిటైల్ భాగస్వామ్యం పెరగడం వల్లనేనని తెలుస్తోంది. అదే అంతకుముందునెలలో రూ.79.87 లక్షలకోట్లుమాత్రమే ఉన్నాయి. 2025 మొదటి పదినెలల్లో సిప్‌ల వాటా 37శాతంగా ఉంది. ఈక్విటీ స్కీమ్‌లలో సిప్ పెట్టుబడులు మొత్తం సిప్‌లలో 80శాతంగా ఉన్నట్లు అంచనా. నవంబరునెలలోనే రూ.29,445 కోట్లుపెట్టుబడులు వచ్చాయి. అయితే అక్టోబరులో వచ్చిన రూ.29,529 కోట్లకంటే తక్కువే. దేశీయంగా నగదు లభ్యత పెరగడం, రిటైల్ సిప్ భాగస్వామ్యం పెరగడం, భారత్ మధ్యంతర ఆర్థిక, కార్పొరేట్ రాబడులు మరింతగా ఊపందుకోవడం వంటి వాటివల్లనే సిప్ పెట్టుబడులు పెరిగినట్లు తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 28, డిసెంబర్ 2025






# విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీకి డీజీగా పదోన్నతి

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీకి ప్రభుత్వం డీజీ హోదాకు పదోన్నతి కల్పిం చింది. గతంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డీజీగా, లా అండ్ ఆర్డర్ ఏడీజీగా ఆయన విశేష సేవలు అందించారు. సీపీ బాగ్చీకి పదోన్నతి లభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. శంఖబ్రత బాగ్చి జూన్ 2024న ఫైర్ సర్వీసెస్ డీజీగా బాధ్యతలు స్వీకరించారు. మే 2024న ఎన్నికల సమ యంలో ఏపీ ఇన్‌ఛార్జ్ డీజీపీగా నియ మితు లయ్యారు. జూన్ 2024న విశాఖపట్నం నూతన పోలీస్ కమిషనర్‌గా నియమితుల య్యారు. శంఖబ్రత బాగ్చి తన విధి నిర్వ హణలో అవినీతికి వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుల కోసం ప్రత్యేక ఫోన్ నెంబర్ను అందుబాటులో తీసుకొచ్చారు.. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ వెనువెంటనే పరిష్కరించడంలో శంఖబ్రత బాగ్చి ప్రత్యేక మార్క్ వేసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలోనూ 10వ పేజిలో

# అడ్డురోడ్ జంక్షన్‌కు మహర్దశ

## నక్కపల్లి బదులుగా రెవెన్యూ డివిజన్‌గా అడ్డరోడ్ జంక్షన్ : సీఎం చంద్రబాబు

ఎస్.రాయవరం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలంలోని అడ్డురోడ్ జంక్షన్‌కు మహర్దశ పట్టనున్నట్లు స్పష్టమైంది. అడ్డురోడ్ జంక్షన్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై వచ్చిన అభ్యంతరాలు, సూచనలపై శనివారం మంత్రులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రారంభంలో నక్కపల్లిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించినప్పటికీ, స్థానికుల అభ్యంతరాల నేపథ్యంలో ఆ నిర్ణయాన్ని మార్చి ఎస్.రాయవరం మండ లం అడ్డురోడ్ జంక్షన్‌ను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఎంపిక చేయాలని సూచించారు. అడ్డు రోడ్ జంక్షన్ రెవెన్యూ డివిజన్‌గా మారితే ఈ ప్రాంతంలో పరిపాలనా సేవలు మరింత వేగవంతం కావడంతో పాటు, మౌలిక వసతులు, వాణిజ్య కార్యకలాపాలు, రవాణా సౌకర్యాలు విస్తరించే అవకా శాలు ఉన్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయంతో పరిసర మండలాలకు కూడా గణనీయమైన లాభం చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ నెల 31న రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన తుది నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు సమాచారం.




# ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గత 18 నెలల కాలంలో 287 మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.. వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండకూడదు : ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్



10లో

# ఆర్ఎస్ఎస్ దేశానికి పట్టిన విషం

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

100 ఏళ్ళ ఉత్సవాలు చేసుకుంటున్న ఆర్ఎస్ఎస్ సంస్థ నుంచి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నవారి ఒక్క పేరు చెప్పగలరా.? ఈ వందేళ్లలో చెడ్డీల నుంచి ప్యాంటులకు వచ్చారు తప్ప.. సాధించింది ఏమీ లేదని ప్రముఖ సినీ నటులు ప్రకాష్ రాజ్ ఎద్దేవా చేశారు. కమలం పువ్వు కింద ఉన్న విషపు వేళ్లను చూస్తే ఆర్ఎస్ఎస్, బీజేపీ ఈ దేశానికి పట్టిన విషం అని అన్నారు. భారతదేశం సరోవరం అయితే అందులో బ్రహ్మ రాక్షసుడు ఆర్ఎస్ఎస్ అని వ్యాఖ్యానించారు. సీఐటీయూ అలిండియా మహాసభలు 31 నుంచి 10వ పేజిలో



పోరాటాలతోనే కార్పొరేట్ల దోపిడీ నియంత్రణ -సీఐటీయూ నాకిష్టమైన సంఘం -సినీ నటుడు ప్రకాష్ రాజ్

# రూ.2.23 కోట్లతో పశువుల షెడ్లు..

భీమిలి ఎమ్మెల్యే గంటా



10లో

# ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



10లో

# దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి, వీఎమ్ఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్



10లో

# నక్కపల్లి నే రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి: వైకాపా రాష్ట్ర నేత 'వీసం' డిమాండ్!

(నక్కపల్లి, ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు గతంలో ఏ నిర్ణయం అయితే ప్రకటించారో ఆ విధంగానే డివిజన్ ను కొనసాగిం చేటట్లు ప్రయత్నించాలి తప్ప దాన్ని మార్పు చేస్తూ ఎస్. రాయవరం మండలం అడ్డు రోడ్డు కేంద్రంగా అడుగులు వేయడానికి ప్రయత్నించడం దారుణ మని, మొదటి ప్రకటించిన నక్కపల్లి మండలాన్ని డివిజన్ కేంద్రంగా కొనసాగించాలని రాష్ట్ర వైఎస ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. నక్కపల్లిలో శనివారం సాయం త్రం విలేకరులతో మాట్లాడుతూ నక్కపల్లి మండ లాన్ని పూర్తిస్థాయిలో గుర్తించే విషయంలో ఎప్పుడో చేయాల్సిన పని ఈ



# గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం హోమ్ కమింగ్‌లో విద్యార్థుల సందడి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

'హోమ్ కమింగ్' పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని శనివారం గీతం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థులు ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈ సమ్మేళనంలో 10వ పేజిలో

# వచ్చే నెల 4న ముడసర్లోవ పార్క్‌లో శెట్టిబలిజ, యాత, గౌడ, శ్రీశయన, ఈడగ ఆత్మీయక కలయిక

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను ఆహ్వానించిన మంత్రి సుభాష్

10లో

# ఆక్రమణల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

విశాఖపట్నం, డిసెంబరు 27, ప్రభాతవార్త

ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా కల్పించిన వెసులుబాటు ఆధారంగా ఆక్రమణల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, జనవరి నాటికి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ రెవెన్యూ అధికా రులను ఆదేశించారు. గాజువాక ప్రాంతానికి చెందిన జీవో నెం.45, యూఎల్సీ పరిధిలోని జీవో నెం.27, కన్వేయన్స్ డీడలకు సంబం ధించిన జీవో నెం.296, సాధారణ ఆక్రమణల క్రమబద్ధీకరణకు సంబంధించిన జీవోల ఆవశ్యకత, అమలుపై క్షేత్రస్థాయిలోని అధికారు లకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తహశీల్దార్లకు సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం జరిగిన 10వ పేజిలో



జనవరి నాటికి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశాలు

# మిస్ ఇండియా పోటీల్లో మెరిసిన అతిధి




చోడవరం, డిసెంబరు 27, ప్రభాతవార్త

జైపూర్‌లో జరిగిన మిస్ ఇండియా పోటీల్లో చోడవరం అమ్మాయి గొర్లె అతిధి ఒక మెరుపూ మెరిసింది. ఈ కార్యక్రమాన్ని జి స్టూడియోస్ వారు జైపూర్‌లో నిర్వహించారు. ఈమె గొర్లె రఘురామ్, అరుణ దంపతుల కుమార్తె. అతిధి విద్యాబ్యాసం నర్సరీ నుంచి ఇంటర్ వరకు కథార్ దేశం ధోహలో బిర్లా పబ్లిక్ స్కూల్లో చదివింది. డిగ్రీ క్రైస్ట్ కాలేజీ బెంగుళూరులో పూర్తి చేసింది. బెంగళూరులో జర్మనీ డోయిచ్ నేషనల్ బ్యాంకులో ఉన్నత ఉద్యోగం చేస్తుంది. ఈనెల 21న జైపూర్‌లో యు.ఎం.బి అనే సంస్థ నిర్వహించిన మిస్ ఇండియా పోటీలో 21నుంచి 23 ఏళ్ల కేటగిరిలో మిస్ ఇండియా కిరీటాన్ని కైవసం చేసుకుంది. సినీతార బాలీవుడ్ నటి నేహా దూపియా మిస్ ఇండియా కిరీటాన్ని అధితికి 10వ పేజిలో

# పాడేరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అభిషేక్



పాడేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త

పాడేరు సబ్ డివిజనల్‌పోలీస్ అధికారి(డిఎస్పీ)గా ఆర్ఆర్‌వి ఎస్ అభిషేక్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ అభిషేక్ మాట్లాడుతూ పాడేరు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలు జరగకుండా చూస్తామన్నారం అదేవిధంగా గంజాయి సాగు, రవాణాపై ఉక్కుపాదం మోపుతామని డీఎస్పీ అభిషేక్ హెచ్చరించారు. గంజాయి రవాణాదారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అభిషేక్ హెచ్చరించారు. గ్రేహేండ్స్‌లో శిక్షణ పొంది తొలిసారిగా పాడేరు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించగా ఎప్పటి వరకూ పాడేరు డీఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన సహబాజ్ అహ్మద్ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ బదిలీపై వెళ్ళారు. డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అభిషేక్‌కు పలువురు సిఐలు, ఎస్ఐలు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- గత 18 నెలల కాలంలో 287 మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు
- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం - వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండకూడదు -ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ సీఎంఈటీ భవనంలో శనివారం నిర్వహించిన కార్యక్రమం లో గౌరవ ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొని అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మానవీయ దృక్పథంతో పనిచేస్తోం దని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాల పక్షాన ప్రభుత్వం ఎల్లప్పుడూ నిలుస్తుందని తెలిపారు. గత 18 నెలల కాలంలో 287 మంది అర్హులైన అభ్యర్థులకు కారుణ్య నియామకాలు కల్పించడం ద్వారా ఉద్యోగుల కుటుంబ బాలకు భరోసా ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ కు సంబంధించిన కారుణ్య నియామక పత్రాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ 34 మంది లబ్ధిదారులకు అందజేశారు. విద్యుత్ రంగంలో సమగ్ర సంస్కరణలను ప్రవేశపెట్టిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారేనని మంత్రి పేర్కొన్నారు. సమర్థత, పారదర్శకత, వినియోగదారుల సంక్షేమే లక్ష్యంగా విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి విద్యుత్ అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సౌర శక్తిని ప్రోత్సహిస్తూ గతంలో విద్యుత్ లేని గ్రామాలు, గిరిజన ఆవాసాలకు వెలుగులు నింపుతున్నామని మంత్రి తెలిపారు. వినియోగదారులపై అదనపు భారం మోపకుండా విద్యుత్ అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని, ఇప్పటికే 13 పైసల టారిఫ్ ట్రూడౌన్ సాధించామని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రైతే రాజని మంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన రైతులకు సకాలంలో విద్యుత్ సరఫరా జరిగేలా ప్రక్రియ ను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో అమలు చేస్తున్న ఆర్డీఎస్ఎస్ పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఫేజ్-1 పనులను వేగవంతంగా పూర్తిచేసి ఫేజ్-2కు వెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పనుల నాణ్యత, గడువులపై కఠిన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలో నిర్మిస్తున్న కొత్త సబ్‌స్టేషన్ల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. మార్చి 2026 నాటికి సుమారు 60కు పైగా సబ్‌స్టేషన్లు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడి అంతరాయాలు తగ్గుతాయ ని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం చేపట్టి రూఫ్‌టాప్ సోలార్ కనెక్షన్ల సంఖ్య పెంచాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రజల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యుత్ శాఖలో మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ అధికారులు అభివృద్ధి చేసిన కొత్త యాప్ గురించి సీఎండీ పృథ్వీ తేజ్ ఇమ్మడి మంత్రికి వివరించారు. ఈ యాప్ ద్వారా ప్రమాదాలను తగ్గించడంతో పాటు ఉద్యోగుల భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. వినియోగ దారుల కేంద్రంగా పనిచేస్తూ సేవల నాణ్యతను పెంచాలని, పారదర్శకత, బాధ్యతతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని మంత్రి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ పల్లా శ్రీనివాసరావు, పి.విష్ణుకుమార్ రాజు, ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ ఇమ్మడి ఐఏఎస్, సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, ఎస్.హరిబాబు, సీజీఎంలు, ఎస్ఈలు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ ఇండియా పోటీల్లో మెరిసిన అతిథి

9వ పేజీ తరువాయి

అలంకరించారు. ఈ విజయం సాధించడం పట్ల పోడవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు గొర్లె శ్రీనివాస్ సుధాకర్ తమ్ముడు కుమార్తె. కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేసి పోడవ రాని పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చారని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రజలు అందించిన అర్జీలు పెండింగ్ లో లేకుండా తక్షణం చర్యలు చేపట్టాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం సూర్యాబాగ్‌లో వున్న జీవీఎంసీ జోన్ 4 కార్యాలయంలో మొదటి అంతస్తులో ఉన్న విజన్ యూనిట్ ప్లాన్ కార్యాలయంలో ఆయన నియోజకవర్గంలో పలు వార్డుల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్జీదారులతో ఎమ్మెల్యే వంశీ కృష్ణ స్వయంగా మాట్లాడారు. ఆవేదనగా అర్జీలు కొన్ని పరిష్కారం కాగా, పరిష్కారం కాని సంబంధిత అధికారులకు తెలియపరచి వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు, వివిధ వార్డుల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రూ.2.23 కోట్లతో పశువుల షెడ్లు..

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రైతాంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండలం ఎల్.వి. పాలెంలో పశువుల షెడ్ ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి ద్వారా గ్రామీణ రైతుల ఆదాయాన్ని పెంచడానికి పశువుల షెడ్ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ఒక్కో పశువు షెడ్‌కు రూ.2 లక్షల వరకూ ఆర్థిక సాయాన్ని అందజేస్తామని పేర్కొన్నారు. భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం, పద్మనాభం, భీమిలి రూరల్ మండలాల్లో మొత్తం 112 షెడ్లకు రూ. 2.23 కోట్లు విడుదల చేశామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు.. ప్రోత్సాహకాలు.. వినియోగించుకోవాలని రైతులను కోరారు. పశు గ్రాసాన్ని పెంచుకోవడా నికి విత్తనాలు, ఎరువులపై నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఎంపీడీవో జానకి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బమ్మిడి ఉమ, లొడగల వెంకట్రావు, తమ్మిన అప్పలరాజు, లొడగల వెంకట రమణ, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ దేశానికి పట్టిన విషం

9వ పేజీ తరువాయి

జనవరి 4 వరకూ విశాఖలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న సందర్భంగా 27న శ్రామిక ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖకు శనివారం విచ్చేసిన ఆయన దసపల్లా హోటల్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. కార్మికుల కోసం పోరాడే వారంటే నాకెంతో ఇష్టం. సీఐటీయూ పిలవగానే వచ్చేశాను అని తెలిపారు. నేను నటుడిని మాత్రమే కాదు. అభ్యుదయ ఆలోచనలు అందరికీ అందేలా ఉంటున్నాను. సీఐటీయూ వంటి గొప్ప పోరాట సంఘాలు పిలిస్తే రావడం నా బాధ్యత... చెమట చుక్కకి ఓటమి ఉండదన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యమించాలని ప్రతి ఒకరూ... కొనేవారు ఒకరు... కట్టుముందే వ్యాపారం జరుగు తుందన్నారు. ఎందుకంటే ప్రభుత్వాన్ని నడిపేవారే అమ్ముడు పోయారు కాబట్టి అని వ్యాఖ్యానించారు. విదేశాల్లో విమాన యాన రంగం పెద్దోళ్ళ చేతుల్లో ఉండడం వారికి ప్రభుత్వాలు అమ్ముడు పోవడం కల్లారా చూసామని వివరించారు. ఒకవేళ ప్రశ్నిస్తే పోలీసులు రాజ్యాంగం వారి చేతిలో ఉన్నాయి కదా అని పిడి చట్టాలు పెడతారన్నారు. మెడికల్ కాలేజీలను ఏపీలో పిపి పి పేరుతో అమ్మడం ప్రజలకు నష్టం అని, అసలు ప్రజలు ఎన్నికల్లో ఎవరిని బలపరచాలో నేర్చుకోవాలన్నారు. కర్ణాటకలోని బెంగళూరు లో 1007 ఎకరాల వ్యవసాయ భూమిని ఇది వరకు ఒకసారి ప్రభుత్వం ప్రైవేట్ వాళ్ల చేతుల్లో పెట్టాలనుకున్నపుడు ప్రజలంతా కలిసి పోరాడి అప గలిగాంన్నారు. మీడియా కూడా అమ్ముడు పోయిందని ఎంతో కొంత ఇండిపెండెంట్ మీడియా పని చేస్తుందన్నారు. సినిమాలు మీడియా ద్వారా 90శాతం చెత్తను పాలకులు ఎక్కిస్తున్నారని కేరళ ఫైల్స్ అనే సినిమా తీయించి స్వయంగా మోడీయే రూ. కోట్లు ఖర్చు చేసి సినిమా చూడాలనే కాంపెయిన్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. అబద్ధాలతో భయాన్ని కలిగించే సామ్రాజ్యాన్ని దేశంలో పాలక శక్తులు నిర్మిస్తున్నాయని ప్రజలు అనునిత్యం పోరాడాలని, ఈ వ్యవస్థ ను అర్థం చేసుకుని పోరాడేలా సీఐటీయూ వంటి సంస్థలు చేస్తున్నాయని అభినందించారు. శివాజీ మాటలపై ఆగ్రహం.. ఆడవాళ్ళపై శివాజీ మాటలు అహంకారంతో కూడి నవి అని ప్రకాష్ రాజ్ అన్నారు. వేదికల మీద మాట్లాడేప్పుడు ఒళ్ళు, భాష జాగ్రత్తగా ఉండాల న్నారు. అనసూయకు నా మద్దతు....అని ప్రకాష్ రాజ్అన్నారు. మహిళలను సంస్కారంతో చూసేవాళ్లకు ఆడవాళ్ళ అవయవాలు మాత్రమే కనిపిస్తాయన్నారు. ఐ బొమ్మ రవి దొంగ తనం చేశాడు....దొంగ... దొంగే....? అంటూ స్పందించారు. టికెట్ ధరలు పెరిగితే ప్రజలు సినిమాలు చూడొద్దు అని సలహా ఇచ్చారు. మావోయిస్టుల ఎన్ కౌంటర్‌పై మాట్లాడుతూ, వారు ఎందుకు ఆలా మారారో తెలుసుకుని చర్చలు జరపాలి తప్ప టెర్రరిస్టుల మాదిరి కాల్చేయడం ఏమిటని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్ నరసింగరావు, అధ్యక్షులు మాజీ ఎమ్ఎల్ఏ ఎమ్ఏ గఫూర్, అలిండియా సీఐటీయూ నాయకులు కందారపు మురళీ పాల్గొన్నారు.

## వచ్చే 4న ముడసర్లోవ పార్క్‌లో ..

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

వచ్చే 4న ముడసర్లోవ పార్క్‌లో ఏర్పాటు చేసిన శెట్టిబలిజ, యాత, గౌడ, శ్రీశయన, ఈడగ ఆత్మీయక కలయిక (వన సమారాధన)కు హాజరుకావాలని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాస్, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ను స్వయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శనివారం శివాజీపాలెం క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు, దక్షిణ నియోజక వర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ కి మంత్రి సుభాష్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన మంత్రికి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పుష్పగుచ్చం అందజేసి శాలువ వేసి స్వాగతం పలికారు. అనంతరం బీసీ కులాలకు సంబంధించిన పలు అంశాలను మంత్రితో చర్చించారు. కార్యక్రమంలో గీత కులాలకు సంబంధించిన పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆక్రమణల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

9వ పేజీ తరువాయి

విశాఖపట్టణం, భీమిలి రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌తో కలిసి వివిధ అంశాలపై సమీక్షి ంచిన ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు కూడా జారీ చేశారు. జి.ఓ.ఎం.ఎస్. నెం.30 ప్రకారం అమలవుతున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ 2025 పథకం కింద జిల్లాలో దాఖలైన దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని, తగిన పరిష్కార చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ క్రమబద్ధీకరణ, రీ-సర్వే, హౌసింగ్, యూఎల్సీ కేసులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ జనవరి నెలాఖరునాటికి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల భూసంబంధిత సమస్యలు త్వరితగతిన పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అన్ని రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేయాలని నిర్దేశించారు. మెట్రో రైల్ భూసేకరణ, మాస్టర్‌ప్లాన్ రోడ్లు, భూసర్వేలు, ల్యాండ్ పూలింగ్, వీఎంఆర్డీఏ లేఅవుట్ల ప్రగతి అంశాలపై ఆరా తీసిన ఆయన మెట్రో రైల్ ప్రాజెక్టు భూసేకరణలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, మెట్రో మార్గాల వెంట అక్రమ దుకాణాలు, వెండింగ్ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వరాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల అభివృద్ధిలో విద్యుత్ లైన్లు, అండర్‌గ్రౌండ్ వాటర్ పైప్‌లైన్ల ఏర్పాటులో సమన్వయం పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీ, మ్యుటేషన్ వంటి ప్రక్రియల్లో తప్పకుండా సమయ పాలన పాటించాలని, నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని పేర్కొన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ తో పాటు, విశాఖపట్టణం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, సర్వే శాఖ డీడీ, కలెక్టరేట్లోని వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు, టీడీలు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చీకి డీజీగా పదోన్నతి

9వ పేజీ తరువాయి

నేరాల నియంత్రణలోనూ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల ప్రశంసలను సంపాదించుకున్నారు.. అలాంటి శంఖబ్రత బాగ్చికు పూర్తి స్థాయి డీజీ హోదాలో ఆయన తన అపార అనుభవంతో విశాఖ నగరం భద్రతను మరింత మెరుగుపరుస్తారని ఆశిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌ను ప్రారంభించిన సీపీ..

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)

దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, వి.ఎమ్.ఆర్.డి.ఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు.దువ్వాడ రైల్వే స్టేషన్ సమీపంలో రాజీవ్ నగర్ పేజ్ వన్‌లో 700 గజాల స్థలమును వి.ఎమ్.ఆర్.డి.ఏ వారు పోలీస్ స్టేషన్లో నిర్వహణకు కేటాయించారు. రాజీవ్ నగర్ పరిసరాలు క్రైమ్ ప్రోన్ ఏరియా కావడము, దువ్వాడ రైల్వే స్టేషన్ అతి దగ్గరలో ఉండడంతో నేరస్తులపై నిఘా పెంచడానికి స్థానిక ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులో ఉండటానికి ఎంతగానో ఉపయోగమని సిపి పేర్కొన్నారు. వి.ఎమ్.ఆర్.డి.ఏ కమిషనర్ మాట్లాడుతూ పోలీసు శాఖ రాత్రింబవళ్లు ఎంతో శ్రమకోర్చి విధులు నిర్వహిస్తారని తాను గతంలో డీఎస్పీగా పనిచేసినప్పుడు పోలీసు పని భారము ఒత్తిడి గురించి తనకు అవగాహన ఉందని భవిష్యత్తు లో విశాఖ సిటీ మరింత విస్తరిస్తున్నందున నేర నియంత్రణకు పోలీసు శాఖ విస్తరణ, నైపుణ్యము అందుబాటులో ఉండడం ఎంతైనా అవసరమని భవిష్యత్తులో పోలీసు శాఖ మరింత సమర్థతతో పని చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు విఎంఆర్‌డిఏ నుంచి కచ్చితంగా అందిస్తామని, పోలీసు కమిషనర్ రాత్రింబవళ్లు ప్రజా శ్రేయస్సు, నేర నియంత్రణ, సిబ్బంది శ్రేయస్సు వంటి కార్యక్రమాలు తాను విజయవాడలో పనిచేస్తున్నప్పటికీ మీడియాలో, పత్రికలలో చూశానని, పోలీస్ శాఖకు అవసరమైన సహకారం తమ నుంచి ఉంటుందని తెలియజేశారు. నూతన స్టేషన్ అందుబాటులోనికి తెచ్చి, చక్కని ప్రాంగణంలో విధులు నిర్వర్తించేందుకు అవకాశం కల్పించిన సీపీకి దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ అధికారులు తమ హర్షం తెలియజేసారు.

## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

9వ పేజీ తరువాయి

భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన, క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ్, ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్, దంత వైద్య విభాగాలలో అధ్యాపకుల తో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదాన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ గీతం ప్రగతిని, భవిష్య ప్రణాళికలను వివరించారు. గీతం విశ్వవిద్యాలయాన్నిప్రపంచ శ్రేణి విద్యా సంస్థగా తీర్చిదిద్దడానికి బోధనతో పాటు పరిశోధనలపై ప్రధానంగా దృష్టి సారిం చామని తెలిపారు. కాలానుగుణంగా కోర్సులను మార్పుచేయడంతో పాటు అధ్యాపకులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలతో బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నూతన విభాగాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులకు అవకాశాలు పెరిగేలా శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడిరచారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ కృత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ప్రస్తుత కాలంలో విద్యారంగాన్ని సహితం ప్రభావితం చేస్తుందని అందుకు తగిన విధంగా నూతన విద్యావిధానాన్ని అనుసరిస్తూ గీతం ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. గీతం ప్రో!!వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్టూడెంట్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం పూర్వవిద్యార్థుల సంబంధాల విభాగం డిప్యూటీ డైరెక్టర్ పి.నవీన్, వివిధ కళాశాలల డీన్‌లు పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యార్థులను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వవిద్యార్థి డిజివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు రాఘవన్ వెంకటేషన్, నారీకేర్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు కనుమూరి గాయత్రి, ప్రముఖ ఐటి సంస్థ (టిసిఎస్) యూరప్ వ్యవహారాల అధిపతి సి.సప్తగిరి, వి.ఎఫ్.ఎక్స్. నిపుణుడుగా పలు జాతీయ చలన చిత్రాలకు పని చేసిన జయకర్ ఆరుద్ర లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. గీతంలో విద్యాభ్యాసం తాము ఉన్నత స్థానాలకు చేరడానికి ఎంతో దోహద పడిరదని వారు తమ అభిప్రాయాలను వెల్లడిరచారు. ఈ సందర్భంగా గీతం పూర్వ విద్యార్థుల అసోసియేషన్ విశాఖ శాఖ నూతన సభ్యులను శ్రీభరత్ అభినందించారు. ఈ హోమ్‌కమింగ్‌లో విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## నక్కపల్లి నే రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి..

9వ పేజీ తరువాయి

నాటికి జరిగిందని, ఎందుకంటే నక్కపల్లి తాలూకా కేంద్రంగా కొనసాగేదని, కానీ అది చేయకుండా పాయకరావుపేట నియోజకవర్గ కేంద్రంగా ఆనాడు మార్పు చేశారని ఆయన అన్నారు. ఆనాడే నక్కపల్లి నియోజకవర్గంగా కొనసాగించాల్సింది పోయి ఆ విధంగా మార్పు చేసి నష్టం కలిగించారని, పేరుకే పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికల నిర్వహణ అంత తాలూకా కేంద్రంగా ఉన్న నక్కపల్లి నుంచి ఈనాటికి కొనసాగుతూ వస్తుందని, అటువంటి చరిత్ర కలిగిన నక్కపల్లికి రెవిన్యూ డివిజన్ గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం స్వాగతించినప్పటికీ హఠాత్తుగా మార్పు చేస్తూ ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డుకి మార్చడం దారుణమని అన్నారు. ఇప్పటికే నక్కపల్లి మండలం పారిశ్రామికంగా ఓపక్క అభివృద్ధి చెందుతుంది మరోపక్క రాష్ట్రంలోనే అతిపెద్ద రెండో హైవే పరిధి నక్కపల్లికి ఉందని అన్నారు. ఎస్. రాయవరం మండల కేంద్రం హైవేకి చాలా దూరంగా ఉందని అది ఒక భాగం అయితే అడ్డు రోడ్డు ఏ విధంగా అవకాశాలు ఉన్నాయో అర్థం కావడం లేదని అన్నారు. ఇటువంటి పరిస్థితులన్నీ దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముందుగా నక్కపల్లి రెవిన్యూ డివిజన్‌గా ఎటువంటి నిర్ణయం తీసుకున్నారో ఆ నిర్ణయం కొనసాగేటట్లు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడిన రెవెన్యూ డివిజన్‌గా నక్కపల్లిని కొనసాగించాలని కోరారు. నక్కపల్లి రెవెన్యూ డివిజన్ అవుతుందనే ఆశలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్న సమయంలో ఈ విధమైన నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం సరైనది కాదని, తీసుకున్న నిర్ణయం మార్పు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా అధికారులు, రాష్ట్ర హోంమంత్రి పూర్తిస్థాయిలో ఆలోచించి ముందు తీసుకున్న నిర్ణయాన్ని కట్టుబడి ఉండాలని అన్నారు.

## ఆస్తి, ఖాళీ స్థలాలు, నీటి పన్నులను జీవీఎంసీ వెబ్ పోర్టల్‌లో చెల్లించండి

జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు, ఆస్తిపన్ను చెల్లింపుదారులు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను, నీటి చార్జీలను జీవీఎంసీ www. gvmc.gov.in వెబ్సైట్ నందు చెల్లించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు సులభతరంగా చెల్లింపు చేయుటకు ప్రజల సౌకర్యార్థం జీవీఎంసీ వెబ్ పోర్టల్ gvmc.gov.in నందు ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు చెల్లింపు చేయుటకు క్రెడిట్ / డెబిట్ కార్డులు / నెట్ బ్యాంకింగ్ / యూపీఐ లేదా యూపీఐ క్యూఆర్ కోడ్ (భారత్ పే, గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటీఎం మరియు క్రెడిట్ పే మొదలగు చెల్లింపు మాధ్యమాల ద్వారా తమ ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు చెల్లింపు సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. నగరంలోని గృహ యజమానులు ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ సౌకర్యమును ఉపయోగించుకొని ఎటువంటి భౌతిక ఇబ్బందులు లేకుండా వారి విలువైన సమయం వృథా కాకుండా నేరుగా సులభంగా జీవీఎంసీ కి చెల్లించవలసిన ఇంటి పన్ను, నీటి కొళాయి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించవచ్చని కమిషనర్ తెలిపారు.

## గీతా పారాయణం నిర్వహించిన సచ్చిదానంద స్వామీజీ శిష్య బృందం, గీతామృతం



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

కైలాసపురం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ శిష్య బృందం మరియు గీతామృతం వారి సంపూర్ణ భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రతి ఒక్కరు భగవద్గీత చదవాలని చదివించాలని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ వరలక్ష్మి మ్మ, ఎస్ రమా సురేఖ, బి ఆది విష్ణు, జి శ్రీను, ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ‘ఓం శాంతి శాంతి శాంతిః’ టీమ్ సందడి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

డైరెక్టర్ తరుణ్ భాస్కర్, హీరోయిన్ ఈషా రెబ్బా జంటగా నటించిన లేటెస్ట్ మూవీ ‘ఓం శాంతి శాంతి శాంతిః’.సినిమా యూనిట్ విశాఖ లో సందడి చేసింది.. ప్రమోషన్‌లో భాగంగా విశాఖ వచ్చిన టీమ్ నగరంలోని ఒక ప్రయివేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు. చిత్ర హీరో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ మలయాళం సినిమా జయ జయ జయహేకు ఇది రిమేక్. 2022లో వచ్చిన ఈ సినిమా అక్కడ సూపర్ హిట్ అయ్యిందని ఈ సినిమాను తెలుగు నేటివిటికి తగ్గట్టు మార్పులు చేసి దర్శకుడు ఏఆర్ సజీవ్ తెరకెక్కించరన్నారు. ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా వస్తున్న ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటుంది అన్నారు.. ఎస్ ఒరిజినల్స్, మూవీ వర్స్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ మూవీని నిర్మించారని జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుందన్నారు. అనంతరం హీరోయిన్ ఈషా రెబ్బా మాట్లాడుతూ కొండవీటి ప్రశాంతి అనే పల్లెటూరి అమ్మాయిగా, తరుణ్‌ను వ్యాన్ యజమాని అంబటి ఓంకార్ నాయుడుగా నటించాం అన్నారు.. సినిమా లో హీరో హీరోయిన్ పెళ్లి తర్వాత కథ ఆద్యంతం మలుపు తిరుగుతుందని. ఇద్దరి మధ్య వాగ్వాదాలు, గొడవలు పందెంకోళ్ల తలపించేట్టుగా దర్శకుడు చూపించన్నారుదర్శకుడు ఏఆర్ సజీవ్ మాట్లాడుతూ సినిమా చాలా బాగా వచ్చింది అని పక్కాగా ప్రేక్షకుల మనసు దోచుకునే సినిమాగా ఉంటుందని తెలిపారు.

## క్లాప్ వాహనాలు నిత్యం ఇంటింటి నుండి వ్యర్థాలు సేకరించాలి

జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త:

ప్రతి ఇంటి నుంచి నిత్యం క్లాప్ వాహనాలు వ్యర్థాలను సేకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి జీవీఎంసీ ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన నార్త్ జోన్ 24వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పనులను సౌత్ జోన్ పరిధిలో కె.జి.హెచ్. వద్ద ఉన్న అన్నా కాంటీన్‌ను అయా జోనల్ కమీషనర్లు రాము, మల్లయ్య నాయుడుతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ క్లాప్ వాహనాల ద్వారా వ్యర్థాలను ప్రతిరోజు ఇంటింటి నుండి సేకరించాలని జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి ఆలసత్వం ప్రదర్శించరాదని, వార్డులలో పారిశుధ్య కార్మికులచే రోడ్లు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి వెను వెంటనే ఆ వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కి తరలించాలన్నారు. విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులతో పనిముట్లు, యూనిఫామ్‌లు అందించారా అని ఆరా తీశారు. క్లాప్ వాహనాలు రోజు ఎన్ని ట్రిప్పులు వ్యర్థాలు సేకరించి తరలిస్తున్నారని, ఒక్కొక్క క్లాప్ వాహనం పరిధిలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని క్లాప్ వాహనాల డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. క్లాప్ వాహనాలు నిర్ణీత సమయానికే వీధుల్లో ప్రతి ఇంటి నుండి ప్రతిరోజు వ్యర్థాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సెలవు రోజుల్లో డంపర్ బిన్నులు నిండి వ్యర్థాలు అధికంగా కింద పడుతున్నాయని, వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నాలుగవ జోన్ పరిధిలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్ ను జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో ఫలహారం భుజిస్తున్న వారిని ఆహార నాణ్యత ఎలా ఉందని ఆరా తీయగా, ఆహారం నాణ్యత చాలా బాగుందని వారు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారని అదనపు కమిషనర్ తెలిపారు. అన్న క్యాంటీన్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధం నిర్వహణతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు అన్నా క్యాంటీన్‌ను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారి కృష్ణంరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## 50వ వార్డులో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన



విశాఖపట్నం డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రజలకు మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వము యొక్క ప్రధమ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ పరిధిలోని 50వ వార్డు పరిధిలో సుమారు రూ.161.70 లక్షల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావులపల్లి ప్రసాద్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పన ప్రధమ కర్తవ్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. నగరాభివృద్ధిలో పార్టీలకతీతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 50 వ వార్డులోని మాధవదారలోని శ్రీదేవి రెసిడెన్సి, సింగరాయి మెట్ట, మురళినగర్‌లోని శ్రీదేవి పార్కు, తదితర ప్రాంతాలలో వి.ఆర్.సి.సి.ఎస్ డబ్ల్యూ డ్రైన్, ఆర్. సి. సి. రిటర్నింగ్ వాల్, వాకింగ్ ట్రాక్ అవుట్ డోర్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్స్, వాకర్స్ క్లబ్‌లో నార్త్ సైడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.1.62 కోట్ల జీవీఎంసీ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశామన్నారు. పనులు నిర్ణయిత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను అధికారులను ఆదేశించారు.అనంతరం ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఉత్తర నియోజకవర్గం పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 50 వ వార్డులో సుమారు రూ.1.62 కోట్ల తో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనక, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.రాము, జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, సహాయక ఇంజనీరు, సచివాలయం కార్యదర్శులు, బిజెపి సభ్యురాలు దీపిక, టిడిపి నాయకులు సనపల వరప్రసాద్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 30న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

జడ్పీ సీఈవో పి. నారాయణమూర్తి

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఈనెల 30న జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఛైర్పర్సన్ అధ్యక్షతన స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో జరగనుందని ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి.నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు పూర్తి నివేదికలతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సర్వసభ్య సమావేశం 30వ తేదీ మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి సమావేశ మందిరం వేదికగా కొనసాగుతుందని సభ్యులు, అధికారులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సమావేశాలకు హాజరుకావాలని ఆ ప్రకటన ద్వారా కోరారు.

## ఫార్మసిటీ నిర్వాసితులకు న్యాయం చేయాలని కెకె రాజుకి వినతిపత్రం సమర్పించిన బాధితులు

విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



గాజువాక నియోజకవర్గానికి సంబంధించిన లేమర్తి గ్రామ ఫార్మాసిటీ నిర్వాసితులు ఉద్యోగ భద్రత కల్పించాలని విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కెకె రాజుకి వినతిపత్రం అంద జేశారు. 2005 సంవత్స రంలో ఫార్మా పరిశ్రమ నిర్మాణం కోసం భూములు ఇచ్చే సమయంలో నిర్వాసితు లకు శాశ్వత ఉద్యోగ కల్పన చేస్తానని హామీ ఇచ్చారు, కానీ పలు కంపెనీలలో కాంట్రాక్టర్ ప్రాతిపదికన తీసుకొని కొన్ని కంపెనీలలో పని చేస్తున్న వాళ్లకి పర్మనెంట్ చేసారు. కాని మరికొన్ని కంపెనీలలో పని చేస్తున్న వాళ్లకి ఇప్పటి వరకు పర్మినెంట్ చేయకపోవడంతో ఉద్యోగ భద్రత లేక ఇల్లు భూములు సర్వస్వం కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్నామని కావున మాకు న్యాయం జరిగే వరకు మా తరుపున సహకరించాలని కెకె రాజుని నిర్వాసితులు కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు పూర్ణ నాథ శర్మ, యుల్లపు వాసు, నక్క.రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

WANTED BRIDES

★ వధువు కావలెను, ఆశించేవి: అనాథ. No dowry, Caste No bar, Goa Engg 29, 5'8' - 6304751936.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

vsp - 11_vsp - 11.qxd 12/27/2025 11:39 PM Page 1






# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**- మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ..**

**కశింకోట, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. మండలంలోని తీడ,కన్నూరుపాలెం గ్రామాల్లో నిర్మించనున్న సుమారు రూ.కోటి రూపాయలు సీసీ రోడ్లుకు భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద జగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ అజెండా అని చెప్పారు. రోడ్ల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్నీ అమలు చేస్తున్నామన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, రైతు భరోసా, పింఛన్ల పెంపు కార్యక్రమాలు ఇప్పటికే అమలు చేశామని గుర్తుచేశారు.



సంక్రాంతి అనంతరం అర్హులకు గృహాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనకాపల్లి నియోజకవర్గంలో అభివృద్ధికి అధిక నిధులు తీసుకుని రావడం జరుగుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం అప్పులు చేస్తే మేము అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు.ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణ మూర్తి, జిల్లా తెలుగు పార్టీ ఉప అధ్యక్షుడు కాయల మురళీధర్, కశింకోట పీఏసీస్ అధ్యక్షుడు సిదిరెడ్డి శ్రీనివాసరావు,మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, మాజీ ఎంపీపీ కుంద్రపు రాము నాయుడు,కూటమి నాయకులు కుంద్రపు అక్కు నాయుడు, ఏం.ఎస్.ఎన్.చిరికి సన్యాసి నాయుడు,చూచుకొండ దుర్గా ప్రసాద్, కాంద్రేగుల సతీష్,కర్రి సత్యనారాయణ, దాడి నాగ రాజు, దొడ్డి నాగేశ్వరరావు,పంచాయతీ రాజ్ డీ.ఈ వేణుగోపాల్, మండల ప్రత్యేక అధికారి సుభాషిని, ఎంపీడీఓ చంద్ర శేఖర్ రావు, తహసిల్దార్ తిరుమలరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల ద్వారా స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుంది..

**- మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ కూడా ఒక బాధ్యతగా తీసుకోవాలి..**

**ఎలమంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
పట్టణములోని ఆచల చెరువు సమీపంలో యంగ్ స్టార్స్ అసోసియేషన్, విజన్ ఎలమంచిలి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ మెజిస్ట్రేట్ రమేష్, సెట్విస్ సీఈఓ రమ్య, ఎంపీపీ రాజాన శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ మెజిస్ట్రేట్ రమేష్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఆక్సిజన్ చెట్లు ద్వారానే వస్తుందని మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షణ ఒక బాధ్యతగా తీసుకొని పెరిగి పెద్దయ్యే వరకు చూడాలని అన్నారు. సెట్విస్ సీఈవో రమ్య మాట్లాడుతూ ప్రస్తుతం మన భవన నిర్మాణం చేపట్టేటప్పుడు కలుపు వాడుతామని ఆ కలపన చెట్టు నరికి తీసుకువస్తామని దానివల్ల చెట్లు బాగా తగ్గిపోతున్నావని ఈ మొక్కలు పెంచడం ద్వారా మనం మళ్ళీ చెట్లు అభివృద్ధి చేయవచ్చునని పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల బుజ్జి, యంగ్ స్టార్ అసోసియేషన్ సభ్యులు జోగ వెంకటరమణ, చుక్కల శ్రీనివాసరావు, వరహాలు బాబు, మహేష్, ఎలమంచిలి భారత్ అసోసియేషన్ సభ్యులు గోవిందరావు, వెంకట్రావు, పూర్ణయ్య, రామకృష్ణ, పాల్గొన్నారు.







## చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి..

**- స్థలం పరిశీలించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ జ్యోతి**

**గొలుగొండ డిసెంబర్ 27, ప్రభాతవార్త**
చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శాశ్వత భవనం నిర్మాణం కోసం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ జ్యోతి శనివారం స్థలం పరిశీలించారు. తాత్కాలిక భవనంలో మీకు ఆరోగ్య నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయి భవన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. భవన నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని ప్లానింగ్ అధికారి,ఇన్చార్జి తాహశీల్దార్ రామారావు తో కలిసి గ్రామంలో పర్యటించారు. గ్రామానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి అనుబంధంగా రైతులు వద్దనుండి కూడా కొంతమేర స్థలాన్ని సేకరిస్తున్నారు. సుమారు ఎకరా స్థలంలో ఆసుపత్రి నిర్మాణానికి రెండు కోట్ల 60 లక్షలు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. స్థలం అనుకూల పరిస్థితులు స్థానిక రైతుల వివరాలతో నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్కు అందజేస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సిబ్బంది ఆసుపత్రి ప్లానింగ్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది గుర్తించిన స్థలాన్ని పరిశీలించి ఒక నివేదిక తయారు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవిందా సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు



## సంపద కేంద్రాలపై ప్రత్యేక దృష్టి..

**ఎలమంచిలి డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో సంపద కేంద్రాన్ని శనివారం గ్రామీణ నీటి సరఫరా విభాగం కన్సల్టెంట్ లోవరాజు ఈ పి ఆర్ డి ఒ సందర్శించారు. ఈ సందర్భంగా సంపద కేంద్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాలలో సేకరించిన చెత్తను సేంద్రియయరూ మార్చి పంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగానే ఏటికొప్పాక గ్రామంలో సంపద కేంద్రాన్ని సందర్శించామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు గిరిప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.



## హిందూధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత:అరుణానంద స్వామీజీ

**ఎస్.రాయవరం, ప్రభాతవార్త**
హిందూ ధర్మ పరిరక్షణ మనందరి బాధ్యత అని భగవాన వారాహి పీఠాధిపతి అరుణానంద స్వామీజీ అన్నారు. శనివారం ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు తిమ్మాపురం గ్రామంలోని శ్రీరత్నజ్ఞ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సనాతన హిందూ ధర్మం అన్ని ధర్మాలకు మూలమని, ఈ ధర్మం ఏ ఒక్క మతానికో లేదా కులానికో పరిమితం కాదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత దేశంలో యువతను లక్ష్యంగా చేసుకుని మతమార్పిడికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని తిప్పికొట్టే విధంగా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు సంస్కారం, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తూ ధర్మాన్ని ఆచరించేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం మండల టీడీపీ అధ్యక్షుడు అమలకంటి అబద్దం పీఏసీఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ, ధార్మిక సంఘాల కార్యకర్తలు, హిందూ ధర్మ ప్రచారకులు, స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.




## 100 రోజుల ప్రణాళిక పరిశీలించిన ఆర్జేడీ విజయభాస్కర్

**మాకవరపాలెం డిసెంబర్ 27 ప్రభాతవార్త :**
పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వంద రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా ఈరోజు నిర్వహించిన హిందీ స్లిప్ టెస్ట్ పరీక్ష నిర్వహణ తీరును రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.విజయభాస్కర్ పరిశీలించారు. ఈ మేరకు శనివారం మండలంలో పలు పాఠశాలలను సందర్శించిన ఆయన, పరీక్ష నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, ప్రశ్నపత్రాల నాణ్యత, విద్యార్థుల సమాధానాలు, రాత విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి హిందీ అంశంపై వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు.పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు వంద రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర మూల్యాంక నంతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కస్తూరిబా పాఠశాల, మాకవరపాలెం ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ పాఠశాలల పరిస్థితులపై ఆరాతీశారు. మండల మండల విద్యాశాఖ2 మూర్తి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## విజయవంతంగా జాబ్ మేళా.!

**- తరలివచ్చిన నిరుద్యోగులు.. పలువురు ఎంపిక..**

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అడ్డురోడ్డులో ఎస్ వి ఎస్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగాజాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం వర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్విని చేసుకొని వారికి నచ్చిన కంపెనీకి హాజరై అర్హతలు బట్టి ఎంపిక అవ్వాలని, కోరుకుంటూ ప్రతి ఒక్కరూ స్థానికంగానే కాకుండా ఎక్కడ జాబ్ వస్తే అక్కడ చేరి అక్కడ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని తీర్చిదిద్దగలరని నిరుద్యోగ యువతీ యువకులను ఉద్దేశించి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎన్. గోవిందరావు మాట్లాడుతూ ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు సుమారుగా 17 ఎమ్మెన్సీ కంపెనీలు హాజరయ్యాయని అందులో 1300 పోస్టులు ఖాళీలు ఉన్నాయని ఆ నేపథ్యంలో అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని చెప్పారు 10వ తరగతి నుండి పీజీ వరకు ఐటి, డిప్లమో ,బీటెక్, బి బి ఏ ఎం, బి ఏ, బి ఏ, బీకాం, బీఎస్సీ కి సంబంధించి ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానికంగా కానీ ఇతర ప్రదేశాల్లో కూడా ఉద్యోగ అవకాసం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ప్రతి వ్యక్తి ఆ కంపెనీలో జాయిన్ అవ్వాలని,అది దూరమా దగ్గరని చూడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ జాబ్ మేళలో 17 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనగ 182 మంది నిరోద్యోగ యువతీ, యువకులు హాజరువ్వగ 83 మంది వివిధ కంపెనీ లకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విభీషణరావు, కాలేజీ ప్రిన్సిపాల్ రాపర్తి రాము, టి డి పి ఎస్. రాయవరం మండల అధ్యక్షులు అమలకంటి అబ్బద్దం, పిఎసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ, ఎంపీపీ కె. వెంకటలక్ష్మి, జడ్పిటిసి కాకర దేవి, ఎన్ వెంకట రాజు, ఏ. నర్సింహా మూర్తి, వై. రమణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు,వైబోయిన వెంకటరమణ,గింజల లక్ష్మణరావు, మండల నాయకులు పాల్గొన్నారు.








## పదిలో శతశాతం ఫలితాలు సాధించాలి

**: మండల ప్రత్యేక అధికారి "విజయ"**

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మార్చిలో నిర్వహించ తలపెట్టిన పదవతరగతి పరీక్షలలో మండలంలో ప్రతీపాఠశాలలో శతశాతం ఫలితాలు సాధించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి.విజయ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. పదవ తరగతి విద్యార్థుల సంసిద్ధతపై విద్యార్థులను అనేక ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంతమంది చదువులో వెనుకబడి ఉన్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని ఆ విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అకాడమిక్ కు సంబంధించిన పుస్తకాలను పరిశీలించారు. మండలంలో ప్రతి పాఠశాలను సందర్శించే విధంగా జిల్లా కలెక్టర్ వారు ఆదేశాల మేరకు టీంలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు ముఖ్యంగా సెలవు రోజులలో సైతం విద్యార్థులకు అదనపు తరగతులను నిర్వహిస్తున్న నేపథ్యంలో అధికారులు సందర్శించే అవకాశం ఉందని విద్యార్థుల ప్రగతి పై పరిశీలించనున్నారని ఆమె పేర్కొన్నారు. సెలవు రోజులలో నిర్వహిస్తున్న తరగతులను సైతం పరిశీలకులు సందర్శిస్తారని, ఆమె పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు అందించారు. యాక్షన్ ప్లాన్ లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలకులు విద్యార్థులు ఏ మేరకు అవగాహన చేసుకున్నారో పరిశీలిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి .చైతన్య, స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి. విజయ ,ఉపాధ్యాయులు ఉన్నారు.



## 29న నక్కపల్లి బంద్‌కు సిపిఎం పిలుపు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
రైతులు, పేద ,బడుగు ,బలహీన వర్గాల కోసం న్యాయబద్ధంగా పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజుపై అన్యాయంగా పెట్టిన పిడి యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని, అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నక్కపల్లి, ఎస్ రాయవరం మండలాల్లో బంద్ కుకు పిలిపిస్తూ గోడ పత్రికను సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ లోకనాథం చేతుల మీదుగా విడుదల చేస్తూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ బంద్‌ని నక్కపల్లి ప్రాంతంలో ఉన్నటువంటి అభ్యుదయవాదులు, మేధావులు, స్కూల్స్,కార్మికులు, షాపులు అందరూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ గోడపత్రిక విడుదల కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, ౦ండల కార్యదర్శి మనబాల రాజేష్,నాయకులు నగిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.



## పది తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**గొలుగొండ డిసెంబర్ 27, ప్రభాతవార్త**
రాబోవు పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని కృష్ణాదేవిపేట ఎస్ఐ ఋషికేశ్వరరావు అన్నారు. జనసేన ఆధ్వర్యంలో చోద్యం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు సమకూర్చిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఎస్ ఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఋషికేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు అనువైన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ చేపడుతున్న విద్యాసంబంధిత కార్యక్రమాల్లో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు చదువులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయపడటమే పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సెక్రటరీ అల్లాడ సురేష్, నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, గొలుగొండ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, లీగర్ సెల్ అలివేలు మంగ, వాసం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఒక రోజు ముందుగా ఈ నెల 31నే పింఛన్ల పంపిణీ

**- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి (కలెక్టరేట్ ) డిసెంబర్ 27: ప్రభాతవార్త**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 01 2026 న పంపిణీ చేయాల్సి న ఎన్టీఆర్ సామాజిక భద్రతా భరోసా పింఛన్లను ఒక రోజు ముందుగా ఈ నెల డిసెంబర్ 31 బుధవారం రోజు నే పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. ఈ మేరకు ఈ నెల 31 బుధవారం ఉదయం 6 గంటల నుంచే జిల్లాలో అన్ని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేస్తారన్నారు.ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ సజావుగా జరిగేందుకు డిసెంబర్ 30న అవసరమైన నగదు డ్రా చేసేందుకు చర్యలు తీసుకోవాలని డి.ఆర్.డి.ఎ.ప్రాజెక్ట్ డైరెక్టర్ శచి దేవి, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి మంజుల వాణిలను ఆదేశించామన్నారు. పెన్షన్ లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శనివారం ఓ ప్రకటన ద్వార సూచించారు.

## కసింకోట పోలీస్ స్టేషన్‌కు స్పీడు స్టాపర్లు అందజేత

**కసింకోట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**
కశింకోట మండల పరిధిలోని జాతీయ రహదారిపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం. కసింకోట పోలీస్ స్టేషన్కు 25 స్పీడ్ స్టాపర్లు శనివారం సీఐ అల్లు స్వామి నాయుడుకు అందజేశారు. ఈ క్రమంలో కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై వాహనాల వేగ నియంత్రణకు ఉపయోగపడే విధంగా 25 స్పీడ్ స్టాపర్స్‌ను నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అందజేసింది. ఈ కార్యక్రమంలో కశింకోట పోలీస్ స్టేషన్ సిఐ ఏ. స్వామి నాయుడు పాల్గొని, స్పీడ్ స్టాపర్స్ అందించినందుకు నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్పీడ్ స్టాపర్స్ ద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గి ప్రజల ప్రాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా భద్రత దృష్ట్యా పరిశ్రమలు ఈ విధంగా పోలీస్ శాఖకు సహకారం అందించడం అభినందనీయమని సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు.




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలం లోని ఉప్మాక పంచాయతి సారిపల్లి పాలెం గ్రామంలో గురువారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకలు ఆ చర్చి దైవ సేవకులు కిరణ్ ,వరప్రసాద్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. సందర్భంగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో నక్కపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం నరిసింహమూర్తి పాల్గొని జీసస్ లోకానికి వెలుగునిచ్చిన దేవుడని, ఈనాడు మీ ముందు చనిపోయిన నేను బ్రతికున్నానంటే మీ అందరి ప్రార్థన ఈనాడు మీ ముందు నిలబెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, జనసేన నాయకులు చంద్ర రావు ప్రకాష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## గంజాయి రహిత సమాజమే లక్ష్యం..

**- "సంకల్పం" కార్యక్రమంలో భాగంగా భారీగా విద్యార్థులు ర్యాలీ**

**మాకవరపాలెం డిసెంబర్ 27, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో ఎస్పీ తుహిన్ సిన్హా (ఐపీఎస్) నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల నిర్మూలనే ధ్యేయంగా నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం మాకవరపాలెంలో "సంకల్పం" అవగాహన కార్యక్రమం, భారీ ర్యాలీ నిర్వహించారు. తామరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో తామరం హైస్కూల్, మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల, అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఉజ్వలమైన భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో ప్రత్యేక వీడియోల ద్వారా ప్రదర్శించారు. విద్యార్థులందరితో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, సమాజాన్ని చైతన్యపరుస్తామని పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం తామరం గ్రామం నుండి మాకవరపాలెం మెయిన్ జంక్షన్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు."వద్దు వద్దు గంజాయి వద్దు" అంటూ విద్యార్థులు నినాదాలుచేసారు. మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనకై ప్రజలందరూ సహకరించాలని కోరుతూ ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ రేవతమ్మ మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని, గంజాయి వంటి అక్రమ రవాణా,వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ ఎస్సై రాజారావు, గొలుగొండ ఎస్సై రామారావు, కే.డి పేట ఎస్ఐ రుషికేష్ పోలీస్ సిబ్బంది, పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రిబుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ దృష్టి పెట్టిన ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ

**ఎలమంచిలి, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**
పట్టణంలోని త్రిబుల్ రైడింగ్ మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు 14 ద్విచక్ర వాహనాలను స్టేషన్కు తరలించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ వాహనాలు నడపడం ప్రత్యేక దృష్టి సారించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు ఆదేశాల మేరకు శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని, అదుపులోకి తీసుకున్న వారికి సీఐ ధనుంజయరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణ పరిధిలో ఎవరైనా ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్ చేసినట్లయితే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారి కొక్కిరాపల్లి జంక్షన్ వద్ద ఏ ఎన్ పిఆర్ టిసి కెమెరాలు పరిశీలించి సీసీ కెమెరాలు ఆధారంగా ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులకు అపరాధ రుసుము విధించినట్లు తెలిపారు. ఏ ఎన్ పి ఆర్ సి సి కెమెరాల ఆధారంగా శుక్రవారం ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన ఆరుగురు వ్యక్తులపై ఎన్ వి ఆక్ట్ ప్రకారం అపరాధ రుసుము విధించామని తెలిపారు. పండుగ సమయాల్లో రోడ్డు యాక్సిడెంట్స్ జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున వాహనదారులందరూ తెగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



ong-8_ong-8.qxd 12/27/2025 11:41 PM Page 1



## ఉప్పరాపల్లిలో గ్రామసభ ఏర్పాటు



**ఎస్. రాయవరం ప్రభాతవార్త**

రీ-సర్వే ప్రాజెక్ట్‌పై అవగాహన కల్పించేందుకు ఎస్. రాయవరం మండలం ఉప్పరాపల్లి గ్రామంలో శనివారం మండల తహసీల్దార్ రమేష్ బాబు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రాజెక్ట్ వల్ల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, కోఆపరేటివ్ చైర్మన్ తుమ్మపాల నాగేశ్వరరావు లచ్చి రాజు కాల్వ చైర్మన్ తుమ్మపాల ఆదినారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్టుమారి అప్పలరాజు. ఈ గ్రామ సభలో గ్రామ ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## ఎంఎస్ఎంఈ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం



**రాంబిల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నాన్ సెజ్ లో ఎంఎస్ ఎంఈ కళాశాల విద్యార్థుల అఖిలభారత సమస్యలు పరిష్కరిస్తామని జనరల్ మేనేజర్ రాజశేఖర్ (జిఎం) అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఎస్ఐఎస్ఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు, విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో భువనేశ్వర్ నుంచి శనివారం ఆయన ఎంఎస్ ఎంఈ కేంద్రానికి చేరుకున్నారు, ఆందోళనకు దిగిన విద్యార్థులు మరియు ఎస్ఐఎస్ఎఫ్ నాయకులతో ఆయన మాట్లాడి అక్కడ నెలకొన్న సమస్యల గురించి తెలుసుకున్నారు, విద్యార్థుల పట్ల అసభ్య పదజాలంతో ప్రిన్సిపల్ మురళీకృష్ణ దూషిస్తున్నారని ఆరోపించడంతో ఆయనను తొలగిస్తున్నానని జిఎం చెప్పారు కళాశాలలో నెలకొన్న సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు, విద్యార్థి సమాఖ్య నాయకులు మరియు విద్యార్థులతో మాట్లాడిన ఆయన కళాశాలలో సమస్యలు గురించి తెలుసుకున్నారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ సకాలంలో పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు, దీంతో విద్యార్థులు ఆందోళన విరమించారు, ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాబ్జి , ఫణీంద్ర కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బాలాజీ పాల్గొన్నారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ.!





**నక్కపల్లి, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానముల అనుబంధ దేవాలయమైన నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో శనివారం తెల్లవారు జామున కొండపై గల శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్ కు పంచామృత అభిషేకం నిర్వహించారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్ర పాలకుడు నారద మహాముని ప్రతిష్ఠితమైన వేణుగోపాలస్వామి ఆలయంలోనూ ఉపాలయాల లోనూ నిత్య పూజాదికాలు నిర్వహించిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంపైన, గోదాదేవి అమ్మవారిని పల్లకిలోను అదిష్ఠింపచేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు చేసి కనైత్తిళం కత్తెరుమై కన్రుక్కిరంగి 12వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాద్ వినియోగము నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాలలో శనివారం కూడా కావడంతో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించారు.

## నాణ్యమైన పాల ఉత్పత్తులపై రైతులు దృష్టి పెట్టాలి




**రాంబిల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త**

రైతులు డెయిరీ ల నిర్వహణ నాణ్యమైన పాలత్పత్తులపై దృష్టి పెట్టాలని బిసిటి కెవికె సీనియర్ శాస్త్రవేత్త డా. శైలజ కుర్ర కోరారు, మండలంలో హరిపురం బిసిటీ కేవీకే లో శనివారం పాడి రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ అనకాపల్లి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రబీ 2025 2026 కింద నిర్వహించిన ఈ శిక్షణలో నాణ్యమైన పాల ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఏడిఏ పి. శ్రీధర్ శాస్త్రవేత్త డా. విజయ్ రాజ్ నా, వ్యవసాయ అధికారిని వి. తులసిమణి పాల్గొన్నారు.

## ఘనంగా వీర బాల దివస్



**రాంబిల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త**

మండలంలో వాడ నరసాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం వీర బాల దివస్ ను ఘనంగా నిర్వహించారు, మండల అధ్యక్షుడు కారే. రాముడు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భరతమాత కోసం, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సహాబ్, జాదేల్ త్యాగం ప్రతి హృదయంలో దేశభక్తి జ్వాలగా మారాలని చెప్పారు, వీరి అమర త్యాగానికి గుర్తుగా ప్రతి భారతీయుడు రక్తంలో దేశభక్తిని ప్రవహింపజేసి అడుగడుగునా కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి ధర్మాల గోవింద్ రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఎరిపల్లి సోమేశ్వరరావు, నాయకులు ఉమ్మడి వెంకటేశ్వర్లు, సూరాడా ధర్మతేజ, చింతకాయల గగన్ కుమార్ మరియు ప్రజలు పాల్గొన్నారు

## బెల్లం, చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై శిక్ష



**నక్కపల్లి ప్రభాతవార్త**

షెడ్యూల్ కులాల మహిళలకు బెల్లం, చిరు ధాన్యాల విలువ పాదారిత ఉత్పత్తులపై శిక్షణ కార్యక్రమాన్ని నక్కపల్లి హార్టికల్చర్ ప్రొడ్యూసరి కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో నిర్వహించారు. పంట కోత అనంతరం సాంకేతిక పరిజ్ఞాన విభాగం, ప్రాంతీయ వ్యవసాయ స్థానం అనకాపల్లి వారు ఈ శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా బెల్లం చాక్లెట్లు, జొన్నపిండి, బెల్లం బిస్కెట్లు, రాగి కేకులు తయారు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా వాళ్లకి చూపించడం జరిగింది. నక్కపల్లి గ్రామానికి చెందిన సూర్యలక్ష్మీ, గును పూడి గ్రామానికి చెందిన స్వాతికి కేకులు తయారు చేయడానికి ప్యాకింగ్ చేయడానికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఆరేఏ ఆర్ఎస్ సెక్రెటరీ జగన్నాధరావు పాల్గొన్నారు.

## మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో వీర్ బాల్ దివాస్




**కొయ్యూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ వారి ఆదేశాలతో మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో"వీర్ బాల్ దివస్" కార్యక్రమాన్ని కళాశాల స్థాయిలో ఘనంగా, విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ పర్యవేక్షణలో, ఫిజికల్ డైరెక్టర్ ఎల్. రమణమ్మ, చరిత్ర విభాగ లెక్చరర్ జె. భువనేశ్వరి సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వీర్ బాల్ దివస్ ప్రాముఖ్యత, బాల వీరుల త్యాగాలు, ధైర్యసాహసాలు, దేశభక్తి విలువలు గురించి సవివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, తమ దేశ చరిత్ర పట్ల, జాతీయ విలువల పట్ల అవగాహనను పెంపొందించుకున్నారు. మొత్తానికి. ఈ కార్యక్రమం విద్యార్థినులలో దేశభక్తి, కర్తవ్యబద్ధత, నైతిక విలువలను పెంపొందించడంలో ఎంతో దోహదపడుతూ కళాశాల స్థాయిలో విజయవంతంగా ముగిసింది.

## ఫీడర్ మరమ్మతుల నిమ్ముతం 31 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పాడేరు,డిసెంబర్27, ప్రభాతవార్త**

ఈ నెల27 వ తేదీ (శనివారం) నుండి 31వ తేదీ బుధవారం వరకు ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు పాడేరు డివిజన్ లోని 132 కేవీ ఎండపల్లి వలస సబ్స్టేషన్లో ఫీడర్ మరమతుల నిమ్ముతం 132 కేవీ అరకు పాడేరు ఫీడర్ సర్క్యూట్। మరియు సర్క్యూట్2 లో ఒక సర్క్యూట్ కు విద్యుత్ సరఫరా అంతరాయంఉంట్ను దని,అలాగే మరొక సర్క్యూట్ లో విద్యుత్ సరఫరా ఉంటుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వేణుగోపాల్ పేర్కొన్నారు.అలాగే అనివార్య పరిస్థితుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే, వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వేణుగోపాల్ కోరారు.

## డిసెంబర్ 31 న పింఛన్లు పంపిణీ

**అడ్డతీగల.డిసెంబర్ 27. ప్రభాతవార్త**



కొత్త సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందుగా పింఛన్లు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. అన్ని గ్రామ సచివాలయానికి ఈనెల 30 వ తేదీ నాటికి సంబంధిత బ్యాంకులకు నగదు ఏర్పాటు చేయాలని సమాచారం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. పింఛనుదారులు ఎవరైనా అందుబాటులో లేకపోతే వారికి జనవరి 2వ తేదీ నాటికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో మొత్తం పింఛనదారులు 5242 ఉన్నారని ప్రతి పింఛనుదారుడు ఈ అవకాశాన్ని ఒక్కరోజు ముందే సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## గందరగోళం.. రస రాజకీయం.. ఆలయ నిర్మాణం ఉద్రిక్త పరిణామం..

**- టిడిపి, వైసిపి మధ్య మాటల యుద్ధం**

**కొయ్యూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మండలంలోని చీడిపాలెం పంచాయితీ, కాకరపాడు గ్రామంలో వినాయక ఆలయ నిర్మాణం వైసిపి, టిడిపిల మధ్య రస రాజకీయంగా మారినట్టయింది. హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా తొలగింపబడిన వినాయక గుడిని గ్రామంలోని ఒక ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని కొంతమంది గ్రామస్తులు పట్టుబట్టగా, ఆ జనావాసాల మధ్య కాకుండా మరొక స్థలంలో నిర్మించాలని మరి కొంతమంది గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గత కొన్ని రోజులుగా ఇరువర్గాల మధ్య స్థల వివాదం కొనసాగుతోంది. అయితే ఇందులో ఆలయం అదే చోట నిర్మించాలని పట్టుబడుతున్న ఒక వర్గానికి టిడిపి వర్గీయులు, అలా కాదు మరొక చోట నిర్మించాలని చెబుతున్న కొంతమంది గ్రామస్తులకు వైసిపి వర్గీయులు వత్తాసు పలకడంతో ఈ వివాదం కాస్త రాజకీయ వివాదంగా మారిపోయింది. ఆ స్థలములో రెండు సెంట్లు గుడికి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం, దీనిపై ఎంపీపీ రమేష్ బాబు, తదితర వైసీపీ నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి ఆదేశాలను రద్దు చేయించడం జరగడంతో వివాదం మరింత ముదిరింది. ఇటువంటి నేపథ్యంలో శనివారం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, టిడిపి నాయకులతో ఆ వివాద స్థలానికి వచ్చి దగ్గరుండి ఆలయాన్ని నిర్మింప చేయడంతో పాటు, వైసిపి ఎంపీపీ పై, వైసీపీపై విమర్శలు చేయడంతో వైసిపి సర్పంచ్ నత్తూరు సోమన్నదొర, మరికొంతమంది గ్రామస్తులు కలుగజేసుకొని అక్కడ ఆలయ నిర్మాణంపై తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తూ ఈశ్వరితో కొంతసేపు వాగ్వాదానికి దిగారు. దీనితో కొంత ఉద్రిక్తతకు, గందరగోళానికి దారితీసింది. అయితే ఎటువంటి అల్లర్లు జరగకుండా కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు తమ సిబ్బందితో కలిసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవను, భూవివాదంగాను, రాజకీయవివాదంగాను మార్చారని కొంతమంది విమర్శిస్తుండగా, ఇంత చిన్న విషయానికి మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి అతిగా స్పందించారని మరికొంతమంది విమర్శిస్తున్నారు. అటుపై జడ్పీ గెస్ట్ హౌస్ లో కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించిన గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలకు అంతా విభేదాలు వీడి, ఐక్యంగా పోరాడాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో గోవింద్ మాస్టారు, మండల టిడిపి అధ్యక్షుడు కాకూరు చంద్రరావు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గింజర్తిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కొయ్యూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త**



శనివారం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎం.మాకవరం పంచాయతీ గింజర్తి గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో తుని, పాయకరావుపేట హైమా నేత్రాలయం వారిచే కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరంలో సుమారుగా 110 మంది ఈ శిబిరానికి హాజరై, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 40 మంది కేట్రాక్ట్ కేసులు, 60 మందికి కంటి అద్దాలు పడతాయని హైమనేత్రాలయం ఆప్తాలమిక్ అసిస్టెంట్ రఘురాం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జగదీష్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తుని, పాయకరావుపేట హైమనేత్రాలయం సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై సర్పంచ్ ఫైర్

**కొయ్యూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త**



మండలంలోని బాలారం పంచాయతీ లో ఒక వీధిలో విద్యుత్ స్తంభం విరిగిపోయి, మరొక స్థంభం పడిపోయే విదంగా వుంది. అలాగే స్థంభం విరిగిపోయిన చోట విద్యుత్ వైర్లు ప్రజలకి అంటుకునే విధంగా వేలాడి ప్రమాదకరంగా ఉన్నాయని దయచేసి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని గత ఆరు నెలలు గా విద్యుత్ అధికారులని వేడుకుంటున్న చూసి చూడనట్లు ఉంటున్నారని, అదే డబ్బులు వచ్చే పనులు కోసం ఆగమేఘాలు మీద చర్యలు తీసుకుంటున్నారని సర్పంచ్ అప్పన అప్పలనరస ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం వారం రోజుల్లో ఏకలవ్య పాఠశాలకు 3 కిలోమీటర్లు స్థంబాలు ఏర్పాటు చేసిన అధికారులు ప్రజలు కోసం రెండు స్థంబాలు మార్చమని చెప్పి 6 నెలలు అయినా సమయం సరిపోలేదా అని ప్రశ్నించారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు డబ్బులు ఇవ్వలేరు కనుకే ప్రజల సమస్యలను పట్టించుకోవట్లేదని విమర్శించారు. సచివాలయం పరిధిలో పని చేయాల్సిన సచివాలయ లైనమన్ ను ఆరు పంచాయితీలకు ఉపయోగిస్తుంటే అసలు లైనమన్ ఉన్నాడా? లేదా?ఉంటే ఎక్కడ పని చేస్తున్నాడు? అని విద్యుత్ దీపాలు మెయింట్నెన్స్ అయ్యానే చూడాలి అని కచ్చితమైన నిబంధనలు ఉన్నప్పటికి అయినా పట్టించుకోని కారణంగా వేలు ఖర్చుపెట్టి ప్రైవేట్ వ్యక్తులతో పని కోసం పంచాయతీ నిధులు వెచ్చించాల్సి వస్తుంద ని సర్పంచ్ తెలిపారు. ఇప్పటికైయినా అధికారులు కళ్ళు తెరుకపోతే విద్యుత్ శాఖ మంత్రికి పిర్యాదు చేస్తాం అని సర్పంచ్ హెచ్చరించారు.

## మాజీ సర్పంచ్ జనం ముల్య మరణం టీడీపీ పార్టీకి తీరని లోటు

**- టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి**

**ముంచంగిపుట్టు డిసెంబర్ 27 (ప్రభాతవార్త):**



అల్లూరి సీతారామరాజు ముంచంగి పుట్టు మండలం పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం మూల్య అనారోగ్యంతో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలుసుకున్న దారెలా సర్పంచ్,టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఆయన వెంటనే జిల్లా ఆసుపత్రికి చేరుకొని మాజీ సర్పంచ్ జనం మూల్య పార్ధివా దేహానికి పూలమాల వేసి ఘనా నివాళి అర్పించారు. అనంతరం దారెలా సర్పంచ్,టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్ గా అనేక సార్లు గెలుపొంది పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పార్టీ బలోపేతానికి జనం మూల్య చేసిన సేవలు మరువలేనిదని జనం మూల్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.ఎప్పుడు ప్రజా పక్షాన నిలబడే ప్రజా నాయకుడని మూల్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుల తదితరులు పాల్గొన్నారు

## గిరిజన నిరుద్యోగులకు స్వయంఉపాది కల్పనకు పోలీస్‌శాఖ కృషి: డిఎస్పీ సాయిప్రశాంత్

**రంపచోడవరం, డిసెంబర్27, ప్రభాతవార్త:**



మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ గిరిజన మహిళలకు స్వయం ఉపాది కల్పించాలనే లక్ష్యంతో అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ అల్లూరి జిల్లాలో సరళ్ కార్యక్రమం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవెలోప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి వచ్చే ఏడాది జనవరి10 వ తేదీ వరకూ మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్ టైలరింగ్ శిక్షణ శనివారం నుండి ప్రారంబించారు. ఈ సరళ్ కార్యక్రమంలో భాగంగా 2025 మార్చి లో మొదట విడతగా సరెండర్ మావోయిస్ట్ కుటుంబాలు మరియు వెనుకబడిన గ్రామాలకు చెందిన గిరిజన మహిళాలకు 82 మందికి అరుకులో టైలరింగ్ శిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రెండో విడతగా మావోయిస్ట్ కార్యకలాపాల వలన వెనుకబడిన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారేడుమిల్లి, రంపచోడవరం, గుర్తేడు మరియు వై. రామవరం మండలాలకు చెందిన 105 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ కోసం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జి.సాయి ప్రశాంత్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవెలోప్మెంట్ ఆఫీసర్ డి. రోహిణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు వారు చేపడుతున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని ఆర్థికంగా, సామాజికంగా ఉన్నతంగా జీవించి తమ కుటుంబాలు మరియు తమ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని గిరిజన మహిళలకు డీఎస్పీ.సాయి ప్రశాంత్ పిలుపునిచ్చారు.

## కోనా ఆదిత్య వర్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పాడేరు,డిసెంబర్27, ప్రభాతవార్త:**



జి.మాడుగుల గ్రామానికి చెందిన కోన ఆదిత్య వర్ధన్(15) శనివారం తెల్లవారు జామున పాడేరు ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొన్న ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాస్పిటల్లో వెళ్లి వారి యొక్క కుటుంబానికి పరామర్శించి కుమారుడు కోల్పోయి దుఃఖంతో ఉన్నా వారి యొక్క తల్లికి మరియు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో జి. మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన వ్యక్తి పార్థివదేహాన్ని బంధువులకు అప్పగింత

**రాజవొమ్మంగి, డిసెంబరు 26, ప్రభాతవార్త**



ఈ నెల 11న దూసరపాము వద్ద జరిగిన దూసరపాము గ్రామానికి చెందిన మాగాపు బాబూరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 26 తేదీన మృతి చెందారని రాజవొమ్మంగి ఇన్ ఛార్జి ఎస్. ఐ చినబాబు తెలిపారు. శనివారం పోస్టుమార్టం అనంతరం బాబూరావు పార్థివదేహాన్ని కుటుంబీకులకు ఇవ్వడం జరిగిందని చినబాబు అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. 11 తేదీన రాజవొమ్మంగి నుంచి దూసరపాము వెళుతున్న సూరిబాబును వెనకనుంచి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో సూరిబాబుకు తీవ్ర గాయాలు కావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. మృతుని సోదరుడు మాగాపు చక్రవర్తి కాకినాడ పోలీసులకు ఇచ్చిన పిర్యాదుపై రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రంగారావు బి. ఎన్. ఎస్. ఎస్. సెక్షన్ 106 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని ఇంచార్జి ఎస్. ఐ.తెలిపారు. దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, పలువురు సూరిబాబు మృతి పట్ల సంతాపం తెలిపారు.

## ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్సై వెంకట్రావు

**రంపచోడవరం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు తెలిపారు. గురువారం సాయంత్రం రంపచోడవరం అంబేద్కర్ జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ఉపయోగాలు తెలియజేశారు. అలాగే దూర ప్రాంతాల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. వాహనాలు తనిఖీ చేసి ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఈ నెల 31నే పింఛన్ల పంపిణీ: కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు,డిసెంబర్ 27, ప్రభాతవార్త:**



సామాజిక పింఛన్దిదారులకు రాష్ట్రప్రభుత్వం నూతన సంవత్సర కానుకను ప్రకటించింది. జనవరి 1కి బదులుగా ఒక రోజు ముందుగా ఈ నెల 31నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ళకు వచ్చి పింఛన్లను అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ నెలకు గాను నగదు 30వ తేదీన బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగు తుందని, సంబంధిత సచివాలయ సిబ్బంది నగదు విత్‌డ్రా చేసుకొని పింఛన్ల పంపిణీకి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## నేడు,రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండల పరిధిలోని కురిడి ఫీడర్ నందు హైవే టవర్ పనులు చేపడుతుండడంతో కురిడి గ్రామానికి నేడు, రేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అరకు విద్యుత్ శాఖ అరకు ఏ ఈ పి ముకేష్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కురిడి ఫీడర్ నందు రెండు రోజుల పాటు హైవే టవర్ పనులు జరుగుతాయని, ఈ నేపథ్యంలో కురిడి గ్రామానికి రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాలను నిలిపివేస్తున్నామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## బోయపాలెం వద్ద ట్యాంక్ లారీలో మంటలు



ఆనందపురం, డిసెంబర్27, ప్రభాతవార్త: ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపాలెం జాతీయ రహదారి సిగ్నల్ వద్ద శనివారం సాయంత్రం భారీ ప్రమాదం తప్పింది. మధురవాడ నుంచి ఆనందపురం వైపు వస్తున్న ఓ ట్యాంక్ లారీ ఇంజిన్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో లారీ పాక్షి కంగా దెబ్బతింది. ప్రమాదం కారణంగా రహదారిపై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను ఆనందపురం పోలీసులు క్రమబద్ధీకరించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## పెదబయలు ఎస్ఐగా ఆనందపురం యువకుడు



ఆనందపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: పాడేరు సబ్ డివిజన్ పరిధిలోని పెదబయలు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా మండలంలోని గిడిజాల పంచాయితీ వేమగొట్టిపాలెం గ్రామానికి చెందిన తోమురోతు వెంకటేష్ ఉద్యోగం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన ఎస్సై నియామక ఫలితాల్లో ఆనందపురం మండలం వేమగొట్టిపాలెం గ్రామానికి చెందిన తోమురోతు వెంకటేష్ జోన్1 లో 4వ ర్యాంకును సాధించారు. శిక్షణ అనంతరంఅల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సబ్ డివిజన్ పెదబయలులో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలను స్వీకరించారు.ఒక మారుమూల గ్రామంలో రైతు కుటుంబంలో పుట్టిన వెంకటేష్ గిడిజాల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిని, స్థానిక మహోదయ కళాశాలలో ఇంటర్మీడియట్ ను డిగ్రీని గాయత్రి కళాశాలలో చదువుకున్నారు.. నాలుగు సంవత్సరాలు పాటు ఎస్సై ఉద్యోగం కోసం కష్టపడి రేయింబవళ్లు చదివారు. తన ఈ ప్రయాణంలో తల్లిదండ్రులు, అన్నదమ్ముల సహకారం మరువలేనిదని కుటుంబ సభ్యులు స్నేహితులు ఎంతగానో తోడ్పడ్డారని ఈ సందర్భంగా ఎస్సైగా నియామకమైన వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వం తనకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తానని పేద ప్రజలకు అండగా ఉంటూ తగిన న్యాయం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా గాజువాకలో ప్రదర్శన



గాజువాక,డిసెంబర్ 27,ప్రభాతవార్త: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ విహెచ్పి, భాజపా, ఆర్ఎస్ఎస్‌తో పాటు పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం గాజువాకలో ప్రదర్శన నిర్వహించారు. పాత గాజువాక కూడలి నుంచి సినిమా హాల్ జంక్షన్ వరకు చేపట్టిన ఈ ర్యాలీలో 'ఖబడ్దార్ బంగ్లాదేశ్' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ కరణం రెడ్డి నరసింగరావు మాట్లాడుతూ హిందువులపై దాడులు తీవ్రంగా ఖండించదగినవని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం బాధాకరమని పేర్కొంటూ, దాడులను ఇకపై సహించబోమని హెచ్చరించారు. ప్రదర్శనలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, వీరాజు, సనాతన ధర్మ పరివార్ అధ్యక్షుడు సంతోష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



ఆనందపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: రైతుల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయం, పశుపోషణకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగుతోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం లొడగలవాని పాలెంలో మినీ గోకులం షెడ్డును ఆయన శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో 79 ఫారం పాండ్స్ పనులను రూ.36లక్షలతోను, 128 పశు, మేకల షెడ్లు పనులను రూ.2.17 కోట్లతోను నిర్మించామని తెలిపారు. 629 వ్యక్తిగత సోక్ పిట్స్ పనులు రూ.37 లక్షలతోను, 540 వ్యక్తిగత కంపోస్ట్ పిట్స్ పనులు రూ.4 లక్షలతోను చేపట్టినట్లు పేర్కొన్నారు.అలాగే 39 కమ్యూనిటీ సోక్ పిట్స్ పనులు రూ.29 లక్షలతోను, రూ.12.27 కోట్ల వ్యయంతో 24.29 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించామని చెప్పారు. రూ.4.29 కోట్లతో కాలువల నిర్మాణ పనులు, రూ.1.35 కోట్ల వ్యయంతో 3.29 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తంగా నియోజకవర్గంలో 1936 అభివృద్ధి పనులు రూ.22.38 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు వెల్లడించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా గ్రామీణ మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు రైతులు, పశుపోషకులకు గణనీయమైన లాభం చేకూరుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రైతులు మినీ గోకులం వంటి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏపీడీ ఆంజనేయులు, ఎంపీడీవో డా.జానకి, ఏపీవో వరలక్ష్మి, ఈసీ రమేష్ నాయుడు, నాయకులు బమ్మిడి ఉమ, లొడగల రమణ, తాతారాజు అప్పారావు, బి ఆర్ బి నాయుడు, లొడగల వెంకట్రావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, మహంతి శివాజీ, యర్ర రాజు, తమ్మిన అప్పలరాజు, బంటుపల్లి శ్రీను, బమ్మిడి సూర్యనారాయణ, గోవింద, అప్పలరాజు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం



గాజువాక,డిసెంబర్ 27,ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని ప్రముఖ వైద్యులు డాక్టర్ భాగ్యరాజు అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2, యూనిట్-3 ఆధ్వర్యంలో 61వ వార్డు ప్రకాష్ నగర్, వెంకన్నపాలెం ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన కంటి వైద్య, ఆరోగ్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. సొంత వైద్యం పనికిరాదని, చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరాల్లో ప్రకాష్ నగర్‌లో 185 మంది, వెంకన్నపాలెంలో 110 మంది ఉచిత వైద్య సేవలు పొందగా, 42 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. డాక్టర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఇపిఎస్ భాగ్యలక్ష్మి, అనసూయ వాలంటీర్లు పాల్గొన్నారు. జాతీయ సేవా పథకం సేవలను స్థానికులు ప్రశంసించారు.

## ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొన్న సీపీ డా.శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) నగర పోలీసు శాఖ ప్రతీ ఏడాది రెండు విడతలుగా సిబ్బందికి, అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు డిసెంబరు నెలలో ఎస్.ఐ స్థాయి నుండి పై స్థాయి అధికారులకు నిర్వహించే వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసు శనివారం గ్రేహౌండ్స్‌లో గల ఫైరింగ్ రేంజ్ నందు నిర్వహించారు. నగర పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఈ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసులో పాల్గొని తమ ఫైరింగ్ మెళుకువలను మెరుగు పరుచుకున్నారు.

## పేదలకు, వృద్ధులకు చీరలు నగదు పంపిణీ



గాజువాక,డిసెంబర్ 27,ప్రభాతవార్త: జీవీఎంసీ 87వ వార్డు పరిధిలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని సందర్భంగా జాన్ మనీషా ఆర్థిక సహాయంతో తెలకల వీధిలో నిరుపేద మహిళలకు చీరలను వారి నిత్యవసరాల కోసం నగదును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జాన్ మనీషా మాట్లాడుతూ పండుగ సంతోషాన్ని పేదలతో పంచుకోవాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రైస్తవ మతం ప్రేమ, కరుణకు చిహ్నమని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన పండుగ అని పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగాఢ వేణుబాబు, ఇల్లపు రాము, దబ్బాల సత్తిబాబు, గుంట్ల శ్రీను, ప్రగఢ రాము తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక క్రైమ్ రివ్యూ నిర్వహించిన సీపీ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) వార్షిక క్రైమ్ రివ్యూను ఉడా చిల్డ్రన్ ఏరీనాలో శనివారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రెవిన్యూ, జ్యూడిషల్, జి.వి.ఎం.సి, వి.ఎం.ఆర్.డి.ఎ, ఎక్సైజ్ శాఖ, కోస్ట్ గార్డ్, ఎన్.సి.బి, ఇతర శాఖలతో కలిసి నిర్వహించారు. సీపీతో పాటూ, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చిన్నంశెట్టి రాజు ఇతర శాఖల ఉన్నతాధికారులు, నగర పోలీసు అధికారులకు మరింత సమర్ధవంతముగా పోలీసింగ్ చేయడానికి అవసరమైన విధానాలను తెలియజేస్తూ, వారి వారి శాఖల నుండి పూర్తి సహాయసహకారాలందిస్తామని తెలియజేశారు. అనంతరం ఈ సమావేశంలో ఈ సంవత్సరకాలముగా నగరములో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్‌లపై ఆయా అధికారులతో విశ్లేషణ జరిపి, ప్రతీ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వారి స్టేషన్ పరిధిలో చేసిన ఉత్తమ పోలీసింగ్ కోసం వివరించమని, రాబోవు సంవత్సరం చేయాల్సిన, తీసుకోవలసిన చర్యలను వివరించారు.జిల్లాలోని అన్ని శాఖలను సమన్వయపరిచి వార్షిక క్రైమ్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ బాగ్చికి అధికారులు అభినందనలు తెలియజేశారు.

## ప్రతిభకు ప్రోత్సాహం

### 94 మంది పోలీస్ సిబ్బందికి రివార్డులను అందజేసిన సీపీ శంఖబ్రత బాగ్చి




(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవలలో ప్రతిభను గుర్తిస్తూ 94 మందికి నగర పోలీసు కమీషనర్ శంఖబ్రత బాగ్చి రివార్డులను అందజేశారు..శనివారం నిర్వహించిన యాన్యువల్ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో గత నెల ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది సేవలను ప్రోత్సహిస్తూ రివార్డులను అందజేశారు. విధులకు తగ్గా గుర్తింపు ఇస్తూ, ప్రతి నెలా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తగు రివార్డులు అందజేసి, వారు సమర్ధవంతముగా విధులు నిర్వహిస్తూ తోటి సిబ్బందికి ప్రేరణ ఇస్తూ అభివృద్ధి చెందుతున్న విశాఖ నగరం మరింత సురక్షితముగా ఉండే దిశగా సిపి శంఖబ్రత బాగ్చి చర్యలు తీసుకున్న విషయం విధితమే.గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేస్తూ నగరం గుండా రవాణా అవుతున్న గంజాయిని సీజ్ చేసిన పలు కేసులలో, చోరీ కాబడిన సొత్తు,ఇతర వస్తువులను రికవరీ చేసి, నిందితులను అరెస్టు చేసిన పలు కేసులలో, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి పేరుమోసిన నేరస్తులను అరెస్టు చేయడంలో ముఖ్యపాత్ర పోషించిన కేసులో, సైబర్ క్రైమ్ కేసులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోం గార్డు నుండి సీ.ఐ వరకూ గల సిబ్బందికి రివార్డులు మంజూరు చేశారు.

## పదోన్నతి పొందిన సిబ్బందికి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేసిన సీపీ శంఖబ్రత బాగ్చి




(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త) పదోన్నతి పొందిన సిబ్బందికి నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ర్యాంకులతో పాటుగా పోస్టింగ్ ఆర్డర్ అందజేశారు. శనివారం ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించిన కార్యక్రమంలో నగర పోలీసు కమిషనరేట్‌కు చెందిన 13 మందికి పదోన్నతులు అందించారు. ఒక ఉమెన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టరు కు, ఉమెన్ సబ్ ఇన్స్పెక్టరుగా, ఒక హెడ్ కానిస్టేబుల్‌కు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టరుగా, ఐదుగురు కానిస్టేబుళ్లకు, హెడ్ కానిస్టేబుళ్లుగా, ఆరుగురు ఏ.ఆర్ కానిస్టేబుళ్లకు, ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి అందజేశారు. సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ప్రాధాన్యం ఎల్లప్పుడూ ఇచ్చే సిపి బాగ్చి పోలీసు శాఖలో పదోన్నతి పొందిన సదరు సిబ్బందిని వారి కుటుంబ సభ్యులతో పాటుగా ఆహ్వానించి నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఇతర ఉన్నతాధికారులతో కలిసి స్వయంగా అందజేశారు.

## 50వ వార్డులో గ్రేటర్ విశాఖ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



మాధవధార, డిసెంబర్27, ప్రభాతవార్త: మాధవధార 50వ వార్డులో గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ నిధులతో సుమారు రూ.1 కోటి 60 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మాధవధారలోని శ్రీదేవి పార్కులో వాకర్స్ ట్రాక్, వాకర్స్ పార్కులో వాకర్స్ ట్రాక్, అలాగే సింగరాయ మెట్ట-మెట్ట ప్రాంత అభివృద్ధి పనులకు ఈ శంకుస్థాపన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గౌరవనీయులు పి.విష్ణుకుమార్ రాజు, గ్రేటర్ విశాఖ మేయర్ పీల శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు కుమార్తె శ్యామల దీపిక హాజరై శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50వ వార్డు కార్పొరేటర్ వి.ప్రసాద్, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, విశాఖ జిల్లా మార్కెటింగ్ డైరెక్టర్ తమ్మినేని పద్మజా, 50వ వార్డు బీజేపీ అధ్యక్షులు కూన వెంకట్రావు, 51వ వార్డు బీజేపీ ఓబీసీ సీనియర్ నాయకులు సనపల రామకృష్ణ, 51వ వార్డు బీజేపీ అధ్యక్షులు తమ్మినేని లోహిత్ రావు, భారతీయ జనతా పార్టీ నార్త్ కో కన్వీనర్ ఆర్.రాంబాబు, మాధవధార బీజేపీ మండల అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, బీజేపీ వైస్ ప్రెసిడెంట్ ఎస్.బంగార్రాజు, బీజేపీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పైడి పుణ్యావతి, తెలుగుదేశం మహిళా నాయకురాలు ధవళ కుమారి, రామరాజ్యం, కుమారి తదితరులు పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యవంతమైన జీవనశైలే లక్ష్యంగా చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలు మాధవధార ప్రాంత అభివృద్ధికి కొత్త దిశను చూపనున్నాయని నాయకులు పేర్కొన్నారు.

## వైభవంగా ద్వి రాష్ట్ర క్రీడా, సాంస్కృతిక పోటీలు ప్రారంభం..

### 100 అడుగుల ఎత్తు జాతీయ జెండా ఆవిష్కరణ.. క్రీడా, సాంస్కృతిక ప్రతిభతో విద్యార్థులకు బంగారు భవిత



విశాఖపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త: ద్వి రాష్ట్ర ఎం.ఎస్ఎఫ్ఎస్ 11వ క్రీడా, సాంస్కృతిక పోటీలు సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉదయం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం ఆర్చ్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ ఉడుమల బాల ఈ పోటీలను ప్రారంభించారు. 100 అడుగుల ఎత్తు గల జాతీయ పతాకాన్ని వందేమాతర గీతం 150 వసంతాల స్ఫూర్తిగా ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ జనరల్ మేనేజర్ రెవరెండ్ ఫాదర్ బి. సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉడుమల బాల, సురేష్ బాబులు మాట్లాడుతూ క్రీడా, సాంస్కృతిక ప్రతిభతో విద్యార్థులకు బంగారు భవిత ఏర్పడుతుందన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడా, సాంస్కృతిక రంగాలలో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఉత్తేజం ప్రేరణ వికాసానికి ఇటువంటి పోటీలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఎస్ స్కూల్ సీతమ్మధార ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ మనోజ్ మాట్లాడుతూ ఈ క్రీడా సాంస్కృతిక పోటీలు తమ ఆధ్వర్యంలో జరగడం గర్వంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, కబడ్డీ కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ అంశాల్లో తమ ప్రతిభను చాటి చెప్పడానికి వందలాదిమంది విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారన్నారు. వీటితోపాటు విద్యార్థుల విజ్ఞానాన్ని ప్రోత్సహించటం కోసం వ్యాసరచన, క్విజ్, డిబేట్ చిత్రలేఖనం వంటి పోటీలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. గౌరవ అతిథిగా హాజరైన జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఏ.ఐ రంగ ప్రవేశంతో సహజ సిద్ధమైన ప్రతిభకు ఆటంకం కలగకుండా ఎప్పటికప్పుడు నేటితరంకు ఇటువంటి పోటీలు నిర్వహిం చడం ఎంతో అవసరం అన్నారు. గతంలో మిషనరీ స్కూల్స్‌లో చదవడం కొందరికే సాధ్యం అయ్యేదని నేడు అన్నివర్గాలకు మిషనరీ స్కూల్స్‌లో విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. ఎస్ఎఫ్ఎస్ ఎడ్యుకేషన్ విభాగం జనరల్ సెక్రటరీ రెవరెండ్ ఫాదర్ ఆంథోనీ స్వామి ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ రంగాల్లో రానిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్‌లో పతకాలను సాధించిన కె.పూర్ణిమ, ప్రపంచ అంధుల క్రికెట్‌లో ప్రతిభ కనపరిచిన పి.కరుణకుమారి, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశాఖ నుంచి అవార్డ్సు అందుకున్న కె. శ్రీనివాస్ చక్రవర్తి, ఎన్.తేజ, డా.పల్లి మాధురి, శ్రీ ప్రద పోచన పెద్ది, అయేషా భాను, ఆర్.హాసిని, బి.శశికుమార్, ఆకుల సాయి సంహిత, కిర్ల యస్వంత్‌లను ఘనంగా సత్కరించారు.

## ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐగా జె.ధర్మేంద్ర



ఆరిలోవ, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐగా జి.ధర్మేంద్ర నియామకమ య్యారు. ఈయన ద్వారక శాంతిభద్రతల ఎస్సైగా విధులు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలు మేరకు ధర్మేంద్ర ఆరిలోవ ట్రాఫిక్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌ను ప్రారంభించిన సీపీ శంఖబ్రత బాగ్చి

### వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్స్‌ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, వి.ఎం. ఆర్.డి.ఏ కమిషనర్ ఎన్.తేజ్ భరత్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. దువ్వాడ రైల్వే స్టేషన్ సమీపంలో రాజీవ్ నగర్ పేజ్ వన్‌లో 700 గజాల స్థలమును వి.ఎమ్.ఆర్.డి.ఏ వారు పోలీస్ స్టేషన్లో నిర్వహణకు కేటాయించారు. రాజీవ్ నగర్ పరిసరాలు క్రైమ్ ప్రోన్ ఏరియా కావడం, దువ్వాడ రైల్వే స్టేషన్ అతి దగ్గరలో ఉండడంతో నేరస్తులపై నిఘా పెంచడానికి స్థానిక ప్రజలకు పోలీసు సేవలు అందుబాటులో ఉండటానికి ఎంతగానో ఉపయోగమని సిపి పేర్కొన్నారు. వి.ఎమ్.ఆర్.డి.ఏ కమిషనర్ మాట్లాడుతూ పోలీసు శాఖ రాత్రింబవళ్లు ఎంతో శ్రమకోర్చి విధులు నిర్వహిస్తారని తాను గతంలో డీఎస్పీగా పనిచేసినప్పుడు పోలీసు పని భారము ఒత్తిడి గురించి తనకు అవగాహన ఉందని భవిష్యత్తులో విశాఖ సిటీ మరింత విస్తరిస్తున్నందున నేర నియంత్రణకు పోలీసుశాఖ విస్తరణ, నైపుణ్యము అందుబాటులో ఉండడం ఎంతైనా అవసరమని భవిష్యత్తులో పోలీసుశాఖ మరింత సమర్ధతతో పనిచేయడానికి అవసరమైన సహాయ సహకారాలు విఎంఆర్‌డిఏ నుంచి కచ్చితంగా అందిస్తామని, పోలీసు కమిషనర్ రాత్రింబవళ్లు ప్రజా శ్రేయస్సు, నేర నియంత్రణ, సిబ్బంది శ్రేయస్సు వంటి కార్యక్రమాలు తాను విజయవాడలో పనిచేస్తున్నప్పటికీ మీడియాలో, పత్రికలలో చూశానని, పోలీస్ శాఖకు అవసరమైన సహకారం తమ నుంచి ఉంటుందని తెలియజేశారు. నూతన స్టేషన్ అందుబాటులోనికి తెచ్చి, చక్కని ప్రాంగణంలో విధులు నిర్వర్తించేందుకు అవకాశం కల్పించిన సీపీకి దువ్వాడ క్రైమ్, ట్రాఫిక్ అధికారులు తమ హర్షం తెలియజేసారు.

## అనంతపద్మనాభస్వామి ఆలయంలో ఈనెల 30 వైకుంఠ ఏకాదశికి ముమ్మర ఏర్పాట్లు



పద్మనాభం, డిసెంబరు 27, ప్రభాతవార్త: పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి సన్నిధిలో ఈ నెల 30 జరగనున్న వైకుంఠ ఏకాదశికి ఆలయ ఈఓ పి.ఎల్ ఎన్ రాజు ఆధ్వర్యంలో భక్తులు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఘాట్ రోడ్డు పూర్తి కావడంతో ఈ సంవత్సరం కొండపైన ఉన్న అనంతపద్మనాభస్వామి ఆలయంలో కూడా ఈ ఉత్తర ద్వార దర్శనాలు భక్తులకు కలగనున్నాయని ఈఓ రాజు చెప్పారు.అలాగే కుంతీమాధవస్వామి ఆలయంలో యధావిధిగా ఉత్తర ద్వార దర్శనాలను కల్పిస్తారని చెప్పారు. అయితే ఉదయం ఆరు గంటల నుండి స్వామి వారి దర్శనాలు ఉంటాయని అన్నారు. అయితే సాయంత్రం పలు రకాల పుష్పాలతో బుట్టపూజ కుంతీమాధవస్వామి ఆలయంలో స్వామివారికి నిర్వహిస్తారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ భావాన్ని మేల్కొల్పడమే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం

### ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిణి బలరాం



ఆనందపురం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: భారతీయుల్లో దేశభక్తిని మేల్కొల్పడం కోసమే రాష్ట్రియా స్వయంసేవక్ సంఘ్ పని చేస్తుందని తెలుగు రాష్ట్రాల ప్రాంత కార్యకారిణి బలరాము అన్నారు. శనివారం సాయంత్రం గొట్టిపల్లి పంచాయితీ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో హిందూ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెందుర్తి కాలభైరవ దేవాలయం శక్తిపీఠం స్వామీజీ విశ్వ సాయి గురూజీ మాట్లాడుతూ సనాతన ధర్మం ప్రకృతిని ఆరాధిస్తూ మానవ జీవనాన్నికి ముక్తి మార్గం చూపుతుందన్నారు. మనిషికి పంచేంద్రియాలు ఎంత అవసరమో జీవకోటికి ప్రకృతి అంతే అవసరమని అన్నారు. మానవుడు తన స్వార్థానికి నేల తల్లిని కలుషితం చేయడం కారణంగానే మానవ శరీరంలో లెక్కలేనన్ని వ్యాధులు పుట్టుకొస్తున్నాయన్నారు. ప్రకృతిని అభివృద్ధి పేరట నాశనం చేయడం కారణంగానే మానవుని జీవన ఆయుస్సు క్రమంగా తగ్గుతుందని పేర్కొన్నారు. లైఫ్ స్పాన్ తగ్గిపోతున్నప్పటికీ కూడా మనిషి అనే వాడు గుర్తించకపోతే భూమిపై జీవరాశి మనుగడకి ముప్పు వాటిల్లుతుందన్నారు. సనాతన ధర్మంలోని ప్రకృతిని ఆరాధన చేస్తూ జీవనం సాగించడాన్ని ఎవరైతే మూఢనమ్మకాలని చెపుతున్నారు వారంతా మానవాళికి ద్రోహం చేస్తున్నారన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి కోరుకొండ రామలక్ష్మి మాట్లాడుతూ హిందువుల్లో విభేదాలు సృష్టించి ఈ దేశాన్ని మరోసారి ముక్కలు చేయాలనుకుంటున్నారు. ఈ దేశంలో ఒక వర్గం సంతానం పెరగడం కారణమే దీనికి ఉదాహరణ అన్నారు. ఈ సందర్భంగా వివిధ కుల వృత్తిదారులను సన్మానించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం, తప్పెడ గుళ్ళు, భరతనాట్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, సేవా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌పర్సన్స్ గౌరవం, భద్రత పోలీసుల బాధ్యత


### భిక్షాటన పరిష్కారం కాదు, ఉపాధి, స్వావలంభన ద్వారానే శాశ్వత మార్పు సాధ్యం -విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి -ట్రాన్స్‌జెండర్ల జీవితాల్లో వెలుగులు నింపేలా సీపీ వినూత్న ప్రయత్నం జీవీఎంసీ సహకారంతో 20 మందికి ఉద్యోగాలు -పలువురికి ఉపాధి నిమిత్తం బ్యాంకు రుణాలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) భిక్షాటన పరిష్కారం కాదు, ఉపాధి, స్వావలంబన ద్వారానే శాశ్వత మార్పు సాధ్యమనీవిశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మిషన్ జ్యోతిర్గమయలో భాగముగా ట్రాన్స్‌పర్సన్స్‌కు గౌరవప్రదమైన జీవనం దిశగా విశాఖ సిటీ పోలీసులు వినూత్న రీతిలో మానవతా కార్యక్రమం నిర్వహించారు. విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై సీపీ, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ట్రాన్స్‌పర్సన్స్‌కు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నగరంలోని ట్రాన్స్‌జెండర్ల జీవితాల్లో వెలుగులు నింపేలా వైజాగ్ సిటీ పోలీసులు, జీ.వీ.ఎం.సీ సంయుక్తంగా ఒక గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాయన్నారు. మేయర్ సహకారంతో 20 మంది ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన ఉద్యోగ అవకాశాలు, 5 గురికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మేయర్ కి, మెడికల్ ఆఫీసర్ కి సహకరించిన ఎస్.బి.ఐ అధికారులకు విశాఖ నగర పోలీస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ స్ఫూర్తితో మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి స్వయం శక్తితో ఎదగాలని పిలుపునిచ్చారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించడంలో విశాఖపట్నం పోలీస్ కమిషనర్ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని, సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటూ, తక్షణమే స్పందించే కమిషనర్ వ్యక్తిత్వం నగరానికి గర్వకారణమని పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ సూచన మేరకు ఇప్పటికే 20 మందికి జివిఎంసి ద్వారా ఉపాధి కల్పించగా, రానున్న రోజుల్లో దీన్ని మరింత విస్తృతం చేస్తామని, విశాఖ డైరీ వంటి సంస్థలతో చర్చించి, నగరంలోని మిల్క్ బూత్‌లలో ట్రాన్స్‌జెండర్లకు వ్యాపార అవకాశాలు కల్పిస్తామని, వారిని సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహిస్తామని వెల్లడించారు, ట్రాన్స్‌జెండర్ల పునరావాసం కోసం విశాఖలో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు కావాలని ఆకాంక్షి ంచారు. మానవత్వంతో ట్రాన్స్‌జెండర్లను ఆదుకుం టున్న కమిషనర్‌కి ఈ సందర్భంగా మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. సమాజం వారిని గౌరవించాలని, వారి ఆర్థిక అభివృద్ధికి జివిఎంసి పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. విశాఖపట్నం నగరంలో ఇది మొదటిసారిగా చేపట్టిన వినూత్న మానవతా కార్యక్రమం, సమగ్ర సమాజ నిర్మాణంలో సిటీ పోలీసుల పాత్రను ప్రతిబింబిస్తోంది. ఈ కార్యక్రమంపై పాల్గొన్న ట్రాన్స్‌పర్సన్స్ ఆనందం, ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ విశాఖపట్నం సిటీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. వినూత్న కార్యక్రమం రూపకల్పన జరగడానికి కారణాలు నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద భిక్షాటన, వివాహాలు, ఇతర శుభకార్యాల సమయంలో తలెత్తుతున్న సమస్యలు, బీచ్‌లు, రైళ్లు, బస్సులు వంటి ప్రజా ప్రదేశాల్లో చోటుచేసుకుంటున్న సంఘటనలు, కొన్నిచోట్ల ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సీపీ గమనించి, ఈ సమస్యలను శిక్షాత్మక దృష్టితో కాకుండా మానవతా దృష్టితో పరిశీలించారు. దీర్ఘకాలిక పరిష్కారాల ద్వారానే మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఈ ఏడాది మే 10వ తేదీన పోలీస్ మీటింగ్ హాల్‌లో ట్రాన్స్‌పర్సన్స్‌తో అవగాహన సమావేశం నిర్వహించగా, సుమారు 160 మంది ట్రాన్స్‌పర్సన్స్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో చట్టబద్ధమైన, గౌరవప్రదమైన జీవన విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు సిపితో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కల్పించారు.సమావేశంలో ట్రాన్స్‌పర్సన్స్ సామాజిక వివక్ష, ఆరోగ్య సమస్యలు, ఉపాధి అవకాశాల కొరత, భద్రత మరియు సమాజంలో ఆమోదం వంటి సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీపీ ట్రాన్స్‌పర్సన్స్ గౌరవం, భద్రత పోలీసుల బాధ్యత అని భరోసా ఇచ్చి, భిక్షాటన పరిష్కారం కాదని, ఉపాధి, స్వావలంబన ద్వారానే శాశ్వత మార్పు సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకుల సహకారంతో ముద్రా రుణాలు మంజూరు చేయడం, ఆరుగురు ట్రాన్స్‌పర్సన్స్‌కు ఐరన్ కియోస్కులు ఏర్పాటు చేసి స్వయం ఉపాధికి ప్రోత్సాహం ఇవ్వడం, అలాగే జీ.వీ.ఎం.సీ ద్వారా 20 మంది ట్రాన్స్‌పర్సన్స్‌కు పారిశుధ్య కార్మికులుగా ఉద్యోగాలు కల్పించారు.

## మనువాద భావజలాన్ని మట్టుబెడితేనే ప్రజల మనుగడ

### గొంతెత్తి శ్రామిక జనం పోరాడాలి - శ్రామిక ఉత్సవ్ సభ ప్రారంభం సభలో సినీ నటులు ప్రకాష్ రాజ్



విశాఖపట్నం, డిసెంబర్ 27, ప్రభాతవార్త: దేశంలో మనువాదాన్ని అమలు చేయడానికి, కంటికి కనిపించకుండా వేర్వేరు రూపాల్లో పాలకులు చేస్తున్న ప్రయత్నాలను మట్టుబెట్టాలని సినీ నటులు ప్రకాష్ రాజ్ అన్నారు. ప్రజల మనో భావాలపై మనువాదం దుష్ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. శనివారం సాయంత్రం విశాఖలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వెనుక ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్ ఏ గఫూర్ అధ్యక్షతన జరిగిన శ్రామిక్ ఉత్సవ్ ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా ప్రకాష్ రాజ్ ప్రసంగించారు. వేదికపై గల అతిథులంతా కలిసి శ్రామిక వర్గ సంస్కృతి కి దర్పణం పట్టేలా యుద్ధ భేరి ని డ్రమ్స్ కొట్టి ప్రారంభించారు. ప్రకాష్ రాజ్ మాట్లాడుతూ..."లాల్ సలాం... జై భీమ్ అంటూ ప్రకాష్ వేదిక పై నుంచి అభివాదం చేస్తూ తన ప్రసంగం మొదలు పెట్టారు. సీఐటీయూకు తనకు గల బంధం ఈనాటిది కాదని నా 18ఏళ్ళ వయసులోనే వీధి నాటికలు వేస్తూ శ్రమ చేసేవారిలో చైతన్యం కలిగించేందుకు ఊరూరా ప్రదర్శనలు ఇచ్చానని గుర్తు చేశారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలతో శ్రామికులు బతికే పరిస్థితి లేదని అన్నారు. దేశంలో కార్పొరేట్లను పెంచడం వల్లే ఈ స్థితి నెలకొందన్నారు. సంస్కృతికంగా చూస్తే, భారతదేశం సరోవరం అయితే అందులో కనిపించే కమలం బీజేపీ కాగా దాని వేళ్ళు ఆర్ఎస్ఎస్ అని అన్నారు. వెళ్ళానుకున్న ఆర్ ఎస్ ఎస్ పై పోరాడాలన్నారు. సినీ యాక్టర్‌ను అయినా కార్మిక గొంతే వినిపిస్తానని, ప్రవాహంలో కొట్టుకుపోయే చేపల్లగా కాకుండాఎదురీదే చేపలాగా పోరాడుతానన్నారు. శ్రమ అవార్డు ను ప్రకాష్ రాజ్ చేతుల మీదుగా ప్రముఖ కవి, విశ్లేషకులు తెలకపల్లి రవి అందుకున్నారు.వేదికపై సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరరావు, సి హెచ్ నరసింగరావు, కందారపు మురళీ, ఆర్కే ఎస్ వి కుమార్, ఉత్సవ కమిటీ కన్వీనర్ రమా ప్రభ, సీఐటీయూ నాయకులు బేబీ రాణి, దాడి సత్యనారాయణ, లీడర్ పత్రిక సంపాదకులు వి వి రమణ మూర్తి, సినీ ఫిల్మ్ మేకర్ సత్యానంద్, ఎయు విశ్రాంత తెలుగు ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు పట్టణ ప్రణాళిక అధికారుల సస్పెన్షన్ కొనసాగింపు

పలాస, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు చెందిన వాణిజ్య సముదాయ భవనాన్ని అక్రమంగా కూల్చివేసిన ఘనటలో ముగ్గురు పట్టణ ప్రణాళిక అధికారుల సస్పెన్షన్‌ను కొనసాగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. టౌన్ సర్వే నెంబర్ 5/1, 5/3లో నిర్మాణంలో ఉన్న భవనాన్ని నిబంధనలకు విరుద్ధంగా సంబంధిత పోర్టల్‌లో నోటీసు కూడా పెట్టకుండా 2021 ఏప్రిల్ 25న మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఎమ్మెల్యే ఫిర్యాదుపై విచారణ చేయించిన ప్రభుత్వం జీవీఎంసీ జోన్-6 డిప్యూటీ సిటీ ప్లానర్ (డీసీపీ) టి.నరేంద్రరెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) ఎస్.వరప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఎస్.వినయ్ ప్రసాద్‌ను ఇప్పటికే సస్పెండ్ చేసింది. దీనిపై తాజాగా సమీక్షించిన ప్రభుత్వం ముగ్గురు అధికారుల సస్పెన్షన్ కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దాం..బీజేపీ యువ నాయకులు 'బైపల్లి'



సంతబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం కారిపేట ఎంపీయుపీ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటింటా మన దేశంలో తయారైన వస్తువులను కొనుగోలు చేయాలని, విద్యార్థుల చేత భారతీయ జనతాపార్టీ నాయకులు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా యువనాయకుడు బైపల్లి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సంతబొమ్మాళి మండల అధ్యక్షులు దేపల్లి కామయ్య అధ్యక్షత వహించారు. పరమేశ్వరరావు మాట్లాడుతూ వీలున్నంత వరకు అందుబాటులో ఉన్న స్వదేశీ వస్తువులను కొనుగోలు చేసి 'స్వదేశీ-స్వాభిమానం-స్వావలంబన'కి తోడ్పడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షులు కామయ్య మాట్లాడుతూ స్వయం సమృద్ధి భారత్‌కి సహకరించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి మండల బీజేపీ నాయకులు దేపల్లి నాగరాజు, దేపల్లి పాపారావు, దేపల్లి తాతయ్య, రట్టి వెంకటేష్, స్కూల్ హెచ్ఎం యెద్దుమంతి కృష్ణారావు, ఉపాధ్యాయ బృందం చింతాడ చంద్రరావు, అల్లు జగదీష్, భిర్లంగి శ్రీదేవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంతో అధిక ఆదాయం : ఐటీడీఏ పీఓ పవార్ స్వప్నిల్



సీతంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త
చేపల పెంపకంతో అధిక ఆదాయం సంపాదించవచ్చని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ స్పష్టం చేశారు. శనివారం పులిపుట్టి గ్రామంలోని చెరువులో చేప పిల్లలను పీఓ విడిచిపెట్టారు.ఆయన మాట్లాడుతూ చేపలు పెంచడం ద్వారా అధిక ఆదాయంతో పాటు ప్రోటీన్ ఆహారం కూడా తినవచ్చని అన్నారు. చేప పిల్లల పెంపకంపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మండలంలోని 34 చెరువుల్లో 56,800 చేప పిల్లలను విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బిబి మిశ్రా, టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి, మాజీ జెడ్పీటీసీ రాజబాబు, సవర తోట ముఖలింగం, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, ఎంసి డైరెక్టర్ ఎం.మోహన్‌రావు, బిడ్డిక జయలక్ష్మి, సవర కుంపి, మత్స్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
మండలం కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి దంత రోడ్డులోని కొత్తూరు జంక్షన్ నుంచి గ్రామం వరకు సుమారు 500 మీటర్ల రోడ్డు పొడవునా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు. జంక్షన్ నుంచి గ్రామం వరకు ఇరువైపులా దట్టమైన పొదలు, చెట్లు ఉండడం వల్ల రాత్రి సమయంలో గ్రామానికి వచ్చేటప్పుడు విషసర్పాలు, జంతువుల భయం ఎక్కువగా ఉందని, మరీ ముఖ్యంగా మహిళలు గ్రామానికి చేరడం కష్టతరమవుతుందని వారు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ లైట్లు సౌకర్యం కల్పిస్తారని గ్రామస్తులు కోరుతున్నారు.

## యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణను స్థానిక కోటబొమ్మాళి విద్యాశాఖ అధికారి డబ్బీరు గోవిందరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వాసుదేవరావు, నారాయణరావు, తవిటమ్మ, ఆనందరావు, సింహాచలం, మన్మధరావు, కృష్ణారావు, చంద్రమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం కావాలని కూటమి ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఇచ్ఛాపురం నుంచి తిరుపతి వరకు దివ్యాంగుడి సైకిల్‌యాత్ర



కోటబొమ్మాళి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
ఇచ్ఛాపురం తిరుపతి వరకు 900 కిలోమీటర్లు దూరం ఒక దివ్యాంగుడు తన మూడు చక్రాల వాహనంపై సాహస యాత్ర నిర్వహిస్తున్నాడు. వివరాల్లోకి వెళితే కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన నెయ్యిల ప్రసాద్ (28) అనే దివ్యాంగుడు తన రెండు కాళ్లు పని చేయక పోయినా తన మూడు చక్రాల సైకిల్‌పై ఈ నెల 20వ తేదీన తిరుపతికి బయలుదేరాడు. తన ఈ సాహస యాత్ర శనివారం నాటికి కోటబొమ్మాళి చేరుకుంది. మధ్యాహ్నం కొంత సేద తీరేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణకు చేరారు. అయితే విషయం గమనించిన మండల పరిషత్ సిబ్బంది ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కిల్లారి నారాయణరావు నేతృత్వంలో కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి ప్రోత్సహించారు. తాను చేపడుతున్న ఈ సాహసయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి క్షేమంగా ఇంటికి చేరాలని ఆకాంక్షించారు.

## జనవరి 2 నుంచి 7 వరకు కొత్త భూహక్కు పాస్ పుస్తకాలు పంపిణీ

సీతంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త
సీతంపేట మండలంలో జనవరి 2 నుంచి 7వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి కొత్త భూహక్కు పాస్‌పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని డిప్యూటీ తహశీల్దార్ శ్రీవిద్య శనివారం తెలిపారు. గడిగుడ్డి పంచాయతీలో జనవరి 2న గడిగుడ్డి రచ్చబండ వద్ద చిన్నరామ కిరప రచ్చబండ వద్ద, 3న అడ్డాకులగూడ, కితాలపాడు గ్రామాల్లో ఉన్న రచ్చబండ వద్ద 5న గ్రామసభలు నిర్వహించనున్నారు. అదే విధంగా దోనుబాయి సచివాలయ పరిధిలో ఉన్న మేకవ, సీతంపేట2 సచివాలయాల పరిధిలో ఉన్న వాబ గ్రామాల్లో ఉన్న రచ్చబండ వద్ద 6న చిన్న బల్లికి పంచాయతీ పరిధిలో ఉన్న బరన్ని గ్రామ రచ్చబండ వద్ద జనవరి 7న కొత్త భూహక్కు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## కూచిపూడి కళ వైభవంలో జస్విత ప్రదర్శన



సీతంపేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త
సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు కుమార్తె బి.జస్విత శనివారం హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన కూచిపూడి కళా వైభవం మహాబృందం నాట్యంలో పాల్గొని మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. చిన్నతనం నుంచే కూచిపూడిపై మంచి ప్రతిభ కనబర్చడంతో తల్లిదండ్రులు ఆ రంగంలో కుమార్తె జస్వితకు మంచి ప్రోత్సాహాన్ని అందించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే కూచిపూడి కళా వైభవం మహాబృందం నాట్యంలో చోటు లభించడంతో ఎంతో ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.


## ఇంజనీరింగ్ కాలేజీలకు జడ్జిగా వ్యవహరించడం చాలా ఆనందంగా ఉంది

జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కెంబార్



ఆమదాలవలస, డిసెంబర్ 27 ప్రభాతవార్త
రాష్ట్రంలో ఐదు ఇంజనీరింగ్ కళాశాలలో టాప్ 5లో ఉన్న ఆర్‌వీఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జడ్జిగా పిలవడం చాలా సంతోషంగా ఉందని శ్రీకాకుళం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు (కెంబార్) శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కోరుకొండ మల్లేశ్వరరావు ఆమదాలవలసలో విలేకర్లతో మాట్లాడుతూ ఏపీలో టాప్ 5లో ఉన్న ఆర్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 35వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కోలారిడియో 23 25 ఈవెంట్స్‌కు నన్ను జడ్జిగా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కాలేజీలో ఈవెంట్స్‌లో 48 ఇంజనీరింగ్ కాలేజీలు పాల్గొనడం జరిగిందని కెంబార్ తెలిపారు. ఈ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంటెక్, బీటెక్, ఎంసీఏ, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి విద్యార్థులకు ఎంపిక చేయడం బాధ్యతలను నాకు అప్పజెప్పి అందులో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని వివరించారు. ఈ ఇంజనీరింగ్ కాలేజీలో చదవడానికి సీటు రావడమే చాలా మంది విద్యార్థులకు ఒక గొప్ప వరమని, అలాంటి ఇంజనీరింగ్ కళాశాలకు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన ఆర్‌వీఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి కోరుకొండ మల్లేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## రాగోలు జెడ్పీహెచ్‌ఎస్‌లో గణిత దశావధానం



కంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ 139వ జయంతి సందర్భంగా రాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన 280వ గణిత దశావధాన కార్యక్రమంకు కంచిలి మండలం బూరగాం గ్రామానికి చెందిన గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టార్ హాజరై విద్యార్థులకు గణితంపై ఉన్న భయాన్ని తొలగించి ఆసక్తి కలిగించే విధంగా గణిత దశావధానం నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం ఘన సత్కారం చేస్తూ కేడలం పెన్సిల్‌తో వేసిన ఆ ఫోటో ఫ్రేమ్ మెమెంటోను ప్రదానం చేసినందుకు గణిత డిపార్ట్‌మెంట్ ఉపాధ్యాయులు అనంతారావు, నాగేశ్వరరావు, గోపాలరావు, హెచ్ఎం ఎం.మయూరమణి, ఫోటో ఫ్రేమ్ ఆర్టిస్ట్ గణేష్‌లకు గణిత అవధాని మద్దు తిరుపతిరావు ధన్యవాదాలు తెలిపారు.

## ఐతం కళాశాలలో 'ఆవిష్కర్' సీజన్-3 హాకథాన్ ఘనంగా ప్రారంభం



టెక్కలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
టెక్కలి సమీపంలోని ఐతం కళాశాలలో సీజన్ 3 ఆవిష్కర్ 48 గంటల హాకథాన్ ప్రారంభించినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలు, సృజనాత్మకత మరియు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె.రెమి రజని హాజరై ప్రారంభించారన్నారు. ఆమె మాట్లాడుతూ హాకథాన్ ప్రాముఖ్యతను వివరిస్తూ డా.కె.రెమి రజని మాట్లాడుతూ ఆవిష్కర్ వంటి 48 గంటల హాకథాన్ కార్యక్రమాలు విద్యార్థుల్లో పోటీతత్వం, కోడింగ్ నైపుణ్యాలు, ప్రాజెక్ట్ అభివృద్ధి సామర్థ్యం, బృందస్ఫూర్తి మరియు సమస్య పరిష్కార దృక్పథాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు పుస్తక విజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను కూడా పెంచుకోవాలని సూచించారు. తొలిరోజు కార్యక్రమంలో హాకథాన్ నిబంధనలు, విధి విధానాలను నిర్వాహకులు వివరించారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు బృందాలుగా ఏర్పడి తమ ఆలోచనలను ఐడియా ప్రజెంటేషన్‌ల రూపంలో ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సుమారుగా 10 రాష్ట్రాల నుంచి తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, ఒడిషా తదితర రాష్ట్రాల నుంచి 500 విద్యార్థి బృందాలు పేర్లు నమోదు చేసుకోగా, మొదటి రోజు 50 బృందాలు పాల్గొన్నాయని తెలిపారు. విద్యార్థులు 48 గంటల పాటు సమయాన్ని వినియోగించుకుని వినూత్న ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. సొసైటీ చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్ఎల్.నాయుడు, కోశాధికారి టి.నాగరాజు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొని తొలిరోజు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం వీసీతో కలిసి యాజమాన్యం, విద్యార్థులు ప్రదర్శించే పాజెక్టులు వీక్షించారు. ఈ కార్యక్రమంనకు డీన్ ఐఐసి డాక్టర్ జి.సతీష్‌కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## మెళియాపుట్టిలో ఘనంగా వీరబాల దివస్



మెళియాపుట్టి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
మెళియాపుట్టి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీరబాల దివస్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి, దేశ ప్రధానమంత్రి తీసుకున్న చర్యలు గూర్చి వివరించడం జరిగింది. అలాగే దేశం, ధర్మం, భారతీయ సంస్కృతి రక్షణ కోసం ప్రాణాలర్పించిన గురు గోవింద్‌సింగ్‌జీ చిన్న కుమారులు బాబా జోరవర్సింగ్, బాబా ఫతేసింగ్‌ల త్యాగం చిరస్మరణీయమని గుర్తు చేస్తూ వీరబాలల చిత్రపటాలకు నివాళులర్పించి వారి బలిదానాన్ని స్మరించుకున్నారు. కేవలం 7, 9 ఏళ్ల ప్రాయంలోనే మొగలుల అరాచకాలను ఎదిరించి, మతం మారే ప్రసక్తే లేదని ప్రాణాలర్పించిన ఆ చిన్నారుల ధైర్యం రాబోయే తరాలకు మార్గదర్శకం అని తెలియజేశారు. 2022లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ డిసెంబర్ 26న వీరబాల దివస్‌గా ప్రకటించడం ద్వారా సిక్కు పంత్ త్యాగాలకు దేశవ్యాప్త గౌరవం దక్కిందని భారతీయ జనతాపార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ సలాన శరత్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవరావు, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వంజంగి రమేష్, భాజాపా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయణంపై రాత పరీక్ష



ఇచ్ఛాపురం, డిసెంబరు 27 ప్రభాతవార్త:
ఇచ్ఛాపురం మున్సిపాలిటీ మరియు మండలంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో విద్య వికాస్ సేవాసమితి రామాయణం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. రామాయణం రాత పరీక్ష భారతదేశ మొత్తం మీదగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఇచ్ఛాపురం మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో 20 స్కూళ్లలో ఆరు మరియు ఏడో తరగతి సంబంధించిన వాళ్లకే రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. పోటీల్లో పాల్గొన్న డొంకూరు హై స్కూల్ 25, బూర్జపాడు హైస్కూల్ 10, ఈదుపురం హైస్కూల్ 10, మండపల్లి హై స్కూల్ 05, లొద్దపుట్టి హై స్కూల్ 10, సత్యసాయి స్కూల్ తోటూరు 95, సూర్య స్కూల్ తోటూరు 05, శారద స్కూల్ మండపల్లి 25, మున్సిపాలిటీలో స్కూళ్లకు సంబంధించి పురుషోత్తపురం మోడల్ స్కూల్ 85, పురుషోత్తపురం హై స్కూల్ 15, బాయ్స్ హై స్కూల్ ఇచ్ఛాపురం 45, గర్ల్స్ హై స్కూల్ ఇచ్ఛాపురం 20, కస్తూరిబ్బా స్కూల్ బెల్లుపడ 30, రత్తకన్న హైస్కూల్ 25, వినాయక స్కూల్ రత్తకన్న 40, స్వర్ణ భారతి విద్యాసంస్థలు 70, జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 55, రవీంద్ర భారతి స్కూల్ 19, శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 42, హెబ్రామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 55, స్కూల్లో విద్యార్థులు వాళ్లు పాల్గొన్నారు. ప్రతి స్కూల్లో ఎంత మంది పాల్గొన్న అందులో ముగ్గురి చొప్పున స్కూల్ యాజమాన్యం ఎన్నుకోవడం జరుగుతుంది. ఎన్నుకోబడిన ప్రతి స్కూల్‌కు సంబంధించిన ఆ ముగ్గురికి వచ్చే సంవత్సరం జనవరి 22వ తారీఖున అంతమందికి రాత పరీక్ష పెట్టి అందులో ఇచ్ఛాపురం మండలం మరియు మున్సిపాలిటీ ఫస్ట్, సెకండ్, థర్డ్ ఎన్నుకోవడం జరుగుతుంది, బహుమతులు ఇవ్వబడును. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం విశ్వ హిందూ పరిషత్ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు





ఇచ్ఛాపురం, డిసెంబరు 27 ప్రభాతవార్త:
మాదక ద్రవ్యాలు అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి మామిడి రాజేశ్వరి అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. క్లబ్ సమన్వయ కర్త అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రియా సుధాకర్, రజని కుమారి, క్లబ్ కో కన్వీనర్ జనార్ధనావు. అద్యాపకులు, ప్రసాదరావు, సునీత, లత, కాంతి తదితరులు పాల్గొన్నారు. అభ్యుదయ సైకిల్ యాత్ర సన్నాహక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు ఆధ్వర్యంలో పట్టణ పురవీధులలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలుగు దుష్ఫలితాలను వివరిస్తూ ఈగల్ క్లబ్ మండల సమన్వయకర్త బోరుభద్ర సురేష్ కుమార్, సీనియర్ అధ్యాపకులు నల్లాన రమేష్, చింతాడ పాపారావు, హెణ్నీ ప్రధాన్ మరియు విద్యార్థులతో కలిసి సైకిల్ యాత్ర చేపట్టారు.

## బందపల్లి ఘటనపై ఎస్‌టి కమిషన్ విచారణ


మెలియాపుట్టి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
మండలంలోని బందపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలం క్రితం జరిగిన విద్యార్థినిపై దాడి సంఘటనలో రోజురోజుకీ పలు సంఘాల సహకారం అధికమవుతుంది. హాలో గిరిజన సంఘాల ఫిర్యాదుతో బందపల్లి ఆశ్రమ పాఠశాలను ఎస్సీ కమిషన్ సభ్యుడు మల్లేశ్వరరావు శనివారం సందర్శించి విచారణ చేపట్టారు. విద్యార్థుల తల్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయుల తో విచారణ చేపట్టి అనంతరం మీడియాతో మాట్లాడుతూ నివేదిక చైర్మన్‌కు అందజేస్తామని తెలిపారు. అయితే ఆదివాసీ గిరిజన సంఘం తరఫున సవర వెంకటేష్ ఆయనకు వినతిపత్రం అందించి మాట్లాడుతూ విద్యార్థినికి న్యాయం జరగాలని దాడికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి పిఈటిగా ఉన్న కళ్యాణిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

## ఘనంగా మేలుకొలుపు వేడుకలు



ఆమదాలవలస, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)
ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు పాత ఆమదాలవలసలో శ్రీరామ భక్తుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ నగరసంకీర్తన కార్యక్రమం జరుగుతోంది. ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా భక్తులు భక్తి శ్రద్ధలతో మేలుకొలుపు పేరుతో భజనలు చేస్తూ పట్టణ వీధుల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 4:30 నుండి 6:30 వరకు మేలుకొలుపు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అన్ని వీధులలో రామ భజన చేస్తూ దాదాపు 70 మంది స్త్రీ, పురుషులు పాల్గొంటున్నారు. మేలుకొలుపు కార్యక్రమం డిసెంబర్ 16న ప్రారంభించామని, వచ్చేనెల భోగి పండగ వరకూ కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఓపికగా వింటూ... బాధితులకు భరోసా అందిస్తూ.. ప్రజాదర్బార్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



శ్రీకాకుళం, డిసెంబర్ 27, ప్రభాతవార్త
కేంద్ర పౌర విమానయనశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం తన క్యాంప్ కార్యా లయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం రాత్రి 9కి పైగా సాగింది. ఇచ్ఛాపురం మొదలుకుని జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఉపాధి, ఫించన్లు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వినతులు వెల్లువగా తరలి వచ్చాయి. సుమారు 500 పైగా వినతులు రాగా.. ప్రతీ వినతినీ అందుకున్న రామ్మోహన్ నాయుడు అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి పరిష్కరించారు. వికలాంగులు, మహిళలు, వృద్ధులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని రామ్మోహన్‌నాయుడు నిర్వహించారు.

## రామాలయంలో చోరీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 27, ప్రభాతవార్త
మ్తండలం కె.లింగూడు పంచాయతీ రెడ్డిక సున్నాపల్లి గ్రామం లోని రామాలయంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఆలయ పూజారి దేవునికి భోగం పట్టి ఎప్పట్లాగే బయటకు వెళ్లారు. ఎప్పటినుంచో అక్కడే ద్విచక్ర వాహనం పైన మంకీ క్యాప్ పెట్టుకుని మాటువేసి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి వెంటనే ఆలయంలోకి చొరబడి బంగారం, వెండి నగలను మూటకట్టి ద్విచక్ర వాహనంపైన వెళ్లిపోయారు. ఇది గమనించిన ఆలయ పూజారి కేకలు వేసిన ఆపకుండా వెళ్లిపోయారు. దీని విలువ సుమారు మూడు లక్షల రూపాయలు ఉంటుందని స్థానికులు అంటున్నారు. దీనిపై నౌపడ ఎస్సై నారాయణస్వామిని అడుగుగా చోరీపై ఎటువంటి ఫిర్యాదు రాలేదని అన్నారు.

# శ్రీకాకుళం వార్త



## సిబ్బందితో సమీక్షా సమావేశం



పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
జనవరి 19 నుండి 31తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.ముంచు కరుణాకర్ రావు సిబ్బందిని ఆదేశించారు. సిబ్బందితో శనివారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరపదలుచుకున్న పశు ఆరోగ్యశిబిరాలను సిబ్బంది అందరూ ముందస్తుగా ప్రణాళికలు వేసుకుని జయప్రదం చేయాలని కోరారు. ఈ శిబిరాల నిర్వహణ కొరకు గొర్రెలు మేకలు మరియు పెద్ద పశువులకు, దూడలకు ఏలిక పాముల మందులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. శిబిరాలు నిర్వహణలో స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకు ఇన్సూరెన్స్ కంపెనీలను సంప్రదించి శిబిరాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలన్నారు. ప్రతి మండలంలో ఒక రోజుకు రెండు శిబిరాలు డాక్టర్ పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి టీంలో డాక్టర్ మరియు పారా సిబ్బంది, గోపాల మిత్రలు, ఆఫీస్ సబార్డినేట్లు పని చేస్తారని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా అమలు చేస్తున్న పశు గ్రాస పెంపకం, మినీ గోకులం, నీటి తొట్లు నిర్మాణాలపై దృష్టి సారించాలన్నారు. సెక్స్ సార్టెడ్ సేమన్ ప్రతి గ్రామంలో పాడి రైతులందరూ వినియోగించుకునేటట్లు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ముందస్తుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ఆ గ్రామాల్లో శత శాతం సెక్స్ సార్టెడ్ సేమన్ వినియోగం జరిగేలా చూడాలన్నారు. ప్రతి ఒక్క సిబ్బంది హాజరు ప్రతిరోజు కచ్చితంగా నిర్ణీత సమయానికి అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి గురువారం కోళ్లకు వ్యాధి నిరోధక టీకాలు వెయ్యాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా ఇకనుండి ఈ ఆఫీస్ అమలులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గానికి ఒక పశువుల హాస్టల్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ లైఫ్ స్టాక్ మిషన్ ద్వారా గొర్రెలు మరియు దేశవాళీ కోళ్ళు పెంపకం గురించి లబ్ధిదారుల ఎంపిక జరగాలన్నారు. స్వయం సహాయక బృందాల ద్వారా ఆవుల కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్స్ ప్రతి ఒక్క పాడి రైతుకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పశువైద్యాధికారులు డాక్టర్ బి.శ్రీవాణి (సీది), డాక్టర్ పి.అనిల్ (కొరసవాడ), డాక్టర్ కె.మోనిక (పెద్దలక్ష్మీపురం) మరియు పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడీ సిబ్బందికి పదోన్నతి నియామక పత్రాలు అందజేత



పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో మెళియాపుట్టి, పాతపట్నం మండలాల పరిధిలోని అంగన్వాడీ ప్రాజెక్టులో మినీ అంగన్వాడీ కార్యకర్తలుగా పని చేస్తోన్న 42 మందికి మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి నియామక పత్రాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నియామక పత్రాలను అందజేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, అంగన్వాడీ కార్యకర్తలు చిన్నపిల్లల ఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ విషయంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు అభినందనీయమైనవి కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ మొబైల్ ఫోన్లు అందించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదేనని, అలాగే గతంలో అంగన్వాడీ కార్యకర్తల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెందుతుందని, భవిష్యత్తులో కూడా అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కు వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్యే మామిడి



పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే కృషి పట్ల పలువురు అభినందనలు తెలిపారు. వచ్చిన వినతులను 15రోజుల్లోగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి నియామకపత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ అశోక్



కంచిలి, డిసెంబర్ 27 ప్రభాతవార్త
ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించారు. ఈ మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ చేతుల మీదుగా మినీ కార్యకర్తలకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ కె.వసుంధర దేవి, సూపర్‌వైజర్లు సునీత, మంగమ్మ, ధనలక్ష్మి, ఈశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దలోగిడి సచివాలయాన్ని సందర్శించిన సచివాలయాల అధికారి కృష్ణారావు



పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
మండలంలోని పెదలోగిడి గ్రామ సచివాలయాన్ని శనివారం మండల, గ్రామ, వార్డు సచివాలయాల అధికారి బి.కృష్ణారావు సందర్శించారు. సచివాలయంలో పలు రికార్డులను, సిబ్బంది హాజరు నమోదును పరిశీలించి, పలు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న సర్వేలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ మంచు కరుణాకర్‌కు జిల్లా పశుసంవర్ధక అధికారిగా పదోన్నతి



పాతపట్నం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
ప్రాంతీయ పశు వైద్యశాలలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మంచు కరుణాకరరావుకు అల్లూరి సీతారామరాజు జిల్లా పశుసంవర్ధక శాఖా అధికారిగా పదోన్నతి లభించింది. ఆయన 2022 జనవరి నుండి ఇక్కడ సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తూ, మండల ప్రత్యేక అధికారిగా కూడా ఉన్నారు. ఈయన పదోన్నతి పట్ల స్థానిక ఎమ్మెల్యే గోవిందరావు అభినందనలు తెలిపారు. అలాగే మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన కాశీబుగ్గ డీఎస్పీ



శ్రీకాకుళం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:
కాశీబుగ్గ పోలీస్ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన షేక్ షాహబాజ్ అహ్మద్ శనివారం శ్రీకాకుళం జిల్లా పోలీ సు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీకి శుభా కాంక్షలు తెలియజేస్తూ, సబ్ డివిజన్ పరిధిలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, విజిబుల్ పోలిసింగ్, ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

## రోడ్డు మరమ్మతులు జరపాలి



వంగర డిసెంబర్ 27 ప్రభాతవార్త
వంగర మండలం బంగారు వలస కొండ చాకరాపల్లి మీదుగా కొప్పరకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డులో పిక్కలు తేలుతూ, పెద్ద పెద్ద గుంతలతో రోడ్డు దర్శనమిస్తు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు మీద బాటసారులు నడవటానికి అతి కష్టంగా ఉంటుంది అలాగే ద్విచక్ర వాహనదారులు వాహనాన్ని నడిపేటప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ రోడ్డుపైవాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు గుంతలు రాళ్ల తేవడంతో అదుపుతప్పి ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. దీనిపై ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు చొరవ చూపి రోడ్డు మరమ్మతులు జరపాలని ప్రజానీకం కోరుతున్నారు.



## వరి పంటలో సరికొత్త ప్రయోగం

పాచిపెంట డిసెంబర్ 27, ప్రభాతవార్త

ఏక పంట విధానంలో రైతులకు ఆదాయం తక్కువగా అందువలన నేలను ఒకే సమయంలో ఎక్కువ పంటలతో కప్పి ఉంచడం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందడమే కాకుండా నేల కూడా సారవంతం అవుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. ప్రకృతి సేద్య మోడల్ మేకర్ రాము ఆధ్వర్యంలో విశ్వనాధపురం గ్రామంలో వరి పంటలో అధిక ఆదాయం పొందడం కోసం ఒక సరికొత్త ప్రయోగాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.ప్రభాకర రెడ్డి ఆలోచనల మేరకు ప్రతి ఇంచి భూమిని రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆదాయం రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రయోగం చేపట్టబడిందని తెలిపారు. వరి పంట పిలక దశ పూర్తయ్యేలోగా కూరగాయలు అంది వచ్చి అధిక ఆదాయం వస్తుందని వరి పంటను కేవలం ఆరుతడి పంటగా పండించాలని తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ ఆదాయం వస్తుందని మోడల్ మేకర్ రాము తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఆర్పిలు సురేష్ విజయ్, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలనలోనే సర్కారు బడుల్లో మౌలిక సౌకర్యాలు

గరివిడి డిసెంబర్,27 ప్రభాత వార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలోనే సర్కారు బడుల్లో మేలైన మౌలిక సదుపాయాలు సమకూరాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు అన్నారు. మండలంలోని అప్పన్న వలసలో 14 లక్షల వ్యయం తో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు కిమిడి భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి, ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు మెరుగుకి విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విశేష కృషి జరుగుతుందని ఆయన అన్నారు. చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట రావు ప్రత్యేక చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఐతంవలసలో రైస్ సేకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. గరివిడి పట్టణ పరిధిలో గల సిద్ధి వినాయక కాలనీకి చెందిన టి.శారద అనే మహిళ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన రెండు లక్షల 303 రూపాయల చెక్కు ని ఆయన ఆమె ఇంటి వద్ద అందించారు. మాజీ ఎంపిపి పైల బలరాం, మండల విద్యాశాఖాధికారి పి.రామారావు,మండల టిడిపి అధ్యక్షుడు, ఎస్. సురేష్,మండల టీడీపీ నాయకులు మహంతి రమణ మూర్తి, సీరపు శ్రీను,తూట శ్రీను, గొట్టిముక్కల సత్తిరాజు,దుక్క రామకృష్ణ, వెంపడాపు రమణ మూర్తి, బోర రమణ మూర్తి,డి.రమేష్, రేగాన రామారావు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



దత్తిరాజేరు డిసెంబర్ 27, ప్రభాతవార్త

వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమినాయకులు కార్యకర్తలు సమన్వయంతోపనిచేయాలని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు మండలంలోని చుక్కపేట గ్రామంలో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో పార్టీ తీసుకున్న నిర్ణయం ఫైనల్ అని మధ్యలో ఎన్ని విభాగాలు ఉన్న క్షేత్రస్థాయిలో తీసుకున్న పార్టీ నిర్ణయాన్ని బలపరిచే విధంగా తాము పని చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఏడు లక్షల కోట్ల అప్పులు చేసిన వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో పాలను హస్తవ్యస్తం చేసిందని అన్నారునియోజకవర్గంలో ఒక్కొక్క మండలంలో 50 కోట్ల రూపాయలతో జలజీవన ద్వారా త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు పనులు చేపట్టామని దత్తిరాజేర్ మండలం జలజీవన్ పరిధిలో లేనందున కేవలం రెండున్నర కోట్ల రూపాయలు మాత్రమే నిధులు ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో ఈ మండలంలో మంచినీటి వసతి మెరుగు కోసం ఎక్కువ నిధులకు వెచ్చిస్తామని మంత్రి చెప్పారు గోపాల రాజు మండల పార్టీ అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ గజపతినగరంపార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి ప్రశ్నించారు క్లస్టర్ ఇంచార్జిలు మిత్తిరెడ్డి ఈశ్వరరావు బోడ సింగిసత్తిబాబు చెల్లూరి సత్యారావు వంగ పండు కృష్ణ పాల్గొన్నారు.

## రైతు సంఘ కార్యదర్శి అప్పలరాజుని అరెస్ట్ చేయడం దుర్మార్గం

గరివిడి డిసెంబర్,27 ప్రభాత వార్త



ఆనకాపల్లి జిల్లా రైతు సంఘ కార్యదర్శి అప్పలరాజుని పిడి యాక్టు పెట్టి అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్య అని సిపిఎం నాయకులు మండిపడ్డారు. అరెస్టని ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. సిపిఎం గరివిడి మండల కార్యదర్శి అంబళ్ల గౌరినాయుడు ఆధ్వర్యంలో గరివిడిలో అప్పలరాజు అరెస్టుకి నిరశన చేపట్టి ప్రభుత్వ చర్యలను వారు దుయ్య బట్టారు. అక్రమంగా అరెస్ట్ చేసిన అప్పలరాజును బేషరతుగా విడుదల చేయాలని గౌరి నాయుడు డిమాండ్ చేశారు. జిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు టివి రమణ, వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతు ప్రశ్నిస్తే ప్రభుత్వాలు సమాధానం చెబుతాయి..!

**గురుగుబిల్లి మండలంలో జంఝావతి ఆయకట్టు- గ్రామాలలో కమిటీలు ఏర్పాటు -జంఝావతి సాధనకు రైతులు కదలిరావాలన్న సాధన సమితి ప్రతినిధులు**



గరుగుబిల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

రైతు ప్రశ్నిస్తే ప్రభుత్వాలు దిగొచ్చి సమాధానాలు చెబుతాయని జంఝావతి సాధన సమితి అధ్యక్షులు యొక్క భాస్కరరావు అన్నారు. శనివారం సమితి ప్రధాన కార్యదర్శి పల్లి రాజగోపాల్ నాయుడు, కార్యనిర్వాహక కన్వీనర్లు మరిశర్ల మాలతీ కృష్ణ మూర్తి నాయుడు, మక్క పారినాయుడు తదితరులు గరుగుబిల్లి మండలంలోని పెద్దూరు, హిక్కిం వలస, గొట్టివలస గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లోని పెద్దలు నాయకులు సర్పంచులు పెంట బుచ్చినాయుడు, జగనన అప్పలనాయుడు, దత్తి సింహాచలం, పెద్ది భాస్కరరావు, గొట్టపు సూర్య నారాయణ, పెద్దింటి పూర్ణచంద్రరావు, భాను ధనంజయ, పెద్దింటి నాగేశ్వరరావు, కర సీతమ నాయుడు, బోను మధుసూదన్ రావు, మరపు వెంకట తిరుపతి ప్రసాద్, మధువు పురుషోత్తం, మర్రపు తిరుపతిరావు, గంట ధనంజయ నాయుడు తదితరులను కలిసి 50ఏళ్లుగా రైతులను నిరాశ పర్చిన సమస్యపై చర్చించారు. బాధిత గ్రామాల ఆయకట్టు రైతులందరూ తరలిరావాలన్నారు. జంఝావతి సాధనకు ఇదే మంచి తరుణమన్నారు. బాధిత గ్రామాల రైతులతో సమితులు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. సమావేశాలు, సాధన దీక్షలు ఉంటాయన్నారు. రైతులు సమితి పాల్గొన్నారు.

## రూ.3.60 కోట్లుతో స్టాఫ్ క్వార్టర్స్...శంకుస్థాపన చేసిన విప్ జగదీశ్వరి

కురుపాం, డిసెంబర్27ప్రభాతవార్త



కురుపాం నివ్వన్నపేటలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ స్టాఫ్ క్వార్టర్స్ కు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శనివారం శంకుస్థాపన చేశారు. కురుపాం నియోజకవర్గ కేంద్రంలోని శివన్నపేట వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ కు స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణానికి రూ.3.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో శనివారం ప్రభుత్వ విప్ కురుపాం శాసనసభ్యులు గౌరవ తోయక జగదీశ్వరి.. నిర్మాణ పనులను ప్రారంభించారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్ పర్సన్ కడ్రక కళావతి, మండల కన్వీనర్ కె.కె.కొండయ్య, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి పువ్వల భారతి, మాజీ ఎంపీపీ రమణమూర్తి, సుబ్బలక్ష్మి, మంజువాణీ, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాదాసీదాగా మండల సమావేశం

పాచిపెంట డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో శనివారం ఎంపీపీ బి.ప్రమీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో గల వివిధ సమస్యలపై సమావేశంలో అధికారులతో చర్చించారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు అధికంగా ఎరువులు వినియోగించడం వలన భూసారం తగ్గుతుందని ఎరువులు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగించాలని ఆయన సూచించారు.ఏఎంసీ ఛైర్ పర్సన్ ముఖిసూర్యనారాయణ ఎంపీడీవో బివిజె పాత్రో, తహసిల్దార్ రవి మండల పరిషత్ ఉపాధ్యక్షులు2 ఎం నారాయణ, పాంచాలి సర్పంచ్ జి యుగంధర్ స్థానిక ఎంపీటీసీ సభ్యులు పల్లెడ ఉమామహేశ్వరావు, వైద్యాధికారిణి ప్రోగ్రాం అధికారి డి శివకుమార్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన బైరిపురం జడ్పీ ఉన్నత పాఠశాల

మెరక ముడిదాం,డిసెంబర్ 27, ప్రభాతవార్త



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని మెరక ముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత క్విజ్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జూనియర్ 6,7,8 తరగతి విద్యార్థులు మరియు సీనియర్ 9,10 విద్యార్థుల విభాగంలో బైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. సీనియర్ విభాగంలో ద్వితీయ విజేతగా బిల్లల వలస ఉన్నత పాఠశాల, జూనియర్ విభాగంలో చిన బంటుపల్లి ఎంపీ యు పి పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విద్యార్థులకు రోలింగ్ షీల్డ్ లను మండల విద్యాశాఖ అధికారులు ఎం చంద్రశేఖర్ మరియు టి ధర్మారావు చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెరక ముడి దాం ప్రధానోపాధ్యాయులు ఎస్.తిరుపతి రావు, గణిత ఫోరం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

దత్తిరాజేరు డిసెంబర్ 27 ప్రభాతవార్త




సామాన్య ప్రజల నుంచి వస్తున్న సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల గ్రామీణ పేదరిక నిర్మూలన సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో కిషోర్ కుమార్ అధ్యక్షతన శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగిందని తెలిపారు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ప్రజల నుండి 116 అర్జీలు వచ్చాయి రెవెన్యూ విద్యుత్ పెన్షన్లు పంచాయతీరాజ్ ఉపాధి అవకాశాలు గురించి అర్జీలు ప్రజల సమర్పించారు ఏఎంసీ ఛైర్మన్ గోపాల్ రాజుమండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్ పార్టీ నాయకులు ముత్ రెడ్డి మిత్తి రెడ్డి ఈశ్వరరావు బోడ సింగి సత్యనారాయణ చెల్లూరి సత్యారావు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..



చీపురుపల్లి, డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో నిరుపేదలకు అండగా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దే బాబురావులు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చీపురుపల్లి పట్టణంలోని శివరాం రోడ్‌లో అనారోగ్యం పాలై మంచాన్ని పట్టి ఇబ్బంది పడుతున్న తామరపల్లి యోగేశ్వరరావు అనే బాధితుడికి నాలుగు లక్షల రూపాయల సహాయం దిని శనివారం నాడు అందజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, జనసేన నాయకులు విసినిగిరి శ్రీనివాసరావు, రౌతు నారాయణరావు, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఈశ్వరరావు భాస్కరరావు కనకరాజు గిరి డి సత్యనారాయణ, తెలుగుదేశం నాయకులు వెంపడాపు లక్ష్మణ్ నాయుడు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల పనితీరు అభినందనీయం.. రాష్ట్ర దేశం పార్టీ కార్యదర్శి మల్లిక నాయుడు



చీపురుపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త

గర్భిణీలకు, చిన్నపిల్లలకు, బాలింతలకు, సేవలు అందజేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు సేవలకు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. శనివారం చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫైజి సెల్ఫోన్లను అంగన్వాడీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్యకర్తల సేవలు మరింత సులభతరం చేయుట కొరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారాధ్యంలో అవసరమైన సెల్ఫోన్లను మంజూరు చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు గవిడి నాగరాజు, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామారావు, జనసేన నాయకులు బిసినగిరి శ్రీనివాసరావు, ముల్లు రమణ, సిడిపిఓలు పి నాగమణి ఆరుద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని 175 కేంద్రాలకు మంజూరైన సెల్ఫోన్లను కార్యకర్తలకు పంపిణీ చేశారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ సక్రమంగా నిర్వహించాలి : డీలర్ల సమావేశంలో సిఎస్‌డిటి అల్లు స్వర్ణలత ఆదేశాలు

తెర్లాం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)



నిత్యవసర సరుకులు పంపిణీలో ఎలాంటి అక్రమాలు లేకుండా సంక్రమంగా పంపిణీ చేయాలనీ తెర్లాం సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ అల్లు స్వర్ణలత ఆదేశించారు శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల డీలర్లతో సమావేశం అయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బియ్యం పంచదార తదితర వస్తువులు నిర్ణీత ధరలకే విక్రయించాలని అదనంగా వసూలు చేసినట్టు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే రేషన్ షాపులో స్టాక్ వివరాలతో కూడిన స్టాకు బోర్డు ఉంచాలని అమ్మకం స్టాక్ నిలబల రికార్డులు వంటి పుస్తకాలను సంబంధిత అధికారులు తనిఖీలకొచ్చినప్పుడు అవి చూపించాలని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డీలర్ సంఘ అధ్యక్షులు తెంటు సూర్యనారాయణ గౌరవ అధ్యక్షులు నడిమింటి తిరుపతిరావు మాజీ డీలర్ల సంఘ అధ్యక్షుడు తీళ్ళ త్రినాధరావు ఉపాధ్యక్షులు. కె.శేఖర్ కోశాధికారి ఎస్ శ్రీనివాసరాజు డీలర్ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతుసేవాప కేంద్రం ప్రారంభం

రామభద్రపురం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)




కోట సిర్లాం గ్రామంలో రైతుసేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండల, కోట సిర్లాం గ్రామంలో రైతుసేవా కేంద్రాన్ని ఈరోజు శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగా రావు (బేబీ నాయన) ప్రారంభించారు. ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ, కోటసిర్లాం గ్రామ రైతులకోసం రైతుసేవా కేంద్రం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, విజయనగరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు కరణం భాస్కరరావు, విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి, సర్పంచ్ తాడి తిరుపతమ్మ, కనిమెరక శంకర్రావు, సర్పంచ్ ప్రతినిధి తాడి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

## భూ సర్వేలను సద్వినియోగం చేసుకోవాలి.. తాసిల్దార్ డి.ధర్మరాజు..

చీపురుపల్లి డిసెంబర్ 27 ప్రభాతవార్త




చీపురుపల్లి మండలంలో జరగనున్న నాలుగో విడత భూ సర్వే ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి తాసిల్దార్ డి ధర్మరాజు కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చీపురుపల్లి మండలంలోని గొల్లలపాలెం పెదనాడపల్లి గ్రామాలలో నాలుగో విడత భూ సర్వేను ప్రారంభించి నట్లు శనివారం ప్రకటించారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు గ్రామ పెద్దలు రెవిన్యూ సిబ్బందితో గొల్లల పాలెం, చిన్న నడిపల్లి గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాలి నిర్వహించారు. మండల సర్వేయర్ శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన : కె. శ్రీనివాస్

సాలూరు డిశంబర్ 27 ప్రభాతవార్త



సాలూరు సబ్ డివిజన్ సంబంధించి మూడు మండల వ్యవసాయ అధికారులు మూడు మండలాల గ్రామ వ్యవసాయ,ఉద్యాన,పట్టు సహాయకులకు సమాచార హక్కు చట్టం 2005 గురించి జిల్లా వ్యవసాయాధికారి వారి కార్యాలయం పౌర సమాచార అధికారి.కె.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ప్రజాహితం కొరకు ఏర్పాటు చేయడం జరిగినదనిఅలాగే అధికార యంత్రాంగాల విధులు,వివిధ సెక్షన్లు, సబ్ సెక్షన్లు, పౌర సమాచార, సహాయ పౌర సమాచారం వివరించారు.అలాగే ప్రతి కార్యాలయంలో నిర్వహించ వలసిన రిజిస్టర్లు ఇంకా సందేహాలను క్లారిటీ చేశారు. సబ్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు సత్యవతి, ఏఓ శిరీషా మండల వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసా యక సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

కురుపాం,డిసెంబర్27 ప్రభాతవార్త



కురుపాం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విజయనగరం పుష్పగిరి కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శనివారం 215 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 13 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరంగా గుర్తించారు .అలాగే ముగ్గురు విద్యార్థులకు, ఐదుగురు ఉపాధ్యాయులకు విజయనగరం పుష్పగిరి ఆసుపత్రికి రిఫర్ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పుష్పగిరి కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తాను..జనసేన ఇంచార్జ్ వబ్బిన

శృంగవరపుకోట,డిసెంబర్26,ప్రభాతవార్త



ఎస్.కోట పరిధిలో ఉన్న సీతంపేటకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేయాలని రోజు రోజుకు గ్రామం నుంచి వినతులు వెల్లువెత్తుతున్నాయి.గతంలో రాజకీయ ప్రతినిధులు, సంబందిత అధికారులకు ఎన్నో వినతిపత్రాలను అందజేశారు. అదేవిధంగా ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణకు గ్రామ ప్రజలు సీతంపేటను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయనకు ఒక వినతిపత్రం అందజేశారు.ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బిసి హాస్టల్ ను తనిఖీ చేసిన ఎంపిడిఓ



కురుపాం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల బీసీ హాస్టల్‌ను ఎంపీడీఓ జె.ఉమామహేశ్వరి శనివారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో ఉన్న స్టాక్‌ను పరీక్షి ంచి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వసతి సౌకర్యాలను సమీక్షి ంచారు. మరుగుదొడ్ల పరిశుభ్రతను పరిశీలించి హాస్టల్ నిర్వహణపై తగిన జాగ్రత్తలు తీసుకుని విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని వార్డెన్ టి. శ్రీనివాసరావు కి. పలు సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం : తహసిల్దార్ రాములమ్మ



వేపాడ, డిసెంబరు 27, ప్రభాతవార్త:

గ్రామాల్లో ప్రస్తుతం చేపడుతున్న రీ సర్వే తో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తహసిల్దార్ జే రాములమ్మ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చినగుడిపాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం రి సర్వే నిర్వహిస్తున్నందున, రైతులందరూ వారి భూముల వద్దకు ఆధారాలతో వచ్చి సిబ్బందికి సహకరించాలని కోరారు. హెచ్ డి టి రామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్పెల్ బి పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన బలిజిపేట

బలిజిపేట డిసెంబర్ 27 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా స్థాయి స్పెల్ బి ఆంగ్ల పోటీల్లో బలిజిపేట మండలం ద్వితీయ స్థానం సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం తెలిపారు.పార్వతీపురం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వద్ద జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో ఉండే ఆంగ్ల ఉపాధ్యాయులందరూ పాల్గొనడం జరిగినది. జిల్లాలో గల 15 మండలాల నుంచి మండలానికి ఏడుగురు చొప్పున 15 టీంలు పాల్గొన్నాయి. ఈ స్పెల్ బీ పోటీలలో కొమరాడ మండలం ప్రథమ స్థానం సాధించగా, బలిజిపేట మండల టీం ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఈ పోటీలలో బలిజిపేట మండలం బెవరఅమూల్య, జడ్పీహెచ్ఎస్ వంతరాంటి పవన్, జడ్పీహెచ్ఎస్ చిలకలపల్లి కోట్ల అశ్విత, జడ్పీహెచ్ఎస్ బలిజిపేట పూతిరెడ్డి హర్షిత జడ్పీహెచ్ఎస్ బలిజిపేట కె దీవెన జడ్.పి.హెచ్.ఎస్ బలిజిపేట మొత్తం ఐదుగురు విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి బలిజిపేట మండలానికి మంచి పేరు తీసుకురావడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎంఈఓ సామల సింహాచలం తెలిపారు.విద్యార్థుల విజయానికి వారి ప్రిపరేషన్కు సహాయ సహకారాలు అందించిన బలిజిపేట హైస్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయుడు బొత్స గణేష్ మాస్టర్ కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఎంఈఓ పేర్కొన్నారు.



## బాలికల ఉన్నత పాఠశాలలో "వీర బాలల దివస్'

గజపతినగరం, డిసెంబర్ 27 (ప్రభాతవార్త)

స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో వీర బాలల దివస్ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. ముందుగా వీర బాలల చరిత్ర గురించి విద్యార్థినీలకు అవగాహన కల్పించి, అనంతరం వీరబాలల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ, వీర బాలల వీరోచిత ధైర్యాన్ని విద్యార్థులకు వివరించారు. మండల అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులుదొగ్గ దేవుడు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు ఏడుకొండలు,మండల ఉపాధ్యక్షులు నల్లి ఆదినారాయణ,మండల కార్యదర్శి తవుడు, కార్యవర్గ సభ్యులు పాపినాయుడు, ఈశ్వరరావు, నారాయణ రావు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికలో ప్రజల నుంచి స్వయంగా పిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట డిసెంబర్ 27 ప్రభాతవార్త



సత్వర ప్రయోజనం కల్పించడానికి ప్రత్యేక కార్యచరణ అవలం బిస్తున్నామని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు శనివారం లక్కవరపుకోట లోని తన క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో "ప్రజా దర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను ఎమ్మెల్యేకి సమర్పించారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దోకుల అచ్చెం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, తెలుగు యువత రాయవరపు శంకర్, మండల సెక్రటరీలు చల్లా వెంకటరావు, పొట్నూరు సాయిరాం, బీజేపీ నాయకులు సూర్యారావు, డెక్క దేముడు నాయుడు, ఏఎంసీ డైరెక్టర్ పుట్టా శ్రీను, కన్నబాబు, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్, క్లస్టర్ ఇంచార్జ్ పెదగాడ రాజు,కాళీ దాస్, గొర్రిపోటు రాము, జాగరపు రాము, మోపాడ కోటి,కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

## అగ్ని బాధితుల ఆదుకున్న టిడిపి నాయకుడు అజయ్ బాబు



నెల్లిమర్ల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని కొండవెలగాడ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన దంతినాడ రాము లక్ష్మి దంపతులను టీడీపీ యువ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకుడు దంతులూరి అజయ్ బాబు ఆదుకున్నారు. వారి దయనీయ పరిస్థితిని తెలుసుకున్న అజయ్ బాబు స్పందించి 3000 రుపాయల విలువైన నిత్యవసర సరుకులు, పది వేల రూపాయల నగదును వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమం లో మొయిద సత్యనారాయణ, బట్టు లక్ష్మణరావు టిడిపి నాయకుడు మహేష్,చిన్న , చల్లా రాము , రామచంద్ర రావు , బి వి రమణ, అట్టాడ లక్ష్మణ పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి మృతి

బొండపల్లి డిసెంబర్ 27: ప్రభాతవార్త :

మండలంలోని గొట్లాం గాయత్రీ జూనియర్ కళాశాలలో చదువు చిన్న ఇంటర్ విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందింది. దత్తిరాజేరు గ్రామానికి చెందిన రుక నాన మోదకప్రియ (18) గొట్లాం గాయత్రి కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శుక్రవారం మధ్యాహ్నం తలనొప్పి రావడంతో యాజమాన్యానికి సమాచారం అందించారు. అనంతరం యాజమాన్యం తల్లిదండ్రులకు తెలియపరచడంతో వారు చికిత్స నిమిత్తం విజయనగరంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖకు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలియజేశారు. చదువుకుంటున్న తమ కూతురు మృత్యువాత పడటంతో తల్లిదండ్రులు బోరున విలపించారు.

## కౌన్సిల్ రాష్ట్ర పోటీల్లో కురుపాం విద్యార్థికి బహుమతి

కురుపాం డిసెంబర్ 27 ప్రభాతవార్త



తిరుపతిలో జరిగిన కౌశల్ 20 25 రాష్ట్రస్థాయి పోటీల్లో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వడ్డీ సుజ్విన్ బహుమతి గెలుచుకున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించి కౌన్సిల్ 20 25 తిరుపతిలో జరిగిన పోటీలలో కురుపాం హైస్కూల్ విద్యార్థులు పంటల రోహిత్ పాల్గొన్నారు. వీరిలో వీల్స్ విభాగానికి తయారు చేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ వీల్ కు బహుమతి దక్కింది. రాష్ట్రస్థాయిలో టాప్ ఐదు లో రీల్స్ ఎంపిక కాగా ఇందులో సుజ్విన్ రీల్ ఎంపికైంది. సిజ్విన్ జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు శంకర్రావు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.




# పోలవరం నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పంపిణీ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు,డిసెంబర్ 27, (ప్రభాతవార్త)**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ చాంబర్ నండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ గా పోలవరం ప్రాజెక్ట్ అధికారులతో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ, తీసుకోవలసిన చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు ప్యాకేజీ పంపిణీ విషయంలో అధికారులు అలసత్వం వహించరాదన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులను అయోమయానికి గురిచేసే విధంగా ప్రకటనలు చేసే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక వసతులు కల్పించుటను వేగవంతం చేయాలన్నారు. ప్యాకేజీ తీసుకున్న లబ్ధిదారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ పోర్టల్ నందు పొందుపరచాలన్నారు. ప్రాజెక్ట్ యొక్క ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమగ్ర వివరాలను జిల్లా కలెక్టర్ యొక్క కార్యాలయానికి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్యాకేజీ తీసుకోకుండా ఉన్న లబ్ధిదారులు అందుబాటులో లేనియెడల వారికి బంధుమిత్రుల ద్వారా సమాచారం అందించాలన్నారు. నిర్వాసితుల పునరావాస కాలనీలకు భూమి అందుబాటులో లేని యెడల భూసేకరణ చేపట్టాలన్నారు. గ్రామ సభలను నిర్వహించి నిర్వాసితుల నుండి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పంపిణీ సమర్థన తీర్మానం చేపట్టాలన్నారు. నిర్వాసిత కాలనీలలో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ప్రాజెక్ట్ పరిపాలనాధికారి వి. అభిషేక్, ఐటీడీఏ రంపచోడవరం పీవో బి. స్మరణ్ రాజ్, చింతూరు ఐటిడిఏ ఇంచార్జ్ పిఒ సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాబు, పోలవరం ప్రాజెక్టు అధికారులు, పోలవరం ప్రాజెక్టు ముప్పు మండలాల రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**పాడేరు,డిసెంబర్27, (ప్రభాతవార్త)**

ప్రభుత్వ పాఠశాలలు, గిరిజన సంక్షేమ, గురుకుల పాఠశాలల నందు విద్యార్థులు వచ్చే ఏడాది జరుగుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ వారి చాంబర్ నుండి జిల్లా విద్యాశాఖ అధికారులతో వర్చువల్ గా వీడియోకాన్ఫరెన్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శత శాతం ఉత్తీర్ణత సాధించు టకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ఈ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల ఏ విధంగా అమలుపరుస్తున్నాయో తెలుసుకునేటకు ఐటీడీఏ పాడేరు నందు అమర్చిన మానిటరింగ్ సిస్టం ద్వారా ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థుల చదువులో మెరుగ్గా రాణించుటకు పోటీ పరీక్షలను నిరంతరం నిర్వహించాలన్నారు. చదువులో వెనుకబడిన, పోటీ పరీక్షలకు హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 6 నుండి 2026 మార్చి తలపెట్టిన యాక్షన్ ప్లాన్ అమలు చేయుటలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు ముఖ్యపాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పీటర్ పరిమళ, మండల విద్యాశాఖ అధికారులు అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ ముల్య మరణంతో కడుతులలో విషాదం ..

- ముల్య భౌతికదేహాన్ని నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు.



**ముంచంగిపుట్టు, డిసెంబర్ 27(ప్రభాతవార్త):**

అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలో గల పనసపుట్టు పంచాయతీ మాజీ సర్పంచ్ జనం ముల్య అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం మృతి చెందడంతో కడుతుల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనారోగ్యంతో ఉన్న ఆయన పాడేరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఆయన భౌతిక దేహాన్ని వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు. రెండు పర్యాయాలు సర్పంచ్ గెలిచి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ పలువురు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ ముల్య మంచి మనసున్న వ్యక్తి అని, నిస్వార్థ సేవ, నిజాయితీ, పారదర్శకత, ప్రజల కష్ట సుఖంలో పాలు పంచుకోవడం ఆయన ప్రత్యేకత అన్నారు. అరకు అసెంబ్లీ ఇంచార్జ్ దొన్నుదొర సహకారంతో టిడిపి నాయకులు ముల్య కుటుంబ సభ్యులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మాజీ సర్పంచ్ అంతిమయాత్రలో "జోహార్ ముల్య, అమర్ రహే ముల్య" అంటూ వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతకుముందు పాడేరు జిల్లా ఆసుపత్రి యందు మాజీ సర్పంచ్ ముల్య భౌతిక దేహాన్ని దారెలు సర్పంచ్ పాండురంగస్వామి నివాళులర్పించారు. ముల్య భౌతిక దేహాన్ని నివాళులర్పించి, ఆయన అంతిమయాత్రలో పాల్గొన్న వారిలో వైసీపీ నాయకులు ఎ జగబంధు, పి పద్మారావు, టిడిపి నాయకులు శాస్త్రి బాబు, చిన్ని, సిపిఎం నాయకులు లక్ష్మీపురం సర్పంచ్ కె త్రినాథ్, గాసిరందొర, లైకోన్, ప్రొఫెసర్ బి సుభాన్,పలువురు సర్పంచులు ఎంపీటీసీలు,వివిధ పార్టీల నాయకులు,బంధువులు కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్డంగిలో క్రిస్మస్ వేడుకలు... వస్త్రాలు పంపిణీ



**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**

జడ్డంగిలో ట్రైబల్ కాల్స్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ ఆరాధన కార్యక్రమం శనివారం సినాయి గ్రౌండ్స్ లో డాక్టర్ బి.వి రమణ, ఎస్తేరు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వర్తమానికులుగా ఎ.స్టీవెన్ కింగ్ (సామర్లకోట) క్రీస్తు వర్తమానం అందించారు. 30 మందికి చీరలు, 10 మందికి దుప్పట్లు బ్యాగులను నాయకులు, పాస్టర్లు అందించారు. ఈ కార్యక్రమానికి జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, వైసీపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సామర్లకోట అబ్రహం,పాస్టర్ బి.విజయబాబు, ఎల్. జేకర్య, సిహెచ్ జకరయ్య, కుమారి, వాణి, సిహెచ్ జోసెఫ్, కొయ్యూరు ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.జోసఫ్, దబ్బా దేవదాసు సుకుమార్, డా.ఎల్.దుర్గబాబు, కురుముళ్ళ చిట్టిబాబు, చంద్రరావు పాల్గొన్నారు. సుకుమార్ ఆధ్వర్యంలో చక్కని మధురమైన క్రీస్తు పాటలు పాడారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు రేఖపల్లి బాలుడి పయనం



**వి.ఆర్.పురం,డిసెంబర్ 27,ప్రభాతవార్త**

మండల కేంద్రం వివి.ఆర్.పురం కు చెందిన ఆదివాసీ గిరిజన విద్యార్థి పైడా.లక్ష్మీవెంకట శశిభూషణ్ దొర, మహారాష్ట్రలో 30 వ తేదీ సోమవారం నుండి జనవరి 2 వ తేది వరకు జరుగనున్న జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొనేందుకు శనివారం పయనమయ్యాడు.



కృష్ణా జిల్లా, ఉయ్యూరు విశ్వశాంతి విద్యాలయంలో 10.వ తరగతి చదువుతున్న లక్ష్మీవెంకట శశిభూషణ్ దొర, ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటి ఆధ్వర్యంలో ఈ నెల 16 న అనంతపురంలో జరిగిన యోగా అండర్ 14 విభాగంలో పాల్గొని రెండు బంగారు పతకాలు సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విషయం తెలిసిందే. లక్ష్మీవెంకట శశిభూషణ్ దొర పసిప్రాయం నుండే యోగా, మార్షల్ ఆర్ట్ కరాటే పట్ల ఆసక్తి కనబర్చటంతో, అతడి తల్లిదండ్రులు రాజారావు (వి.ఆర్.ఒ), అనురాధ (స్కూల్ అసిస్టెంట్)లు తమ రెండవ కుమారుడిపై ప్రత్యేక శ్రద్ధపెట్టి ప్రోత్సహించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, విశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ మాదాల.సూర్యశేఖర్, యోగా గురువు శ్రీనివాస్ రావుల కృషి ఫలితంగా, ఏజెన్సీలోని మారుమూల ప్రాంతంలో పుట్టిన విద్యార్థి పైడా.లక్ష్మీవెంకట శశిభూషణ్ దొర, రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో బంగారు పతకాలను ముద్దాడి, జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం కావటం హర్షించదగ్గ విషయం. ఈ సందర్భంగా విద్యార్థి యోగా గురువు తిరుమల.శ్రీనివాస్ ప్రభాతవార్త తో మాట్లాడారు. రాష్ట్రంలోని 8 జిల్లాల నుండి 19 మంది బాల బాలికలు జాతీయ స్థాయి యోగా పోటీల్లో పాల్గొననున్నారని చెప్పారు. వారిలో తన శిష్యుడు పైడా.లక్ష్మీవెంకట శశిభూషణ్ దొర ఫార్వర్డ్ బెండ్, సుపిన్ రెండు కళల్లోను రెండు బంగారు పతకాలు సాధించాడని ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలోను రాణించి, పతకాలను సాధిస్తాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నేడు కింద్రలో హిందూ సమ్మేళనం



**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**

ఆదివారం కింద్ర గంగాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని సమరసత సేవా పౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి తెలిపారు. కిర్రాబు, కింద్ర, లాగరాయి, లబ్బర్తి పంచాయితీల్లో గల అన్ని గ్రామాల్లో ఉన్న హిందూ బంధువులు పాల్గొనాలని విశ్వనాధ్ రెడ్డి కోరుతున్నారు.

## మన్యంలో నెలకొన్న సహజ సిద్ధ ప్రకృతి అందాలు అద్భుతం

- రాష్ట్ర జాయింట్ కమిషనర్ సునీత



**డుంబ్రిగూడ: డిసెంబర్: 27: (ప్రభాతవార్త):**

మన్యంలో నెలకొన్న సహజసిద్ధ ప్రకృతి అందాలు ఎంతో అద్భుతమని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ సునీత కొనియాడారు. మండల కేంద్రంలో గల చాపు రాయి జల విహారిలోని కుటుంబ సమేతంగా శనివారం ఆమె సందర్శించి ప్రకృతి అందాలను తిలకించారు. గిరిజన సంప్రదాయ నృత్యం దింసా కళాకారులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం అరకులోయ మండలంలోని ఆర్టికల్చర్ ద్వారా చేపడుతున్న ప్లాంటేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐటిడిఏ ద్వారా పంపిణీ చేసిన వివిధ రకాల మొక్కలను లబ్ధిదారులు సక్రమంగా సంరక్షించుకోవాలని తద్వారా మరింత ఆర్థిక పురోగతి సాధించగలరని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అల్లూరు జిల్లా ద్వమా పిడి, అరకు క్లస్టర్ ఏ పిడి, డి ఆర్ పి, ఈసీ ప్లాంటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వదేశీ వస్తువులను వాడటం.. పౌర విధులను పాటిద్దాం..

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**





స్వదేశీ వస్తువులను వినియోగిస్తూ మన సాంప్రదాయాలుతో బాటు జీవనోపాదులు కల్పనకు కృషి చేయాలని సమరసత సేవా పౌండేషన్ విభాగ్ కార్యాకారిని సభ్యులు నందూరి కృష్ణ అన్నారు. చికిలింత దుర్గాదేవి ఆలయం వద్ద 26 తేదీన హిందూ సమ్మేళన కార్యక్రమం కాకర అర్జునరావు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిధి కృష్ణకు గిరిజన సాంప్రదాయాలతో ఆహ్వా నించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రాథమిక హక్కులు తో బాటు పౌరవిధులను తెలుసుకొని పాటించాలన్నారు. ఎక్కువగా ప్లాస్టిక్ బాటిల్స్, సంచులు వాడి ఎక్కడిపడితే అక్కడ పడవేయడం వల్ల పర్యావరణ నష్టం జరుగుతుందన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు వేగ నియంత్రణ పాటిస్తూ నిభందనల మార్గం వైపు వెళ్లడం పౌరవిధుల్లో బాగమన్నారు. మన కట్టు, బొట్టు మాట హిందూ సాంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. సమ్మేళన ప్రాంగణమంతా భజనలు, దింస్సా నృత్యాలతో ఆధ్యాత్మికంగా సాగింది. కార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, జనుమూరి చిన్నబుల్లి, చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, కాకర శంకురమయ్య, కోసూరి సుబ్రమణ్యం, కాళ్ళకూరి రాంబాబు, సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళీకృష్ణ, తోట సూరిబాబు, వూర వీర్రాజు (తాతాజీ), మల్లుదొర, చోడి శివకృష్ణ, పాల్ బాబు, పూసం మల్లుదొర, బిడిజన రామారావు,భారీ ప్రజానీకం పాల్గొన్నారు.జడ్డంగి ఏ.ఎస్ ఐ. సురేష్,హెడ్కానిస్టేబుల్ గోవిందరాజులు,ఏ.పి.ఎస్.పి. సిబ్బంది బందోబస్తు విధులను నిర్వహించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించకపోతే చర్యలు..

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**



నూతన సంవత్సరం సందర్బంగా ఈ నెల 31 తేదీ రాత్రి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాజవొమ్మంగి మండల వాసులకు సి. ఐ. గౌరీశంకర్ తెలియజేస్తున్నారు. రాత్రి వేళల్లో బైక్ రెసింగ్, త్రిబుల్ డ్రైవింగ్, డి. జె. సౌండ్లుతో ప్రజలకు ఇబ్బందులను కలుగజేయవద్దని అన్నారు. నిబంధనలను వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామన్నారు.

## ఆర్థిక సహాయం అందించినవాల్మీకి సంఘం

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**



ఈనెల 24,25 వతేదీల్లో అనంతగిరి గ్రామస్తులు, ఉపసర్పంచ్ కొక్కుల సూర్యారావు, వాతంగి గ్రామానికి చెందిన పెయ్యల. ఏలియా ఇరువురు మరణించారు. శనివారం వాల్మీకి సంఘం తరుపున ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతగిరి గ్రామంలో జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు దూలి. డేవిడ్ రాజు, వాల్మీకి నాయకులు మఠం. అదియ్య సమక్షంలో రాజవొమ్మంగి మండల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బొంకు దొరబాబు రూ.5000లు ఆర్థిక సహాయాన్ని సూర్యారావు కుటుంబీ కులకు అందించారు. వాతంగి గ్రామంలో వాల్మీకి సంఘ జిల్లా కార్యదర్శి రాళ్ళగడ్డ. అర్జున్ వాతంగి గ్రామ కమిటీ అద్వర్యంలో రూ.5000లు ఆర్థిక సహాయాన్ని ఏలియా కుటుంబీకులకు అందించారు. ఈకార్యక్రమలలో జిల్లా జిల్లా ఉద్యోగసంఘం అధ్యక్షులు దూలి. డేవిడ్ రాజు, నాయకులు మఠం. అదియ్య, దూలి. పురుషోత్తం, ఉద్యోగసంఘం అధ్యక్షులు బొంకు. దొరబాబు, జిల్లా కార్యదర్శి రాళ్ళగడ్డ. అర్జున్, మఠం. నాగభూషణం, అడ్డెల్తీ. బాబురావు, జుర్రా. లక్ష్మయ్య, శెట్టిపల్లి. హనుమంతరావు, జమితి. పెద్దిరాజు, అద్దెల్తీ. తిమోతి, అనంతగిరి, వాతంగి గ్రామస్తులు పాల్గొన్నారు

## పురిటి బిడ్డల సేవకు సలాం. చిన్నారులకు చలి నుంచి రక్షణకు వార్మ్ బాక్స్


**చింతూరు డిసెంబర్ 27 ప్రభాతవార్త**



పురిటి బిడ్డల కోసం ఓ స్వచ్ఛంద సంస్థ చేపట్టిన చిరు సహాయానికి సలాం కొట్టాల్సిందే. మన్యంలో చలి ఇరగదీస్తుంది. చలికి అందరికీ వెన్నుల్లో వణుకు పుడుతుంది. అప్పుడే పుట్టిన చిన్నారుల పరిస్థితి మరీ దారుణంగా ఉంటుంది. అటువంటి చిన్నారుల పరిస్థితిని కనిపెట్టిన సమ్మరిటన్ అనే స్వచ్ఛంద సంస్థ, వివిధ కంపెనీల ఐసిఎస్ఆర్ఐ నిధులతో అప్పుడే పుట్టిన పసిబిడ్డల కోసం వార్మ బాక్స్ అందజేయాలని శ్రీకారం చుట్టింది. చింతూరు డివిజన్ పరిధిలోని శిబీద్బి, దిబీద్బి మరియు ।దిదీళీ కేంద్రాల్లో 500 వార్మ్ బ్యాగ్‌లు సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి దిళీళి కార్యక్రమంలో భాగంగా నిర్వహించబడింది. రూ.1 లక్షల వ్యయంతో ఈ ప్రాజెక్టును సమారిటన్స్ ఫర్ ద నేషన్ స్వచ్ఛంద సంస్థ అమలు చేసింది. ఈ సందర్భంగా దిబీది చింతూరు సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి మాట్లాడుతూ, చలికాలంలో గర్భిణీ మహిళలు, ప్రసూతి అనంతర తల్లులు మరియు చిన్నారులకు ఈ వార్మ్ బ్యాగ్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి దిళీళి కార్యక్రమాలు ప్రభుత్వ ఆరోగ్య సేవలకు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొంటూ, హ్యుందాయ్ సంస్థకు మరియు సమారిటన్స్ ఫర్ ద నేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు కలెక్టర్ ఉపకరణాలు అందజేత


**పాడేరు,డిసెంబర్27, ప్రభాతవార్త:**



విభిన్న ప్రతిభావంతులకు సమాజంలో సముచిత స్థానం కల్పించాలని జిల్లా కలెక్టర్ వారు ఆకాంక్షించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ విశాఖపట్నం వారి ద్వారా పాడేరు మండలం కె కుమ్మర పుట్టు గ్రామానికి చెందిన బి సన్యాసమ్మ వీల్ చైర్, బి శాంతి వీల్ చైర్, కె.విజయ్ కుమారి వారికి కృత్రిమ పాదం ఉపకారణాలు పంపిణీ చేశారు. కుమ్మరి పుట్టు గ్రామానికి చెందిన వినీత( రెండు సంవత్సరాలు) తొందరగా కోలుకోవడానికి జిల్లా కేంద్రం ద్వారా పౌష్టికాహారం, ఫిజియోథెరపీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్న వారికి కృత్రిమ ఉపకరణాలు, పౌష్టికాహార లోపంతో శారీరక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న పిల్లలకు మన పాడేరు జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగణంలో రీ హెబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా శారీరక మానసిక ఎదుగుదల లోపంతో బాధపడుతున్న చిన్నారులకు ఫిజియోథెరపీ, న్యూట్రిషన్ సపోర్టు అందించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ ఉపకరణాలు అందించడం జరుగుతుందన్నారు ఈసేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎబిలిటీ రిహాబిలిటేషన్ సెంటర్ డైరెక్టర్ యు దిలీప్‌పాత్రుడు,కౌన్సిలర్ స్వప్న పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలపై ఎస్టీ కమీషన్ చైర్మన్ వినతులు

**రాజవొమ్మంగి, డిసెంబరు 27, ప్రభాతవార్త**



నిరంతరం ప్రజల వద్దకే వెళ్లి సంచార వైద్య సేవలను అందిస్తున్న 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సొల్ల బొజ్జిరెడ్డికి 26 తేదీన రంపచోడవరంలో కలిసి 104 సిబ్బంది వినతిపత్రంను ఇచ్చారు.జీవో నెంబరు 7 ప్రకారం నెలకు రూ. 18,500లు, అరబిందో నుండి బకాయిలు ఇప్పించాలని, సీనియర్ డ్రైవర్లకు ఐదు సంవత్సరాలు నిండిన వాళ్లకి స్లాబ్ సిస్టం అమలు చేయాలని పలు సమస్యలను ఆపత్రంలో పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వారితో ఫోన్‌లో మాట్లాడి మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని బొజ్జిరెడ్డి పంపించారని 104 సిబ్బంది తెలిపారు. ఈకార్యక్రమంలో డి. ఇ.ఓ లు హరి, పవన్, శ్రీను పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు: కాఫీ రైతులకు అండగా జీసీసీ

: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**పాడేరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు మండలం మోదాపల్లి పంచాయతీ మోదా పల్లి గ్రామంలో కాఫీ రైతుల అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు తప్పనిసరిగా జీసీసీ ద్వారానే కాఫీని విక్రయించాలని అయన సూచించారు. జీసీసీ ద్వారా కిలో పార్చ్మెంట్ కాఫీకి రూ.450, చెర్రీ కాఫీకి రూ.270, రోబస్టా చెర్రీ కాఫీకి రూ.170 ధరలు చెల్లిస్తున్నామని తెలిపారు. అరకు ప్రాంత గిరిజనులు పండించిన కాఫీకి అంతర్జాతీయ మార్కెట్లో గుర్తింపు తీసుకురావడంలో జీసీసీ కీలక పాత్ర పోషించిందని చైర్మన్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన రైతులు ఆర్థికంగా బలపడేలా కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. కాఫీ కొనుగోలు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలంటూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు,టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, టీడీపీ యువ నాయకులు త్రినాధ్, మురళి, మల్లేష్,పాడేరుడివిజన్ జీసీసీ మేనేజర్లు, జీసీసీ కాఫీ పులింగ్ సిబ్బంది, కాఫీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సుడిగాలి పర్యటన

**అడ్డతీగల, డిసెంబర్ 27, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం. నాయక్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ఏకలవ్య ఏపీ ఆర్ పాఠశాలను ముందుగా సందర్శించిన ఆయన, అనంతరం బాలికల ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు.బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులతో కొద్దిసేపు మమేకమై మాట్లాడిన ప్రిన్సిపల్ సెక్రటరీ, మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదీ లేదో వివరాలు తెలుసుకున్నారు. భోజనం ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థినులకు సూచించారు. పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల ప్రతి విద్యార్థిని బాధ్యతగా ఉండాలని, అపశుభ్రంగా ఉన్న వారిని వెంటనే డార్మిటరీకి పంపించి శుభ్రంగా వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాల నిర్వహణ విషయంలో హెడ్‌మాస్టర్ మాత్రమే కాకుండా ప్రతి ఉపాధ్యాయురాలు, లోకో టీచర్ సమిష్టిగా పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. లోకో టీచర్లు తమ తరగతిలోని విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాల బాత్రూంలలో ఉన్న లోపాలను వెంటనే సరిచేయాలని ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయుల నియామకం జరగాలని, అన్ని ఉపాధ్యాయురాలు రాత్రి 9 గంటల వరకు పాఠశాలలోనే ఉండి విద్యార్థినుల భద్రత, క్రమశిక్షణపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సూచనలు గిరిజన విద్యార్థినుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిటీ చైర్మన్ చోళ బొజ్జిరెడ్డి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి, డిప్యూటీ డైరెక్టర్ రుమాండయ్య, ఏటిడబ్ల్యూ అధికారులు, జనసేన నాయకులు తాటికొండ రాజేంద్ర, అడ్డతీగల ఎస్సై బి.వినోద్ సిబ్బందితో కలిసి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ ఆదివాసీలకు స్వయం పాలన రాజ్యాధికారంతోనే విముక్తి

- 31వ డిఎల్ఓ ఆవిర్భావ దినోత్సవంలో నేతలు వెల్లడి

**అరకులోయ, డిసెంబర్ 27, ప్రభాతవార్త:**




దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కోడా ఆనందరావు అధ్యక్షతన అరకువేలి జడ్పి అతిధి గృహం ప్రాంగణంలో శనివారం డిఎల్ఓ 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎల్. ఓ సలహాదారులు డా. చెండా కేశవ రావు, అఖిలభారత రాజ్యాంగ హక్కుల చట్టాల పరిరక్షణ సమన్వయ వేదిక చైర్మన్ మరియు పాడేరు మాజీ ఏమ్.ఎల్.ఏ లకే రాజారావు హాజరై డి. ఎల్. ఓ ఏర్పాటు ఆవశ్యకత గురించి మాట్లాడారు. నేడు భారత దేశంలో ఆదివాసులకు స్వయంపాలన రాజ్యాధికారం ఆవశ్యకత గురించి వివరించారు. భారత దేశ ఆదివాసులకు స్వయం పాలన తక్షణ అవసరమని ఆ దిశగానే డి.ఎల్.ఓ గత మూడు దాశాబ్దాలుగా దేశ ఆదివాసులను చైతన్యం చేస్తు, స్వయంపాలన రాజ్యాధికార పోరాటం చేస్తుందన్నారు. నేడు దేశ వ్యాప్తంగా స్వయంపాలన పోరాటం ఆదివాసుల్లో ఊపందుకుందని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం రాక పూర్వం 12వ శాతబ్దంలో సమ్మక్క సారక్క, 18వ శాతబ్దంలో బాబా తిల్క మాంజి, 19 శాతబ్దంలో భగవాన్ బిర్సముండా, 20 శాతబ్దంలో కొమరం భీమ్ కాగా స్వాతంత్ర అనంతరం రాజ్యాంగ పురుడుపోసుకుంటున్న సమయంలో జైపాల్ సింగ్ ముండా కాగా 21శాతబ్దంలో స్వాతంత్ర భారతవనిలో డా. చెండా ఏలీయా స్వయంపాలన పోరాటానికి శ్రీకారం చుట్టి 1994 లో డి.ఎల్.ఓ ను స్థాపించారని తెలిపారు. కార్యక్రమంలో దండకారణ్య ఉద్యోగ సమితి సలహా దారులు గుజ్జెలి కొండబాబు, బోనింగి సత్యనారాయణ పడాల్, దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర మార్క్ రాజ్,రాష్ట్ర కార్యదర్శి కవడం కాసులమ్మ, డి.ఎల్.ఓ జిల్లా అధ్యక్షులు కిముడు కొత్తయ్య,ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్షులు ధనంజయ, విద్యార్థి సమితి నాయకులు ప్రసాద్ అనేక మంది దండకారణ్య శ్రేణులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ఏ.పీ.ఓ

**రంపచోడవరం, డిసెంబర్ 27 : ప్రభాతవార్త**




ఏజెన్సీలో చదువుకున్న యువతీ యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ డిఎన్వి రమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్లో (వైటిసి) లో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ వారి ఆధ్వర్యంలో ఎపిఓ జనరల్ డిఎన్వి రమణ, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి డా. రోహిణి మెగా జాబ్ మేళా నిర్వహించారు ఏజెన్సీలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. ఏజెన్సీలో యువతీ యువకులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 112 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరిలో 59 మంది ఉద్యోగ అవకాశాలు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళలో అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్పోర్ట్, అవంతి టీవీఎస్ సుందరం, ఎల్ టీ టాటా ఎలక్ట్రానిక్స్ వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని ఆయన తెలిపారు. వివిధ కంపెనీలలో ఎంపికైన యువతి యువకులకు నెలకు జీతం 14 వేల 500 రూపాయల నుండి 23 వేల రూపాయల వరకు జీతం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా వివిధ కంపెనీలలో ఎంపికైన యువతి యువకులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు అందచేయడం జరిగింది. ఈ జాబ్ మేళలో వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు,నైపుణ్య అభివృద్ధి ప్రతినిధులు కళ్యాణి, ఆనంద్, వై టి సి మేనేజర్ సుధీష్ తదితరులు పాల్గొన్నారు.